సమావేశము - I
వాల్యూం - I
నెం. 6

వెల : రూ. 45-00
21 డిశంబర్, 2023
గురువారము.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1. లఘు చర్చ : ... 01
“తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగం – శ్వేత పత్రం” పై లఘు చర్చ.

***

J. 114 [DA]

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి
		శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
		శ్రీ ఎమ్. రఘుమారెడ్డి
		శ్రీ ఎ. సుధాకర్
		శ్రీ పి. శ్రీనివాస్
		శ్రీమతి ఎ. పద్మాసిని
		శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ
		శ్రీ ఎస్. సుజిత్ కుమార్
		శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(మొదటి సమావేశము - ఆరవ రోజు)

గురువారం, డిశంబర్ 21, 2023

(సభ ఉ.గం. 11.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPERAKER :- Now, Short discussion on Telangana State Power Sector-White Paper Deputy Chief Minister Sri Bhatti Vikramarka garu, will give his opening remarks on the Short Discussion.

SHORT DISCUSSION - "TELANGANA STATE POWER SECTOR - WHITE PAPER"

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మధిర):- అధ్యక్షా, విద్యుత్తుపై శ్వేత పత్రం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఈరోజు సభలో అందరికీ ఇవ్వాలనేటటువంటి ఆలోచనతోనే ఈ లఘు చర్చను చేపట్టడం జరిగింది. రాష్ట్రానికి సంబంధించినంత వరకు ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా అవసరమైనటువంటి విద్యుత్తు పైన, విద్యుత్తు ఉత్పత్తి పైన , ఆ విద్యుత్తులో ఉన్న ఇబ్బందుల పైన ఈ సభకి, అలాగే ఈ రాష్ట్ర ప్రజలకి కూడా వాస్తవ పరిస్థితులు తెలవాలన్న ఆలోచనతోనే ఈ శ్వేత పత్రాన్ని ఈరోజు ప్రవేశపెడుతున్నాము. రాష్ట్ర ఆర్థిక పురోగతిలో, రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్తు రంగం కీలక పాత్ర పోషిస్తుంది. పరిశ్రమల అభివృద్ధికి, వ్యవసాయ రంగ పురోగతికి, సేవా రంగం అభివృద్ధికి నమ్మకమైన విద్యుత్తు సరఫరాయే వెన్నెముకగా నిలుస్తుంది. వైద్య రంగంలో అత్యవసర సేవలకైనా, రవాణా మరియు సమాచార రంగాల మనుగడకైనా నాణ్యమైన విద్యుత్ సరఫరా చాలా ముఖ్యం అధ్యక్షా.

రాష్ట్రంలోని ప్రజల నాణ్యమైన జీవన శైలిని సూచించేది కూడా విద్యుత్తే అధ్యక్షా. మొత్తంగా చూస్తే ఆర్థికపరంగా, నిర్వహణపరంగా విద్యుత్తు రంగం పరిపుష్టంగా ఉండడం రాష్ట్ర మనుగడకి చాలా అవసరం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి టిఎస్ జెన్‌కోలో స్థాపిత విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం 4365.26 మెగావాట్లు. రాష్ట్రం ఏర్పాటుకున్నా చాలా ముందుగానే ఆనాటి నాయకులు ముందుచూపుతో తెలంగాణలో 2960 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలకు అవసరమైన ప్రణాళికలు, పనుల గురించి అప్పటి నాయకత్వం ఆలోచన చేసి, తగు ఏర్పాట్లు చేసి ప్రారంభించింది అధ్యక్షా.

11.10 ఉ. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉత్పత్తి ప్రారంభించిన ఈ కొత్త విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలే తర్వాత కాలంలో తెలంగాణలో నాణ్యమైన విద్యుత్తును అందించడంలో కీలకపాత్ర పోషించాయి. ముఖ్యంగా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం రూపకల్పన సమయంలోనే తెలంగాణ విద్యుత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇక్కడ స్థాపిత విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యానికి అదనంగా 1800 మెగావాట్లు విద్యుత్తు వచ్చే విధంగా అప్పటి నాయకత్వం యుపిఏ ప్రభుత్వం శ్రీమతి సోనియా గాంధీగారి నాయకత్వంలో ప్రత్యేక నిబంధనను చట్టంలో రూపొందించడం జరిగింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం మొదలుపెట్టి పూర్తి చేసింది కేవలం 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ ప్రాజెక్టు మాత్రమే. ఈ ప్రాజెక్టు కూడా పూర్తి కావడానికి సుదీర్ఘ కాలం పట్టింది. ప్రమాణాలకు విరుద్ధంగా సబ్‌క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించడం వల్ల పెట్టుబడి వ్యయం కూడా గణనీయంగా పెరిగింది. మరొక

ప్రాజెక్టు బొగ్గు గనులకు అత్యంత దూరంగా నిర్మాణంలో ఉన్న నాలుగు వేల మెగావాట్ల యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు, ఈ ప్రాజెక్టు వ్యయంలో కేవలం బొగ్గు సరఫరా అదనపు వ్యయమే సంవత్సరానికి రూ.800 కోట్లు. ప్రాజెక్టు జీవితకాలం ముప్పై ఏండ్లు అనుకుంటే ఈ వ్యయం మరింత భారీగా ఉండబోతున్నది. ప్రస్తుతం రాష్ట్ర విద్యుత్తు రంగ పరిస్థితి చాలా ఆందోళనకర పరిస్థితిలో ఉన్నది. డిస్కమ్‌లు ఇప్పటిదాక మూటకట్టుకున్న నష్టాల మొత్తం విలువ రూ.62,461కోట్లు. 31అక్టోబర్, 2023నాటికి అప్పులు మొత్తం రూ.81,516కోట్లు. ఈ అప్పులు మొత్తంలో రూ.30,406 కోట్లు కరెంటు సరఫరా చేసిన జనరేటర్లకి బకాయిలు చెల్లించడం కోసం తీసుకున్న రోజువారి నిర్వహణ మూలధనం రుణం. ఇవి కాకుండా విద్యుత్ ఉత్పత్తి సరఫరా సంస్థలకు రూ.28,673కోట్లు బకాయిలు ఇంకా చెల్లించవలసి ఉన్నది. విద్యుత్తు కొనుగోళ్లల్లో డిస్కమ్‌లు ఇన్ని ఇబ్బందులు ఎదుర్కోవడానికి ముఖ్య కారణం రాష్ట్రప్రభుత్వంలోని వివిధ శాఖలు ఏండ్లుగా చెల్లించని రూ.28,842కోట్లు బకాయిలు. ఈ మొత్తం బకాయిలల్లో ఒక్క సాగునీటి శాఖకు చెల్లించవలసిన బకాయిలు రూ.14,193కోట్లు. ఇవి కాకుండా విద్యుత్తు కొనుగోళ్ల వాస్తవ సర్దుబాటు ఖర్చుల క్రింద ట్రూ అప్ క్రింద గత ప్రభుత్వం డిస్కమ్‌కు చెల్లిస్తానని మాట తప్పిన రూ.14,928కోట్ల భారం డిస్కమ్‌ల ఆర్థిక స్థితిని మరింత కుంగదీశాయి. ఈ పరిస్థితిలో కేవలం రోజువారి మనుగడ కోసమే డిస్కమ్‌లు అలవికాని అప్పులు చేయవల్సిన స్థితికి చేరాయి. విద్యుత్తు కొనుగోళ్లకు అవసరమైన నిధులలో ఈ అప్పుల మార్గంలో సమకూర్చుకోవడం చాలా కష్టంగా ఉన్నది.

గత ప్రభుత్వం సకాలంలో చెల్లింపులు జరుపకపోవడం వల్ల సంస్థలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోకపోవడం వల్ల ఈనాడు డిస్కమ్‌లు అప్పుల ఊబిలోకి కూరుకుపోయి ఉన్నాయి. విద్యుత్తు సంస్థలకు సకాలంలో విడుదల చేయవల్సిన నిధుల విషయంలో గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోవడం వల్ల ఆర్థికంగా కుదేలైన విద్యుత్తు రంగాన్ని గత ప్రభుత్వం నుండి వారసత్వంగా పొందినప్పటికీ రాష్ట్రంలోని విద్యుత్తు వినియోగదారులందరికీ నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్తును బాధ్యతాయుతమైన పారదర్శక మార్గంలో అందించడానికి, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు అందించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. రాష్ట్ర విద్యుత్తు రంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థికపరమైన సవాళ్లను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం, మా ప్రభుత్వానికి అనేక సమస్యలతో వదిలివేసినా విద్యుత్తు సంస్థల ప్రస్తుత స్థితిని రాష్ట్ర ప్రజలకు వివరించవల్సిన బాధ్యత మాపైన ఉన్నది. అందుకే రాష్ట్రం ఏర్పడిన నాటి పరిస్థితులను, తదనంతరం దాదాపు పదేండ్లపాటు గత ప్రభుత్వం విద్యుత్తు సంస్థలను నిర్వహించిన తీరును, ఆర్థికంగా నష్టాలల్లోకి నెట్టిన తీరును, ఈ శ్వేతపత్రం ద్వారా వివరించే ప్రయత్నం చేశాము. తద్వారా ఒక అర్థవంతమైన చర్చ జరిగి విద్యుత్తు రంగం విషయంలో తీసుకోవల్సిన చర్యల గురించి కొన్ని విలువైన సలహాలు, సూచనలు ఈ సభలోని సభ్యులందరూ చివరకు ప్రతిపక్షాలకు సంబంధించిన సీనియర్ శాసనసభ్యులతో సహా ఈ సభలో ఉన్న మిగతా శాసనసభ్యులందరికి కూడా ఈ అంశాలపైన లోతుగా అధ్యయనం చేసి, అర్థం చేసుకొని భవిష్యత్తులో ఈ రాష్ట్రంలో విద్యుత్తు రంగానికి సంబంధించిన సమస్యలను అధిగమించడానికి, ఈ రాష్ట్రప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించడానికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వవలసినదిగా వారందరికి వివరించడం కోసమే ఈ శ్వేతపత్రం అలాగే ఈ రంగానికి సంబంధించిన సమగ్రమైన సమాచారాన్ని సభకు అందిస్తున్నాము.

మనం ఈ రాష్ట్రంలో ఉన్న లోన్లకు సంబంధించి విద్యుత్తు రంగానికి సంబంధించిన బకాయిలు ఎంత భారంగా, ఆందోళనకరంగా ఉన్నాయో ఒక్కసారి మనమందరం అర్థం

చేసుకోవాల్సిన పరిస్థితి కూడా ఉంది. గత ప్రభుత్వం వారు అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఏదో ఈ రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తి జరిగినట్లు, విద్యుత్తు రంగానికి సంబంధించిన ప్రాజెక్టులు వాళ్లే పెట్టినట్లు, వారు వచ్చిన తర్వాతనే ఈ రాష్ట్రంలో ఉచిత కరెంటు ఇస్తున్నట్లు, వారు వచ్చిన తర్వాతనే ఈ రాష్ట్రంలో బల్బ్ వెలుగుతున్నట్లు ప్రతి సందర్భంలో గత పది సంవత్సరాలుగా వారు మాట్లాడిన విషయాలు గుర్తుకు వచ్చి నేను వాస్తవ విషయాలు ఈ సభ దృష్టికి తీసుకొని రాదల్చుకున్నాను.

వారు అధికారంలోకి రాకముందే ఈ రాష్ట్రంలో అనేక విద్యుత్తు రంగ ప్రాజెక్టులు స్థాపించబడ్డాయి. అలాగే భవిష్యత్తు తరాలకు అవసరమైన విద్యుత్తు రంగాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ రాష్ట్ర విభజన కంటే ముందే 2013-14, 2014-15 కంటే ముందే ఆనాడు ఈ దేశంలో పాలన చేసిన యుపిఏ ప్రభుత్వానికి సంబంధించిన ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌గారి నాయకత్వంలో, ఆనాటి యుపిఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీగారి నాయకత్వంలో దేశంలో అవసరాలను దృష్టిలో పెట్టుకొని ముందుగానే ఆలోచన చేసి అనేక ప్రణాళికలతో అనేక విద్యుత్తు ప్రాజెక్టులను పెద్దఎత్తున ఈ దేశంలో తీసుకొని రావడం, అందులో భాగంగా ఈ రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేసే కార్యక్రమంలో ముందుకుపోబట్టే ఈరోజు రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా అవన్నీ ప్రొడక్షన్‌లోకి వచ్చి ఈరోజు రాష్ట్రంలో విద్యుత్తును మనం అందించగలిగాము. అటువంటి వాస్తవ పరిస్థితులన్నింటిని కూడా వక్రీకరించి ఈ రాష్ట్ర ప్రజలకు వాళ్లు ఏమీ లేదు అంతా మా వల్లే విద్యుత్తు ఉత్పాదన జరిగింది, మా వల్లే విద్యుత్తు సరఫరా జరుగుతుందని చెప్పే ప్రయత్నం గత ప్రభుత్వాలు చేశాయి. వాస్తవ పరిస్థితులను ఈ సభ దృష్టికి తీసుకొనిరావడంతోపాటు వారు అధికారంలోకి వచ్చేనాటికి ఉన్న ప్రాజెక్టులు అప్పటికే ప్రణాళికాబద్ధంగా ప్రాసెస్‌లో ఉన్న ప్రాజెక్టులు, ఆ తర్వాత వారు అధికారంలోకి వచ్చిన తర్వాత మొదలుపెట్టిన ప్రాజెక్టులు వాటికి సంబంధించిన ప్రొడక్షన్‌లకు వచ్చిన ప్రాజెక్టులు సమగ్రమైన సమాచారాన్ని కూడా ఈ శ్వేతపత్రంలో నేను స్పష్టంగా వివరించాను. వారు వచ్చిన తర్వాత అదనంగా కొత్త ప్రాజెక్టులు తీసుకొని వచ్చి కావాల్సిన రీతిలో ఎన్ని రెట్లు ఉత్పత్తి కేంద్రాలు ప్రారంభించాలో ఆ స్థాయిలో ప్రారంభించకపోగా ఉన్న వాటినే కుదేలైనట్లుగా మీరు చేసిన అప్పులు అత్యంత ఆందోళనకరంగా మారాయి. ఉదాహరణకు డిస్కమ్స్‌కు సంబంధించి 2014లో లోన్లు కేవలం రూ.10783కోట్లు ఉంటే, 2023 అక్టోబర్ నాటికి రూ.39,457కోట్లకు డిస్కమ్‌లు అప్పుల బారిన పడేట్లు చేశారు.

11.20 ఉ. అలాగే ట్రాన్స్‌కోకు సంబంధించి 2014 సంవత్సరంలో రూ.2,911కోట్లు మాత్రమే అప్పులు ఉంటే, 2023 సంవత్సరం నాటికి రూ.50,136కోట్లకు పెరిగింది. జెన్‌కోకు సంబంధించి 2014 సంవత్సరంలో రూ.7,662కోట్లు మాత్రమే అప్పులు ఉంటే, 2023 సంవత్సరం నాటికి రూ.31,923కోట్లకు పెరిగింది. మొత్తంగా విద్యుత్తు రంగ సంస్థలకు సంబంధించి రూ.81,516 కోట్లకు అప్పుల పాలు చేసిన దుస్థితి మన రాష్ట్రంలో వచ్చిందని ఈరోజు స్పష్టంగా అర్థమవుతోంది. ఇవికాకుండా రాష్ట్రప్రభుత్వం ద్వారా డిస్కంలకు అదనంగా రూ.28,673 కోట్లు చెల్లించే అవసరమున్నది. వారి పాలన సక్రమంగా, ప్రణాళికాబద్ధంగా, సరైన దూరదృష్టిలేకపోవడం వలన డిస్కంలు డెఫిసిట్‌లో చాలా లోతుల్లోకి వెళ్లిపోయింది.

ఉదాహరణకు, agriculture subsidy gap రూ.18,725కోట్లు డిస్కంలు డెఫిసిట్‌లో ఉంది. అలాగే డిస్కంలకు ఇవ్వాల్సిన ప్రభుత్వ బకాయిలు రూ.28,843కోట్లు. ట్రూ అప్ బిల్స్ రూ.14,928కోట్లు. మొత్తంగా రూ.62,496కోట్లు డిస్కంలు డెఫిసిట్‌లో ఉన్నాయి.

ఇంత ఆందోళనకరమైన పరిస్థితిలో విద్యుత్తు రంగానికి సంబంధించిన సమగ్రమైన సమాచారాన్ని శ్వేతపత్రం ద్వారా మీ అందరి ముందు ఉంచడం జరిగింది. దయచేసి మీరందరూ బాగా ఆలోచన చేసి, భవిష్యత్తులో ఈ విద్యుత్ రంగాన్ని బాగు చేయడానికి, అప్పుల ఊబిలోంచి బయటకు తీసుకురావడానికి, నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి, వ్యవసాయ రంగానికి ఉచిత కరెంటు ఇవ్వడానికి, అలాగే పారిశ్రామిక రంగానికి విద్యుత్‌ను అందించడానికి, సక్రమంగా, ప్రణాళికాబద్ధంగా ముందుకు పోవడానికి మీ యొక్క విలువైన ఆలోచనలు, అభిప్రాయాలు స్పష్టంగా ఈ సభకు చెప్పవలసిందిగా గౌరవ సభాపతి ద్వారా సభలో ఉన్న సభ్యులందరికీ కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రంలో ఈ పదేళ్ల పాలనలో విద్యుత్ రంగంలో జరిగిన అరాచకం, నిరర్ధకమైన అప్పుల గురించి అందరూ కూడా ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేస్తూ, చర్చను మొదలుపెట్టవలసిందిగా కోరుతూ, ముగిస్తున్నాను. థాంక్యూ.

శ్రీ జి. జగదీష్ రెడ్డి (సూర్యాపేట) :- అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశమిచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి నుంచి అప్పులే లేకుండా ప్రభుత్వాన్ని నడపాలని నిర్ణయం తీసుకున్నందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. జూన్ 2, 2014 నాటికి విద్యుత్ సంస్థల యొక్క ఆస్తులు మరియు అప్పుల వివరాలు మా దగ్గర ఉన్నాయి. ఆనాటికి విద్యుత్ సంస్థల యొక్క ఆస్తులు రూ.44,438కోట్లు ఉంటే, అప్పు రూ.22,423కోట్లు ఉన్నది. ఇవ్వాళ విద్యుత్ సంస్థల అప్పులు రూ.81,516కోట్లు ఉంటే ఆస్తుల విలువ రూ.1,37,570కోట్లు ఉన్నది. తెచ్చిన అప్పు వల్ల ఎక్కడా నష్టం జరగలేదు. ఆస్తులను పెంచాం. ఇది ఒక వైపు. కంపెనీల వారిగా చూసుకుంటే వారు కూడా చెప్పారు. ఆనాడు జెన్‌కోకు సంబంధించిన అప్పు రూ.7,662కోట్లు ఉంటే, ఆస్తి రూ.31,923కోట్లు ఉంది. అలాగే ట్రాన్స్‌కోకు సంబంధించిన అప్పు రూ.2,411కోట్లు ఉంటే, ఆస్తి రూ.10,136కోట్లు ఉంది. ఎస్‌పిడిసిఎల్‌కి సంబంధించిన అప్పు రూ.8,213కోట్లు ఉంటే, ఆస్తి రూ.24,000కోట్లు ఉంది. ఎన్‌పిడిసిఎల్‌కి సంబంధించిన అప్పు రూ.4,137కోట్లు ఉంటే, ఆస్తి రూ.15,000కోట్లు ఉంది. ఇవి స్పష్టంగా ఉన్నాయి, అందులే ఏమి సందేహం లేదు. అయితే, విద్యుత్ పరిస్థితి ఏందనేది ఒకసారి చూసుకోవాలి. ఆరోజుకి విద్యుత్ ఏముంది? ఇవ్వాళ ఏముంది? ఈనాడు భారతదేశం మొత్తంలో అన్ని రాష్ట్రాలు కలుపుకుంటే, 24 గంటల విద్యుత్తును అన్ని రంగాల వినియోగదారులకు అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే అధ్యక్షా, ఈరోజుకి కూడా. ఇది నేను చెప్పిన విషయం కాదు నీతి ఆయోగ్ చెప్పింది. నీతి ఆయోగ్ తన State Energy and Climate Index రౌండ్ (1)లో 2022 సంవత్సరంలో ప్రకటించింది. Hours of electricity supply to Industries - 100 points and hours of electricity supply to agriculture - 100 points ఇచ్చింది.

(ప్రతిపక్ష పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

ఇది మేము ఇచ్చింది కాదు, మా సెల్ఫ్ సర్టిఫికెట్ కాదు, నీతీ ఆయోగ్ ఇచ్చింది. అదే నీతి ఆయోగ్ చత్తీస్‌ఘడ్‌కి సంబంధించి ఇండస్ట్రీకి 100 పాయింట్లు, అగ్రికల్చర్‌కి 66.7 పాయింట్లు ఇచ్చింది. రాజస్థాన్‌కి సంబంధించి hours of electricity supply to industries కి 100 పాయింట్లు, అగ్రికల్చర్‌కి 1.07 పాయింట్లు ఇచ్చింది. గుజరాత్‌కి సంబంధించి ఇండస్ట్రీకి 100 పాయింట్లు, ఎలక్ట్రిసిటీ మరియు అగ్రికల్చర్‌కి 11.04 పాయింట్లు ఇచ్చింది. భారతదేశంలో కేవలం కేరళ, హిమాచల్‌ప్రదేశ్, ఒడిషా, తెలంగాణ రాష్ట్రాలకు మాత్రమే విద్యుత్ విషయంలో 100 పాయింట్లు నీతి ఆయోగ్ ఇచ్చింది, నేను చెప్పింది కాదు. పవర్ జనరేషన్‌కు సంబంధించి ఆనాటి సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో 2014 సంవత్సరం నాటికి 17,000 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం

ఉంటే, ఇవ్వాళ తెలంగాణ ఒక్కటే 18,000 మెగావాట్లకి పైన విద్యుత్ సామర్థ్యం కలిగి ఉన్నదనే విషయాన్ని నీతి ఆయోగ్ 2022 సంవత్సరంలో చెప్పింది. ఇక అసలు విషయానికి వస్తే, తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు ఉన్న పరిస్థితి బడి పిల్లల దగ్గరి మొదలుపెడితే పిల్లల పరీక్షలు వస్తున్నాయంటే తల్లిదండ్రులకు పెద్ద పరీక్ష ఆనాడు. కిరసనాయిలు దేవులాడుకోవాలి, లేదా క్యాండిల్స్ కొనుక్కొచ్చుకోవాలి. ఇదీ పరిస్థితి అధ్యక్షా. ఇక మంచినీళ్ల పరిస్థితి.....

(మైక్ కట్)

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- సార్, నిన్న కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారితో పాటు మా సభ్యులందరూ కూడా చెప్పారు. 2014 సంవత్సరం నుంచే మంచి నీటి సరఫరా మన రాష్ట్ర ప్రజలందరూ చూసినట్లు, 2014 సంవత్సరం నుంచే విద్యుత్ సరఫరాకు సంబంధించి ఈ ప్రాజెక్టులు మొదలు పెట్టిన తర్వాతనే మన ప్రజానీకం కరెంటు చూసినట్లు, అంతకుముందు మొత్తం అంధకారంలో ఉన్నట్లు, మనకు అంతకు ముందు సివిలైజేషనే లేనట్లు, వారే వచ్చి మొత్తం తెలంగాణ రాష్ట్రాన్ని కనిపెట్టినట్లు, రాష్ట్రంలో ఎక్కడా కూడా కరెంటు లేక విద్యార్థులు చదువుకోనట్లు చెబుతున్నారు. నేను గౌరవ మాజీ మంత్రి గారిని కోరుతున్నాను, వారు చేసిన ప్రగతి గురించి చెప్పాలి తప్ప 2014 సంవత్సరం కంటే ముందు ఏ విధంగా ఉందో మేము కూడా చెబుతాం.

11.30 ఉ. అధ్యక్షా, విద్యుత్తు కూడా ఒక ప్రధాన అంశం. మేము మాట్లాడుతున్న తరుణంలో ఎప్పుడు కూడా వారు డ్రింకింగ్ వాటరు సప్లై గురించి గానీ, ఫైనాన్స్‌కి సంబంధించి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం లేకుంటే అసలు ఈ రాష్ట్ర ప్రజలు ఏది కూడా చూడనట్లు, ఏమి కూడా అనుభవించనట్లు మాట్లాడుతున్నారు. please try to educate. డెప్యూటి సీఎంగారు ఏమన్నారు, మీ సూచనలు, సలహాలు ఇవ్వమని అన్నారు. అదేవిధంగా 2014 కంటే ముందు అని మీరు మొదలు పెడితే మేము కూడా మాట్లాడుతాము, మా పార్టీ సభ్యులకు కూడా తెలుసు ఏవిధంగా ఉన్నదో, ఈ రోజు వారి ఇంట్లో ఇచ్చిన కరెంటు కూడా కాంగ్రెస్‌పార్టీ హయాంలోనిదే అధ్యక్షా.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, నేను ఎక్కడా డీవియేషన్‌కు గానీ, విమర్శకుగానీ పోలేదు. ఎందుకంత తొందరపాటు పడుతున్నారో అర్థం కావడం లేదు. వారే చెప్పారు నిన్న 1956 నుండి మొదలు పెట్టి ఏ సంవత్సరం ఏం జరిగిందో ఈ రోజు వరకు తీసుకువచ్చారు, మేము కనీసం 2014 వ సంవత్సరంలో ఏమి జరిగిందో చెప్పకపోతే ఎలా తెలుస్తది? ఈరోజు ఏమన్నామని తెలియాలంటే ఆ రోజు ఎలా ఉన్నామని తెలుసుకోవాలి, జ్ఞాపకం చేసుకోవాలి. నేను ప్రారంభమువమే చేయలేదు. నేను పదవ తరగతి చదువుకున్నప్పటి నుండి మొదలు పెడితే నా కొడుకు పదవతరగతి వచ్చే వరకు కిరసనాయిల్ దీపంతో చదువుకున్నాము. వారు కూడా, శ్రీధర్‌బాబు కూడా కిరసనాయిలు దీపంతోనే చదువుకున్నారు, ఇందులో ఎటువంటి సందేహం లేదు.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, ఒక వేళ వారు రాసి ఇచ్చిందే చదమంటే దానికి అభ్యంతరం లేదు. ఎందుకు ఆగమైతున్నారు? విద్యార్థుల పరిస్థితి అది. ఇక మంచి నీళ్ల పరిస్థితికి వస్తే.. ఇంటింటికి మంచి నీళ్లు రాలేదు, ఆనాడు పల్లెలలో, గ్రామాలలో బోరుబావి దగ్గరకు వెళ్లి మంచి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఉండేది. ఒక వేళ బోరు దగ్గరకు పోతే కూడా కరెంటుపోతే రెండు గంటలకు, మూడు గంటలకు కరెంటు వస్తదా ఉండాలా, పోవాలా అర్థంకాని పరిస్థితి, ఇంటికి పోతే బాధ, తెలంగాణ అక్కచెల్లెళ్లకు, ఆడపడుచులకు, బిందె నీళ్లు లేకుండా ఇంటికి పోతే అన్నం వండడానికి ఎసరు పెట్టే పరిస్థితి లేదు. అక్కడ కూర్చోని ఇక్కడ కూర్చోవాలా, ఇంటికి పోవాలా అని ఆలోచించే పరిస్థితి ఉండేది. ఈవిధంగా ఉండే ఆనాడు మహిళల పరిస్థితి. ఇక పరిశ్రమలకు, వాణిజ్య రంగానికి, వ్యాపార రంగానికి, ఏ ఒక్క షాప్‌కైనా, ఏ ఇంటికైనా, జనరేటరు లేకుండా, ఇన్వర్టరు లేకుండా ఉండేవా ఆనాడు మన బతుకులు? ఎందుకు ఆగమైతున్నారు, మీ మంత్రులు సమాధానం చెబుతారు కదా?

అదేవిధంగా రైతాంగము గురించి చెప్పాలంటే ఎన్ని రోజులు చెప్పినా ఒడవని కథ. ఆ రోజులలో రైతాంగం పడ్డ

బాధలు, వ్యధలు, ఆనాడు ఆత్మహత్యలు చేసుకున్న రైతుల ఆత్మలు, ఇప్పుడు కూడా ఈ శాసనసభలో మనమేమి మాట్లాడుకుంటున్నామో కూడా పైనుండి చూస్తున్నారు. అటువైపు నుండి ఏం జరుగుతుంది, ఇటువైపు నుండి ఏం జరుగుతుందో, ఏ విధంగా దబాయింపు జరుగుతుందో కూడా చూస్తున్నారు. ఇందులో ఎటువంటి సందేహం లేదు. ఆనాడు ఏముండే. మొట్టమొదలు బండెడ్లు అమ్ముకొనే దగ్గరి నుండి మొదలు పెడితే పుస్తెలు అమ్ముకొని, చివరకు ఏ పొలంలో ఐతే బోర్లు వేశారో ఆ పొలం కూడా అమ్ముకునే పరిస్థితి ఆనాటి రైతాంగంది. మహబూబ్‌నగర్ నుండి మేము స్వయంగా చూశాం, ఎవరైతే పాలేరును నియమించుకున్నారో పది ఇరవై ఎకరాల భూమి ఉన్న ఆ రైతు వారి వెంటపెట్టుకొని హైదరాబాదుకు కూలీకి వచ్చిన పరిస్థితి. భారతదేశంలో కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు రోడ్డు వెంట పార, గడ్డపార పట్టుకొని పోతుంటే అది ఎవరంటే మహబూబ్‌నగర్ జిల్లా పాలమూరు ప్రాంతం వారేనని అందరికి తెలుసు. ఈవిధంగా ఉండే ఆనాటి రైతుల పరిస్థితి, దుస్థితి. మరి ఇలాంటి పరిస్థితులలో ప్రజలు మాకు అవకాశం ఇచ్చారు మేము వచ్చాము. మొట్ట మొదటగా ఏం చేయాలి విద్యుత్తు దొరికినా, ఎక్కడైనా విద్యుత్తు అందుబాటులో ఉన్న గానీ మన దగ్గర విద్యుత్తు స్థాపిత సామర్థ్యం ఏడు వేల ఏడొందల మెగావాట్లు ఈ విషయం వారికి కూడా తెలుసు. పూర్తి స్థాయిలో సరఫరా చేయడానికి గానీ, పంపిణీ చేయడానికిగానీ, ట్రాన్స్‌మిషన్‌కు, డిస్ట్రిబ్యూషన్‌కు గానీ అవకాశం లేదు. ఒక్కొక్క దశలో విద్యుత్తు మన దక్షిణ ప్రాంతంలోకి అందుబాటులోకి వచ్చేది. ఉత్తరాదికి, దక్షిణాదికి అనుసంధానం ఉండేది కాదు అప్పటికి గ్రిడ్ లేదు. కేవలం మన ప్రాంతంలో ఉత్పత్తి అయిన విద్యుత్తయినా వరుసగా 2004-05, 2005-06 సంవత్సరాల కాలంలో మనకు బ్రహ్మాండంగా వర్షాలు పడడం వలన హైడల్ విద్యుత్తు అందుబాటులోకి వచ్చింది. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయిలో ఉత్పత్తి ఎక్కువ కాలం జరిగింది, అందుబాటులోకి వచ్చింది. ఆ కాలంలో కూడా వరుసగా రైతులకు ఆరు గంటలు విద్యుత్తు ఇచ్చే అవకాశం లేకుండా పోయింది. ఒక 33కేవి, 11కెవి సబ్‌స్టేషను నుండి విద్యుత్తు ఇవ్వాలంటే మూడు గంటలకు మించి ఆనాడు కరెంటు ఇచ్చే పరిస్థితి లేదు. ఎందుకంటే దానిపైన 133 కెవి అందుబాటులో లేదు, దానిపైన 220కెవి అందుబాటులో లేదు, దాని పైన 400కేవి అందుబాటులో లేకపోవడం వలన జల విద్యుత్తును కూడా బ్యాక్‌డౌన్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఎందుకంటే ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ లేకపోవడం వలన ఆరోజు ఉండే ఉద్యోగులకు ఒక కల ఉండేది. ఏ.ఈలు,డి.ఇ.లు, ఏ.డిలు, ఎస్.ఇలు, సి.ఇ.లు, డైరక్టర్లు ఆనాడు వారు క్రింది స్థాయిలో ఉన్నప్పుడు ఎప్పుడైనా జీవితంలో రైతాంగానికి ఆరు గంటలు కరెంటు ఇవ్వగలుగుతామా అని వారికి ఒక కల ఉండేది. ఈరోజు రైతాంగానికి 24గంటల కరెంటు ఇవ్వాలని విద్యుత్తు నిర్ణయం చేసిన మరుక్షణం అందరికంటే ఎక్కువ సంతోషపడింది విద్యుత్తు ఉద్యోగులే. ఇందులో ఎటువంటి సందేహం లేదు. ఆనాడు గ్రామాలలో ఎప్పుడైన పొరపాటున విద్యుత్తు సిబ్బంది విద్యుత్తు వసూలుకు పోతే వారిని గ్రామ పంచాయితీ ఆఫీసులో తాళం వేసి బందించేవారు. రైతాంగానికి వ్యవసాయం వదిలి పెట్టి ఇంకొక ప్రత్యేకమైన పని ఉండేది, అది సబ్‌స్టేషనుకు పోవాలి ధర్నా చేయాలి, అందులో ఎవరో ఒకరు ఆవేశపరులుంటే అక్కడున్న రెండు మూడు కుర్చీలు ఇరగ్గొట్టాలి కేసుల పాలు కావాలి. అప్పుడున్న రైతాంగం పరిస్థితి ఇది వాస్తవం కాదని చెప్పమనండి.

ఒకవైపు ఇప్పుడున్న ముఖ్యమంత్రి గారి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉపముఖ్యమంత్రి గారీ పార్టీ ధర్నాలు చేసింది, రాస్తారోకోలు చేసింది ఇదే సభలోకి మక్క కంకులు, జొన్న కంకులు, వరి కంకులు, ఎండిపోయిన వరి కంకులు, పత్తి చేను తీసుకొని వచ్చారు. ఉపముఖ్యమంత్రిగారి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగారి పార్టీ అదే పని చేసింది. ఈ సభలో అవి నిత్యకృత్యాలుగా ఉండేవి నేను చెప్పేది అబద్ధం అయితే ఇదే సభలో రికార్డులు ఉంటాయి పరిశీలించవచ్చు. వేరెవరో పాత్రదారులు కాదు, వీరే ప్రత్యక్ష సాక్షులు. అంతేకాకుండా వారే చెప్పినట్టు విద్యుత్తు అనేది ఈరోజు మన జీవితంలో అంతర్భాగమైనది, విద్యుత్తు లేకుండా ఒక్క అడుగు ముందుకు వేసే పరిస్థితి లేదు, రాత్రి పడుకునే ముందు స్విచ్ టచ్ చేయాలి, తిరిగి పొద్దున లేవగానే అదే

స్విచ్ టచ్ చేయాలి. ఇంతగా భాగమైపోయింది విద్యుత్తు మన జీవితంలో. విద్యుత్తు రంగాన్ని బాగు చేయకుండా మేము బాగు పడ్డాము, అభివృద్ధి చెందాము అని ఎవరైనా అనుకుంటే చాలా అమాయకత్వం అవుతుంది. అటువంటి పరిస్థితులలో విద్యుత్తు రంగంపై దృష్టిసారించి గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణం మొట్టమొదటగా నియమించుకున్నది సి.ఎమ్.డిలను. మన విద్యుత్తు సంస్థలకు అనుబంధమైన సిఎమ్‌డీలను నియమించుకోవడం ద్వారా అందులో కూడా మన తెలంగాణ మీద ప్రేమ ఉన్నవారు, అవగాహన ఉన్న వారిని, మన డిపార్టుమెంటు నుండి వచ్చిన వారిని తీసుకోవడం ఉపయోగమని పూర్తిగా మన వాళ్లను తీసుకోవాలని మన గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న మొట్టమొదటి నిర్ణయం, మొట్ట మొదటి ఆలోచన, ఈ రోజు విద్యుత్తు వెలుగులు నింపడానికి కారణం అయ్యింది. గౌరవ కేసిఆర్ గారు ఆరోజు కూర్చొని చర్చ మొదలు పెడితే రెండురోజులు, మూడురోజులు దానిపైన వర్క్‌షాప్ కండక్ట్ చేశారు, అప్పటికే ముఖ్యమంత్రిగారికి పూర్తి అవగాహన ఉంది. 1985లో వారు ఎమ్మెల్యే అయినప్పటి నుండి సిద్దిపేటలో వచ్చిన విద్యుత్తు కష్టాలు, దానిపైన వారు చేసిన ఆలోచనలు, అప్పుడు ఉన్న అధికారులతో, అందులో ఉన్న సీనియర్లతో చర్చలు చేయడం వల్ల వారికి పూర్తి అవగాహన వచ్చింది.

11.40 ఉ. వెంటనే విద్యుత్తును ఎక్కడో ఒక చోట తెద్దాము, గ్రిడ్ అనుసంధానం కూడా స్పీడప్ చేద్దాం, అప్పటికే గ్రిడ్ అనుసంధానానికి కేంద్రం నుంచి అవకాశం వచ్చినా , ఇక్కడ ఉన్న సమైక్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు దాని పట్ల కొంత నిర్లక్ష్యం వహిస్తే కూడా ఆ ముఖ్యమంత్రి గారి ఛాంబర్ ముందు హరీష్ రావు, కెటిఆర్, ఇతర శాసన సభ్యులందరూ వెళ్లి ఈ విషయంలో గొడవ చేసిన విషయం కూడా రికార్డులల్లో ఉంది. ముందుగా దానిని పూర్తి చేసుకుందాము, భారతదేశంలో ఇతర ప్రాంతాలలో కొంత లభ్యత ఎక్కువగా ఉంది, మన దగ్గర వెంటనే ఉత్పత్తి చేయడం కష్టమని ఛత్తీస్‌ఘడ్ నుంచి విద్యుత్తును తీసుకోవడానికి అవకాశం ఉందని ఆ లైన్ వెంటనే పూర్తి చేసుకోవడానికి, భూసేకరణ సమస్యలను కూడా స్వయంగా ఆనాటి ముఖ్యమంత్రిగారు ఇక్కడ నుంచి కో–ఆర్డినేట్ చేసి, ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ అక్కడ ఉండే స్థానిక శాసన సభ్యులను ఆయా జిల్లాలకు సంబంధించిన మంత్రులను కూడా ఒప్పించి అవి పూర్తి చేయడానికి, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడంతో ముందుగా ట్రాన్స్‌మిషన్ సిస్టమ్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లను వెంటనే అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది.

ఈ పరిస్థితులలో మనం ఏం చేయాలి? సంస్థల దగ్గర డబ్బులు లేవు, అప్పటికే అప్పుల్లో ఉన్న విషయం మనకు తెలుసు, ఎందుకంటే స్వయంగా వారు ఇచ్చిన, దాంట్లో కూడా ఉంది, ట్రాన్స్‌కో రూ.8,000 కోట్ల అప్పుల్లో ఉంది, SPDCL, NPDCL కూడా ఎన్ని వేల కోట్ల అప్పుల్లో ఉందో మన దగ్గర లెక్క ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో వాటిని అభివృద్ధి చేయాలంటే అప్పు తేవడం తప్ప మనకు ఇంకో మార్గం లేదు, it is very clear. కాబట్టి తప్పకుండా విద్యుత్తు సంస్థలు, భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న REC, FPCల వద్ద డబ్బులు ఉన్నాయి, వారు అప్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు, అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు మరింత... వాళ్ల ద్వారానే అప్రోచ్ అయ్యి లోన్ తీసుకొచ్చి పనులు ప్రారంభించాము. మొట్టమొదటగా అందుబాటులో ఉన్న సిస్టమ్‌తో గృహ వినియోగాలకు, వాణిజ్య వినియోగానికి వెంటనే 24 గంటలు విద్యుత్తును అందుబాటులోకి తీసుకొచ్చాము, ఆ తరువాత పారిశ్రామిక రంగానికి కూడా 24 గంటలు విద్యుత్తును అందుబాటులోకి తీసుకురాగలిగాము. ఒక్క సంవత్సరంలోపే ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లను అభివృద్ధి చేసుకొని వ్యవసాయ రంగానికి కూడా వరుసగా 6 గంటల విద్యుత్తు ఇవ్వడానికి కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేసుకున్నాము. రెండో సంవత్సరానికి ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లను మరింత అభివృద్ధి చేసుకొని 9 గంటలపాటు వ్యవసాయానికి విద్యుత్తు ఇవ్వగలిగాము. తొమ్మిది గంటలకు పెంచి రెండు సంవత్సరాలలోనే రైతాంగానికి కూడా 24 గంటల విద్యుత్తును అందుబాటులోకి తీసుకురావాలని దానికి తగ్గ ఏర్పాట్లను కూడా చేశాము. మూడవ సంవత్సరం ప్రారంభమైన తరువాత మొదటగా పైలెట్ ప్రాజెక్టు కింద రెండు జిల్లాలల్లో 24 గంటల విద్యుత్తును అందుబాటులో పెట్టాము, 24 గంటల విద్యుత్తు

విజయవంతమైన తరువాత రాష్ట్రమంతా రైతులకు 24 గంటల విద్యుత్తును అందుబాటులో తీసుకురావడానికి అవకాశాలను మెరుగుపరిచాము. దీని కోసం మేము అభివృద్ధి చేసిన.. ప్రభుత్వం ఖర్చు చేసిన డబ్బులు, దానికి కావాల్సిన అభివృద్ధి అంశాలను ఈ సభ ముందు ఉంచాము.

2014వ సంవత్సరంలో థర్మల్ విద్యుత్తులో కాంట్రాక్టు కెపాసిటీ 7,778 మెగావాట్లు, ఆ రోజుకే దాదాపుగా 14,000 మెగావాట్లకు తీసుకువచ్చాము, ఇవ్వాళ దాన్ని 18,567 మెగావాట్ల కాంట్రాక్టు కెపాసిటీతో విద్యుత్ సంస్థలు బ్రహ్మాండంగా నడుస్తున్నాయి. ఇటీవల 15,440 మెగావాట్లకి పైగా పీక్ డిమాండ్ వస్తే ఒక్క నిమిషం కూడా విద్యుత్తు కోత లేకుండా అందించే స్థితికి చేరుకున్నాము. ఇది TS TRANSCOలో మేము చేసిన ఆస్తుల అభివృద్ధి... తెలంగాణలో 2014 నాటికి 400 కె.వి సబ్ స్టేషన్లు 6 ఉన్నాయి, ఈ రోజు 25 అయ్యాయి, 400 కె.వి సబ్ స్టేషన్లు 19కి పెంచాము అంటే 300 శాతం పెంచాము. 220 కె.వి సబ్ స్టేషన్లు 51 ఉంటే ఇవ్వాళ 103 చేశాము 52 పెంచి 100 శాతం చేశాం. 113 కె.వి సబ్ స్టేషన్లు 176 నుంచి 250 చేశామంటే 74 పెంచాము. మొత్తం EHT సబ్ స్టేషన్ 233 నుంచి 378కి పెంచాము. EHT లైన్లు 16,379 సర్క్యూట్ కిలో మీటర్లు ఉంటే ఇవ్వాళ 27,000 సర్క్యూట్ కిలో మీటర్లకు అంటే 11,607 సర్క్యూట్ కిలో మీటర్ల లైన్లను కొత్తగా అభివృద్ధి చేశాము. ట్రాన్స్‌ఫర్మేషన్ కెపాసిటీ గతంలో 14,973 ఎమ్.వి ఉంటే ఇవ్వాళ 39,345 ఎమ్.వికి పెంచాము, అంటే 40,000 మెగావాట్ల సరఫరాకు కావాల్సిన పద్ధతులలో అభివృద్ధి చేశాము.

డిస్కంలకు సంబంధించి 2014లో 33 కె.వి సబ్ స్టేషన్లు 2,138 ఉంటే, ఈ రోజు 3,200లకు పెంచాము, అంటే 33 కె.వి సబ్ స్టేషన్లు 1,060 పెంచుకున్నాము. గతంలో 4,89,000 కి.మీ పొడవు 33 కె.వి, 11 కె.వి, ఎల్‌టీ లైన్లు ఉంటే ఈ రోజు 6,72,000 కిలో మీటర్లకు వాటిని పెంచుకోగలిగాము. గతంలో పిటిఆర్‌లు 3,272 ఉంటే 5,672 అంటే దాదాపు 2,400 పిటిఆర్‌లను పెంచాము. డిటిఆర్ 4,67,000 ఉంటే 8,56,000 డిటిఆర్‌లను ఇవ్వాళ మేము ఇవ్వగలిగాము. 3,89,000 డిటిఆర్‌లు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఇవ్వగలిగాము. ఇవి మొత్తం కూడా వ్యవసాయానికి సంబంధించినవి గతంలో 19 లక్షల కనెక్షన్స్ ఉంటే ఇవ్వాళ దాదాపు 27 లక్షల 50వేలకు తీసుకురాగలిగాము. ఈ రకంగా ట్రాన్స్‌మిషన్, డ్రిస్టిబ్యూషన్ సిస్టమ్‌లను అభివృద్ధి చేసుకోడానికి మేము పెట్టుబడిని తెచ్చాము. ఎందుకంటే ఎండ్ రిజల్ట్స్ కావాలంటే, ఎండ్ పాయింటుకు విద్యుత్తు చేరాలంటే జనరేషన్ స్టేషన్లల్లో ఉత్పత్తి అయ్యే విద్యుత్తు కేవలం స్విచ్‌యార్డ్ వరకే వస్తుంది, అక్కడ నుంచి 33 కె.వి లైన్ల వరకు ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ తీసుకువస్తుంది, ఆ తరువాత డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు విద్యుత్తును పంపిణీ చేస్తాయి. ఇవి జరగాలంటే డబ్బులు లేకుండా ఊరికనే వాటంతట అవి జరిగేవి కాదు, మీరు అప్పు తెచ్చారు అంటున్నారు, అప్పు తెచ్చాము, తెచ్చిన అప్పులో సగానికి పైగా తీర్చాము.

2014లో తెలంగాణకు ఇచ్చిన రూ.22,000 కోట్లను తీసేస్తే ఇవ్వాళ మేము తెచ్చిన అప్పులో సగం పైగా అప్పును తీర్చేశాము. ఒక వైపు ఆస్తులు అలాగే ఉన్నాయి, మేము తీసుకొచ్చిన అప్పులు కూడా తీర్చాము, దాదాపు రూ.50,000 కోట్లకు పైగా అప్పులను మేము తీర్చామని చెప్పడానికి మాకెలాంటి సందేహం లేదు. తప్పకుండా చేయాల్సిన పని ఇది. మీలాగే మేము కూడా కూర్చుంటే అప్పు అయితే ఎట్లా అని భయపడితే ఈ రాష్ట్రం ఇట్లా ఉండేది కాదు. ఇవ్వాళ భారతదేశానికి ఎవరైనా అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు రావాలి, పరిశ్రమలు పెట్టాలి అంటే చక్కగా కనిపించేది తెలంగాణ, హైదరాబాద్ మాత్రమే. దానికి కారణం మనం ఇచ్చిన 24 గంటల నిరంతర విద్యుత్తు ప్రధానమైన కారణం, దానికి మిగతా అన్ని అంశాలు జోడైనప్పటికి మన

నాయకత్వం, మన మీద ఉన్న విశ్వాసంతోపాటు ప్రధానమైనది విద్యుత్తు, నీళ్లు అన్న విషయం మనందరికీ కూడా తెలుసు. హైదరాబాద్ నగరం ఇవ్వాళ ఇంత నిమ్మలంగా ఉందంటే 24 గంటల విద్యుత్తుతోపాటు, నీళ్ల అందుబాటులోకి తీసుకురావడం ప్రధానమైందనేది మనకు తెలుసు. ఇవ్వాళ మంచినీళ్లు కావాలన్నా, విద్యుత్తు కావాలన్నా, తెలంగాణలో వ్యవసాయం జరగాలన్నా, విద్యుత్తు కావాలి. తెలంగాణలో విద్యుత్తు లేకుండా వ్యవసాయం జరిగే పరిస్థితి లేదు, మనకు ఉన్న టెరైన్ ప్రకారం లిఫ్ట్ ఇరిగేషన్లే మన బ్రతుకు కాబట్టి మొట్టమొదటగా విద్యుత్తు రంగాన్ని అభివృద్ధి చేసుకోవాలని కెసిఆర్‌గారు దాన్ని దృష్టిలో పెట్టుకొని భారతదేశంలో తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపింది అంటే అది విద్యుత్తు రంగమని ప్రతి ఒక్కరికీ తెలుసు. తెలంగాణ ఏర్పాటైననాడు ఏం పరిస్థితులు ఉన్నాయో చెబితే ఎందుకో నీళ్లు ఆగమాగం అవుతున్నారు. 2014లో కేవలం ఐదారు వేల మెగావాట్ల విద్యుత్తు మాత్రం అందుబాటులో ఉంది. అంటే అప్పటికే 2,700 లోటు ఉంది. పునర్విభజన చట్టంలో మనకు 53.5 శాతం ఇవ్వాలని చెప్పినప్పటికి కూడా ఆ రోజున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించకపోవడమే కాకుండా ద్రోహం చేసే పద్ధతుల్లో మనకు ఉన్న సీలేరు పవర్ ప్రాజెక్టును కొట్టేయడానికి అవసరం లేకున్నా ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను పక్క రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కేంద్రంలో ఉన్న పలుకుబడిని ఉపయోగించి వాటిని బలవంతంగా తీసుకెళ్లి కేవలం మన విద్యుత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని, తెలంగాణ రాష్ట్రం మళ్లీ ఆగం కావాలి, తెలంగాణ ఎందుకు తెచ్చుకున్నామన్న పరిస్థితి తేవాలని ఉద్దేశ పూర్వకంగా, కుట్రపూర్వకంగా చేసిన పని వల్ల మనకు ఇబ్బంది ఎదురైంది. దానితోపాటు మనకు ఇవ్వవలసిన 1,700 మె.వా విద్యుత్తును, మన వాటా కింద ఇవ్వకుండా ఇతర జనరేటింగ్ స్టేషన్లను ఇచ్చి... ప్రైవేటు వారి నుంచి విద్యుత్తును కొనడానికి ప్రయత్నం చేస్తే వారిని కూడా పిలిచి భయపెట్టి మీరు తెలంగాణకు విద్యుత్తు అమ్మకూడదని చెప్పి వాళ్లను కూడా ఇబ్బంది పెట్టిన సందర్భం ఉంది.

11.50 ఉ. ఇవ్వాళ ముఖ్యమంత్రిగారు సభలో లేరు గాని వారు అప్పుడు అదే పార్టీలో ఉన్నారు. అటువంటి పరిస్థితులలో వాటన్నింటిని ఎదుర్కొని తట్టుకొని తెచ్చుకున్న తెలంగాణను నిలబెట్టుకోవాలి, ఎన్నో ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం, 60 సంవత్సరాలు ఎంత దెబ్బతిన్నాం, 60 సంవత్సరాలు నష్టపోయిన దానిని ఎంత వీలైతే అంత తొందరగా సరిచేసుకోవాలనే ఉద్దేశంతో ఆరోజు కేసీఆర్ గారు మెరుగైన చర్యలన్నింటిని తీసుకోవడం జరిగింది.

అప్పులకు సంబంధించి దేశంలో మన రాష్ట్రం ఒక్కటే తప్పులు చేసినట్లు, భారతదేశంలో ఏ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు, ఏ ఇతర కంపెనీలు చేయనట్లుగా చాలా విచిత్రమైన వాదనను తీసుకొస్తున్నారు. ఇవ్వాళ మనం చేసిన పని ఈ దేశంలోనే మొత్తం రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడే పద్ధతుల్లో తీసుకున్న చర్యలని నేను తెలియజేస్తున్నాను. ఈ శ్వేతపత్రంలో కూడా చాలావరకు ఉన్న విషయాలనే తప్పనిసరిగా పొందుపర్చాల్సి వచ్చింది. అగ్రికల్చర్‌కు యావరేజ్ సప్లై ఆరు గంటలే ఇస్తున్నామనే విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అదే విధంగా గృహ వినియోగాలకు కావచ్చు, పారిశ్రామిక అవసరాలకు కావచ్చు విద్యుత్తును ఇవ్వలేకపోయామనే విషయాలను కూడా వారే స్పష్టంగా అంగీకరించారు. ఇందులో ఫైనాన్స్‌కు సంబంధించి ఎక్కడ కూడా పెద్ద తేడాలేమీ లేవు. డిస్కంలకు సంబంధించి చాలా స్పష్టంగా చెల్లింపులున్నాయి, రాబడులు కూడా ఉన్నాయి. ఒక ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌కు అదొక నిరంతర ప్రక్రియ. అందులో ఎటువంటి అనుమానానికి ఆస్కారం లేదు. విద్యుత్తు మెయింటెనెన్స్‌కు సంబంధించి వారేదైతే పాసింగ్ కామెంట్స్ చేశారో అవి పూర్తిగా అవాస్తవం. ఒక పథకం ప్రకారం ఒక ప్రణాళికా బద్ధంగా మనం అభివృద్ధి చేశామనే విషయాన్ని అనేక సందర్భాలలో ప్రూవ్ చేయడం జరిగింది. ఆరోజు క్యాండర్ కెపాసిటీ 7,778 అయితే ఇవ్వాళ 19,475 అంటే 150శాతం అభివృద్ధి చేశాము.

సోలార్‌లో కూడా ఆరోజు 74 మెగావాట్లు ఉంటే ఈరోజు అది 6,123మెగావాట్లకు పెంచడం జరిగింది. మ్యాగ్జిమం డిమాండు ఆరోజు 5,651 మెగావాట్లుంటే ఇవ్వాళ 15,497 మెగావాట్లు. ఆరోజు 5,651 ఉన్ననాడు 2700 మెగావాట్ల లోటు ఉన్నది. ఇవ్వాళ ఒక్కటి కూడా లోటు లేకుండా మనం ఇంకా పైననే ఉన్నాము. ఇవ్వాళ 15,497 మెగావాట్ల పీక్ డిమాండు ఉంటే 19,475 మెగావాట్ల కాంట్రాక్ట్ కెపాసిటీలో ఉన్నాము. ఆరోజు మ్యాగ్జిమం కంజంప్షన్ కూడా 128 మిలియన్ యూనిట్లు అయితే నేడు ఒక్కరోజు 298 మిలియన్ యూనిట్ల డిమాండు వస్తే కూడా ఒక్క నిమిషం కూడా ఎక్కడా పవర్ కట్ లేకుండా అందించడానికి కావలసిన పద్ధతుల్లో అన్ని సంస్థలను తయారు చేసుకున్నాం. పర్ క్యాపిటా విషయంలో కూడా ఆరోజు 1356 యూనిట్లు ఉంటే ఇవ్వాళ 2349 అంటే 73శాతానికి పైగా ఇవ్వాళ మన పర్ క్యాపిటా పెరిగింది. అగ్రికల్చర్‌కు విద్యుత్తు సరఫరాను ఆరు గంటల నుంచి ఇరవై నాలుగు గంటలకు పెంచుకున్నాము.గతంలో విద్యుత్తు వినియోగదారులు ఒకకోటి పదకొండు లక్షలు ఉంటే ఇవ్వాళ ఒకకోటి ఎనభై రెండు లక్షల మంది వినియోగదారులకు ఒక్క నిమిషం కూడా అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించాము. ఉద్యోగులకు సంబంధించి 30వేల మంది శాశ్వత ఉద్యోగులు, 22,700 మంది ఆర్టిజన్లను మనం రెగ్యులేట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి :- అధ్యక్షా, పదే పదే గౌరవ సభ్యులు సభను తప్పుదోవ పట్టించడమే కాకుండా తెలంగాణ ప్రజలను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇరవై నాలుగు గంటల నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేశామని చెప్పడం పచ్చి అబద్ధం. సబ్‌స్టేషన్‌లలో లాగ్ బుక్స్ ఉంటాయి, నేను ఒకసారి బండ సోమారం సబ్‌స్టేషన్‌ను ఇన్‌స్పెక్షన్ చేసిన తరువాత అక్కడ ఉన్న ఎంప్లాయి ఎనిమిదిన్నర గంటల నుంచి పన్నెండు గంటల కంటే ఎక్కువ విద్యుత్తు సరఫరా కావడం లేదు, గత పది సంవత్సరాల నుంచి కూడా ఇదే విధంగా ఉన్నదని చెప్పి నాకు లాగ్ బుక్ ఇస్తే మొత్తం చెక్ చేసి ఆ ఉద్యోగి ఇచ్చిన స్టేట్‌మెంటును కూడా రికార్డు చేయించాను. నేను ఒంటి గంటకు చెక్ చేయిస్తే సాయంత్రం అయిదు గంటలకల్లా తెలంగాణ రాష్ట్రంలోని సబ్ స్టేషన్‌లలో ఉన్న అన్ని లాగ్ బుక్స్ హైదరాబాదుకు వచ్చాయి.

లాగ్ బుక్ అనేది సబ్‌స్టేషన్‌లు కట్టినప్పటి నుంచి అంటే 70 సంవత్సరాల నుంచి మొదలుకొని విద్యుత్తు సరఫరా ఎలా అందించారనేది రికార్డు అవుతుంది. నేను సబ్‌స్టేషన్‌కు వెళ్లానని తెలిసి సిఎండి గారు రఘుమారెడ్డి గారిని నల్గొండకు పంపించి తెల్లారేసరికి నల్గొండ జిల్లాలోని అన్ని సబ్ స్టేషన్‌లలోని లాగ్ బుక్కులను హైదరాబాదు తీసుకొచ్చారు. నిజంగానే ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరవై నాలుగు గంటల నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేస్తే ఎందుకు లాగ్ బుక్కులను దాచిపెట్టారు? కేవలం ఒక్కసారి అది కూడా సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో మాత్రం పదహారు గంటల విద్యుత్తు సరఫరా చేయడం జరిగింది. సబ్ స్టేషన్‌లలో ఉండాల్సిన లాగ్ బుక్కులను ఆయా సబ్‌స్టేషన్‌లలో అందుబాటులో ఉంచాలి. ఎన్నికల ప్రచార సందర్భంగా ఈ బీఆర్ఎస్ నాయకులు 24 గంటల విద్యుత్తు సరఫరా లేదని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు కాబట్టి వారు రాష్ట్రంలో ఎక్కడైనా కరెంటు తీగలను పట్టుకుంటే విద్యుత్తు సరఫరా వస్తున్నదా లేదా అనేది అర్థమవుతుందని అంటే నేను కూడా మంత్రిగారి మాటలను స్వాగతించి సిరిసిల్లలోని కరెంటు తీగలను పట్టుకోవడానికి ఎప్పుడు రమ్మంటే అప్పుడు వస్తానని చెబితే మంత్రిగారు ఏమన్నారంటే.. కాంగ్రెస్ నాయకులందరు సిరిసిల్లకు వచ్చి కరెంటు తీగలను పట్టుకోమనండి పీడ పోతుందని అన్నారు. మేం రైతుల కోసం చనిపోవడానికి కూడా సిద్ధంగా ఉన్నాము గాని అబద్ధాలు మాత్రం మాట్లాడవద్దని చెప్పాను.

విద్యుత్తు రంగం ఎందుకు నష్టమొచ్చిందంటే పవర్‌ను ఎక్కువ రేటుకు కొనుగోలు చేసినందుకు నష్టం వచ్చింది. ఉదాహరణకు మా నల్గొండ జిల్లా నుంచి జగదీష్‌రెడ్డి గారు విద్యుత్తు శాఖ మంత్రిగా ఉండి వీరు చేసిన ఘనకార్యాలకు 29వేల కోట్ల రూపాయలతో యాదాద్రి పవర్ ప్లాంటును 4వేల మెగావాట్లతో మొదలు పెట్టారు. ఇది మొదలు పెట్టి తొమ్మిది సంవత్సరాలైంది. పిఎఫ్‌సి వాళ్లు 16వేల కోట్ల రూపాయలు ఇస్తే ప్రపంచ చరిత్రలోనే అది అతి పెద్ద కుంభకోణం 29

కోట్ల రూపాయలు. బిహెచ్ఇఎల్ మీద నామినేషన్ ఇచ్చిన తరువాత అదే దానిమీద జార్ఖండ్ జెన్‌కోలో టెండర్ అవుతుంటే నేను అక్కడి నుంచి డాక్యుమెంటు తెప్పించి చూస్తే వారికి మనకు 6వేల కోట్ల రూపాయల వ్యత్యాసం ఉన్నది. జెన్‌కో కూడా టెండర్ పిలవాలి, బిహెచ్ఇఎల్ కూడా జార్ఖండ్‌లో పార్టిసిపేట్ చేసింది. అప్పుడు దాని గురించి నేను ఇదే సభలో అడిగితే అప్పటి ప్రభుత్వం మాట్లాడలేదు. దాంట్లో పెద్ద స్కాం జరిగింది. వీరి పాత్ర కూడా ఇందులో చాలా ఉన్నది, అందులో జార్ఖండ్ విద్యుత్తు సరఫరాకు సంబంధించి 10 వేల కోట్ల రూపాయలు తిన్నాడు. నేను చెబుతున్నవన్నీ సాక్షాధారాలతో ప్రూవ్ చేస్తానని ఆన్ రికార్డ్ చెబుతున్నాను. ఇది ఇప్పుడు 50వేల కోట్ల రూపాయలకు పెరిగితే కేవలం 16వేల కోట్ల రూపాయలే టర్బయిన్స్ అండ్ బాయిలర్స్ బిహెచ్ఇఎల్ వాళ్లు చేస్తారు. ఇందులో పనులు ఎవరు చేస్తున్నారంటే సబ్ కాంట్రాక్టరు, మిర్యాలగూడ ఎమ్మెల్యే, అందులోని లీడర్లు కలిసి దోచుకుతిన్నారు, అందుకే డిస్కంలు లాస్‌లోకి వెళ్లాయి. నేను అబద్ధాలు చెప్పడం లేదు, ఆధారాలతోనే చెబుతున్నాను. అసలు టెండర్ పెట్టకుండా కాంట్రాక్టులు ఇవ్వడమనేదే పెద్ద స్కాం.

అసలు ఉచిత విద్యుత్తు సరఫరా అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంటు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వలేదు. రైతులకు 7 గంటల నుంచి 9 గంటల ఉచిత కరెంటు ఇస్తామని ధైర్యం చేసి మేనిఫెస్టోలో పెట్టి ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేదు. అప్పటి మా కాంగ్రెస్ ప్రభుత్వం డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారు సోనియాగాంధీ గారితో కొట్లాడి మేనిఫెస్టోలో పెట్టించి ఉచిత కరెంటు సరఫరా చేస్తామని చెప్పినట్లుగా ఇచ్చి చూపించాము. అంతకు ముందు చంద్రబాబు నాయుడు గారు కరెంటు ఇవ్వడం లేదని మా జూపల్లి గారు కొట్లాడితే 17 రోజులు వారిని జైల్లో పెట్టారు, అప్పుడు మేం ఎమ్మెల్యేలుగా ఉన్నాము. పవర్ పొజిషన్ అప్పుడు ఎలా ఉండేది, మా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ విధంగా ఉండేది? ఒక ఎఫీషియంట్ ఐఏఎస్ అధికారిని జెన్‌కో, ట్రాన్స్‌కో ఎండిగా నియమించాలని మేం ఆలోచన చేస్తున్నాము. ఈ బీఆర్ఎస్ పార్టీ వారు అప్పటికే రిటైర్ అయి పది సంవత్సరాలైన ప్రభాకర్‌రావును సిఎండిగా నియమించారు. అప్పటికే ఆయన వయస్సు 70 సంవత్సరాలు. ఆ తరువాత పది సంవత్సరాలు వారు సిఎండిగా ఉన్నారు. అంటే 80 సంవత్సరాల వయసున్న ఆయన ఇప్పుడున్న కాంపిటీషన్ పోటీలో తట్టుకుంటారా అని అడుగుతున్నాను.

12.00 మ. మా ప్రభుత్వం ఛార్జ్ తీసుకొన్న తెల్లారి వారు రిజైన్ చేశారు. తెల్లారి మేము పిలిస్తే కూడా ఆయన రాలేదు. ఇంత పెద్ద సంస్థను నడిపిన అధికారి మొత్తం దివాళా తీయించి, వారికి దోచిపెట్టారు. దోచిపెట్టి, దోసుక తిని ఈరోజు మాట్లాడుతున్నారు. ఈరోజు మొత్తం సర్వ నాశనం చేశారు. నిన్న సివిల్ సప్లై మంత్రివర్యులు చెప్పారు. అందులో రూ.60,000కోట్లు. ఇవాళ్ల చూస్తే ఇది లాస్ కాదు. Man made mistake అధ్యక్షా.

(బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షాల సభ్యుల నుండి నిరసనలు)

వారు తిన్నది అంతా కక్కిపిస్తాం. వారిని వదిలిపెడతామని అనుకుంటున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఛార్జ్ తీసుకున్న వెంటనే మొదటి సమావేశంలోనే రెవ్యూ చేసుకొని ......

(బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షాల సభ్యుల నుండి నిరసనలు)

అధ్యక్షా, వారు కరప్షన్ అంటే భయపడుతున్నారు. వారు ఎలా అంటే, దొంగలు ఎవరంటే భుజాలు తడుముకుంటున్నారు అన్నట్లు. అధ్యక్షా, ఇది ముఖ్యమైన అంశం. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సంబంధించిన అంశం. గౌరవ సభ్యుడు ఈరోజు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు కాబట్టి, చెబుతున్నాను. వారు విద్యుత్ పది, పన్నెండు గంటల కంటే ఎక్కువ ఇవ్వలేదు. వాళ్లు ఇరవై నాలుగు గంటలని మభ్యపెట్టారు సార్. తొమ్మిది గంటలకంటే ఎక్కువ ఇవ్వలేదు. వారు చెప్పిన మాటలన్నీ పూర్తిగా రికార్డ్స్ నుండి తొలగించాలి.

మిస్టర్ స్పీకర్ :- మంత్రి గారు పూర్తి చేయండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి :- 24 గంటలు అన్నారు. లాగ్‌బుక్స్ పంపించాలి సార్. లాగ్‌బుక్‌లో ఉన్నాయి కదా. దీనిమీద వారిని మాట్లాడమని చెప్పండి. జగదీశ్ రెడ్డి గారు, గౌరవ సభ్యులు, వాళ్ల ఎమ్మెల్యేలు తిన్న దానిమీద తప్పకుండా ఎంక్వైరీ చేపిస్తాము. ఎంక్వైరీ చేపించాలని మా ముఖ్యమంత్రి గారిని కోరుతాము. రూ.20,000కోట్ల స్కాం అది.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు వారు మాట్లాడిన ప్రతి విషయంలో సిట్టింగ్ జడ్జీతో విచారణ చేపిస్తారా? జుడీషియల్ కమిషన్‌తో విచారణ చేపిస్తారా? వెంటనే విచారణకు ఆదేశించాలని సభ ద్వారా కోరుతున్నాను. వెంటనే వారు చేసిన ప్రతి ఆరోపణ పైన సిట్టింగ్ జడ్జీతోనా, కమిషన్‌తోనా ప్రభుత్వ విజ్ఞతకు వదిలిపెడుతున్నాను. ప్రతిదానిపైనా వెంటనే విచారణ ప్రారంభించాలి. అయితే దాంట్లో దోషులు ఎవరైతే వారికి శిక్ష పడాలి. లేదా ఆధారాలు లేకుండా, అసంబద్ధమైన ఆరోపణలు చేసిన వారికి శిక్ష పడాలి. తప్పకుండా ఇది తేలాలని విజ్ఞప్తి చేస్తున్నాను. సభ ద్వారా ప్రజానీకానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇటువంటివి చాలా సందర్భాల్లో బయట మాట్లాడుతుంటే విన్నాను నేను. ఏ ఒక్క రోజు కూడా ఇటువంటి విషయాలపై నేను రియాక్ట్ కాలేదు. ఇవన్నీ కూడా పనికిమాలిన మాటలు. అర్థంలేని ఆధార రహిత మాటలు. కాబట్టి, రికార్డ్స్‌లోకి రావాలనే నేను ఇన్ని రోజులు వెయిట్ చేశాను. గత ఐదు సంవత్సరాలుగా రికార్డ్స్‌లోకే రావాలని నేను వెయిట్ చేస్తున్నాను. రికార్డ్స్‌లోకి వచ్చారు, తప్పకుండా దీనిపైన చర్య తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఇక వారు చెప్పిన అసలు విషయానికి వస్తున్నాను. వ్యవసాయానికి సరఫరా చేసే విషయంలో వారన్న మాటలన్నీ కూడా వారి ఉప ముఖ్యమంత్రి గారికే వర్తిస్తాయి తప్ప, నాకు వర్తించవు. ఎందుకంటే, వారిచ్చిన శ్వేత పత్రంలోని 18వ పేజీలో average supply hours 19.22 hours అని వారే స్వయంగా ఇచ్చారు. ఎప్పుడు కూడా పది, పన్నెండు గంటలు రాలేదని వారి సహచర ఇంకొక మంత్రి గారు మాట్లాడారు. దీనిపైన కూడా చర్యలు తీసుకోవాలని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ భట్టి విక్రమార్క మల్లు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, మేము శ్వేత పత్రంలో కొంత సమాచారం ఇచ్చాం. కానీ, వారు చెప్పినట్లుగా 24 గంటలు కరెంట్ ఇచ్చారని అందులో ఎక్కడా చెప్పలేదు. నీతి ఆయోగ్ వారు వచ్చి చెప్పారు. ఈ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేకుండా ఈ రాష్ట్రంలోనే 24 గంటలు విద్యుత్ ఇచ్చిందని నీతి ఆయోగ్ సర్టిఫై చేశారని ఇందాక వారు చెబుతున్నారు. సరే, సమాధానం చెప్పినప్పుడు నేను మాట్లాడుదామని కూర్చున్నాను. ఈ రకంగా సభను తప్పుదోవ పట్టించేట్లు ...

(సభ్యులు శ్రీ పైడి కౌశిక్ రెడ్డి తన సీటు నుండి లేచి ముందుకు వచ్చారు. ఇతర బిఆర్ఎస్ సభ్యుల నుండి నిరసనలు)

అధ్యక్షా, దయచేసి వారిని కూర్చోమని ఆ గౌరవ సభ్యుడి (శ్రీ పాడి కౌశిక్ రెడ్డి)కి చెప్పండి. గౌరవ సభ్యుడికి చెప్పండి, సభ మొదలైనప్పటి నుండి చూస్తున్నాను. పదే, పదే తను కుర్చీలోంచి లేచివచ్చి ఇదేదో మార్కెట్‌లో జనంమీద పడిపోయి దాడి చేయడానికి పోయినట్లుగా ఉన్న ఈ కార్యక్రమాన్ని చూస్తూ ఉంటే ఇది సభకి శోభను ఇవ్వదు. సభలో కొన్ని సంప్రదాయాలు, నిబంధనలు ఉంటాయి. వారు చెప్పాలనుకున్నది చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :- కౌశిక్ రెడ్డి గారు, సభా మర్యాదను కాపాడండి. మళ్లీ, మళ్లీ చెబుతున్నాను. వెల్‌లోకి వచ్చే ప్రయత్నం చేయకండి.

శ్రీ భట్టి విక్రమార్క మల్లు :- ఇంత స్పష్టంగా చెప్పినా, అడ్డగోలుగా లేచి ఉరికిపిస్తే ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరు. ఇక్కడ ఉన్నవారంతా సీనియర్ శాసనసభ్యులే. అందరికీ తెలుసు, వాస్తవాలే మాట్లాడుతుంటారు. దయచేసి సభ్యుడిని త్వరగా ముగించమని చెప్పండి. ఇప్పటికే సమయం చాలా ఇవ్వడం జరిగింది. వారు లేవనెత్తిన అన్ని అంశాలకి, మేము మాట్లాడినప్పుడు సమాధానం చెబుతాము.

SRI D. SRIDHAR BABU :- Sir, I want to set the record straight. అధ్యక్షా, సగటున సరఫరా గంటలకు సంబంధించి 2023-24లో 19.22 hours.

(బిఆర్ఎస్ సభ్యుల నుండి సగటు అంటే అర్థం ఏమిటో చూడండి అంటూ నిరసనలు చేశారు.)

చూడండి, ఏప్రిల్ నుండి నవంబర్.... దాంట్లో కూడా చూడండి. పీక్ అవర్స్ ఎప్పుడు ఉంటాయి. ఆ పీక్ అవర్స్‌లో కనీసం 16 గంటలు కూడా ఇవ్వలేదు. దాని మ్యాప్ కూడా పెట్టాం, అందరూ చూడాలని కోరుతున్నాను. సగటున ఏప్రిల్ నుండి నవంబర్ మధ్య యావరేజ్‌గా మొత్తం పది సంవత్సరాలపాటు 19 గంటలు ఇచ్చావమనే ఒక అభిప్రాయాన్ని సభ ద్వారా చెప్పే ప్రయత్నం చేస్తున్నారో,

అది తప్పు అని చెబుతున్నాము. I just want to set the record straight.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, మంత్రులు వారు మాట్లాడే తీరు చూసి ప్రజలు ఏమనుకుంటారో అని కొంత ఇబ్బంది పడుతున్నారు. ఒక మంత్రికి, మరో మంత్రికి సంబంధం లేకుండా మాట్లాడుతున్నారు. Average అంటే ఏమిటీ సార్? యావరేజ్ అంటే ఏమిటీ చెప్పండి ఒకసారి. యావరేజ్ అంటే, రోజుకు 24గంటలే ఉంటుంది. వారు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే, రోజుకు 24 గంటలే ఉంటుంది ఎప్పుడైనా. రోజుకు 28 గంటలో, 30 గంటలో ఉండదు. ఒకరోజు 12 గంటలు ఇచ్చి, మరో రోజు 30 గంటలు ఇస్తే యావరేజ్ 19 గంటలు వస్తుందేమో గానీ, ఎన్ని గంటలు రోజుకు ఇస్తే యావరేజ్ 19 గంటలు అవుతుందో వారు లెక్క చెప్పాలి. వారికి ఎవరికైనా అవగాహన ఉంటే, ఈ మంత్రిగారో, ఆ మంత్రిగారో ఎవరు చెబుతారో వారే ఆలోచించుకోవాలి. లేదూ అంటే వారు వ్రాసిన శ్వేతపత్రమే అబద్ధమనే విషయం, అవాస్తవాలతో కూడుకున్న శ్వేతపత్రాన్ని రిలీజ్ చేశామనే విషయాన్ని వారు ఒప్పుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ భట్టి విక్రమార్క మల్లు :- సార్, జగదీశ్ రెడ్డి గారు గట్టిగా గొంతు చించుకొని అరిస్తే అబద్ధాలు నిజం అయిపోవు. మేము ఏమి చెబుతున్నాం. 24 గంటలు ఎక్కడా మెన్షన్ చేయలేదని చెబుతున్నాం. 24 గంటలు పవర్ ఇచ్చినట్లుగా ఎక్కడా మెన్షన్ చేయలేదు, వారు ఇవ్వలేదు కూడా.

12.10 ప. 24 గంటలు పవర్ ఇచ్చినట్టుగా మేమెక్కడా మెన్షన్ చేయలేదు. మీరు మాట్లాడితే సభను తప్పుదోవ పట్టిస్తారు. రాష్ట్రాన్ని తప్పుదోవ పట్టిస్తారు. నీతి, న్యాయం చెపుతున్నాం అంటారు. ఏ పేజీలో 24 గంటల పవర్ ఇచ్చారని చెప్పాము. మీరు 24 గంటలు పవర్ ఎక్కడా ఇవ్వలేదు. పదేపదే అబద్ధాలు ఎందుకు చెపుతారు.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- మేము స్పష్టంగా మా పక్షం నుంచి డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికైనా మీ మంత్రులందరూ ఒకసారి కూర్చుని మాట్లాడుకోండి. ఎన్ని గంటలు కరెంటు ఇచ్చారని మీరు చెప్పదలచుకున్నారో స్పష్టంగా చెప్పండి. ఈ శ్వేత పత్రాన్ని మార్చుకుని మరొక శ్వేతపత్రమైనా విడుదల చేయండి. మీరందరు మంత్రులు మాట్లాడుకున్నాక చేయండి. లేకపోతే ప్రజల ముందు పలుచన అవుతారు.

అధ్యక్షా, భట్టిగారు కావచ్చు, శ్రీధర్‌బాబుగారు కావచ్చు, మేము ఒక్కరోజైనా వాళ్ళకు ప్లకార్డు పట్టుకునే అవకాశం ఇచ్చామా? ఒక్క జొన్న కంకినో, ఇంత వరి కంకులనో తీసుకువచ్చే అక్కర ఒక్కరోజైనా వారికి రానియ్యలేదు. ఆ రకంగా ఇచ్చాము కాబట్టే వీళ్ళు ప్లకార్డులు పట్టుకుని రాలేదు. రైతులకు ఒక ఎకరం కాదు, ఒక మడి ఎండిపోయినా సరే రైతాంగం రోడ్డుమీదకు వచ్చేవాళ్ళు. ఈరోజు సోషల్ మీడియా బ్రహ్మాండంగా యాక్టివ్‌గా వుంది. ఏ పల్లెల్లో, ఏ మారుమూలలనో, ఏ పొలాల్లో, ఏ అడవుల్లో చూసినా సోషల్ మీడియాని స్పష్టంగా వాడుతున్నారు. అలా జరిగితే ఆ రైతులే సోషల్ మీడియాలో పెట్టి ఉండేవాళ్ళు. కెటిఆర్‌గారే కాదు నేను కూడా ఛాలెంజ్ చేశాను. ఎవరైనా ఈ రాష్ట్రంలో ఈ సమయంలో విద్యుత్ అందుబాటులో లేదు అని చెప్పదలచుకుంటే వెళ్ళి ఒక వైరు పట్టుకుని వీడియో తీసి పంపండి, చర్యలు తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామనే మాట నేను ఆరోజు ప్రకటించాను. ప్రక్క రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చి మాట్లాడితే కూడా ఆ ఈ విషయాన్ని మేము ప్రస్తావించాము. నేను అదే విషయం కూడా చెప్పాను. మీ రాష్ట్రానికి కూడా నేను వస్తాను, 19 గంటలు వైరు పట్టుకుని మీరు నిలబడతారా ఛాలెంజ్ చేయండి అని నేను అడిగాను.

ఈరోజు వీళ్ళు మాట్లాడితే, వీళ్ళది వీళ్ళకే స్పష్టత లేక ఏదో చెప్పాలి, తప్పించుకోవాలి .. దేనికొరకు వీళ్ళు ప్రయత్నం చేస్తున్నారు? మేము ఒకటే మాట చెపుతున్నాం. మేము అధికారంలోకి వచ్చిన రోజు ఉన్న స్థితి నుంచి మెరుగుపరిచాం. మేము అధికారంలోకి వచ్చే రోజు రైతులకు మూడు నాలుగు గంటలకంటే ఎక్కువ ఇవ్వలేదు. ఇళ్ళకు ఆరు నుంచి ఎనిమిది గంటలు పవర్ కట్స్ ఉన్నాయి. పరిశ్రమలకు పవర్ హాలిడేలు ఉన్నాయి. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క నిమిషం కూడా పవర్ హాలిడే లేదు. విద్యుత్ కోతలు లేవు. ఇప్పటికీ కూడా మేము చెపుతున్నాం. భారతదేశంలో డిశంబరు 3వ తారీఖు వరకు ఒక్క నిమిషం కూడా పట్టణాలలో, గ్రామాలలో ఒక్క నిమిషం కూడా విద్యుత్‌కోత లేకుండా నాణ్యమైన విద్యుత్‌ని అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం

మాత్రమే . పారిశ్రామిక వేత్తలకు ఒక్క నిమిషం కూడా పవర్ హాలిడే ఇచ్చే అక్కర లేకుండా విద్యుత్ సరఫరా చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. రైతాంగానికి వారికి అవసరమైన మేరకు ప్రతి నిమిషం ఎప్పుడంటే అప్పుడు వాడుకోవడానికి విద్యుత్‌ని అందుబాటులోకి తెచ్చిన రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమే అనే విషయాన్ని మేము మళ్ళీ మళ్ళీ చెపుతున్నాము, మీరు ఎక్కడైనా నిరూపించుకోవచ్చు. మేమన్న ప్రతీ మాటకీ కట్టుబడి ఉన్నాం. అందులో సందేహం లేదు.

అప్పుల విషయానికి వస్తే – ఈ సభలో ఉన్న వారందరికీ అప్పులు ఉన్నాయి. నాకు కూడా అప్పు ఉంది. నేను ముగిస్తున్నాను అధ్యక్షా, వారిని ఆగమని చెప్పండి, తరువాత మాట్లాడుకోవచ్చు. వారు మాట్లాడటానికి ఎన్ని గంటలైనా సమయం ఇవ్వండి మాకు కూడా కూర్చునే ఓపిక ఉంది.

ఈరోజు ఈ సభలో ఉన్న పెద్ద మనుషులందరిలో చాలా మందికీ అప్పులు ఉన్నాయి. నాకు ఉన్నాయి, మా సభ్యులకు ఉన్నాయి, గౌరవ ముఖ్యమంత్రిగారికి ఉంది, గౌరవ ఉప ముఖ్యమంత్రిగారికి ఉంది, పొంగులేటి గారికి ఉంది, జూపల్లి గారికి అందరికీ అప్పులున్నాయి. ఆస్తులున్నాయి, అప్పులున్నాయి. అప్పులు చేశామంటే మనమేమన్నా బ్యాడ్ ఫాదర్స్‌మా,. బ్యాడ్ మేనేజర్లమా, మన పిల్లలను చెడగొట్టడానికి అప్పులు తెచ్చామా? దేనికి తెచ్చాము?

ప్రజలు మీకు అవకాశం ఇచ్చారు. మేము బ్రహ్మాండంగా అన్నీ చేసి రడీగా పెట్టాము. 24 గంటలూ అన్ని రంగాలకు విద్యుత్ సప్లై చేయడానికి కావలసిన మొత్తం ట్రాన్స్‌మిషన్ సిస్టంను డెవలప్ చేశాము. డిస్ట్రిబ్యూషన్ సిస్టంను డెవలప్ చేశాం. ఉత్పత్తి విషయంలో కూడా 24 వేల మెగావాట్లు టార్గెట్ పెట్టుకుని చేశాము. ఇప్పటికి 19 వేల మెగావాట్లకు చేరుకుంది. జెన్‌కో అప్పులకు ఇబ్బంది లేదు. వాళ్ళే అవి కట్టుకుంటారు అందులో సందేహం లేదు. చేసిన అప్పుతో అభివృద్ధి చేశాం. అప్పులను అవే సంస్థలు తీర్చుకోవడానికి కావలసిన ఏర్పాట్లు కూడా చేశాం. ఇంత స్పష్టంగా ఉంది. ప్రజలు ఏదో మీరు మంచిగా వ్యవసాయం చేస్తారని నమ్మి మీకు అవకాశం ఇచ్చారు. మరి కట్టండి నాగలి. అన్నీ తయారు చేసి పెట్టాము. భూమి పెట్టాం, నీళ్ళు పెట్టాం, విద్యుత్ ఇచ్చాం, మరి ఎందుకు నాగలి కట్టరాకనా? అరక కట్టరాకనా? కాడి పెట్టరాకనా? ఎందుకు భయపడుతున్నారో, దాన్నుంచి తప్పించుకోవడానికి ఏదో అప్పులు, అప్పులు అని మాట్లాడుతున్నారు. అందరికీ అప్పులు ఉన్నాయి, అన్ని సంస్థలకు ఉంటాయి. అప్పులేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. ఈరోజు భారతదేశానికే కోటి 55 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉంది. ప్రతి రాష్ట్రానికి ఉంది. నేను చెప్పదలచుకుంటే రాజస్థాన్ లోటులో ఉంది, కర్ణాటక పవర్ విషయంలో లోటులో ఉంది.

మిస్టర్ స్పీకర్ :- జగదీష్ రెడ్డి గారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, నేను సబ్జెక్టు మాత్రమే చెప్తున్నాను. నేను ఎక్కడా కూడా డీవియేట్ కాలేదు. నేను ఇక్కడ రాజకీయలు మాట్లాడలేదు. అధ్యక్షా, తమరు దయచేసి అర్థం చేసుకోండి., నేనెక్కడా రాజకీయ విమర్శలు చేయలేదు. మేము చేసిన విషయాలను మాత్రమే చెప్పాను. మధ్యలో సభ్యులు ఇంటరప్ట్ చేసినపుడు దానికి కూడా నేను మంచిగా స్పందించాను. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయండని చెప్పాను. ఒక ప్రభుత్వ రంగ సంస్థ ఇంకో ప్రభుత్వ రంగ సంస్థకి అందించింది.

వారు నిన్న బి.హెచ్.ఇ.ఎల్‌ని మేమే స్థాపించామని చెప్పారు, మంత్రిగారికి అవగాహన లేనట్టుంది. అది మీరు పెట్టిన సంస్థే. దానికే మేము పారదర్శకంగా, బహిరంగంగా వారికి ఇచ్చాము, వారు ముందుకు వచ్చారు కాబట్టి. అందులో సందేహం లేదు.

వారు భద్రాద్రి గురించి కూడా మాట్లాడారు. భద్రాది విషయంలో బి.హెచ్.ఇ.ఎల్ స్వయంగా ముందుకు వచ్చి మేము రెండు సంవత్సరాల కాలంలోనే పూర్తి చేసిస్తామని చెప్పారు. ఆరోజున్న పరిస్థితులలో మనకు కావలసిన దానికంటే 2700 మెగావాట్ల లోటు వుంది. ప్రక్క రాష్ట్రం నుంచి సహకారం వస్తలేదు. మనకు రావలసిన విద్యుత్‌ని ప్రక్క రాష్ట్ర

ముఖ్యమంత్రి ఇవ్వడం లేదు. కొనుక్కుంటామన్నా అవకాశం ఇస్తలేడు, ఇబ్బందులు పెడుతున్నాడు. ఎంత తొందరగా వీలైతే అంత మన జెన్‌కో సంస్థ ద్వారానే ఉత్పత్తి చేసుకుంటే బాగుంటుందని ఉద్దేశ్యంతో బి.హెచ్.ఇ.ఎల్ ఇది తెలుసుకుని ముందుకు వచ్చి మేము 24 నెలల్లో చేస్తామని చెప్తే దాన్ని బి.హెచ్.ఇ.ఎల్‌కి ఇచ్చాము. అక్కడ ఎక్కడా కూడా ఎటువంటి నష్టం జరగలేదు. దురదృష్టవశాత్తూ ఎవరో ఒక ద్రోహి చేసిన తప్పు వల్ల, వారి కుట్ర వల్ల వాడు ఎన్.జి.టిలో కేసు వేయడం వల్ల ఆలస్యమైందనే విషయం ఈ సభలోనే అనేక సార్లు చర్చకు వచ్చింది. భట్టిగారు ఇక్కడినుంచే ప్రశ్నలు అడిగారు, ఆరోజే వారికి చెప్పాము, ఆరోజే వారి సందేహాలన్నీ తీర్చాము. అక్కడ ఎటువంటి చిన్న తప్పు కూడా జరగలేదని చెప్పాము. యాదాద్రి విషయంలో కూడా కేసు వేసి ఎన్.జి.టిని ప్రక్కదోవ పట్టించి అన్ని అనుమతులు తీసుకున్న తరువాత కూడా మళ్లీ ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసిండో వాడు ఈరోజు దేశ ద్రోహిగా తేలిండు. అంతర్జాతీయ నేరాల్లో మొన్ననే దొరికాడు. ఇది భారతదేశానికే నష్టం చేయడానికి అంతర్జాతీయ కుట్రలో భాగంగా ఇటువంటివి చేస్తున్నాడని ముంబైలో కేసుపెట్టారు. అక్కడ దొరికిండు. ఇక్కడ జరిగిన విషయాలు ఇవి తప్ప ఇంకోటి ఏదీ లేదు.

మేము ఒకటే మాట సూటిగా అడుగుతున్నాము. ఈ ప్రభుత్వం 24 గంటలూ అన్ని రంగాల వినియోగదారులకు విద్యుత్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నదా? లేదా. ఎటువంటి అప్పు లేకుండా ఒక రూపాయి కూడా మేము ఇప్పటినుంచి అప్పు తేకుండానే ఈ ప్రభుత్వాన్ని నడుపుతాం, ప్రజలకిచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామని వారు అంటున్నట్టుంది. అంటే సంతోషమే. దేశంలోనే కాదు ప్రపంచంలో రికార్డు అయితది. తప్పకుండా వారు ఆ విజయం సాధించాలని నేను కోరుకుంటున్నా. ఒక్క రూపాయి కూడా అప్పు లేకుండా ఈరోజు నుంచి ఈ ప్రభుత్వాన్ని నడుపుతూ, అన్ని రంగాల వినియోగదారునికి 24 గంటలూ విద్యుత్‌నిస్తూ దేశానికి ఒక ఆదర్శంగా ఉండాలని మేము కోరుకుంటున్నాము. మాకు వేరేది ఏదీ లేదు. ఎందుకంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చేసి దేశానికి, ప్రపంచానికీ ఆదర్శంగా నిలిస్తే మనందరం కూడా గర్వపడాల్సిందే. అందులో సందేహమేమీలేదు.

ఇక్కడనే ఇంకొక విషయం– కేంద్రం ఇచ్చిన సహకారం కావచ్చు, మీటర్లకి సంబంధించి కూడా..

మిస్టర్ స్పీకర్:- లీడర్ ఆఫ్ ద హౌస్.. ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి (కొడంగల్) :- అధ్యక్షా, నిన్న శాసన సభలో మా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆర్థిక శాఖకు సంబంధించిన శ్వేత పత్రాన్ని నిన్న పూర్తి స్థాయిలో ప్రభుత్వం వివరించే ప్రయత్నం చేసింది. ప్రతిపక్షంగా వారు తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి ఎదురుదాడి చేశామని అనుకుంటున్నారు. ఆ ఎదురుదాడి రాష్ట్రానికి ఎంత నష్టం తెచ్చిపెడుతుందో అదికూడా వారు అర్థం చేసుకోలేదు. వాళ్ళు మారలేదు. ఈరోజు కూడా మా ఉపముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ శ్వేత పత్రాన్ని ఈ సభలో ప్రవేశపెట్టి, సభ్యులందరితో చర్చ చేసి తెలంగాణ రాకముందు ఉన్న పరిస్థితి, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గత ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలలో తీసుకున్న నిర్ణయాలు, ఆ నిర్ణయాల వల్ల వచ్చిన ఫలితాలను, దుష్ఫలితాలను సభ ముందు పెట్టడం ద్వారా .. ఎందుకంటే ఏరోజు కూడా తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఆనాటి ప్రభుత్వం వాస్తవాలను సభముందు పెట్టడానికి కానీ, చర్చించడానికి కానీ ముందుకు రాలేదు. ఈరోజు ఎందుకు ఈ వాస్తవాలన్నిటినీ ముందర పెడుతున్నాము. ఒక మనిషి ఆసుపత్రికి వెళ్ళి హెల్త్ చెకప్ చేసుకుంటే ఎక్స్‌రే నుంచి స్కానింగ్ వరకు అన్ని రిపోర్టులు తీసుకుంటేనే ఆ వ్యక్తిలో ఉన్న బలాలు, బలహీనతలు అన్నీ తెలుస్తాయి. డాక్టర్లకు వైద్యం అందించడానికి సులభం అవుతుందని అన్ని టెస్టులు చేస్తారు. అలాగే ఈరోజు విద్యుత్ శాఖను పూర్తి స్థాయిలో స్కానింగ్ చేసి, వాస్తవాలను వారి ముందర పెట్టి తప్పులు జరిగిన వాటిని అర్థం చేసుకుని, అవగాహనా లోపం వల్ల జరిగిందా, ఉద్దేశపూర్వకంగా జరిగిందా ఇవన్నీ ఒక చర్చలో బయటకు వస్తాయి.

12.20 మ. అధ్యక్షా, కాకపోతే వాస్తవాలను ఒప్పుకొని, హుందాగా వ్యవహరించాలి. పది సంవత్సరాలు పరిపాలన చేసిన అనుభవం ఉందని పదేపదే చెబుతున్నారు. ఆ అనుభవాన్ని తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాలో, విద్యుత్తు ఉత్పత్తిలో, సామర్థ్యాన్ని పెంచుకోవడానికి వారు ఉపయోగించి ఉంటే బాగుండేది. నేను సూటిగా మూడు అంశాలను ప్రస్తావించదలచుకున్నాను. మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిగారు ప్రభుత్వానికే సవాలు విసిరారు. మీరు విచారణకు ఆదేశించండి, మేము సిద్ధంగా ఉన్నామని. నేను వారిని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నా. మూడు అంశాల మీద, ఈ ప్రభుత్వము పూర్తి స్థాయిలో విచారణకు ఆదేశిస్తున్నది. వారే కోరుకున్నప్పుడు, వాస్తవాలను సభ ముందు పెట్టిన తరువాత, మాజీ మంత్రిగారు ఏదైతే జుడీషియల్ ఎంక్వైరీ కోరుకున్నారో, తప్పకుండా తమరి అనుమతి ద్వారా సభలోనే నేను ప్రకటన చేస్తున్నా. మూడు అంశాల మీద జుడీషియల్ ఎంక్వైరీకి మా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది అని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఆ మూడు అంశాలకి సంబంధించి... తెలంగాణలో కాలిపోతున్న మోటర్లు, పేలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు, ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులు. అసలు ఈ విద్యుత్తు అనేది ఒక పెద్ద సెంటిమెంటు. ప్రజల యొక్క ఈ సెంటిమెంటును ఏ రకంగా గత ప్రభుత్వము ఆర్థిక ప్రయోజనాల కొరకు వినియోగించుకున్నదో, అందుకు సంబంధించిన పలు అంశాలు ఈరోజు బయటకు రావలసి ఉన్నది.

అందులో భాగంగానే ఛత్తీస్‌ఘడ్ ఒప్పందం. మన రాష్ట్రంలో విద్యుత్తు ఉత్పత్తి సరిపోవడం లేదు, మన అవసరాలను అత్యవసరంగా తీర్చవలసి ఉన్నది కాబట్టి ఏ టెండర్లు లేకుండానే, డైరెక్టుగా మేము ఆ ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వానికి సంబంధించిన ప్రభుత్వ సంస్థతో తెలంగాణ ప్రభుత్వ డిస్కంలు ఒప్పందం చేసుకుంటున్నాయని వారు ప్రకటిస్తే, ఆరోజు ఇదే సభలో ఈ ఒప్పందం వలన ప్రభుత్వం మీద వేల కోట్ల రూపాయల భారం పడబోతున్నది, ఈ భారాన్ని తెలంగాణ ప్రజలు భరించలేని పరిస్థితికి దారి తీస్తుంది అని మేము చెప్పడమే కాకుండా, ERC ముందు మేము ఫిర్యాదులు చేసి, మా వాదనలు వినిపించాము. ఈ సభలో ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖరరావు గారికి మేము మా వాదనలు వినిపించే ప్రయత్నం చేశాము. మార్షల్స్‌తో మమ్మల్ని బయటకు గెంటేసి, ఆరోజు ఛత్తీస్‌ఘడ్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. విద్యుత్తు జేఏసికి సంబంధించిన, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఒక ట్రాన్స్‌కో అధికారి ఈ ఒప్పందం వల్ల నష్టం జరుగుతుందని నివేదిక ఇచ్చినందుకు, అతడిని ఎక్కడో మారుమూల ప్రాంతానికి బదిలీ చేసి, కక్షసాధింపుగా అతనికి ఉన్న హోదాను తగ్గించి, ఒక చిన్న ఉద్యోగంలో నియమించారు అధ్యక్షా. వారు ఇక్కడ సభ్యుడు కారు కాబట్టి, వారి పేరు తీసుకోవడం లేదు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగి, తనకున్న అనుభవంతో, తెలంగాణ ఉద్యమంలో విద్యుత్తు జేఏసీని క్రియాశీలకంగా నడపించి, ఉద్యమంలో ముందున్న వ్యక్తిని తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంబడే శిక్షించి, ఎక్కడనో మారుమూల ప్రాంతానికి బదిలీ చేసి, ఉన్న హోదా నుండి అతనికి డిమోషన్ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారు, తెలంగాణ రాష్ట్రసాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన వాళ్లను మనం సమర్థించి, అవసరమైతే ప్రమోషన్ ఇవ్వాలి. ఒకవేళ ప్రమోషన్ ఇవ్వడానికి మీకు మనస్కరించకపోతే, ఉన్న హోదానైనా ఉంచాలి. అలా కాకుండా శిక్షించి, బదిలీ చేశారు. అతను కూడ ఆనాడు ERC ముందు తన వాదన వినిపించాడు. ఆ వాదనను పెడచెవిన పెట్టి ఛత్తీస్‌ఘడ్ ఒప్పందం చేసుకున్నారు. వెయ్యి మెగావాట్ల ఈ ఒప్పందం 3.11.2014 నాడు ఏదైతే ఒప్పందం మీద సంతకం చేశారో, ఈ నివేదికలోనే ఉన్నాయి ఈ విషయాలన్నీ, నేను కొత్తగా చెప్పడం లేదు. పేజీ నెంబర్ 11, 12లో ఉన్నాయి.

అసలు ఈ విద్యుత్తును వినియోగించినా, వినియోగించకపోయినా, అదే విధంగా విద్యుత్తును రవాణా చేయడానికి వినియోగించాల్సిన కారిడార్‌ను పర్మనెంట్ ఒప్పందం చేసుకోవడంతో, విద్యుత్తు సరఫరా అయినా, కాకపోయినా దాదాపుగా రూ.1362.424 కోట్లు ఈరోజు ప్రభుత్వం మీద భారం పడ్డది. ఆ విద్యుత్తు కొనుగోళ్లలో ఆనాటి కేంద్ర ప్రభుత్వం మనకు తక్కువ ధరకు విద్యుత్తును ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా పెడచెవిన పెట్టి, మీరు మీ ఆలోచనతో, మీ అవగాహనతో, మీకు ఎలాంటి ఉద్దేశాలున్నాయో నాకు తెలవదు. అవి ఈరోజు విచారణతో

బయటకు రావాలి. కాబట్టి రేపు జరగబోయే జుడీషియల్ ఎంక్వైరీలో ఛత్తీస్‌ఘడ్‌తో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల మీద నూటికి నూరు శాతం విచారణకు ఆదేశిస్తున్నాము. ఈ ఛత్తీస్‌ఘడ్ వెయ్యి మెగావాట్ల ఒప్పందంలో ఉన్న కుంభకోణము, నిర్లక్ష్యము, ఈరోజు ఛత్తీస్‌ఘడ్‌లో ఏవైతే కేసులు నడుస్తున్నాయో, ఈరోజు వాళ్ల fixed cost, variation costని లెక్కలు వేసి, ఏదైతే అదనంగా అడుగుతున్నారో, ఏ పరిస్థితులు ఉన్నాయో, అక్కడ ఛత్తీస్‌ఘడ్ ERC ముందు జరుగుతున్న కేసులు ఏమున్నాయో వీటన్నిటిని పూర్తి స్థాయిలో విచారణ చేయడం ద్వారా మొత్తం వాస్తవాలను బయటకు తీయవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం విచారణకు ఆదేశిస్తుంది అధ్యక్షా.

అదే విధంగా అధ్యక్షా, భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు. ఆరోజు ప్రజల సెంటిమెంటు ఏదైతే ఉందో దానిని తనకు అనుకూలంగా మార్చుకుని, ఇండియా బుల్స్ అనే కంపెనీని, గుజరాత్‌లో, 1080 మెగావాట్ల సామర్థ్యంతో, ప్రైవేట్ సంస్థ నిర్మించదలచుకున్న ఒక ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం విధి విధానాలలో మార్పు తీసుకువచ్చింది, పొల్యూషన్ తగ్గించి, ఎన్విరాన్‌మెంట్‌ను రక్షించడానికి 2011-12లోనే ప్రభుత్వం ఒక విధానాన్ని తీసుకువచ్చి, sub-critical అనే టెక్నాలజీతో నిర్మించిన ప్రాజెక్టులను అన్నింటినీ కూడా మూసేసి, super critical టెక్నాలజీకి మీరు మారండి, భవిష్యత్తులో నిర్మించబోయే ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో వాటిని కూడా super critical technologyతో నిర్మించమని చెప్పి,స్పష్టంగా కేంద్ర ప్రభుత్వం ఆనాడు రాష్ట్రప్రభుత్వాలకు ఆదేశాలిచ్చింది. అదే విధంగా ప్రైవేటు కంపెనీలకు కూడా. అందుకు అనుగుణంగా super critical technologyతో ప్రాజెక్టులు నిర్మించవలసిన నిబంధనలు ఉండడంతో గుజరాత్‌కు సంబంధించిన India Bulls అనే కంపెనీ, BHELకి ఆల్‌రెడీ sub-critical technology తో పర్చేజ్ ఆర్డర్ ఇచ్చి ఉన్నది కాబట్టి, కాలం చెల్లిపోయిన సాంకేతిక పరిజ్ఞానంతో ఆ ప్రాజెక్టు నిర్మించడానికి అవకాశం లేదు అని తెలిసి, ఆ India Bulls అనే కంపెనీ, BHEL కి మా డబ్బులు మాకు వాపసు ఇవ్వండి అని అంటే, మీరు ఆల్‌రెడీ కొనుగోలు ఒప్పందం చేసుకున్నారు, డబ్బులు చెల్లించారు. మీకు తిరిగి ఇవ్వడానికి కుదరదు. ఎవడైనా తలకు మాసినవాడు ఇది కొనుక్కోవడానికి దొరికితే వాణ్ణి తీసుకొచ్చి, మాకు అప్పచెప్పండి, ఆ తలమాసిన వాడి దగ్గర మేము డబ్బులు తీసుకుని, మీ డబ్బులు మీకు వెనక్కు ఇస్తామని వాళ్లు అంటే.. తెలంగాణ ప్రభుత్వం నేనున్నా, వాళ్లను, వీళ్లను ఎందుకు వెదుకుతావు అని చెప్పి, వీళ్లు పోయి ఒక ప్రైవేటు కంపెనీ మునగాల్సిన, sub critical technologyతో నిర్మించిన, కాలం చెల్లిపోయిన పవర్ ప్రాజెక్టును తీసుకుని, మాకు అత్యవసరముంది, రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని, ఇదే సభలో ఇక్కడి నుండి ఆనాటి సభా నాయకుడు సభ ముందు దబాయించి చెప్పారు.

ఆరోజు మేము చెప్పాము వారికి. మీకు కావాలంటే పాత రికార్డులు తిరగేసి చూడండి. ఈ sub critical technologyకి కాలం చెల్లిపోయింది. ప్రపంచంలో ఇది ఎక్కడా మనుగడ సాగించడం లేదు. దీనితో కాలుష్యం వస్తుంది, విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది, తద్వారా నష్టము వస్తుంది ఇది వద్దు అని మేము చెబితే, వాళ్లు రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. రెండేళ్లలో దాన్ని పూర్తి చేయలేదు. ఏడేళ్లు పట్టింది అది పూర్తి కావడానికి. ఈ ఏడేళ్లలో 4 x 270 = 1080 మెగావాట్లు. రెండు సంవత్సరాలలో రూ.6.75 కోట్లు ఒక మెగావాట్‌కి ఖర్చుపెట్టి, ప్రాజెక్టు నిర్మిస్తామని ఒప్పందం చేసుకుని, ఈ ఒప్పందాన్ని మొదట్లో తక్కువ చూపించి, ఈ ప్రాజెక్టు నిర్మాణం, ప్రాజెక్టు వ్యయం రూ. 9.74 కోట్లు, per M.W. అయింది అధ్యక్షా. ఇది పూర్తి కావడానికి ఏడు సంవత్సరాలు పట్టింది. మనకు అత్యవసరంగా కావలసి ఉంది, అనుమతులు తీసుకోవడానికి ఆలస్యమవుతుంది, టెండర్లు పిలిస్తే కూడా ప్రాసెస్‌తో ఆలస్యమవుతుంది, ఆ సమయం కూడా వృథా అవుతుంది, రెండు నెలల సమయం కూడా నేను వృథా చేయ దలచుకోలేదు. ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టయినా సరే నా రైతులకు విద్యుత్తు ఇస్తానని చెప్పి, ప్రజల సెంటిమెంటును ప్రాతిపదిక చేసుకుని ఆనాటి ముఖ్యమంత్రిగారు రూ.6.75 కోట్లు, per M.W. ఉత్పత్తి చేస్తామని చెప్పి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టును కొనుగోలు చేయడం జరిగింది. తద్వారా India Bulls కంపెనీకి మేలు జరిగింది, వాళ్ల డబ్బులు వాళ్లకి వచ్చినయి. కాని ఇది ఏడు సంవత్సరాలై, రూ.9.74 కోట్లతో, per M.W. ఈరోజు ప్రాజెక్టు

పూర్తయింది. ఈరోజు ఉత్పత్తి కూడా సరైన విధంగా లేదు. Same time KTPS ఇదే ప్రభుత్వంలో, ఏడవ దశ, 48 నెలల్లో super critical technologyతో పూర్తిచేసింది. Sub critical technologyకి కాలం చెల్లిపోయింది. మామూలుగా కంప్యూటర్లు లేదా పాతకాలం నోకియా ఫోన్లకి కాలం చెల్లిపోతే మనం బయటపడేస్తాం, ఎందుకూ ఉపయోగం లేదు అని మన పాత బట్టలు పడేసినట్లు. ఆ రకంగా పడేసిన వాటిని, దాదాపుగా పదివేల కోట్ల రూపాయలు పెట్టి నిర్మాణం చేసి, తెలంగాణను నిండా ముంచారు. అదే సమయంలో KTPS 7th Phase, 48 నెలల్లో super critical technologyతో రూ.8.01 కోట్ల ఖర్చుతో M.W. విద్యుత్తును ఉత్పత్తి చేసింది.

12.30 మ. అంటే ఏరకంగా ఇందులో వేల కోట్ల రూపాయల దోపిడీ జరిగిందో, భద్రాద్రి పవర్ ప్రాజెక్టును కూడా ఈరోజు జుడిషియల్ ఎంక్వైరీలో రెండవ అంశంగా చేరుస్తున్నాము.

ఇక మూడవది యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు విషయంలో సేమ్ ఇదే వితండవాదం. ఆరోజు కూడా చెప్పాము. అదే సమయంలో ఇతర రాష్ట్రాలు, జార్ఖండ్ లాంటి రాష్ట్రాలు ఇదే కెపాసిటీతో టెండర్లు పిలిస్తే ఇదే బిహెచ్ఇఎల్ 18శాతం తక్కువ కోట్ చేసి అక్కడి టెండర్ తీసుకున్నది. సేమ్ టైమ్ జి టు జి అంటే గవర్నమెంట్ నుంచి గవర్నమెంట్ సంస్థకు ఇస్తున్నాము. అంచనాల రేట్లతో మేము ఇచ్చేస్తాము. ఎందుకంటే ఇది కూడా 24 నెలల్లో పూర్తి అయిపోతుంది, 24 నెలలల్లో ప్రాజెక్టు నిర్మించి యాదాద్రి పవర్ ప్రాజెక్టును పూర్తి చేసి తెలంగాణ మొత్తం వెలుగులు ఇస్తామని చెప్పి ఆ రోజు ఒప్పందం చేశారు. 01.06.2015నాడు ఈ ప్రాజెక్టును ఒప్పందం చేశారు. ఆరోజు వాళ్లు చెప్పిందేమంటే రూ.25,099కోట్లు అంటే ఆరు కోట్ల ఇరవై ఏడు లక్షలతో పర్ మెగావాట్ మేము ఈ యాదాద్రి ప్రాజెక్టును 24 నెలలల్లో పూర్తి చేస్తామని వాళ్లు చెప్పడం జరిగింది. ఈరోజు ఇంకా పూర్తి కాలేదు. ఈ ఘనులు, ఆ జిల్లా నుంచి వచ్చిన మాజీ మంత్రిగారూ మా మంత్రి వెంకట్‌రెడ్డిగారి మీద దాడి చేస్తున్నారు. ఆయన రైతుల జీవితాలల్లో మొత్తం వెలుగులు తీసుకొచ్చారని, వారి సొంత జిల్లాలో కూతవేటు దూరంలో ఉన్న మొదలుపెట్టిన ప్రాజెక్టు 2015వ సంవత్సరంలో మొదలుపెడితే, 2023కి వచ్చింది, ఎనిమిది సంవత్సరాలు పూర్తి కావస్తోంది. ప్రాజెక్టు పూర్తి కాలేదు. ఇప్పుడు కూడా 2024-25లో పూర్తి చేయవచ్చని అంచనాలు వేస్తున్నారు. దీనికి వారు నల్గొండ జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి మంత్రులు ప్రతి మంత్రి మీద దాడులు చేయడమేనా? అది ఈ రోజు దాదాపుగా ఆరు కోట్ల ఇరవై ఏడు లక్షలకు చేస్తామని డిపిఆర్ మొదలుపెట్టి ఈ రోజు రూ.34,543కోట్లకు అంచనాలు పెరిగాయి. దానితో కూడా పూర్తి కావడం లేదు. ఎనిమిది కోట్ల అరవై నాలుగు లక్షల రూపాయలకు పర్ మెగావాట్ ఈ రోజు పూర్తి చేస్తామని వచ్చింది. కానీ ఇది పూర్తి కాలేదు కాబట్టి ఇది కూడా తొమ్మిది కోట్ల రూపాయల పైచిలుకుకు చేరుతుంది. అంటే ఆరు కోట్ల ఇరవై ఏడు లక్షలకు పర్ మెగావాట్‌తో మొదలుపెట్టిన యాదాద్రి పవర్ ప్రాజెక్టు దాదాపుగా తొమ్మిది కోట్ల రూపాయలకు అంచనాలు పెరిగింది, సుమారు ఎనిమిది సంవత్సరాలు పట్టింది. అదే సమయంలో ఎన్‌టిపిసి రామగుండం ఫేజ్-1 ప్రాజెక్టును నిర్మిస్తే ఏడు కోట్ల అరవై మూడు లక్షలకు మాత్రమే పర్ మెగావాట్‌తో ఎన్‌టిపిసి పూర్తి చేశారు. నేను ఏమి చెప్పదల్చుకున్నానంటే భద్రాద్రి నిర్మించినప్పుడు ప్రాజెక్ట్ కాస్ట్ ఇతర రాష్ట్ర ప్రభుత్వ, కేంద్రప్రభుత్వ పరిధిలో ఉన్న వాటిని పూర్తి చేసినవి ఏ ధరకు పూర్తయినాయి, అదే విధంగా యాదాద్రి పవర్‌ప్రాజెక్టు వాళ్లు జి టు జి పేరు మీద ఓపెన్ టెండర్, గ్లోబల్ టెండర్ పిలువకుండా ఒప్పందాలు చేసి బిహెచ్ఇఎల్‌కి ఇచ్చి, బిహెచ్ఇఎల్ వెనుకాల నుంచి మళ్లీ ఎవరెవరు వచ్చారో అవన్నీ విచారణలో తేలుతాయి. నేను ఇప్పుడు vague గా ఏదీ మాట్లాడదల్చుకోలేదు. కాబట్టి యాదాద్రి పవర్ ప్రాజెక్టు నాలుగు వేల మెగావాట్లతో నిర్మాణం చేపట్టి తెలంగాణ మొత్తం విద్యుత్తును అందిస్తామని గత ప్రభుత్వం చెప్పిందో ఈనాటికి కూడా అది పూర్తి కాలేదు. పూర్తి కాకపోవడానికి ఈ అంచనాలు పెరగడానికి అదే సమయంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో అత్యంత అధునాతన విధానాలతో ఏదైతే నిర్మాణం జరిగాయో ఆ పక్కనే ఉదాహరణకు ఉన్నాయి. కాబట్టి మూడు ప్రాజెక్టులు ఒకటి ఛత్తీస్‌ఘడ్ ఒప్పందం, రెండు భద్రాద్రి కొత్తగూడెంలో నిర్మించిన వెయ్యి ఎనభై

మెగావాట్ల నిర్మాణం, ఒప్పందం, మూడవది యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించి బిహెచ్ఇఎల్‌తో చేసుకున్న ఒప్పందాల నుంచి ఈనాటికి జరిగిన పరిణామాల మీద వారు ఎంక్వైరీ కోరుకుంటున్నారు కాబట్టి పారదర్శకంగా ఉండాలని వారు ముందుకు వచ్చినందుకు వారిని అభినందిస్తూ, మా వైపు నుంచి కూడా మేము పారదర్శకంగా ఉన్నాము. తమరి అనుమతితో జుడీషియల్ ఎంక్వైరీకి ఈ మూడు ప్రాజెక్టులను మేము రెఫర్ చేస్తున్నాము. దీనికి కావాల్సిన మిగతా కార్యాచరణ మా శాఖ మంత్రిగారు, ఉపముఖ్యమంత్రిగారు దీనికి సంబంధించి నెక్స్ట్ ప్రొసీడింగ్స్ ఏమి ఇవ్వాలి, ఏ రకంగా ముందుకు వెళ్లాలో దీని మీద దృష్టి పెడతామని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా మేము విద్యుత్తు సామర్థ్యాన్ని పెంచామని పదే పదే తెలంగాణ రాష్ట్రం వచ్చిననాడు 7,778మెగావాట్లు ఉంటే, నేడు 19,475మెగావాట్లు మేము సాధించామని చెబుతున్నారు. ప్రభుత్వ రంగంలో వాళ్లు కొత్తగా సాధించింది గుండు సున్నా. ఎందుకంటే ఇక్కడ సోలార్ చూడండి. పేజీ నెం.7లో ఆనాడు 74మెగావాట్లు ఉంటే ఈ రోజు 5,600మెగావాట్లు వచ్చింది. ఇది గవర్నమెంటు సంస్థ నిర్మించికాదు. ఈ పదేండ్లల్లో ఒకటే ఒక మెగావాట్ గవర్నమెంటు నిర్మించింది. ఇవన్నీ ప్రైవేటు సంస్థలకు ఆనాటి ప్రభుత్వం టెండర్లు పిలిచి, ఆనాటి ప్రభుత్వం ఒప్పందాలు చేస్తే వీళ్లందరూ ప్రైవేటులో నిర్మించుకున్నది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చింది ఆనాడు 1873మెగావాట్లు ఉంటే ఈ రోజు 3,186.76 మెగావాట్లు ఉన్నది. అదే సెంబ్ కార్ప్ నుంచి 270 మెగావాట్లుంటే .. ఈ విధంగా ఛత్తీస్‌ఘడ్‌వి ఇవన్నీ ఒప్పందం చేశారు. జెన్‌కో ఆధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వం కొత్త ప్రాజెక్టులను నిర్మించలేదు. వీళ్లు గొప్పగా చెప్పుకున్న భద్రాద్రి, యాదాద్రి.. భద్రాద్రి కాలం చెల్లిపోయింది, యాదాద్రి ఇంత వరకు ఒక్క మెగావాట్ విద్యుత్తును కూడా ఉత్పత్తి చేయలేదు. 35వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి సింగిల్ మెగావాట్ విద్యుత్తు కూడా ఉత్పత్తి చేయకుండా పది సంవత్సరాల తర్వాత మళ్లీ ఈ సభలో నిలబడి మంత్రులందరి మీద దాడి చేసి దబాయించి ఇంకా ఎంత కాలం కాలం గడుపుతారు? మేము స్పష్టంగా మా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు 24గంటలు విద్యుత్తు మీద నీళ్లు డంబాచార ప్రకటన చేస్తుంటే సబ్‌స్టేషన్‌లో కూర్చొని లాగ్ బుక్‌లు తీసి తీసుకొచ్చి ముందు పెడితే అక్కడ ఉన్న లైన్ మెన్ క్లియర్‌గా చెప్పారు. ఎనిమిది నుంచి పది గంటలు ఇస్తున్నాము. కొన్ని సార్లు 12గంటలు ఇచ్చాము. ఈ మధ్య కాలంలో అంతకంటే ఇవ్వలేదని స్పష్టంగా చెప్పారు. ఎప్పుడైతే సబ్‌స్టేషన్‌లకి వెళ్లి లాగ్ బుక్‌లు తీయడం మొదలుపెట్టారో అన్ని సబ్ స్టేషన్‌లలో అక్కడ ఉండే రైతులందరి లాగ్ బుక్‌లు తీయండని అనగానే వాటిని మాయం చేశారు. ఈరోజు నిజంగానే వారికి పట్టింపు ఉంటే ఒక అఖిలపక్షాన్ని వేద్దాము. సబ్‌స్టేషన్‌లవారీగా లాగ్‌బుక్‌లు గతంలో ఉన్నవి మాయం చేసినవి ఎక్కడున్నాయో బయటకి తీద్దాము. వ్యవసాయంలో మోటార్లు నడవాలంటే త్రీ ఫేజ్ కరెంటు ఉండాలి. వాళ్లు వ్యవసాయానికి మోటార్లకు త్రీ ఫేజ్ ఇవ్వకుండా సింగిల్ ఫేజ్ ఎక్కువ గంటలు ఇచ్చుకుంటూ వ్యవసాయానికి ఉపయోగం లేకుండా 24గంటలు విద్యుత్తు ఇచ్చామని భ్రమలు కల్పించి రైతులను మోసం చేశారు. దానికి సంబంధించి వారు విచారణ కోరుకుంటే మాకేమి అభ్యంతరం లేదు. అఖిల పక్షాన్ని నిజనిర్ధారణ కమిటీ క్రింద వేద్దాము. ఆ పార్టీ మాజీ మంత్రిగారిని కూడా ఇందులో భాగస్వామిని చేయండి. మిగతా పార్టీల పక్షాలు కూడా ఉన్నాయి. వాస్తవాలు తేలుద్దాము. నిజంగానే ఒకవేళ వాళ్లు గొప్పగా ఇచ్చి ఉండి ఉంటే మాకేమి అభ్యంతరం లేదు. వాళ్ల ప్రభుత్వం ఒక వేళ ఇచ్చి ఉంటే ఇచ్చిందనే చెబుతాము. ఈ రికార్డు ఏదీ మేము తయారు చేసింది కాదు కదా, సంబంధిత శాఖ అధికారులు నివేదిక తయారు చేశారు. మా మంత్రిగారు సభలో పెట్టారు. మా మంత్రిగారు అందరికీ చర్చించడానికి అవకాశం ఇచ్చారు. అందరు చర్చించిన దాని మీద వారి సూచనలు బాగుంటే అవి తీసుకుంటామని చెప్పాము. ఇప్పుడు వారు ఒక మంచి సూచన చేశారు. మీరు జుడీషియల్ ఎంక్వైరీ వేయండి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇంత మంచి సూచన చేసిన తర్వాత ప్రతిపక్షమే ముందుకు వచ్చి వాళ్ల పరిపాలన మీద పారదర్శకత

కోసం జుడీషియల్ ఎంక్వైరీ అడిగారు కాబట్టి వారి కోరిక మేరకు జుడీషియల్ ఎంక్వైరీకి ఈ ప్రభుత్వం ఆదేశాలు ఇస్తుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, సంతోషం, తప్పకుండా వారన్నవాటన్నింటి మీద విచారణ వేయాల్సిందే, మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు ఏదైతే ఆరోపణలు చేశారో వాటి మీద కూడా విచారణ చేయాలని నేను కోరాను. దీనితోపాటు అది కూడా చేయండి. వారు చేసిన ఆరోపణలు అసంబద్ధమైతే తప్పకుండా శిక్షపడాల్సిన అవసరం ఉంటుంది. అది మీరు చేయగలుగుతారా ప్రజాకోర్టులో తేలుస్తామా, ఓ.కె. సంతోషం. ఎందుకో మంత్రులతోపాటు ముఖ్యమంత్రిగారు కూడా అదే పద్ధతుల్లో వచ్చారు. వారిచ్చిన శ్వేతపత్రం మీదనే నేను మాట్లాడాను. మీరు 18వ పేజీలో average supply hours 2014-15లో ఆరు గంటలుంటే, 2023-24లో 19.22గంటలు ఇచ్చారనే మాట వారే స్వయంగా చెప్పారు. మరి మీ మంత్రి వర్గం అందరూ కూర్చోలేదో, ముఖ్యమంత్రిగారి దృష్టికి ఇది పోయిందో లేదో నేను ఇందులో ఉన్నది చూపించి మరీ చెప్పాను.

12.40 మ. ఇప్పటికైనా మీరు మళ్లీ ఒకసారి శ్వేత పత్రాన్ని చూడండి. ఇది లోపభూయిష్టంగా ఉందనే విషయాన్ని వారే చెప్పారు. అట్లాంటి శ్వేత పత్రాలు వచ్చినప్పుడు ముందే జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని చెప్పి నేను సలహా ఇస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ప్రస్తావిస్తూ, కెటిపిఎస్‌లో 800 మెగావాట్లు 48 నెలల్లో పూర్తి చేశారని క్రెడిట్ ఇచ్చారు. ప్రారంభించింది మేమే, వంద శాతం అది పూర్తి చేసింది మేమే. జీరో డేట్ మాదే, కమిషన్ డేట్ మాదే అధ్యక్షా. అది కూడా మేమే పూర్తి చేశాం. ఆరోజు భారతదేశంలో అది ఒక రికార్డు.

అదేవిధంగా భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంటుకు సంబంధించి ఇది బిహెచ్‌ఇఎల్ వారు మాకు ఇచ్చిన లెటర్. మీ ద్వారా వారికి పంపమంటే, పంపించడానికి సిద్ధంగా ఉన్నాం. ఇది వారికి పంపించవచ్చు. (సంబంధిత కాపీని ఉప ముఖ్యమంత్రి గారికి పంపడం జరిగింది) బిహెచ్‌ఇఎల్ వారు మాకు రాసిన లేఖ అధ్యక్షా. ఆరోజు మేము ఆ లేఖను తీసుకోవడానికి ముందు ఒక టెక్నికల్ కమిటీ వేసి, దాని నుంచి ఫీజిబిలిటీ రిపోర్ట్ వచ్చిన తర్వాతనే దాంట్లో మేము ముందుకు పోయాం. ఈరోజు ప్రభుత్వ అధికారులు వారి దగ్గరే ఉన్నారు, కావాలంటే తెప్పించుకోవచ్చు. దాని తర్వాత మినిస్ట్రీ ఆఫ్ పవర్‌ను కూడా మేము అనుమతి అడిగాం. ఆరోజు తీసుకున్న నిర్ణయం ప్రకారం, 2017, మార్చి 31 లోపల పూర్తిగా ఆగిపోయిన ప్రాజెక్టులు ఏమైనా ఉంటే తీసుకోవచ్చని నిబంధన ఉన్నది. ఆ రూల్స్ ప్రకారమే మేము పోయాం. దీనికి సంబంధించి మేము ముందుకు పోవచ్చా, లేదా అని మినిస్ట్రీ ఆఫ్ పవర్‌కి ముఖ్యమంత్రి గారు ఒక లెటర్ రాస్తే, 2017 మార్చి లోపల పూర్తి చేసుకోగలిగితే చేసుకోండి అని అక్కడి నుంచి మాకు అనుమతి వచ్చిన తర్వాతనే మేము ముందుకు పోయాం. ఆరోజు మాది ఒక్కటే కాదు అధ్యక్షా, దేశంలో సబ్ క్రిటికల్‌లో ఇంకా 39 ప్రాజెక్టులున్నాయి. ఇదిగో ఇది వాటి లిస్టు.

అలాగే రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ (ఆర్‌టిపిపి)ని ప్రారంభిస్తే, మన భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంటు పూర్తయ్యే వరకు అది పూర్తి కాలేదు. భద్రాద్రి కమిషన్ అయిన తర్వాత ఈ మధ్య కాలంలో పూర్తయింది. కావాలంటే దానిమీద కూడా బ్రహ్మాండంగా విచారణ చేసుకోవచ్చు, ఏమి అభ్యంతరం లేదు. మేము సిద్ధంగానే ఉన్నాం. దానితోపాటు గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రస్తావించిన చత్తీస్‌ఘడ్ పవర్ మీద కూడా వంద శాతం విచారణ చేయవచ్చు. ఏమి ఇబ్బంది లేదు. ERC(Electricity Regulatory Commission) నిర్ణయం ప్రకారమే జరిగింది అందులో ఏం సందేహం లేదు. మేము వెల్కమ్ చేస్తాం అధ్యక్షా. 48 నెలల్లో కెటిపిఎస్‌లో 800 మెగావాట్లు పూర్తి చేసినట్లు, అదే స్ఫూర్తితో భద్రాద్రి, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లను పూర్తి చేసే విధంగా మేము నిర్ణయం తీసుకున్నాం. దురదృష్టవశాత్తు వైజాగ్‌కి సంబంధించిన ఒక కేసు వేసి దాన్ని ఆపారు. దాంతో మేము ఇబ్బందులు పడ్డాం. ఆ విషయం గురించి ఇదే సభలో భట్టి గారు, శ్రీధర్‌బాబు గార్లు చాలాసార్లు మాట్లాడారు. గతంలో ఎప్పుడు వీళ్లు చర్చలు చేయడానికే సిద్ధపడలేదని గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నారు. గత పది సంవత్సరాల రికార్డు తీస్తే, ఎన్నిసార్లు ఇక్కడ చర్చ జరిగింది, యాదాద్రి పైన కావచ్చు, భద్రాద్రి పైన కావచ్చు, చత్తీస్‌ఘడ్ పైన కావచ్చు.

గౌరవ పెద్దలు జానారెడ్డి గారు మొత్తం చర్చల్లో మొదటి టర్మ్‌లో పాల్గొన్నారు. రెండవ టర్మ్‌లో భట్టిగారు, శ్రీధర్ బాబు గార్లు పాల్గొన్నారు. వీటన్నింటిపైన కూలంకషంగా చర్చలు జరిగాయి. దానికితోడు కాగ్ నివేదికలు కూడా ఉన్నాయి. ప్రతి సంవత్సరం కాగ్ నివేదికలు కూడా వారి ముందే టేబుల్ చేసినాం. అవన్నీ కూడా ఉన్నాయి అందులో ఏం సందేహం లేదు. అప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు ఇక్కడ సభలో లేకపోవడం వల్ల వారికి విషయం తెలిసి ఉండకపోవచ్చు గాని సభలో మిగతా సభ్యులకు తెలిసి ఉండవచ్చు. ప్రభుత్వంలో ఉన్న విషయాలను దాచడానికి అవకాశమే లేదు అధ్యక్షా. అందులో సందేహమే లేదు. దానికి మేము సిద్ధంగానే ఉన్నాం.

వారు ఇక్కడ విద్యుత్‌కి సంబంధించి మళ్లీ పదే పదే పొరపాట్లు మాట్లాడుతున్నారు. 2009 సంవత్సరంలో 9 గంటల కరెంటు ఇస్తామని చెప్పి, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడా విద్యుత్ అందుబాటులోకి రావడం లేదని ఇదే సభలో మాట్లాడిన రికార్డులున్నాయి. ముఖ్యమంత్రి గారు ఆరోజు వేరే పార్టీ తరపున మాట్లాడిన రికార్డులు ఇక్కడే ఉన్నాయి. ఉచిత కరెంటుకు మేమే పేటెంట్ అని మాట్లాడుతున్నారు. వాళ్ల పేటెంట్ ఉన్న కాలంలో ఎన్నడు 3 గంటలు కాదు కదా 4 గంటల కరెంటు కూడా ఇచ్చిన సందర్భం లేదు. వాళ్లకాలంలో ట్రాన్స్‌ఫార్మర్‌లు పేలిపోయింది వాస్తవం, సబ్‌స్టేషన్‌లు తగలబడి పోయింది వాస్తవం, రైతులు చనిపోయింది వాస్తవం. వారి జిల్లాల్లోనే 10 నుంచి 14 లక్షల మంది వలస పోయారు. వాళ్లు ఉన్న పాత పార్టీ ఇప్పుడున్న కొత్తపార్టీ ఈ రెండు పార్టీలే బాధ్యులుగా ఉన్నాయి, అందులో ఏం సందేహం లేదు. ఇవ్వాళ ఏమైనా మాట్లాడొచ్చు. కాని ఆనాడు వాళ్ల రెండు పార్టీలే. నేను స్పష్టంగా చెప్పినా, ఉప ముఖ్యమంత్రి గారి పార్టీ అధికారంలో ఉన్న నాడు ముఖ్యమంత్రి గారి పార్టీ, అధికారంలో ఉన్ననాడు ఉప ముఖ్యమంత్రి గారి పాత పార్టీ. ఇదే సభలో ఎన్నిసార్లు ప్రదర్శనలు చేసుకున్నారు అధ్యక్షా? ఎన్నిసార్లు కుండల ప్రదర్శనలు చేశారు? మొత్తం మేమే ఇచ్చి పోయినాం, మొత్తం మంచినీళ్లు మేమే ఇచ్చినాం, విద్యుత్తు మేమే ఇచ్చినాం, అన్నీ మేమే ఇచ్చినామని అంటున్నారు, మీరే ఇచ్చి ఉంటే మీరే ఈ సభలలో ఎందుకు మాట్లాడి ఉంటారు? మీరు ఎందుకు ఈ సభలోకి కంకులు తీసుకొస్తారు? మీరు ఎందుకు ధర్నాలు చేసి ఉంటారు? ఇవ్వాళ ఫలితాలు ఏమి చేశారు? గత 9 సంవత్సరాల కాలంలో రైతులు ఒక్క రోజు ఎక్కడైనా ధర్నాలు చేస్తూ రోడ్డు మీదికి వచ్చిన సందర్భం ఉన్నదా? ఈ రాష్ట్రంలో రైతాంగాన్ని సంతృప్తిగా ఉంచిన ముఖ్యమంత్రి మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. గత 30 సంవత్సరాల కాలంలో ఒక్క రోజు కూడా ఈ రాష్ట్ర రైతాంగం ఎన్నడూ కూడా నిమ్మళంగా లేదు. ఇవ్వాళ రాష్ట్రంలో రైతులు నిమ్మళంగా ఉన్నారని వీళ్ల ఏడుపు తప్ప, వీళ్లు పెట్టుబడిదారుల వైపు తప్ప, రైతుల వైపు ఎప్పుడూ లేరు అధ్యక్షా. వీళ్ల పని పెట్టుబడిదారులను కాపాడటం, రైతాంగానికి 24 గంటల కరెంటు ఇస్తున్నందుకు వీళ్లకు ఏడుపుంది తప్ప ఇంకొకటి లేదు. రైతాంగానికి 3 గంటల కరెంటు చాలు అన్న వాళ్లకు రైతుల బాధలు ఎట్లా తెలుస్తాయి? 3 గంటల విద్యుత్ చాలు......

(మైక్ కట్)

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి :- అధ్యక్షా, ఫస్ట్ మా గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. ఎందుకంటే, క్లియర్ కట్‌గా జ్యుడీషియల్ ఎంక్వైరీ వేసినందుకు. అందులో వాళ్లున్నారు సార్. ఆనాడు గౌరవ సభ్యులు పవర్ మినిస్టర్‌గా ఉన్నారు. పేరు లేని పవర్ మినిస్టర్ మొత్తం నడిపించింది ప్రభాకర్ రావు. ఆయనకు ఏమి తెలియదు అధ్యక్షా. ఆయనకు ఆ సబ్జెక్టే తెలియదు. ఆయన యాదాద్రి ప్లాంటులో సబ్ కాంట్రాక్టర్. పవర్ మినిస్టర్ కాదు. యాదాద్రి ప్లాంటులో సబ్ కాంట్రాక్టర్ గురించి జ్యుడీషియల్ ఎంక్వైరీలో బయట పడుతుంది.

(అంతరాయం)

స్పీకర్ సార్, మీ అనుమతితో నేను స్ట్రయిట్‌గా ఒకటే అడుగుతున్నాను, అప్పుడు వారే పవర్ మినిస్టర్ అని చెప్పుకున్నారు. 24 గంటల కరెంటు ఇచ్చే వారైతే ఎందుకు లాగ్ బుక్‌లు తీసుకువచ్చి మీరు హైదరాబాద్‌లో దాచిపెట్టారు. ఇదే సబ్ క్రిటికల్, సూపర్ క్రిటికల్ గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు కదా. G to G (Government to Government) అయినా సరే నామినేషన్ మీద ఇవ్వడానికి

వీలులేదు, అది చాలా క్రిమినల్ చర్య. అది దోపిడి చర్య. దానిమీద జ్యుడీషియల్ ఎంక్వైరీలో ఈ మాపై మంత్రిగారు పోతారు సార్. చెప్పకుండ పారిపోయిన ప్రభాకర్‌రావు జైలుకు పోతాడు, అందరూ జైళ్లకు పోతారు. అది పెద్ద కుంభకోణం. ఆ పవర్ ప్లాంటు రూ.40 వేల కోట్లు కాదు సార్, రూ.50 వేల కోట్లు వీళ్ల దోపిడి కోసం తినడానికి పెట్టుకున్న ప్రాజెక్టు. వాళ్ల రిపోర్టులో పీక్ అవర్స్‌లో ఒకసారి 19 hours single phase వచ్చినట్లు చెప్పారు. రైతుల కోసం 19 గంటల కరెంటు ఎక్కడా ఇవ్వలేదు. సెప్టెంబర్ నెలలో పీక్ హవర్స్‌లో 19 గంటలు వచ్చినట్లు చెప్పారు తప్ప 19 గంటలు అని ఎక్కడా చెప్పలేదు. గౌరవ శాసన సభ్యులు ఏం చెబుతున్నారు సార్? వారు రేపు జైలుకి పోయిన తర్వాత అర్థమైతుంది. నేను ఒకటే చెబుతున్నాను. 24 గంటల కరెంటు ఇచ్చామని అబద్ధం చెబుతున్నారు. 12 గంటల కంటే ఎక్కువ కరెంటు ఇవ్వలేదు. ఇవ్వాళ టి.ఎస్. జెన్‌కో, ట్రాన్స్‌కో నష్టాల్లో ఉన్నాయంటే దానికి కారణం పనికి రాని, చేతగాని అప్పుడున్న ప్రభుత్వం చేసిన చేతల వల్ల ఈరోజు నాశనమయ్యాయి. దానిమీద జ్యుడీషియల్ ఎంక్వైరీ ముఖ్యమంత్రిగారు వేసినందుకు వారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

12.50 మ. **శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (మునుగోడు)** :- జగదీష్‌రెడ్డిగారూ, ఎంత సేపు మాట్లాడుతారు. మీరు చెప్పిన ఎంక్వైరీలన్నింటికి జ్యుడిషియల్ ఎంక్వైరీ చేయమని ముఖ్యమంత్రిగారు ఆర్డర్ ఇచ్చారు. మీరు చేయాల్సిన పని మీరు చేశారు. ఇప్పుడు మేము చేయాల్సిన పని మేము చేస్తాము. మీరు కూర్చొండి నేను మాట్లాడుతాను. మీరే జ్యుడిషియల్ ఎంక్వైరీ చేయమని ప్రభుత్వాన్ని అడిగారు. ముఖ్యమంత్రిగారు ముందుకు వచ్చి నిష్పక్షపాతంగా ఎంక్వైరీ చేస్తామని చెప్పారు. మీరు చేసిన తప్పుల తడక ఏదైతే ఉన్నదో అది తప్పకుండా ప్రభుత్వం బయటకు తీస్తుంది. అధ్యక్షా, వాళ్లను చూస్తే నాకు ఒక రకంగా బాధ అనిపిస్తుంది. ఎందుకంటే వాళ్లు పాత పార్టీ, కొత్త పార్టీ అని పదేపదే మా సభ్యులను ఉద్దేశించి అంటున్నారు. మీరు ఆ పార్టీలో ఉన్నప్పుడు, ఈ పార్టీలో ఉన్నప్పుడని అంటున్నారు.

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- కాంగ్రెస్ పార్టీ తరఫున రాజగోపాల్‌రెడ్డిగారికి సమయం కేటాయించబడింది.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- కానీ ఒక్కటిమాత్రం అర్థమవుతోంది. ఈ బిఆర్ఎస్ పార్టీ మాత్రం రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కనుమరుగవడం మాత్రం ఖాయం. ఈ పార్టీ ఉండదు. కానీ వాళ్లను చూస్తే బాధ అనిపిస్తుంది, జాలి వేస్తుంది. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు ఆదేశించిన ఏదైతే దర్యాప్తు ఒక వేళ బయటకు వస్తే వాళ్ల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ఒక్కసారి ఆలోచన చేస్తే మాత్రం కొంచెం బాధ అనిపిస్తుంది. వాళ్లు చేసిన తప్పులు అంతా ఇంతా కాదు. ఈ రాష్ట్రాన్ని మొత్తం అప్పుల ఊబిలోకి నెట్టుకొని పోయారు కాబట్టి వాళ్లను బ్రహ్మదేవుడు కూడా కాపాడలేదు.

(బిఆర్ఎస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి అంతరాయం చేశారు)

మిస్టర్ స్పీకర్ :- దయచేసి బిఆర్ఎస్ పార్టీ సభ్యులు మీ సీట్లల్లోకి వెళ్లండి. ఇది మంచి ప్రాక్టీస్ కాదు. మీరు వెళ్లండి. 11గంటల 25నిమిషాలకు జగదీష్‌రెడ్డిగారు మాట్లాడడం మొదలుపెట్టారు.

శ్రీ డి.శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు వివేక్‌గారు ప్రతిసందర్భంలో.....

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

కంక్లూడ్ చేయడానికి మాట్లాడండీ. ప్రతిరోజూ పోడియం దగ్గరకు వచ్చి బెదిరించడం అనేది సరికాదు. అనేక సందర్భాలలో ఇదే విధంగా జరుగుతున్నది. వారు సీనియర్ శాసనసభ్యులు. దయచేసి నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను. స్థబ్దత ఉన్నప్పుడు స్పీకర్‌గారు నిర్ణయం తీసుకుంటారు. నేను స్పీకర్‌గారిని కోరుతున్నాను. 11గంటల 25నిమిషాలకు గౌరవ సభ్యులు జగదీష్‌రెడ్డిగారు మాట్లాడడం మొదలుపెట్టి ఇప్పటివరకు కూడా చర్చ నడుస్తున్నది. అంతరాయాలు పది నిమిషాలు .....15 నిమిషాలు తీస్తే పూర్తి స్థాయిలో గంట వరకు మాట్లాడటానికి చాలా సమయం ఇచ్చారు. కంక్లూడ్ చేయడానికి కూడా మరో పావుగంటనో, 20 నిమిషాలు సమయం అడగకుండా..... త్వరగా పూర్తి

చేయండి, మేము సమాధానం చెప్పడానికి రెడీగా ఉన్నాము. బ్రీఫ్‌గా పూర్తి చేయమనండి, లేకుంటే మేము మాట్లాడాల్సి వస్తుంది. ప్రభుత్వం తరపున మాట్లాడాల్సి ఉన్నది, మా పార్టీ తరపున మరో ఇద్దరు సభ్యులు మాట్లాడాలి, దయచేసి అర్థం చేసుకుని సమయాభావాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడండి. వారు కూడా సీనియర్ శాసనసభ్యులు కనుక పూర్తి చేయమని కోరుతున్నాను.

శ్రీ జి.జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, ఇక్కడ ప్రభుత్వం ఇచ్చిన శ్వేతపత్రం మీదనే నేను మాట్లాడాను తప్ప, వేరే ఒక్క అక్షరం కూడా నేను మాట్లాడలేదు. ఈ శ్వేత పత్రం మీదనే మీరు ఎందుకు కన్ఫ్యూజ్ అవుతున్నారు, మీ మంత్రుల మధ్యనే ఇంత ఎందుకు గ్యాప్ ఉన్నదో ఒకసారి ఆలోచించుకోమని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- జగదీష్‌రెడ్డిగారు, సబ్జెక్ట్ మాట్లాడండి.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- నేను ఈ విషయం మీదనే మాట్లాడుతున్నాను. నేను డీవియేట్ కావడం లేదు. నేను శ్వేతపత్రాన్ని చూపించి మాట్లాడుతున్నాను. నేను డీవియేట్ అయితే, పొలిటికల్ ఇష్యూస్ మాట్లాడితే వాళ్లలాగ వ్యక్తిగత విషయాలు మాట్లాడితే మీరు అనవచ్చు. నాకు ఎప్పుడూ అలా అలవాటు లేదు. గత పది సంవత్సరాలుగా వాళ్లు ఎన్నడూ ఎంత వ్యక్తిగతంగా దాడి చేసినా ఒక్కరోజూ కూడా నేను మాట్లాడలేదు. ఇక్కడే కాదు బయట కూడా మాట్లాడలేదు. నా జీవితంలో నేను ఎప్పుడూ వ్యక్తిగతంగా ఎవరి గురించి మాట్లాడలేదు. అది మొదటి నుంచి కూడా వాళ్లిద్దరి అన్నదమ్ములకే అలవాటు. అయినా నేను ఎప్పుడు ఆ విధంగా చేయలేదు. అధ్యక్షా, దాని మీదనే నేను ఎంక్వైరీ చేయమన్నాను. నేను కూడా మాట్లాడుతాను. అవసరాల కొరకు, అధికారం కొరకు, పదవుల కొరకు, పేటెంట్ల కొరకు, కాంట్రాక్ట్‌ల కొరకు పార్టీలు మారేది వీళ్లా సార్ మా గురించి మాట్లాడేది. ఈ పనికి మాలినవాళ్లా నా గురించి మాట్లాడేది! ఈ పార్టీలో ఉండి ఆ పార్టీలోకి వెళ్లి, బిజేపికి పోతే కూడా బిజేపి వాళ్లకు ఓటేయమని చెప్పే ఆయన మా గురించి మాట్లాడుతారా? వాళ్లకు ఏమైనా నైతికత ఉన్నదా? వాళ్లా నైతికత ఉన్నవాళ్లు? ఒక్క మాటలో చెప్పాలంటే రాజకీయంగా వాళ్లను ఏమనాలో తెలుసా, ఆ పదం సభలో అనకూడదు, వాళ్లిద్దరు నా గురించి మాట్లాడుతున్నారు. నా జీవితం తెరిచిన పుస్తకం.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- అధ్యక్షా, ఒక్క విషయమైతే...

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- నేను సమయం కేటాయించాను. మీరు సబ్జెక్ట్ మాట్లాడకుండా డీవియేట్ అవుతున్నారు. మీరు నాతోనే డైరెక్ట్‌గా మాట్లాడాలి. సభ్యులు మాట్లాడే మాటలకు మీరు సమాధానం ఎందుకు ఇస్తున్నారు? మీరు నాతో మాట్లాడాలి. సబ్జెక్ట్ మాట్లాడండి.

శ్రీ జి.జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, నేను స్పష్టంగా ప్రతి సందర్భంలో సబ్జెక్ట్ గురించే కోట్ చేశాను. ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్కసారి కూడా నేను సబ్జెక్ట్‌లోంచి బయటకు వెళ్లలేదు, డీవియేట్ కాలేదు. అవర్స్ విషయంలో కూడా నేను ఎప్పుడు డీవియేట్ కాలేదు. ఎక్కడైనా సరే మేము ఎంత పారదర్శకంగా ఉన్నామో చెప్పాము. మేము ఈ రోజు స్పష్టంగా ప్రభుత్వాన్ని అడిగింది, మేము అన్నింటిని సిద్ధంగా చేసి ఇచ్చాము. 24 గంటలు అన్ని రంగాల్లోని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించాము. మీరు దానికి కట్టుబడి ఉన్నారా లేరా? అది ఇస్తారా ఇవ్వరా అనే విషయాన్ని మొదట చెప్పమని కోరాము. కేంద్రప్రభుత్వానికి సంబంధించి అనేక ఇబ్బందులు మాకు ఎదురైనా మేము తట్టుకున్నాము. మాకు 35వేల కోట్ల రూపాయలు కేంద్రం నుంచి ఆటంకం ఎదురైనా మీటర్లు పెట్టాలనే విషయంలో మేము ఎట్టి పరిస్థితులల్లో నా కంఠంలో ప్రాణం ఉండగా తెలంగాణ రైతుకు మీటరు రానివ్వనని అనాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు శపథం చేశారు. దాని ప్రకారమే మేము నిలబడి ఉన్నాము. ఇప్పుడు మీరు కూడా మీటర్లు పెట్టకుండా ఉంటారా, ఉండరా అనే విషయాన్ని స్పష్టం చేయాలని మేము రైతాంగం తరపున కోరుతున్నాము. మేము ఇచ్చిన పద్ధతుల్లోనే అన్ని రంగాల వినియోగదారులకు 24 గంటలు విద్యుత్తును ఇస్తారా లేదా అని చెప్పాలని మేము

స్పష్టంగా కోరుతున్నాము. వాళ్లు మేమేమి కరెంటు ఇవ్వలేదు, వాళ్లు తయారు చేసిపోయిన కరెంటే, వాళ్లు పెట్టిన చెట్లకే మొలిచిన కరెంటే మేము ఇచ్చామని మాట్లాడుతున్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో మీరు ఇవన్నీ ప్రారంభించినవి నిజమైతే ఎందుకు ఇవ్వాళ ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికీ కూడా ఏడు గంటల విద్యుత్తు రైతాంగానికి వస్తున్నది, ఎందుకు ఇంకా అక్కడ విద్యుత్తు కోతలున్నాయి, ఎందుకు మీ పరిపాలన ఉన్న రాజస్థాన్‌లో విద్యుత్తు కోతలున్నాయి? ఎందుకు మీరు పరిపాలిస్తున్న కర్ణాటకలో విద్యుత్తు కోతలున్నాయి? ఇవాల్టికి కూడా మూడు గంటలకు మించి విద్యుత్తు ఇవ్వడం లేదని కర్ణాటకలో రైతాంగం పెద్దఎత్తున రోడ్ల మీదకు వచ్చి ప్రదర్శనలు చేస్తున్నారు. మొసళ్లను తీసుకొచ్చి అక్కడ వదిలిన సందర్భం సంఘటనలను మనం చూస్తున్నాము. మీ పరిపాలనలో ఉన్న ఏ ఒక్క రాష్ట్రంలో కూడా రైతాంగానికి ఇంతవరకు తొమ్మిదిగంటల విద్యుత్తు ఇచ్చిన పాపాన పోలేదు. నేడు రైతాంగానికి 24గంటల విద్యుత్తును అందుబాటులోకి తీసుకొచ్చి విద్యుత్తును ఇచ్చిన ఏకైక రాష్ట్రమే తెలంగాణ రాష్ట్రం మాత్రమే. గత 2018నుంచి మొన్నటి డిసెంబర్ వరకు కూడా విద్యుత్తును అందించింది మేమే అన్న విషయాన్ని స్పష్టంగా చెబుతున్నాము. రైతాంగం స్పష్టంగా ఉన్నారు. ప్రజలు స్పష్టంగా ఉన్నారు. ఏ పారిశ్రామికవేత్తను అడిగినా, ఏ విద్యార్థిని అడిగినా చెబుతారు. ఏ అక్కను, ఏ తల్లిని, ఏ చెల్లిని అడిగినా చెబుతారు. మంచినీళ్ల బాధలు గతంలో ఏవిధంగా ఉండేది, ప్రస్తుతం ఎలా ఉన్నది, కరెంటు కొరతతో ఎటువంటి సమస్యలు పడ్డారు, బోరుబావి దగ్గరకు వెళ్లి ఎన్ని గంటలు ఎట్లా నిలబడ్డారు అన్ని విషయాలు ప్రజల ముందు ఉన్నాయి. మేము స్పష్టంగా చెబుతున్నాము. తప్పకుండా మేము చేసింది ఏదైతే ఉన్నదో దాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం మీరు చేసినా చాలు. అంతకంటే గొప్పగా చేయడం మీతోకాదు మాకు ఆ సంగతి తెలుసు. అది నిలబెట్టుకున్నా చాలు. ఇప్పటికైనా మేము అడగుతున్నది స్పష్టంగా చెప్పమని ఈ చర్చ ద్వారా తెలంగాణ రైతాంగానికి మీటర్లు లేకుండా విద్యుత్తు ఇస్తారా ఇవ్వరా, 24గంటల విద్యుత్తు అన్ని రంగాల వినియోగదారులకు అందిస్తారా ఇవ్వరా స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. ఈ శ్వేతపత్రం ఏదైతే ఉన్నదో దాన్ని తప్పుల తడకగా చేసుకున్నారు.

పవర్ టారిఫ్‌కు సంబంధించి కూడా మేము ఏ పరిస్థితులల్లో కూడా రైతాంగం మీద భారం పడవద్దు, ప్రజల మీద వినియోగదారుల మీద భారం పడవద్దని ట్రూఅప్ చార్జీల పేరు మీద ప్రజల పైన, వినియోగదారులపైన భారం పడుతుందని ఆ రోజు గత ముఖ్యమంత్రి మా నాయకుడు కేసీఆర్‌గారు అది కూడా మనమే తీసుకుందాం, రైతాంగంపైన ఒక రూపాయి ఖర్చు పడకూడదని, ప్రజలపైన భారం పడవద్దని, తెలంగాణ ప్రజలు 60ఏండ్లు అనుభవించిన శిక్ష చాలని, మళ్లీ శిక్ష పడనివ్వకూడదని ఆ రోజు నిర్ణయం తీసుకున్నారు. టారిఫ్‌ను కూడా పెంచకుండా ఉండాలి. మీరు హామీ ఇచ్చిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు తెల్లరేషన్‌కార్డులున్న ప్రతిఒక్కరికి అందిస్తారా ఇవ్వరా దాని నుంచి కూడా తప్పించుకుంటారా చెప్పాలి. టారిఫ్‌ను పెంచకుండా ఉన్నది ఉన్న పద్ధతుల్లో రూపాయి అప్పులేకుండా తప్పకుండా మీరు చేయాలని మేము కోరుకుంటున్నాము. ఆ రకంగా మీరిచ్చిన అన్నీ హామీలు నెరవేర్చాలి. ఈ రాష్ట్ర ప్రజలపైన, రాష్ట్ర ఖజానా పైన రూపాయి అప్పుభారం పడకుండా మీరు ఏదైతే చేస్తామని చెబుతున్నారో దాన్ని మేము వెల్‌కమ్ చేస్తున్నాము. మీ విచారణను కూడా మేము వెల్‌కమ్ చేస్తున్నాము. అందులో ఎటువంటి సందేహం లేదు. కానీ ఇచ్చిన మాటలు తప్పించుకోవడం కొరకు కుంటి సాకులు వెతికే పనిలో మాత్రం పడవద్దు. దాని కొరకు ఈ సభను వినియోగిస్తున్నారని మేము అనుమానం పడుతున్నాము. ఆ రకంగా ప్రజలను మోసం చేయడానికి కాకుండా, ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలని కోరుకుంటూ, తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

1.00 మ. **శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి** :- అధ్యక్షా, మీరు సభాధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన నాడే నేను ఒక మాట చెప్పాను. గతంలో నేను శాసన సభ్యునిగా ఉన్నప్పుడు శాసన సభలో మాట్లాడుతుంటే అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు, మాకు ప్రజా సమస్యలపై మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు. నేను, మన ప్రభుత్వం,

మీరు సహకరించి ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా, ప్రతిపక్ష సభ్యుల గొంతు నొక్కేయొద్దని నేను మిమ్మల్ని అభ్యర్థించాను. నేను సహకరిస్తానని కూడా చెప్పాను. కానీ ఈ రోజు శాసన సభ మొదటి రోజు నుంచి వాళ్ల ప్రవర్తన చూస్తుంటే వాళ్లు మాట్లాడే విధానం చూస్తుంటే గవర్నర్ ప్రసంగంపై కూడా... అధికారంలో శాశ్వతంగా ఇక్కడే ఉంటాము అనుకున్న వాళ్లకు ప్రజలిచ్చిన షాక్ ట్రీట్‌మెంట్‌తో ప్రతిపక్షంలోకి వెళ్లిన తరువాత మతిభ్రమించి ఫ్రస్టేషన్‌లో ఏం మాట్లాడుతున్నారో కూడా వాళ్లకు అర్థం కావడంలేదు.

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

నిజంగా వాళ్లేమనుకున్నారు, మేము ఈ తెలంగాణ రాజ్యానికి రాజు, మీరందరూ ప్రజలు, మీరంతా బానిసలు అన్న భావనలో వాళ్లు ఉన్నారు. కానీ, వాళ్లు ఈ ప్రజలు ఇన్ని గొప్ప పనులు చేశామని చెప్పిన తరువాత కూడా బిఆర్ఎస్ నాయకుల అహంకారమైన మాటలు చూసి బుద్ధి చెప్పాలని ఇక్కడ ఉన్నవాళ్లను అక్కడికి పంపించారు. ఇంకా కూడా బుద్ధి రాకుండా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ పార్టీలు మారామని మా కోమటిరెడ్డి బ్రదర్స్‌ను అంటున్నారు. మీ నాయకుడు కెసిఆర్‌గారు ఏ పార్టీలో రాజకీయ జీవితం మొదలు పెట్టారు? ఆ తరువాత కాంగ్రెస్ నుంచి టిడిపికి ఎట్లా వచ్చారు? ఆ తరువాత టిఆర్ఎస్.. మూడు పార్టీలు మారిన చరిత్ర మీ నాయకుడిది, అది మరిచిపోకండి. మీరు అది మర్చిపోవద్దు.

డెప్యూటీ సీఎంగారు ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్, శ్వేతపత్రానికి సంబంధించి కొన్ని విషయాలు చెప్పారు. ఆ పుస్తకంలో నెంబర్లు క్లారిటీగా ఉన్నాయి. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ చేసిన విధ్వంసం వల్ల ఈ విద్యుత్ సంస్థలు మన రాష్ట్రంలో ఎట్లా నష్టపోయాయని శ్వేతపత్రంలో చాలా వివరంగా ఉంది, లోతుగా నేను వెళ్లను. మాజీ మంత్రిగారు మాట్లాడిన మాటలు విన్న తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా యాదాద్రి పవర్ ప్లాంట్, భద్రాద్రి పవర్ ప్లాంట్‌లలో అవుట్ డేటెడ్ టెక్నాలజీ తీసుకువచ్చి ఏ విధంగా మనకు యూనిట్ రూ.4/–లకు దొరికే విద్యుత్ ఆరేడు రూపాయలకు పెరిగింది వాళ్లు చేసిన తప్పుల వల్ల. ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకొని సకాలంలో డబ్బు చెల్లించకుండా ఛత్తీస్‌ఘడ్ అగ్రిమెంట్ కాదని బయటనుంచి విద్యుత్ తీసుకోవడం, దీనిపై విచారణ చేస్తామని చాలా వివరంగా చెప్పారు. బిఆర్ఎస్ నాయకులకు ఎక్కువ సమయంలేదు, వాళ్లే విచారణకు ఇచ్చారు, ముఖ్యమంత్రిగారు ఆదేశించారు, దర్యాప్తు సంస్థలు ట్రాన్సపరెంట్‌గా విచారణ చేస్తాయి. ఆ తరువాత వాళ్ల గురించి తలుచుకుంటే వాళ్ల పరిస్థితి ఎట్లా ఉంటుందని జాలేస్తుంది, బాధ అవుతుంది. భయంకరమైన పరిస్థితులలోకి మీరు నెట్టబడతారు, మీరు చేసిన తప్పులు మామూలు తప్పులు కాదు. ఈ రాష్ట్రప్రజల జీవితాలతో ఆడుకొని ఎన్నో ఆశలతో ఆత్మబలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణను అప్పులపాలు చేసి మాజీ మంత్రి అంటారు... కిరసనాయిల్ దీపంలో చదువుకున్నారంట, కిరసనాయిల్ దీపంలో చదువుకున్న మాజీ మంత్రి, 2014వ సంవత్సరంలో కిరాయి ఇంట్లో ఉన్న మాజీ మంత్రి ఈ రోజు నాగారం, తుంగతుర్తిలో బంగ్లాలు కట్టి వెయ్యి కోట్లు ఎట్లా సంపాదించారు? ఎక్కడ నుంచి వచ్చాయి? రాష్ట్రాన్ని అప్పులోకి నెట్టేసి ఈ మాజీ పవర్ మంత్రి విద్యుత్ సంస్థలను అప్పుల్లోకి నెట్టేసి ఆయన మంత్రిగా భూములు, ఇసుక మాఫియా వేల కోట్లు దోచుకున్న చరిత్ర ఈయనది నాకు చెబుతున్నారా? అన్ని మాటలు నన్ను అన్నప్పుడు నేను మాట్లాడాలి కదా అధ్యక్షా. నన్ను పార్టీ మారావని అన్నారు, కాంగ్రెస్ పార్టీలో ఉన్నా, బిజెపీ పార్టీలోకి వెళ్లినా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి నా ఆశయం, లక్ష్యం ఒక్కటే. ఈ కుటుంబ పాలన పోవాలి, నియంతపాలన పోవాలని. తెలంగాణ సమాజం మొత్తం, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తే మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను. అది మీకు అర్థం కాలేదు. అర్థం కాలేదా? నాలాంటి వ్యక్తి మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారంటే మీ పని అయిపోందని మీకు అర్థంకాలేదా? నేను వచ్చిన తరువాత మీరు ప్రతిపక్షంలోకి వెళ్లిన మాట మరిచిపోకండి. పార్టీ మారింది ప్రజల కోసం, ఆనాడైనా ఈనాడైనా ప్రజల పక్షాన మేము గొంతు విప్పాము తప్పితే మీలా పదవులకు, డబ్బులకు ఆశపడే

వ్యక్తులం కాదు, మీలా వంగి వంగి దండాలు పెట్టి, జీ హుజూర్ అని చెప్పి మాజీ ముఖ్యమంత్రిగారి దగ్గర నోరు మెదపలేని వ్యక్తులు వీళ్లు. నేను ఒక్క మాట చెబుతాను.

ఈ రోజు విద్యుత్ సంస్థలు కానీ, నీటి పారుదల ప్రాజెక్టులు కానీ ఈ మాజీ మంత్రులు, ఈ ఎమ్మెల్యేలు, అధికారులు ధైర్యంగా చెప్పలేక పోయారు కాబట్టే ఈ అనర్థం జరిగి ఈ రాష్ట్రం అప్పులపాలు అయింది. మీకు ఉందా ఆ ధైర్యం? మా గౌరవ ముఖ్యమంత్రిగారు ఉన్నారు, ఒక యువకుడు, నిజంగా ఏ సమస్య వచ్చినా, ఏ నిర్ణయం తీసుకున్నా, తప్పును తప్పు అని చెప్పే ముఖ్యమంత్రిగారితో చర్చించి నిర్ణయాన్ని మార్పించే శక్తి మాకు ఉంది, మీకు ఉందా అధ్యక్షా? వీళ్లు ఆయన ముందు నిలబడి మాట్లాడతారా? వీళ్లు ఒక నియంతలా పరిపాలిస్తున్నారు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ప్రశ్నించే గొంతు లేకుండా చేసిన ఆ ముఖ్యమంత్రి ముందు మాట్లాడే ధైర్యం వీళ్లకు ఉందా?

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

పదవుల కోసం జీ హుజూర్ అనుకుంటూ వేల కోట్లు దోచుకున్న చరిత్ర వీళ్లది. వీళ్లు ఈ రోజు చెబుతున్నారు, దెయ్యాలు వేదాలు వల్లించినట్లు పదేండ్లు పాపాలు చేసి...

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి:- అధ్యక్షా, తమరికి ధన్యవాదాలు, అభినందనలు. నేను గౌరవ సభ్యులందరికీ బిఆర్ఎస్ కానీ, కాంగ్రెస్ పక్ష సభ్యులందరికీ నా మనవి. దయచేసి సభ హుందాతనాన్ని మనమందరం కాపాడుకోవాలి. ఎందుకంటే చాలా మంది కొత్త సభ్యులు వచ్చారు, వాళ్లు మనల్ని చూసి నేర్చుకోవాలి, సభలో ఏ విధంగా ఉండాలి, సబ్జెక్ట్‌పై ఏ విధంగా మాట్లాడాలి, ఎందుకంటే మళ్లీ వాళ్లు మేము అందరం కలిసి ఎన్నికలకు పోవాలి. ప్రజల తీర్పు ఎట్లా ఉంటుందో ఎవరూ చెప్పలేరు. మీకు అవకాశం ఇచ్చారు, మీరు అక్కడ కూర్చున్నారు, ఇక్కడ మేము కూర్చున్నాము. తప్పు చేసినా, చేయకపోయినా ఒక్కొక్కసారి శిక్ష పడుతుంది. కానీ ప్రతిసారి మీ వాళ్ల అట్లా, మీ వాళ్లకు ఇట్లా అని సభలో ఒకర్ని ఒకరు తిట్టుకోవడం మంచి పద్ధతి కాదు. అవసరం అయితే బయట తిట్టుకోండి, సభా సమయాన్ని వృథా చేయకండి, సబ్జెక్ట్ మీద మాట్లాడండి. దయచేసి సభా సమయాన్ని వృథా చేయడానికి ప్రయత్నం చేస్తే కొత్త వారికి కూడా పాపం అర్థం కాదు ఏమవుతుందో అని. 51 మంది కొత్త సభ్యులు వచ్చారు, మనమంతా సీనియర్లము, దయచేసి వ్యక్తిగత సూచనలకు పోకండి, మేము కానీ మీరు కానీ, ఎవ్వరైనా కానీ సభా సమయాన్ని వృథా చేయకండి, సభను హుందాగా నడపండి, సభా అధ్యక్షుల వారికి కూడా నా మనవి, నేను కూడా మొన్నటి వరకు అక్కడే ఉన్నాను, కాంగ్రెస్ సభ్యులకు ఎంత సమయం ఇచ్చానో రికార్డులలో ఉంది. ఐదుగురు ఉంటే కూడా అధికార పక్ష సభ్యులు మాట్లాడే సమయం కంటే ఎక్కువ సమయం వారికి ఇవ్వడం జరిగింది, రికార్డులు చేస్తే తెలుస్తుంది. ఆ విధంగా సభను నడిపించుకున్నాము. ఇప్పుడు కూడా మేమందరం మీకు సహకరిస్తాము, సభ సజావుగా జరగాలి, మంచి ఫలితాలు అందాలి, ప్రజలకు మంచి మెసేజ్ వెళ్లాలి. కానీ వ్యక్తిగత దూషణలు చేసుకోవడం మంచి పద్ధతి కాదు, మరొకసారి వారికి విజ్ఞప్తి చేస్తూ తమరికి ధన్యవాదాలు చెబుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడింది విన్న తరువాత సభలో, సభ బయట, ఎన్నికల ముందు ఫ్రీ పవర్‌కు పేటెంట్ బిఆర్ఎస్ పార్టీ, మేము అని గౌరవ సభ్యుడు, ఆనాటి ముఖ్యమంత్రిగారు మాట్లాడడం జరిగింది. ఫ్రీ పవర్ పేటెంట్ బిఆర్ఎస్ పార్టీదే అన్నట్లు మాట్లాడారు, 2001వ సంవత్సరంలో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో...

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- దయచేసి రన్నింగ్ కామెంట్స్ ఆపండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు:-సభ్యత సంస్కారం ఉండాలి.

1.10 మ. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క**:- అధ్యక్షా, సభలో రాష్ట్ర ప్రజలకు సంబంధించిన అత్యంత విలువైన విద్యుత్తు పైన చర్చ జరుగుతున్నది. దీనికి కావలసిన సమస్యలన్నింటి గురించి సభ ముందు పెట్టాము. దానికి సంబంధించి విలువైన సలహాలు, సూచనలు గౌరవ సభ్యుల నుంచి రావాలని మేం కోరుకున్నాము. ప్రతిపక్ష సభ్యులకు కూడా వారికి ఇవ్వాల్సిన

సమయం కంటే ఎక్కువ సమయమే ఇచ్చారు. వారికిచ్చిన సమయాన్ని ఈ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వడానికో లేదంటే విద్యుచ్ఛక్తికి సంబంధించి ఇంకేదైనా సూచించడానికి వారు పదేండ్ల పరిపాలన చేసినందున వారికున్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఏమైనా చెబుతారేమోనని ఆశించాము. కానీ అదంతా వదిలేసి పరస్పరం వ్యక్తిగత దాడుల కోసం దిగే ప్రయత్నం చేస్తున్నారు, ఇది సరైన పద్ధతి కాదు. కాబట్టి దయచేసి విద్యుత్తు మీద చర్చ జరగడానికి అందరు సహకరించాలని కోరుతూ గౌరవ సభాపతి గారిని సభను నడిపించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(బీఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ పాడి కౌశిక్ రెడ్డి గారి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- కౌశిక్‌రెడ్డి గారూ, సభా మర్యాదలను కాపాడండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- అధ్యక్షా, వ్యక్తిగతమైన విమర్శలు మొదట నేను మాట్లాడానా లేదంటే జగదీశ్‌రెడ్డి గారు మొదలు పెట్టారా అని అడుగుతున్నాను. గౌరవ సభ్యులు మా సోదరుడు వెంకట్‌రెడ్డి గారిని, నన్ను ఏకవచనంతో మాట్లాడటం ధర్మమా? మాట్లాడితే నన్ను పార్టీ మారాడు అని విమర్శిస్తారు. పార్టీ మారానంటే వారి మాదిరిగా కాంగ్రెస్ పార్టీలో గెలిచిన 12మంది ఎమ్మెల్యేలను వారి పార్టీలోకి తీసుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఈ సభలో ప్రతిపక్షం లేకుండా చేసింది ఈ బీఆర్ఎస్ పార్టీ. నేను పార్టీ మారితే నా పార్టీకి, పదవికి రాజీనామా చేసి పార్టీ మారాను. వారి మాదిరిగా దొంగపని, లంగపని చేయలేదు. ఇంకా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉందనే భ్రమలో ఆ పార్టీ నాయకులు ఉన్నారు. [1]*** అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదు అధ్యక్షా. పది సంవత్సరాలపాటు వారి అన్యాయాలను భరించాం, వాళ్ల పదేండ్ల పాపాలను ఎండగట్టి వాళ్లు చేసిన అవినీతిని బయటకు తీస్తే అప్పుడు ప్రజలే వారికి సమాధానం చెబుతారు.

మిస్టర్ స్పీకర్ :- దయచేసి అన్ని పక్షాల వారు సభకు సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- అధ్యక్షా, విద్యుత్తు సంస్థల నిర్వహణ కోసం అప్పులు చేశామని చెబుతున్నారు. మన రాష్ట్ర అభివృద్ధి కోసం, పవర్ ప్లాంట్ల కోసం, ప్రాజెక్టుల కోసం అప్పులు చేస్తే నష్టం లేదు, రాష్ట్రఅభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం మన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసేటందుకు ఇరిగేషన్ ప్రాజెక్టులను కట్టేటందుకో ఇంకొకదానికో అప్పులు చేస్తే తప్పు లేదు. కానీ అనవసరంగా యాదాద్రి పవర్ ప్లాంటును కట్టొద్దని చెప్పినా గత ప్రభుత్వం వినలేదు. ఏడెనిమిది రూపాయలకు ఒక యూనిట్ ధర వస్తుందని చెప్పాము. కాళేశ్వరం ప్రాజెక్టు వద్దు అని చెప్పారు. అనవసరంగా మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. ఈ బీఆర్ఎస్ పార్టీ ఇతర రాష్ట్రాలతో పోలుస్తారు. మనకు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రంగా సోనియాగాంధీ గారు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినప్పుడు రాష్ట్రం మిగులు బడ్జెట్‌తో ఉండేది. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రంలో ఈ బీఆర్ఎస్ పార్టీ అప్పులు ఎందుకు చేసిందని అడుగుతున్నాను. అప్పులు చేయాల్సిన అవసరమేమున్నది? మనకు హైదరాబాదు నగరంలో బోలెడంత ఆదాయం వస్తున్నది. సంక్షేమ పథకాలు గాని అభివృద్ధి గాని ఒకటి తరువాత ఒకటి చేసుకుంటూ ముందుకు పోవచ్చు. కానీ కేవలం కమిషన్‌ల కోసం, కాంట్రాక్టర్ల కోసం ప్రాజెక్టులు కట్టిన చరిత్ర ఈ బీఆర్ఎస్ పార్టీది. గత ప్రభుత్వం ప్రజల కోసం అప్పులు చెయ్యలేదు. అభివృద్ధి కోసం అప్పులు చెయ్యలేదు. అభివృద్ధి పేరు మీద కమిషన్‌ల కోసం అప్పులు చేసి వేల కోట్ల రూపాయలు దోచుకున్న చరిత్ర ఈ బీఆర్ఎస్ పార్టీదని తెలియజేస్తున్నాను. మాట్లాడితే అభివృద్ధి కోసం అప్పులు చేశామని అంటారు. అభివృద్ధి కోసం అప్పులు చేస్తే.....

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- జగదీష్‌రెడ్డి గారూ, ఒక్క నిమిషం మాట్లాడండి.

1 ***"Expunged as Ordered by the Chair"

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, భట్టి గారు మాట్లాడుతూ సభలో సభ్యులందరూ సంయమనంతో ఉండాలని ఒక విజ్ఞప్తి చేశారు. వాస్తవానికి మా సభ్యుడు మాట్లాడింది రికార్డుల్లోకి కూడా వెళ్లలేదు. భట్టి గారి విజ్ఞప్తి మేరకు మేమందరం మా సభ్యుడిని కూడా మైకు లేకుండా మాట్లాడొద్దని చెప్పాము. వాస్తవానికి సభ్యులు ఎవరైనా మాట్లాడేటప్పుడు అధ్యక్ష స్థానం వైపు చూస్తూ మాట్లాడతాము. మరి రాజగోపాల్‌రెడ్డి గారు [2]*** అధ్యక్ష స్థానాన్నా, బీఆర్ఎస్ పార్టీనా లేదంటే వ్యక్తిగతంగా మమ్మల్నా? అసలు ఈ సభలో అలాంటి పదాలు వాడొచ్చా అని అడుగుతున్నాను. అలాంటి సంస్కృతిని ఇప్పటి నుంచి కంటిన్యూ చేద్దామా అనే విషయాలపై భట్టి గారు సమాధానం చెప్పాలి.

ఇంకొక విషయం. నా ఉపన్యాసాలలో ఎక్కడా ఒక్క పదం కూడా వ్యక్తిగతంగా ఎవరి పేరు మీద మాట్లాడినా సభ రికార్డుల నుంచి తొలగించమని నేనే కోరుతున్నాను. నాపైన వచ్చిన ప్రతి అక్షరాన్ని కూడా తొలగించడానికి తమరు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నాపైన వ్యక్తిగతమైన విమర్శలు ఏవైతే చేశారో వాటిని తొలగించాలి. ఇంకొక విషయం రికార్డులను పరిశీలిద్దాం, ఎవరు మొట్టమొదటగా వ్యక్తిగతమైన దూషణలు మొదలు పెట్టారు, వ్యక్తిగతమైన ఆరోపణలు ఎవరు మొదలు పెట్టారు, వ్యక్తిగతంగా నిందలు ఎలా వేశారు అనే అంశాలన్నింటికి సంబంధించి రికార్డులను పరిశీలించడానికి దయచేసి సభాపతిగా తమరు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. సభలో లేని వ్యక్తుల పేర్లు అంటే మాజీ సిఎండి ప్రభాకర్‌రావు గారు సభలో లేకపోయినా వారి పేరు తీసుకున్నారు. ఆ రోజు ఈ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ప్రభాకర్‌రావు గారిని మీటింగుకు పిలవకుండానే మీటింగుకు వారు హాజరు కాలేదని బదనాం చేస్తే వారు ప్రెస్ స్టేట్‌మెంటు ద్వారా నన్ను ఆ మీటింగుకు పిలవనే పిలవలేదని చెప్పారు. అయినప్పటికీ ఇవ్వాళ మరలా ఈ సభలో పదే పదే వారి పేరు ప్రస్తావించడం జరిగింది. అలాంటివి ఈ సభ హుందాతనానికి మంచిదా అని అడుగుతున్నాను. భట్టిగారు కూడా దీనిపైన మాట్లాడాలి. ఒకవేళ ముందుగా నేను వ్యక్తిగతంగా మాట్లాడితే నేను దేనికైనా సిద్ధంగా ఉన్నాను. గడచిన పది సంవత్సరాలుగా బయట నన్ను వ్యక్తిగతంగా విమర్శించినా నేను ఎప్పుడూ మాట్లాడలేదు. ఇప్పుడు సభలో కూడా అదే తరహా విమర్శలు చేస్తున్నారు అనే మాట నేను చెబుతూ అయినా నేను స్పందించడం లేదని చెప్పిన తరువాత కూడా గౌరవ సభ్యులు మరలా మైకు తీసుకొని అదే పద్ధతిని కొనసాగించడంతో నేను మాట్లాడాల్సి వస్తే కూడా నిజాలు ఈ రకంగా ఉంటాయని చెప్పాను తప్ప నేనేదో ఉద్దేశపూర్వకంగా కూడా మాట్లాడలేదు. నేను మాట్లాడటం మొదలుపెడితే వారి పరిస్థితి ఎలా ఉంటుందని అనుకుంటూనే నేను మాట్లాడాను తప్ప వేరే రకంగా మాట్లాడలేదు. కాబట్టి సభాపతిగా మిమ్మల్ని కోరేదేమంటే వ్యక్తిగతంగా నాపైన చేసిన ఆరోపణలను గాని లేదంటే నేను వ్యక్తిగతంగా ఎవరి పేరైనా తీసుకొని మాట్లాడితే రికార్డులను పరిశీలించి తొలగించాలని కోరుతున్నాను. [3]*** అనే పదం రికార్డుల్లోకి వచ్చినందుకు దానిపైన తమరు సభాపతిగా ఏం రూలింగ్ ఇస్తారో తమరు ఒక రూలింగ్ కూడా ఇవ్వాలి. ఆ పదం వాడిన గౌరవ సభ్యుడిపైన ఏమైనా చర్యలు ఉంటాయా, ఎలా ఉంటాయి, ఏం ఉంటాయనేది కూడా తమరు పరిశీలించి తమరు ఏం నిర్ణయం తీసుకుంటారో తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

1.20 మ. **మిస్టర్ స్పీకర్** :- రికార్డ్స్ పరిశీలించి నిర్ణయం తప్పకుండా తీసుకుంటాం. అలాగే సభా మర్యాదలను కాపాడండి. దయచేసి వ్యక్తిగత దూషణలకు వెళ్లకండి. ఇంతకుముందే మాజీ స్పీకర్ గారు కూడా చాలా మంచిగా చెప్పారు. మీరైనా, వారైనా, ఎవరైనా ఏ పార్టీ వారైనా వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా చర్చకు ఆస్కారం ఇవ్వండి, చర్చించండి. ప్రజలకు మంచి మెస్సేజ్ అందించే విధంగా సభ్యులను అందరినీ కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- తప్పకుండా అధ్యక్షా, మీరు చెప్పినట్లుగా సభా మర్యాదలు కాపాడే బాధ్యత మాది.

(బిఆర్ఎస్ పార్టీ సభ్యులు .. [4]*** అనే పదాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు)

---

2 To 4 ***"Expunged as Ordered by the Chair"

మిస్టర్ స్పీకర్ :- రికార్డ్స్ పరిశీలించి తప్పకుండా.....

(బిఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ జి. జగదీష్ రెడ్డి, శ్రీ టి. హరీష్‌రావు తదితరులు... [5]*** అనే పదాన్ని రికార్డ్స్‌లోంచి తొలగించాలని కోరారు.)

తప్పకుండా రికార్డ్‌లను తెప్పించి తొలగిస్తాము, తొలగిస్తాను.

శ్రీ భట్టి విక్రమార్క మల్లు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ జి. జగదీశ్ రెడ్డి గారు మాట్లాడటానికి వారికి మళ్లీ సమయమిచ్చారు. వారు చెప్పాల్సింది అంతా చెప్పారు. చెప్పిన తరువాత మీరు రూలింగ్ కూడా చెప్పారు. రికార్డ్స్‌లను చూసి తప్పనిసరిగా తగు నిర్ణయం తీసుకుంటానని చెప్పడమే కాకుండా సభలో సభ్యులందరూ...

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఒక్క నిమిషం వినండి. పరిశీలన చేసి తగు నిర్ణయం చేస్తానని చెప్పడమే కాకుండా సభలో సభ్యులందరు కూడా సభా మర్యాదలు పాటిస్తూ సభ నడుపుకుందామని వారు చెప్పారు. అట్లాగే మాజీ సభాపతి గారు చెప్పిన సంగతి కూడా వారు చెప్పారు. దయచేసి సభని సభా మర్యాదలతో నడిపించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ, పరిశీలన చేసి వారు చేయాల్సిందంతా....

(బిఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ, [6]*** అనే పదం అనవచ్చా..... అని అన్నారు.)

ఇంకా సభాపతి గారిని ఒత్తిడి చేసి, గైడ్ చేసి మళ్లీ ఆయనను ఇదే చెప్పాలని అనడం కూడా కరెక్ట్ కాదు. వారు ఆల్‌రెడీ చెప్పారు, దయచేసి సభ నడవనీయండి.

మిస్టర్ స్పీకర్ :-గౌరవ సభ్యులు శ్రీ జి. జగదీశ్ రెడ్డి గారూ, [7]*** అనే పదాన్ని పరిశీలించి రికార్డుల నుంచి తీసివేస్తాం, తొలగిస్తాము.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి :- అధ్యక్షా, వారు రెచ్చగొట్టడం వల్ల అటువంటి పదాన్ని ఉపయోగించడం జరిగింది. గతంలో కూడా నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు మంత్రిగా ఉండి పట్టుకొని ఉరికిచ్చి కొడతా అని అన్నాడు నన్ను. అప్పుడు మీ తెలివితేటలు ఎక్కడికి పోయాయి, మాటలు ఎక్కడికి పోయాయి? మేము వాస్తవాలు మాట్లాడుతుంటే జీర్ణించుకోలేక ఇష్టం వచ్చినట్లు మామీద వ్యక్తిగతంగా దూషణలు చేసినప్పుడు అటువంటి పదాలు వాడవలసి వస్తుంది. అధ్యక్షా, మీద్వారా ప్రతిపక్ష సభ్యులకు ఏమి సూచన చేస్తున్నానంటే, విన్నవిస్తున్నానంటే....

(బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష సభ్యుల నుండి నిరసనలు)

అధ్యక్షా, పది రోజులకే ఇంత అసహనం, ఇంత frustration అయితే ఎట్లా? మేము మాట్లాడేటప్పుడు గత ప్రభుత్వం చేసిన తప్పులని బయటకు తీసి వారు చెప్పినట్లు మేము దర్యాప్తు చేస్తాము. అవినీతి మీద గానీ, తప్పుడు నిర్ణయాల మీద గానీ రాష్ట్రం అప్పులపాలు అయింది. తెలంగాణ ప్రజలకు కొత్త ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. మా ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు, విద్యుత్ మీద, ఇరిగేషన్ మీద గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ఓపెన్‌గా వైట్ పేపర్ ఇచ్చి సభలో చర్చిస్తున్నాము. సభలో చర్చించినప్పుడు ఉన్న వాస్తవాలను మేము చెబుతున్నాము. తప్పులు చేసిన దోషులెవరో వారు శిక్షించబడతారు. వారెందుకు మాకు అడ్డం తగులుతున్నారు. వారు పదేండ్లు పరిపాలించారు. మేము ఏమి మాట్లాడాము, వారు తీసుకున్న నిర్ణయాల వల్ల ఈ రాష్ట్రం అప్పులపాలు అయింది. కాబట్టి, దయచేసి వారు తొందరపడవద్దు, ఓపికతో ఉండాలని కోరుతున్నాను.

అధ్యక్షా, యాదాద్రి పవర్ ప్లాంట్ కావచ్చు, విద్యుత్ సంస్థలు కావచ్చు. ఇప్పుడు డిస్కంలు కూడా over all గా మన విద్యుత్ సంస్థలకు నష్టాలున్నాయని చెప్పారు. అధ్యక్షా, ఒక్క నిమిషంలో ముగిస్తాను. ఎందుకంటే, నాకన్నముందు గౌరవ ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, డైరెక్ట్‌గా ఎంక్వైరీ చేస్తామని ఆదేశించారు. కాబట్టి, నేను లోతుగా పోవాల్సిన అవసరం లేదు. కాకపోతే, రూ.81,000కోట్లు కాదు. ఈ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు

5 To 7 ***"Expunged as Ordered by the Chair"

కూడా unofficial గా రూ.35,000కోట్లు ప్రభుత్వం బాకీ ఉంది. 24 గంటల విద్యుత్ ఇవ్వాలని, రైతులకు ఇవ్వాలని మేము కూడా కోరుతున్నాము. 24 గంటలు విద్యుత్ సరఫరా చేసే విషయాన్ని ఎక్కడా కూడా అధికారికంగా, ఫుల్‌బోర్డ్‌లో అనుమతి తీసుకోలేదు, అప్రూవ్ చేయలేదు. ప్రభుత్వం కూడా ఎటువంటి జీ.ఓ. ఇవ్వకపోవడం వల్ల ఆ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు విద్యుత్ సరఫరా చేసినా సరే, వాళ్ల నష్టాలను ఇప్పటివరకు లెక్కకు తీసుకోలేదు. ఆ నష్టాలను కూడా లెక్కలోకి తీసుకుంటే Northern, Southern రెండు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు ఈ రూ.81,000కోట్లకు అదనంగా రూ.35,000కోట్లు కలుపుకుంటే రూ.1,16,000కోట్లు అవుతుంది. నేను స్టడీ చేసి On record చెబుతున్నాను. తక్కువ రేటుకు మార్కెట్‌లో పవర్ దొరుకుతుందీ, మనకు సిక్ యూనిట్స్ NCLTs పోయిన పవర్ ప్లాంట్స్ ఎక్కడా ఉన్నాయి. NCLTs పోయి తెలంగాణ ప్రభుత్వం పార్టిసిపేట్ చేసి ఆ పవర్ ప్లాంట్ తీసుకొని ఇతర రాష్ట్రాల్లో పవర్ ప్రొడ్యూస్ చేసినా సరే, పవర్ గ్రిడ్స్ ద్వారా మనం తెచ్చుకోవచ్చు. యాదాద్రి పవర్ ప్లాంట్‌కు 250 కిలోమీటర్ల నుండి బొగ్గు తీసుకొనిపోయి మిర్యాలగూడలో పెట్టి, ఆ ప్రాంతాన్ని అంతా పొల్యూషన్ చేయడం, అలాగే ఆ ట్రాన్స్‌ఫోర్ట్ చార్జెస్ వృథా అవుతున్నాయి. జనరల్‌గా పవర్ ప్లాంట్స్ అనేది pit head మీద అంటే, ఎక్కడైతే బొగ్గుగని, బొగ్గుబావి ఉందో దానిపక్కన పెట్టాలి. ఇది ఎంత అవగాహన, అనాలోచితంగా తీసుకున్న నిర్ణయం అంటే, మిర్యాలగూడలో 4,000 మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను 250 కిలోమీటర్ల దూరం ఉన్న బొగ్గుగనికి దూరంగా స్థాపించడం వల్ల ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలైన ప్రజల సొమ్ము వృథా అయిపోయింది. ఇటువంటి నిర్ణయాలు తీసుకున్నప్పుడు అప్పటి విద్యుత్ శాఖ మంత్రి వర్యులు జగదీశ్ రెడ్డి గారు గానీ, అధికారులు గానీ చర్చించి, విశ్లేషించి, డిబేట్ చేసి, డిస్కస్ చేసి ఉంటే ఈ తప్పిదాలు కాకపోయి ఉండేది. ఆనాటి ముఖ్యమంత్రి గారికి ఎదురుచెప్పే మనుషులే లేరు. అధికారులు బయపడేవారు, ఎమ్మెల్యేలు, మంత్రులు ఆయన దగ్గరకు పోయేవారు కాదు. ఒక నియంత పరిపాలనలాగా ఆ పదేండ్లపాటు ఉన్న నిర్ణయాల వల్ల.....

(బిఆర్ఎస్ పార్టీ సభ్యులు శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ.. ఎవరు నియంత... అని అన్నారు.)

మిస్టర్ స్పీకర్:- కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, ఈరోజు మిగులు బడ్జెట్‌తో, ఎన్నో ఆశలతో వచ్చిన రాష్ట్రం జీతాలు ఇవ్వలేని పరిస్థితి. ఈ పరిస్థితికి కారణం ఎవరు అధ్యక్షా వారు కాకపోతే. ఇప్పటికైనా మాకు మంచి సలహాలు, సూచనలు ఇవ్వమంటే చేసిన తప్పులు సరిదిద్దుకొని.... ముఖ్యమంత్రి గారు చెప్పారు. క్షమాపణలు చెప్పినా సరే వదిలివేస్తామని చెప్పారు. అది మానేసి ఎదురుదాడికి దిగడం ఏమిటీ? సహచర సభ్యులందరికీ కూడా చెబుతున్నాను. పదేళ్లపాటు కొన్ని తప్పులు జరిగాయి. మన ఆశలు, తెలంగాణ ప్రజల యొక్క కోరికలైనటువంటి మంచి విద్య గానీ, వైద్యం, ఇండ్లు గానీ ఏమీ నెరవేరలేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, పేదల రాజ్యం వచ్చింది. కాబట్టి, వారు సహకరించాలని మేము ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తాం. ఆర్థిక సంక్షోభంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గాడిలో పెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుంది. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇవ్వడమే కాకుండా, మా ఆరు గ్యారంటీలో భాగంగా ప్రతి పేద గృహానికి రెండు వందల యూనిట్స్ ఉచిత విద్యుత్‌ను అందిస్తామని చెప్పాం. తప్పకుండా అది కూడా ఇస్తామని తెలియజేస్తూ మీరు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ పాయల్ శంకర్(ఆదిలాబాద్) :- అధ్యక్షా, ధన్యవాదాలు. తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ శ్వేత పత్రం మీద చర్చించేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. శాసనసభకు మొదటిసారి ఎన్నికైనటువంటి సభ్యుడిని నేను. ఎక్కడైనా అంకెల్లో తప్పులు చదివినా, లేదా ఇంకా ఏమైనా చిన్న, చిన్న పొరపాట్లు జరిగినా పెద్దలు దానిని సవరించాల్సిందిగా ముందుగా విజ్ఞప్తి చేస్తున్నాను.

బిఆర్ఎస్ పార్టీ తరఫున మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గారు మాట్లాడుతూ, 2014 కన్నా ముందు, లేదా టిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టకముందు ఈ రాష్ట్రంలో కరెంటే లేనట్టు. కరెంట్ అనే దానిని టిఆర్ఎస్ పార్టే కనుగొన్నట్లు, మేము

వచ్చిన తరువాతనే కరెంట్ బల్బులనేది ఈ రాష్ట్ర ప్రజలు చూసినట్లు గొప్పగా చెప్పే ప్రయత్నం చేశారు. ప్రజలు పరిపాలించడానికి అవకాశం ఇచ్చినప్పుడు, మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ఈ ఆధునిక యుగంలో అప్పులు చేయవలసిన అవసరం తప్పకుండా వస్తుంది. కానీ, అప్పులు చేసే ముందు లేదా అప్పులు చేసిన తరువాత అయినా సరే, చేసినటువంటి అప్పులు సరైన రీతిలో వినియోగం అవుతున్నాయా, లేదా అని చూసేటువంటి బాధ్యత ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలకు ఉంటుంది. మేము అనుకోలేదు, మొట్టమొదటిసారే ఈ శాసనసభలో గత ప్రభుత్వం చేసినటువంటి అప్పుల మీద, గత ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి సంస్థలు చేసినటువంటి అప్పుల మీద, ఈ కార్పొరేషన్స్ పడ్డటువంటి నష్టాల మీద చర్చించాల్సి ఉంటుందని మేము ఊహించలేదు.

1.30 ని. కార్పోరేషన్ అప్పుల మీద మాట్లాడటానికి చర్చ ఉంటుందని మేము పెద్దగా ఊహించలేదు. ఎంతో ఆశతో ఈ శాసనసభలో అడుగుపెట్టాము. నేను 25,30 సంవత్సరాల నుంచి స్థానిక సంస్థలకు ప్రాతినిధ్యం వహించాను. ఈ అధ్యక్షా అనే పదం వాడడానికి 25,30 సంవత్సరాలుగా గ్రౌండ్‌లెవెల్లో ప్రజలతో, ప్రజల కష్టాలతో అనేకమైన పోరాటాలు చేసినటువంటి కారణంగా, నా ఆదిలాబాద్ ప్రజలు నా పార్టీ ఇచ్చిన ఈ అవకాశం కారణంగా ఈ శాసనసభలో మాట్లాడటానికి అవకాశం వచ్చింది.

రాష్ట్రం పురోగతి సాధించాలంటే విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్ సరఫరా మెరుగుగా ఉండాల్సిందే. ఎందుకంటే విద్యుత్ అనేది లేకుండా మనిషి జీవితం ఒక్క అడుగు కూడా ముందుకు వేసేటువంటి పరిస్థితి లేదు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం కానీ, రైతుల జీవితాలు కానీ విద్యుత్ మీదనే ఆధారపడి ఉన్నవి. ఎందుకంటే ఈ రాష్ట్రంలో కొత్తగా నిర్మించిన, ప్రతిపాదించిన ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ విద్యుత్‌తో నడిపే లిఫ్ట్ ఇరిగేషన్లు మాత్రమే. ఈ విద్యుత్ సంస్థల అప్పులు, ఈ విద్యుత్ సంస్థల నష్టాలు చూస్తే ప్రజలను ఎక్కడ భయభ్రాంతులకు గురిచేస్తుందో అని అనుమానం కూడా కలుగుతున్నది.

ఒక పక్క టిఆర్ఎస్ ప్రభుత్వం ఇన్ని వేలకోట్ల రూపాయల అప్పులలో కూరుకుపోయే విధంగా వ్యవహారం చేస్తే, మరొక ప్రక్క కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను చూస్తే కూడా భయమేస్తున్నది. మీరు ఒక ప్రక్క ప్రజలకు 24 గంటలు కరెంటు ఇచ్చామని అబద్ధాలు చెప్పారు. వాస్తవానికి గ్రౌండ్ లెవెల్లో ఉన్న మాకు తెలుసు. ఏనాడు కూడా గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వలేదు. మేము కరెంటు ఇవ్వకుంటే ధర్నాలు చేశారా, సబ్‌స్టేషన్ల ముట్టడులున్నాయా అని మాజీ మంత్రిగారు మాట్లాడారు. గడిచిన పది సంవత్సరాలలో ఏ తెలంగాణ ప్రజలకన్నా ధర్నాలు చేసే అవకాశం ఉండేనా? ఈ రాష్ట్ర ప్రభుత్వ సమస్యల మీద, ఆరోజు బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహారాల మీద ప్రశ్నిద్దామని, మాట్లాడదామని, ధర్నా చేద్దామని లేదా మా అభిప్రాయాలని పత్రికాముఖంగా తెలియజేద్దామని ఇంటి నుంచి బయటకు వస్తేనే పోలీసు జీపులు ఇంటి ముందు నిలబడి ఉండేవి. ఈరోజు మాజీ మంత్రిగారు ధర్నాలు లేవు కాబట్టి ఎవరూ, ఎక్కడా కూడా ప్రొటెస్టు చేయలేదు కాబట్టి మేము 24 గంటలు కరెంటు ఇచ్చినట్టుగా మీరు భావించుకోండి అంటే అది సరైన మాట కాదని నాకనిపిస్తుంది.

ఇంత చర్చ పెట్టారు. కానీ ఈ శ్వేతపత్రంలో ఎక్కడా కూడా కేంద్రప్రభుత్వం చేసిన సహాయం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. 2014-15 సంవత్సరంలో ఉన్నటువంటి పరిస్థితి 2023-24 సంవత్సరానికి వచ్చే వరకు ఈ పది సంవత్సరాలలో ఈ విద్యుత్ వ్యవస్థలు ఇంత గొప్పగా ఉత్పత్తి చేయడానికి కారణమైంది అంటే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలనే విషయాన్ని ఇక్కడ ఉన్న, ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కూడా గమనించాల్సిన అవసరం ఉంది.

అదేవిధంగా ప్రభుత్వం తరఫున మంత్రిగారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అప్పులు చేసింది, అప్పులు చేసిన కారణంగా చాలా ఇబ్బందులు ఉన్నాయి, ప్రభుత్వం ముందుకు ఎట్లా వెళ్ళాలనే దానిమీదే ఈ శ్వేతపత్రం విడుదల చేశామని మాట్లాడారు. చాలా సంతోషం. వాళ్ళు 24 గంటలు కరెంటు ఇవ్వకుండానే విపరీతమైన అప్పులు చేశారు,

సంస్థలకు విపరీతమైన నష్టాలు తీసుకువచ్చారు. మరి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్లు ఇచ్చిన హామీలు కూడా మామూలుగా లేవు. ఒక్కొక్క కుటుంబానికి 200 యూనిట్లు ఉచితంగా ఇస్తామని చెప్పారు. చాలా సంతోషం, 200 యూనిట్లు కాదు 300 యూనిట్లు ఇవ్వాల్సిందే. ఎందుకంటే 200 యూనిట్లు అన్ని కాలాలలో సరిపోదు. వేసవి కాలంలో ఏ కుటుంబానికైనా 300 యూనిట్లు అవసరం వస్తది. అది ఏ పేద కుటుంబమైనా సరే. 200 యూనిట్లు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 95,000 కుటుంబాలకి ఉచితంగా ఇవ్వాలంటే ప్రతి సంవత్సరం 8,820 కోట్ల రూపాయలు అదనంగా ఆ విద్యుత్ సంస్థలకు డబ్బు కావాలి. మీరు ఆ విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం నుంచి ఏ రకంగా డబ్బు చెల్లిస్తారు? లేదా టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేసిన విధంగానే మేము హామీలు ఇచ్చేశాం, మీరు అప్పులు చేసుకుని మీతోవ మీరు చూసుకోండనే విధంగా ప్రోత్సహిస్తారా లేదా ప్రభుత్వ ఖజానా నుండి మీరిచ్చిన ఉచిత హామీకి ఆ సంస్థలను నిలబెట్టే విధంగా నిధిని సమకూరుస్తారా అనే విషయాన్ని మంత్రిగారు చెప్పాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మాజీ మంత్రిగారు మాట్లాడుతూ, అసలు భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి పరిస్థితి లేదు, మేము 2014–15 సంవత్సరంలో కుర్చీలు ఎక్కిన తరువాతనే తెలంగాణలో కరెంటు పరిస్థితి ఇంత బాగుందని చెప్పారు. అధ్యక్షా ఒక విషయం గమనించాలి. 2017వ సంవత్సరం జూన్ నెలలో అప్పటి కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి పీయూష్‌గోయల్‌గారు పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేసి భారతదేశం ఇప్పుడు 24 గంటలు కరెంటు ఉత్పత్తి చేస్తున్నదని చెప్పారు. కరెంటు ఉత్పత్తిలో ప్రపంచంలోనే మూడవ స్థానంలో భారతదేశం ఉన్నదనే సంగతి ఇక్కడున్నటువంటి గౌరవ పెద్దలంతా గమనించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యల కారణంగా ఈ రాష్ట్రంలో గతంలో నిరంతరాయంగా కరెంటుని సరఫరా చేశామని, కేంద్రప్రభుత్వం సహకారం వల్ల సాధ్యమైందని మాజీ మంత్రిగారు చెప్పి ఉంటే కొంత బాగుండేది.

గతంలో 2014–15 సంవత్సరం కన్నా ముందు రాష్ట్రం నుంచి ఏదైనా ప్రతిపాదనలు కేంద్రానికి వెళితే పట్టించుకునేవారు కాదు. కానీ నరేంద్రమోడీగారు ఈ దేశ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు వచ్చినపుడు 15 రోజులలోనే కేంద్ర ప్రభుత్వం అన్ని అనుమతులను ఇచ్చింది. ఈ మాట నేను చెపుతున్నది కాదు. ఆనాటి గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు స్వయాన ఇదే శాసనసభలో మాట్లాడారు. నా 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో 15 రోజుల్లో ఒక ప్రాజెక్టుకు అన్ని అనుమతులు ఇచ్చినటువంటి ఏకైక ప్రభుత్వం నరేంద్రమోడీగారి ప్రభుత్వమని, ఈ సందర్భంగా నరేంద్రమోడీగారిని, కేంద్రప్రభుత్వాన్ని మరియు కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ గారిని పేరుపెట్టి మరీ అభినందిస్తూ శాసనసభలో టిఆర్ఎస్ శాసనసభ్యులతో చప్పట్లతోఅభినందించారు.

కేంద్రం నుంచి సహాయం రాలేదని మాజీమంత్రిగారు చెప్పే ప్రయత్నం చేశారు. నిజంగా మీకు కేంద్రం నుంచి సహాయం రాకుంటేనే ఆరోజు మీ సభా నాయకుడు ఈనాటి మాజీముఖ్యమంత్రి గారు నరేంద్రమోడీగారికి, బిజెపి ప్రభుత్వానికి, ప్రకాష్‌జవదేకర్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెపుతారా? మాజీ ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటలను మాజీ విద్యుత్ శాఖ మంత్రిగారు వక్రీకరించారంటే.. బిజెపిని బదనాం చేయాలనే ఆలోచనన గతంలో టిఆర్ఎస్ పార్టీకి ఉండేది, ఇప్పుడు కూడా టిఆర్ఎస్ పార్టీకి ఉన్నట్లు అనిపిస్తుంది.

అధ్యక్షా టిఆర్ఎస్ పార్టీ పదే పదే ఒక గోబెల్స్ ప్రచారం చేసింది. టిఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేయడంలో ఎంత దిట్ట అంటే, ప్రతి ఉప ఎన్నిక జరిగినటువంటి సందర్భాలలో బిజెపికి మీరు ఓటేశారంటే మీ మోటర్లకు మీటర్లు పెడతారు, మిమ్మల్ని ముక్కు పిండి బిల్లులు వసూలు చేయమని చెపుతున్నారు, మీరు బిజెపికి ఓటు వేస్తారా అని పదే పదే గోబెల్స్ ప్రచారం చేవిధంగా మాటలు మాట్లాడుతుండె. ఏరోజు కూడా కేంద్ర ప్రభుత్వం

రైతులు వాడుతున్నటువంటి మోటర్లకు మీటర్లు పెట్టి బిల్లులు వసూలు చేయమని చెప్పలేదు. మీరు ఎవరికి ఎంత కరెంటు ఇస్తున్నారో లెక్కలు మాత్రమే తెలుసుకోండని చెప్పారు తప్పితే మీటర్లు పెట్టి బిల్లులు వసూలు చేయాలని చెప్పలేదు. ఉదాహరణకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీటర్లు పెట్టారు. అక్కడ రైతులు ఈరోజు కూడా ఉచితంగా కరెంటు పొందుతున్నారు కదా! మరి అక్కడ మీటర్లు పెట్టిన రైతులకు ఉచితంగా కరెంటు ఎలా వస్తున్నది? వారి ఆలోచన ఏంటంటే ఏ రకంగానైనా నరేంద్రమోడీ గారిని, బిజెపిని బదనాం చేయాలనే ఆలోచనతోనే ఆరోజు మాట్లాడే ప్రయత్నం చేశారు.

1.40 మ. అధ్యక్షా, కరెంట్ రిఫార్మ్స్ తీసుకురావాలంటే తప్పకుండా ప్రభుత్వం అప్పులు చేయాల్సిందే. మేము ప్రభుత్వం అప్పులు చేసింది, తప్పులు చేసింది అని పదేపదే చెప్పే ప్రయత్నం చెయ్యం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చెయ్యాలంటే ఏ ప్రభుత్వమైనా కొంత మేరకు అప్పులు చేయవలసిన అవసరముంటుంది. కాని చేసినటువంటి అప్పులను సరి అయినటువంటి మార్గంలో ఖర్చు అవుతున్నదా, లేదా అని చూడవలసిన ఆలోచన, ఆ యొక్క నిర్ణయం ప్రభుత్వ పెద్దల మీద ఉంటుంది.

గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ప్రభుత్వం చేపట్టేటటువంటి కొన్ని థర్మల్ ప్లాంట్ల విషయంలో ఒక మెగావాట్‌కి రూ.9 కోట్ల పై చిలుకు ఖర్చుతో నిర్మించారని చెప్పారు. సాధారణంగా ఇప్పుడున్నటువంటి ఆధునిక టెక్నాలజీతో అది థర్మల్ కావచ్చు, హైడల్ కావచ్చు, సోలార్ కావచ్చు, నాకు తెలిసిన పరిజ్ఞానంతో సోలార్ రూ.4 కోట్లకే ఒక మెగావాట్ ఉత్పత్తి అవుతున్నట్లు కొంత సమాచారమున్నది. మరి ఈ రకంగా ఉన్నప్పుడు ఒక మెగావాట్‌కి రెండు నుండి మూడు కోట్ల రూపాయల వ్యత్యాసం ఎందుకు వచ్చింది? గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. గతంలో చేసిన తప్పుల గురించి మేము ఎంక్వైరీ చేస్తామన్నారు. నాకు ఏమనిపిస్తుందంటే వారు ఈ మధ్యనే మాటలు మాట్లాడుకుని, చివరికి అది కార్యరూపం దాల్చదేమోనని అనుమానం కలుగుతున్నది. ఎందుకు కలుగుతున్నది అంటే గౌరవ కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు ఇక్కడి నుండి మాట్లాడితే మాకు టిఆర్ఎస్ పార్టీ సభ్యులను, మాజీ మంత్రులను చూస్తే జాలేస్తున్నది అన్నారు. మరి మీకు ఇప్పుడే జాలి వేయడం మొదలుపెడితే, రేపు ఎంక్వైరీ వేసి, వాళ్ల మీద చర్యలు ఎట్లా తీసుకుంటారని రాష్ట్ర ప్రజలకు అనుమానం వస్తుంది అధ్యక్షా. మీకు జాలి కలిగే అవసరం ఎందుకొస్తుంది? నిజంగా వాళ్లు తప్పు చేసి ఉంటే, వాళ్లకి శిక్షలు ఖరారు కావాలి. కాని మాకు జాలేస్తున్నది అంటూ, ఇప్పట్నుంచే ఈ జాలి అనే పదం ఎందుకు మీ నోటినుంచి వస్తున్నదో ఈ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలి అధ్యక్షా.

ప్రజలు అవకాశం ఇస్తేనే పార్టీలకు వారిని పరిపాలించే అధికారం వస్తుంది. ప్రజలు ఈరోజు కాంగ్రెస్ పార్టీకి ఈ అవకాశం ఇచ్చారు. ప్రభుత్వం వచ్చి ఒక 15 రోజులవుతున్నది. మేము పనిగట్టుకొని ప్రభుత్వం మీద విమర్శలు చేద్దామనే ఆలోచనలో లేము. ఎందుకంటే ఏ ప్రభుత్వమైనా కుర్చీలో కూర్చున్న తరువాత వీళ్ల లెక్కలు, పత్రాలు, కథలు, కార్ఖానాలు ఇవన్నీ చూసుకోవాలంటే కొంత సమయం పడుతుంది. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి ఈ విద్యుత్తు హామీల మీద సభలో ఈరోజు స్పష్టం చేస్తే బాగుంటుంది..మాజీ విద్యుత్తు శాఖామాత్యులు శ్రీ జగదీష్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఏమన్నారంటే మీరు అప్పులు చేయకండి, మీరు ఇచ్చిన హామీలను సాధించండి, నిలబెట్టుకోండి అని అన్నారు. అది ఎవరికైనా సాధ్యం కాదు. ఎందుకంటే మీరు అప్పులు చేయకండి, ఇచ్చిన హామీలను మాత్రం నిలబెట్టుకోండి అనంటే, అది ప్రాక్టికల్‌గా సాధ్యం కాదు. రాజకీయంగా విమర్శలు చేయొచ్చు, రాజకీయంగా ప్రసంగాలు చేయొచ్చు. కాని కాంగ్రెస్ పార్టీకి ఈరోజు బాధ్యత ఉంది. మంత్రిగారు ఈరోజు ఒక విషయం స్పష్టం చేయాలి. ఈ 200 యూనిట్లు ఎప్పటినుండి ఫ్రీ ఇస్తారు? ఎందుకంటే గత ప్రభుత్వం తీరులోనే మీరు కూడా వ్యవహారం చేస్తే, రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని కూడా క్షమించరు. ఎందుకు ఈ మాట మాట్లాడుతున్నానంటే సార్ ఇదే విద్యుత్తు విషయంలో ఎస్సీ, ఎస్టీలకు వంద యూనిట్లు ఉచితంగా ఇస్తున్నామని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పింది. మేము కూడా అప్పుడు

సంతోషపడ్డాం అధ్యక్షా. నేనే నా చేతులతో వేల దరఖాస్తులు నింపి, సంబంధిత ఎస్.ఇ.లకు నేను అందజేశాను. దాంట్లో సగం మందికి వచ్చింది, సగం మందికి రాలేదు. అందులో ఇంకేం మతలబైందంటే అధ్యక్షా, వంద యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు కాని, వినియోగం వంద పైన ఒక్క యూనిట్ అయితే బిల్లు 101 యూనిట్లకు వేశారు. కాని వాస్తవంగా ఏం జరగాలి? వంద యూనిట్ల వరకు మీరు ఫ్రీగా హామీ ఇస్తే, ఒకవేళ వినియోగం 110 యూనిట్లు వాడితే, 10 యూనిట్లకు మాత్రమే బిల్లులు వసూలు చెయ్యాలి.

ఈ విషయాన్ని నేను ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే కాంగ్రెస్ పార్టీ కూడా ఈ మాట ఇచ్చింది కాబట్టి 200 యూనిట్లు ఉచితంగా వినియోగానికి ఇస్తామని చెప్పారు కాబట్టి, ఎవరైనా 200 యూనిట్లకి మించి వాడుకున్నట్లయితే, ఈ 200 యూనిట్లు మైనస్ చేసి, బిల్లు చేస్తారా, లేదా గత ప్రభుత్వం చేసినట్లుగానే ఎస్సీ, ఎస్టీలకు వంద యూనిట్లు ఫ్రీ అన్నారు.110 యూనిట్లు వాడితే, మిగతా 10 యూనిట్లకు కాకుండా, మొత్తం 110 యూనిట్లకు బిల్లులు చేసి, వసూలు చేశారు. దానివల్ల ఏ ఒక్క ఇంటికి కూడ వంద యూనిట్ల లోపు బిల్లు రాలేదు అధ్యక్షా. ఏ ఇల్లు చూసినా కూడ150, 200 యూనిట్ల బిల్లు వస్తుండె. మరి ఈ ప్రభుత్వం కూడా టిఆర్ఎస్ పార్టీ విధానాన్ని అనుసరిస్తుందా అని ఒకసారి చెప్పవలసిన అవసరం ఉంది అధ్యక్షా.

మా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీగారు తెలంగాణకు ఎంత గొప్ప సహాయం చేశారంటే మనకు గ్రిడ్ లేనందువల్ల, పక్క రాష్ట్రాల నుండి కొనుగోలు చేయాలంటే, ఆరోజు ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు కేంద్ర ప్రభుత్వానికి ఒక ఉత్తరం రాశారు. మాకు నార్త్ టు సౌత్ కలిపే గ్రిడ్ లేదు, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆ గ్రిడ్ ఏర్పాటు చేస్తే, మేము పక్క రాష్ట్రాల నుండి కరెంటు కొనుగోలు చేసుకోవచ్చు అనంటే అధ్యక్షా, ఒకటే మాట మీద వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, నార్త్–సౌత్ గ్రిడ్ కలిపే విధంగా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఇది కేంద్రప్రభుత్వ సాయం చేసిన గొప్పతనం కాదా అధ్యక్షా? కనీసం మాట వరసకైనా కేంద్ర ప్రభుత్వ ప్రస్తావన, ప్రధాని నరేంద్ర మోదీగారు చేసిన సాయం గురించి ఎక్కడా కూడా ఈ ప్రభుత్వం ప్రస్తావించలేదు, గతంలో జరిగిన సాయం గురించి మాజీ మంత్రిగారు కూడా మాట్లాడలేకపోయారు.

కొత్తగా వచ్చినటువంటి సభ్యులకు విషయ పరిజ్ఞానం కొంత తక్కువగా ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చినటువంటి సమాచారాన్ని చూసుకుని, మేము మిగతా సమాచారాన్ని క్రోడీకరించుకుని మాట్లాడే అవకాశం ఉంటుంది. మాకు ఈరోజే శ్వేత పత్రం ఇచ్చారు. ఈ శ్వేత పత్రంలో టేబుళ్లు చూస్తే మాకు కొంత అర్థం కానటువంటి పరిస్థితి. ఈ టేబుళ్లు చూసుకోవాలి, ఈ కథలన్నీ కొంత చదువుకోవాలి అంటే ఒక రోజు ముందే ఈ కాగితం ఇచ్చినట్లయితే బాగుండేది. నిన్న కొంతమంది సభ్యులు అడిగారు మాకు సమాచారం కొంత ముందుగా ఇవ్వాలని. నిన్న ఒక గంట సమయం ఇచ్చారు మాకు చదువుకోవడానికి. తరువాత చర్చ మొదలుపెట్టారు. ఈరోజు కూడా ఆ రకమైన అవకాశం ఉంటుందని నేను భావించాను. మరి ఈ రోజు ఆ రకమైనటువంటి అవకాశం లేకుండా, డైరెక్టుగా చర్చను మొదలుపెట్టారు.

మరి అదే విధంగా అధ్యక్షా, ఈరోజు పారిశ్రామికంగా ఇస్తున్న సబ్సిడీల గురించి చెప్పాలి. 2014లో అనేక సందర్భాల్లో పారిశ్రామికవేత్తలు శ్రీ హరీష్‌రావు గారిని కలిశారు. ఈ దేశంలో చిన్నచిన్న పారిశ్రామికవేత్తలు, ముఖ్యంగా మా ఆదిలాబాద్ జిల్లాలో విద్యుత్తు రాయితీ ఇచ్చే విషయం తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఒకే ఒక్కసారి ఇచ్చారు. ఇప్పటివరకు ఇంకా ఎనిమిది సంవత్సరాల నుండి ఈ రాయితీలు పెండింగ్‌లో ఉన్నాయి. చిన్నచిన్న పరిశ్రమలకు విద్యుత్తు సబ్సిడీ మీరు ఇస్తామన్న సమయంలో ఇవ్వకపోతే వాళ్ల మనుగడనే ప్రశ్నార్థకంగా మిగిలిపోతుంది అధ్యక్షా. ఇది నేను మాట్లాడుతున్నది వారి గురించి కాదు. ఒక చిన్న పరిశ్రమలో యాభై మంది, వంద మంది కార్మికులు పనిచేస్తుంటారు. అలాంటి చిన్న పరిశ్రమ మూతపడితే, ఆ వందమంది ఉపాధి కోల్పోయే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ ప్రభుత్వం, గత ప్రభుత్వం తీరుగా కాకుండా, చిన్న పరిశ్రమలకు అవసరమైన నిధులను విడుదల చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మరి అదే విధంగా అధ్యక్షా, సోలార్ గురించి. ఈరోజు మనకు బొగ్గు నిల్వలు తగ్గిపోతున్నాయి. కాలుష్యం పెరిగిపోతున్నది. ఎక్కడ, ఏ చిన్న వ్యక్తి ఎన్‌జిటిలో కేసు వేసినా కూడా స్టేలు వస్తున్నాయి. విపరీతమైనటువంటి ఇబ్బందులు వస్తున్నాయి. అందులో వాస్తవం ఉన్నది. కాని ఏ ఇబ్బందులు లేనటువంటి సోలార్ ఎనర్జీ మీద, ఖర్చులు లేనటువంటి సోలార్ ఎనర్జీ మీద రాష్ట్రప్రభుత్వం దృష్టిపెట్టవలసిన అవసరం ఉంది. మరి ఈ సోలార్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉదయ్ పథకంలో రాష్ట్రప్రభుత్వం చివరన, అంటే రెండు, మూడు నెలల ముందు భాగస్వామ్యమయినట్లుంది. మిగతా అన్ని రాష్ట్రాలు ఆ యొక్క ఉదయ్ స్కీంలో భాగసామ్యమై, కేంద్రప్రభుత్వం ఇచ్చినటువంటి పూర్తి సహకారాన్ని పొంది, తక్కువ ఖర్చుతో కరెంటు ఉత్పాదన చేసుకున్నాయి. అదే విధంగా ఎటువంటి కాలుష్యం కూడా లేకుండా వారు కరెంటు ప్రయోజనం పొందారు. ఆ విషయంలో గత ప్రభుత్వం లాగా బేషజాలకు పోకుండా ఉండాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే కొన్ని విషయాల్లో విభేదాలు ఉన్నా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. మేము ఈ రాష్ట్రానికి సంబంధించిన ఏ విషయమైనా సరే, కేంద్రప్రభుత్వంతో అన్ని విధాలుగా అనుకూలంగా ఉండి, ఈ రాష్ట్రప్రయోజనాలు కాపాడే ప్రయత్నం చేస్తామని చెప్పడం జరిగింది. చాలా సంతోషం అధ్యక్షా. కేంద్రంలో ఉన్నది పార్టీ కాదు, ప్రభుత్వం. ఇక్కడ కూడా ఉన్నది కాంగ్రెస్ పార్టీ కాదు, ప్రభుత్వం. ఒక ప్రభుత్వానికి ఇంకొక ప్రభుత్వం సహకరించుకుంటేనే ప్రజలకు మంచి జరుగుతుంది.

ఏది ఏమైనా అధ్యక్షా, ఈ సభలో మొట్టమొదటిసారిగా నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు, మరి అదే విధంగా మాకు కూడా 8 మంది సభ్యులు ఉన్నారు. ఒకరికే కాకుండా, ఇంకొకరికి కూడా అవకాశం ఇస్తే బాగుంటుంది. మరొక్కసారి నాకు ఈ అవకాశమిచ్చినటువంటి మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

1.50 మ. **డా. చిక్కుడు వంశీకృష్ణ (అచ్చంపేట)** :- అధ్యక్షా, మాజీ విద్యుత్తు శాఖ మంత్రివర్యులు జగదీష్‌రెడ్డిగారు మాట్లాడుతూ మేము కందిళ్ల క్రింద చదువుకున్నాం, దీపాల క్రింద చదువుకున్నాము, కరెంటు అనేదే లేదు. కేవలం బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఈ కరెంటు వచ్చింది, గతంలో కరెంటు లేదు, ఎవ్వరూ కూడా ఇండ్లల్లో కరెంటు పెట్టుకోలేదనే మాటలు మాట్లాడారు. అది వాస్తవానికి చాలా దూరం. ఇక మర్చిపోయి మంత్రిగారు మరో మాట మాట్లాడుతారనుకున్నాను. స్మశానవాటికలో చితిమంటల వెలుతురులో చదువుకున్నాం అని కాళిదాసు కవి చెప్పినట్లుగా చెబుతారనుకున్నాను కానీ అదృష్టవశాత్తు చెప్పలేదు. నిజంగా ఈ రాష్ట్రంలో కరెంటు వెలుగులతో విరజిల్లుతున్నాయంటే దాని వెనుక కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హస్తం పెద్దమొత్తంలో ఉన్నది. అన్నింటికి మించి ఒక్క మాట చెప్పదల్చుకున్నాను. ఈ రాష్ట్రంలో 12వేల మెగావాట్లు మనం వాడుకుంటున్నాము. గత ప్రభుత్వంలో కేసీఆర్‌గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్ని వేల మెగావాట్లు వాళ్ల ప్రొడక్షన్ చేశారనేది చెప్పాలి. నాకు తెలిసినంతవరకు వాళ్లు ప్రవేశపెట్టినవి మూడు పవర్‌ప్లాంట్లు ఉన్నాయి. మొదటిది పాల్వంచ కెటిపిఎస్ ఏడవ దశ, 800మెగావాట్లు, రెండవది బిటిపిఎస్ 1080 మెగావాట్ల థర్మల్ ప్లాంట్, మూడవది యాదాద్రి నిర్మాణంలో ఉన్నది. ఈ రెండు కలిపితే 1880మెగావాట్లు. నేడు రాష్ట్రంలో మనం వాడుతున్న కరెంటు దాదాపుగా 12మెగావాట్లు ఉత్పత్తి చేస్తున్నాము. ఆ మిగతా మెగావాట్లు ఎవ్వరు ఉత్పత్తి చేశారో ప్రజలకు తెలియాలి.

నిన్న మొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు.. కరెంటు కావాలా, కాంగ్రెస్ కావాలా అనే ఒక పెద్ద నినాదాన్ని స్టేట్ లెవల్‌లో తీసుకొచ్చారు. అది ఎన్నికలలో వాడుకోవడానికి బూటకం మాటలు చెప్పారు. ఈ మాటలు యావత్ తెలంగాణ రాష్ట్రప్రజలు నమ్మవద్దని చెబుతున్నాను. కరెంటు వెలుగుల వెనుక కేసీఆర్ అసత్యపు చీకట్లు ఉన్నాయి. కేసీఆర్ కట్టినవి మూడు, అందులో రెండింటి ద్వారా మాత్రమే కరెంటు ఉత్పత్తి జరుగుతున్నది. మూడవది ఆన్‌గోయింగ్ ప్రాజెక్టు. అన్నింటికి మించి గతంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు ఏ రకంగా ఈ ఉత్పత్తి జరిగిందంటే.... అందులో ముఖ్యంగా థర్మల్

పవర్ ప్లాంట్, పాల్వంచ కెటిపిఎస్ 2,460మెగావాట్లు, చెల్‌పూర్ కాకతీయ 1100మెగావాట్లు, మూడవది రామగుండం ఎన్‌టిపిసి 2,600మెగావాట్లు. కాంగ్రెస్ పాలనలో హైడల్ ప్రాజెక్టులు శ్రీశైలం 900మెగావాట్లు, నాగార్జునసాగర్ 815 మెగావాట్లు ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కట్టినవి కావా? బిఆర్ఎస్ నాయకులకు గతంలో పరిపాలించిన ముఖ్యమంత్రులకు, మంత్రులకు ఇవి కనబడటం లేదా అని అడుగుతున్నాను. గతంలో వారు నిర్మించిన రెండు పవర్‌ప్లాంట్లు ఏవైతే ఉన్నాయో అందులో ఒక పవర్‌ప్లాంట్ కెటిపిఎస్ ఏడవ దశలో అవినీతి కోసం నాసిరకంగా నిర్మాణం చేసి 2018 డిసెంబర్‌లో మొదలుపెడితే ఐదుసార్లు తొమ్మిది నెలలు పాటు విడతల వారీగా షట్‌డౌన్ అయిన మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. ఇప్పటివరకు వాళ్లు ఉత్పత్తి చేసింది 1880మెగావాట్లయితే ఏ రకంగా ఈ రాష్ట్రానికి మొత్తం మేమే విద్యుత్తు తెచ్చాము, గత ప్రభుత్వం ఏమి పట్టించుకోలేదు, గతంలో ఎవ్వరూ కరెంటు చూడలేదు, కరెంటును మేమే ఉత్పత్తి చేశామని చెప్పుకుంటారు? ఇంకా నయం కరెంటును మేమే తయారు చేశామని చెప్పుకోలేదు. ఇది వందకు వంద శాతం సత్య దూరం.

ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. శ్రీశైలం లెఫ్ట్ పవర్ ప్లాంట్‌లో 20,ఆగస్టు, 2020నాడు సాయంత్రం ఒక ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. ఒక రిటైర్డ్ సి.ఇ.గారి అనుచరులు అక్కడ బ్యాటరీని మార్చాల్సి ఉన్నది. ఆ బ్యాటరీ ప్రతి ఒకటి లేదా రెండు సంవత్సరాలకు మార్చాల్సి ఉంటుంది. వారి అనుచరులకు ఆ పని ఇప్పించి తానే స్వయంగా అక్కడ వచ్చి వాస్తవంగా అది రన్నింగ్‌లో ఉన్నప్పుడు ఆ బ్యాటరీని పెట్టకూడదు, షట్‌డౌన్ చేసి అంటే మోటార్లను ఆపిన తర్వాత ఆ బ్యాటరీని పెట్టాల్సి ఉండేది. దానికి విరుద్ధంగా షట్‌డౌన్ చేయకుండా బ్యాటరీని మార్చడం వల్ల రివర్స్ కరెంటు పాస్ అయి షార్ట్‌సర్క్యూట్ అయి ఆ రోజు తొమ్మిది మంది, అందులో ఏడుగురు ఇంజనీర్లు, ఇద్దరు ఇతర ఉద్యోగులు సాయంత్రం పూట అక్కడిక్కడే మరణించడం జరిగింది. దీనిపైన అప్పటి ప్రభుత్వం ఎక్కడా ఎంక్వైరీ చేయలేదు. నిజానిజాలు ఏమిటో ఇప్పటికి కూడా తెలియలేదు. ఆరోజు జరిగిన సంఘటనను ఎంక్వైరీ చేద్దాము, కనీసం విజిట్ చేసి వద్దామని మా నాయకులు పెద్దలు రేవంత్‌రెడ్డిగారు, భట్టి విక్రమార్కగారితోపాటు చాలా మంది వస్తే వాళ్లను చూడనివ్వకుండా ఎక్కడికక్కడే అరెస్టు చేసి, ఆ సంఘటన స్థలానికి వెళ్లనివ్వకుండా ఆరోజు అంత అరాచక పరిపాలన చేసింది ఎవరు?

శ్రీ జూపల్లి కృష్ణారావు :- అధ్యక్షా, సభలో ముఖ్యమైన అంశమైన విద్యుత్తు మీద మాట్లాడుతుంటే, ప్రతిపక్షం పారిపోయింది. సభలో ఒక సభ్యుడు కూడా లేరు. అంటే వాళ్లు సమాధానం చెప్పుకోలేక యాక్సెప్ట్ చేశారు.

డా. చిక్కుడు వంశీకృష్ణ :- అధ్యక్షా, ఇప్పటివరకు అక్కడ ఆరు యూనిట్లు పని చేస్తున్నాయి. నాల్గొవ యూనిట్ ఈ రోజు వరకు కూడా యూసేజ్‌లోకి రాలేదు, మొదలు కాలేదు. దాని నుంచి దాదాపు ప్రభుత్వానికి 150కోట్ల రూపాయలు నష్టం వాటిల్లింది. 2015లో వరదల కారణంగా 2వ పవర్ హౌస్‌లో ఏదైతే వేర్‌బండ్ ఉందో దాని కాంక్రీట్ డ్యామ్ పూర్తిగా డ్యామేజ్ అయితే దానిని ఒక కాంట్రాక్టర్‌కు అప్పజెప్పితే ఇప్పటివరకు పని కాలేదు. ఆరోజు జరిగిన సంఘటన పైన నిజనిర్ధారణ కమిటీ వేయకుండా కనీసం ఎంక్వైరీ చేయకుండా వాస్తవాలను ఎందుకు దాచిపెట్టారో గత ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచన చేయాలి. అన్నింటికి మించి ఆ రోజు జరిగిన సంఘటనపైన, వేర్‌బండ్ డ్యామేజ్ అయినది కాబట్టి ఆ రోజు ఉన్న కాంట్రాక్టర్‌పైన రెండవ పవర్‌హౌస్‌లో జరిగిన ఫైర్ యాక్సిడెంట్‌పైన ఈ ప్రభుత్వం తప్పకుండా ఎంక్వైరీ చేసి నిజానిజాలను బయటకు పెట్టాలని మేము కోరుతున్నాము.

అన్నింటికి మించి గత ప్రభుత్వం పదే పదే చెప్పుకుంటుంది, రైతులకు పెద్దమొత్తంలో మేలు చేశామని చెబుతున్నారు కాబట్టి నేను వారికి ఒక ప్రశ్న వేస్తున్నాను. టిఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో మూడవది కూడా ఓపెన్ చేశారు, దంచుకో.. అంటే ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే విపరీతంగా కరెంటు చార్జీలు పెంచి సర్‌చార్జీలు పెంచి ఎక్కడికక్కడ బలవంతపు వసూళ్లు చేసి ఈ రకంగా ఇబ్బంది పెట్టిన విషయం గత ప్రభుత్వానికి తెలియదా? ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మీద వారు రకరకాలుగా మాట్లాడుతున్నారు కాబట్టి

ఒక్కసారి వారు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. అదేవిధంగా మరొకమాట చెబుతున్నారు. రైతులు ఎప్పుడు కూడా రోడ్ల మీదకు రాలేదు, ధర్నా చేయలేదు, మేము24గంటలు కరెంటు ఇచ్చామని పదే పదే చెబుతున్నారు. గత ప్రభుత్వంలో ప్రతి మనిషి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడు భయభ్రాంతులతో బ్రతికిన మాట వాస్తవం. గతంలో ఎవ్వరిని ధర్నా చేయనియ్యలేదు. ఎవ్వరిని రాస్తారోకో చేయనివ్వలేదు, పోలీసులను పెట్టి ఎక్కడిక్కడ నిర్బంధించి కనీసం వాక్ స్వాంతంత్ర్యం ఉంది కదా అని మాట్లాడుదాంమంటే కూడా మాట్లాడనియ్యలేని గత నియంతృత్వ ప్రభుత్వానికి మేము సవాలు చేస్తున్నాము. ఆరోజు వారు గొప్పలు చెప్పారు కదా ఎవ్వరు ధర్నాలు చేయలేదని ఎందుకు చేయలేదో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోండి. రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాసంఘాలు ప్రతి ఒక్కరిని బయపెట్టిన ఘనత గత ప్రభుత్వానిది. ఆ రోజు మేమందరం రైతులను తీసుకొని ప్రతి సబ్‌స్టేషన్ ముందు ధర్నా చేశాము.

2.00 మ. వాళ్లంతా సత్యదూరమైన మాటలు చెబుతున్నారు అది వాస్తవం కాదు అధ్యక్షా. 24 గంటల కరెంటు రావడం లేదు 9 నుండి 11 గంటల కరెంటు ఇవ్వడం వలన మా చేనులు ఎండిపోతున్నాయి, మాకు అన్యాయం జరుగుతుందని పదే పదే ఎన్నిసార్లు రైతులు మొత్తుకున్న వాళ్ల మొరను ఎవరూ ఆలకించే వాళ్లే లేరు. మా నాయకుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు లాగ్ బుక్ తీసి చూస్తే 9 నుంచి 11 గంటల కరెంటే వస్తుందని తెలిసింది. అది అఫీషియల్ బుక్ అధ్యక్షా, ఎవరో మానిప్యులేట్ చేసింది కాదు, ఎవరో తీసుకుపోయి అక్కడ పెట్టింది కాదు. ఆ వాస్తవాలను చెప్పినప్పుడు ఒక్కరూ కూడా దానికి కౌంటర్ చేయలేకపోయారు. ఎక్కడా మా మోసాలు బయట పడతాయోనని ఆ రోజు లాగ్‌బుక్‌లను దాచిపెట్టిన ఘనత మీది కాదా అని అడుగుతున్నాను.

ఆనాడు జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థలలో పని చేసే ఉద్యోగస్తులందరూ కూడా తెలంగాణ రాష్ట్రం వస్తే, మా బతుకుల్లో మార్పు వస్తది, మాకు తెలంగాణ రాష్ట్రం వస్తేనే బాగుంటుందని ఉద్యమాలు చేశారు. ఆ ఉద్యమాలలో వారు మొదటి వరుసలో కూడా ఉన్నారు. కాని తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వారు అన్యాయానికి గురి కాబడ్డారు. విషయం ఏమిటంటే, బాగా పని చేసిన వాళ్లకు డెమోషన్ఇచ్చారు. ప్రమోషన్ ఇవ్వాల్సినటువంటి ప్రభుత్వం డెమోషన్ ఇచ్చింది. దాదాపు 150 మంది డెమోషన్‌కు గురైనారనే సంగతి అందరికీ తెలిసిందే. ఈరోజు డెమోషన్‌కి గురైన 150 మంది లిస్టు తీసుకొని, పరిశీలన చేసి, వాళ్లకు ప్రమోషన్ ఇవ్వాలని ఈ సభ ద్వారా మా ముఖ్యమంత్రి వర్యులకు, మా విద్యుత్ శాఖ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మన రాష్ట్రంలో విద్యుత్ రంగం ప్రభుత్వ రంగం. దాదాపుగా రూ.50,000కోట్ల టర్నోవర్ జరుగుతుంది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వాస్తవంగా ఈ వ్యవస్థలో ఒక డిఐజి స్థాయి అధికారిని విజిలెన్స్ అధికారిగా పెట్టే విధంగా ఆనవాయితీ ఉండేది. వాళ్లు విజిలెన్స్ హెడ్‌గా ఉండేవారు. ఆ అధికారాన్ని జెఎండి విజిలెన్స్ అనేవారు. తెలంగాణ రాష్ట్రం రాగానే ఆ విజిలెన్స్ మొత్తం కూడా కనుమరుగైపోయింది, అటువంటి పోస్టు ఎక్కడా కూడా పెట్టలేదు. నిఘా విభాగమనేది పూర్తిగా నిర్వీర్యమైపోయి, వాళ్లకు అనుకూలంగా ఉండే రిటైర్డ్ అధికారులను పెట్టుకొని, వాళ్లు చేస్తున్న తప్పులు బయటకు రాకుండా, వాళ్లు స్వతహాగ అంటే, మా అధీనంలో నడవాలి, మేము చెప్పినట్లే నడవాలి, ఈ ప్రభుత్వమంటే మాకు గుత్తాధిపత్యంగా ఉండాలని పారిపాలించిన ఈ బీఆర్ఎస్ నాయకులకు నేను ఒకటే సలహా ఇస్తున్నాను. ఎంతో కాలం ఈ డిక్టేటర్‌షిప్ అనేది, గుత్తాధిపత్యమనేది నడవదు. ఇవ్వాళ ప్రజల ప్రభుత్వం వచ్చింది. తప్పకుండా మా ప్రభుత్వం, ముఖ్యంగా మా ముఖ్యమంత్రిగారు అలాగే మా పవర్ మినిస్టర్ భట్టివిక్రమార్క గారు ఇవన్నీ కూడా సరిచేయవలసిన అవసరముందని మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

గతంలో కరెంటు మా వల్లే వచ్చిందని ఒక ఫాల్స్ ఇంప్రెషన్ క్రియేట్ చేసి, రెండవసారి 2018 సంవత్సరంలో ఎన్నికలలో గెలిచిన ఈ బీఆర్ఎస్ ప్రభుత్వానికి నేను రెండు విషయాలు చెబుతున్నాను. గతంలో వ్యవసాయానికి సంబంధించి రైతులు 3 డిడిలు కడితే, వాళ్ల ప్రభుత్వంలో కేవలం రెండు పోల్స్ మాత్రమే ఇచ్చేది మెటీరియల్ ఇవ్వకపోయేది. మరి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో

ఉన్నప్పుడు 3 డిడిలు కడితే 7 పోల్స్ ఇచ్చేది, మెటీరియల్ ఇచ్చేది, దిమ్మె కట్టించేది. వాళ్లకు ఎక్కడ అవసరముంటే అక్కడ ట్రాన్స్‌ఫార్మర్‌లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది. అదేవిధంగా సబ్‌స్టేషన్‌లు. గతంలో 2 నుంచి 3 సంవత్సరాలు సబ్‌స్టేషన్‌లు ఎక్కడా కట్టలేదు. కట్టకపోగా కొత్తగా ఎక్కడా రిక్రూట్‌మెంట్ జరగలేదు. షిఫ్ట్ ఆపరేటర్స్ ఒక్కొక్క సబ్‌స్టేషన్‌లో నలుగురు ఉండేవాళ్లు. కొత్తగా అరకొరగా కట్టిన సబ్‌స్టేషన్‌లకు పాత వాళ్లనే ఉంచడం వల్ల పనిభారంతోపాటు ఒత్తిడి పెరగడం వలన ఎక్కడా కూడా నాణ్యమైన కరెంటు ఇవ్వలేని పరిస్థితులను మనం చూశాం.

ఒక సంపాదకుడు 'కరెంటు కాంతుల వెనక అబద్ధపు చీకట్లు' అని పేపర్లో రాశాడు. అంటే వాస్తవంగా కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ తేలేదు మేమే తెచ్చినాం, మా ద్వారానే ఈ రాష్ట్రంలో విద్యుత్ వెలుగులు వచ్చాయని పదే పదే అబద్ధాలు చెబుతూ గోబెల్స్ ప్రచారం చేస్తూ, ఈ తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కుతుంది. ఇవ్వాళ కరెంటు అంటేనే మాది, మాకే పేటెంట్ అవుతుంది, మా ద్వారానే కరెంటు పుట్టింది, మా ద్వారానే పవర్ ప్లాంట్‌లు వచ్చాయని చెబుతున్న ఈ కేసీఆర్ గారి ప్రభుత్వానికి మరోసారి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు విద్యుత్ వ్యవస్థను మొత్తం అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత గత ప్రభుత్వంలోని ముఖ్యమంత్రిది, గత మంత్రులది అధ్యక్షా. ఇవ్వాళ అటువంటి ఊబిలో నుంచి కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా దాన్ని సరిజేయడానికి **rectifying measures** తీసుకోవాలి. ఈ రాష్ట్రానికి ఏదైతే 200 యూనిట్ల డొమెస్టిక్ కరెంటు ఇస్తామని చెప్పామో, అది ఖచ్చితంగా ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను. గతంలో ఎస్సీ, ఎస్టీలకు 100 యూనిట్ల డొమెస్టిక్ ఎలక్ట్రిసిటీ ఇస్తామని చెప్పారు గాని ఇంత వరకు ఎక్కడా ఇవ్వలేదు. చిన్న చిన్న ఇండ్లు, పూరి గుడిసెలు, ఒక రూమ్ కూడా సక్రమంగా లేని ఇండ్లకు కూడా మీటర్లు ఫిట్ చేసి వాళ్లకు నెలకు రూ.500/-లు, రూ.600/-లు బలవంతంగా వసూలు చేసిన ఘనత గత ప్రభుత్వానిది.

గతంలో ఉద్యమ సమయంలో తెలంగాణ వస్తే మాకు ఉద్యోగ భద్రత వస్తుందని, పర్మినెంట్ అవుతామని ఆశపడ్డ ఉద్యోగస్తులకు ఇవ్వాళ వాళ్ల ఆశలన్నీ అడియాశలు చేసిన ఘనత గత ప్రభుత్వానిది. అలాగే ఈ రాష్ట్రంలో విద్యుత్ సంస్థలో దాదాపుగా 23 వేల మంది ఆర్టిజన్‌లు పని చేస్తున్నారు. గ్రేడ్ క్రింద చూస్తే డిప్లొమా పాసైన వారు గ్రేడ్-I, గ్రేడ్- II ఐటిఐ, గ్రేడ్- III టెన్త్ లేదా ఇంటర్మీడియెట్, గ్రేడ్- IV నాన్ క్వాలిఫైడ్ పర్సన్స్. మొత్తం 23 వేల మంది పని చేస్తున్నారు. వీళ్లు రెగ్యులరైజ్ అవుతామని ఆశించారు కాని గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలన చేసినా కూడా వాళ్ల సమస్యలను ఏనాడు కూడా పట్టించుకోలేదు. మన ప్రభుత్వమైన తప్పకుండా వీళ్లను రెగ్యులరైజ్ చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని, అలాగే మంత్రి వర్యులను కోరుతున్నాను.

అదేవిధంగా డొమెస్టిక్ లేకుంటే కమర్షియల్ చార్జెస్ విపరీతంగా పెంచారు. ఎక్కడా కూడా శాస్త్రీయంగా కాకుండా అశాస్త్రీయంగా అడిషనల్ చార్జెస్, పెనాల్టీలు.. ఇలా రకరకాల పేర్లతో విపరీతంగా పెంచడం వల్ల అందరూ కూడా మోయలేని భారంగా తయారైంది. దాన్ని కూడా ఈ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. అచ్చంపేట నియోజకవర్గంలో లో ఓల్టేజ్ సమస్య ఉన్నది. దాంట్లో అమ్రాబాద్ మండలంలో ఒకే 33 కెవి లైన్ పైన 5 సబ్‌స్టేషన్‌లు ఉన్నాయి. గతంలో నేను ఎన్నో సందర్భాలలో అక్కడున్న విద్యుత్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళితే ఎవరూ కూడా స్పందించలేదు. అప్పటి పాలకులెవరూ పట్టించుకోలేదు. అలాగే ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్ (PTG) అంటే చెంచులు. వాళ్లకు ఉండేదే ఎకరం, రెండెకరాలు. వాళ్లు బోర్లు వేసుకుంటే వాటర్ పడ్డాయి. కాని గత ప్రభుత్వాన్ని పది సంవత్సరాల నుంచి వాళ్లు మొరపెట్టుకున్నా ఎక్కడా కూడా అగ్రికల్చర్ కనెక్షన్(AGL) ఇవ్వలేదు. వాటిని కూడా ఈ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని మరీ మరీ కోరుతున్నాను.

శ్రీశైలం వెళ్లే దారిలో వటువర్లపల్లి అనే గ్రామం ఉంటుంది. మధ్యలో కోర్ ఏరియా టు ఫారెస్టు ఉంటుంది.

2001 సంవత్సరంలో అక్కడ ఆ గ్రామానికి కేబుల్ ద్వారా కరెంటు ఇవ్వడం జరిగింది. 2005 సంవత్సరంలో అక్కడ ఉన్న కేబుల్ సరిగా పని చేయకపోతే అప్పుడు నేను సభలో సభ్యుడిగా ఉన్నప్పుడు క్వశ్చన్ చేస్తే మళ్లీ మూడు కేబుల్స్ ఉన్న దాంట్లో రెండు కేబుల్స్ తీసేసి సింగిల్ కేబుల్ ద్వారా మొన్నటి వరకు కరెంటు ఇచ్చారు. కాని 2 సంవత్సరాల నుంచి ఆ గ్రామానికి సక్రమంగా కరెంటు లేదు. అక్కడ ఉన్న అధికారులకు గాని, సంబంధిత మంత్రులకు గాని ఎన్నిసార్లో చెప్పాను. స్థానిక ఎమ్మెల్యే అయితే గతంలో అసలు పట్టించుకోలేదు. ఆయన ఆ నియోజకవర్గాన్ని గాలికి వదిలేశాడు, గాలికే వెళ్లిపోయిండు. మా రిక్వెస్ట్ ఏమిటంటే, వటువల్లెపల్లి గ్రామానికి, చెంచులకు అగ్రికల్చర్ కనెక్షన్ (AGL), అలాగే అక్కడున్న ఓవర్ లోడ్ సమస్యను వెంటనే తీర్చాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారితోపాటు మంత్రులకు నేను మనవి చేస్తున్నాను.

2.10 ము. అన్నింటికి మించి చాలా చోట్ల ప్రతి సబ్‌స్టేషన్‌లో నలుగురు పని చేయాల్సిన దగ్గర ఇద్దరు మాత్రమే పని చేస్తున్నారు. అదే విధంగా 220కెవి సబ్‌స్టేన్‌లలో ఇంతకు ముందు పదకొండు మంది పనిచేసేవారు కానీ ప్రస్తుతం ఆరుగురు పనిచేస్తున్నారు. ఈ ప్రభుత్వాన్ని నేను కోరుకుంటున్నదేమంటే వెంటనే రిక్రూట్‌మెంట్ చేయాలని, ఎలక్ట్రిసిటి బోర్డులో ఎవరైతే పనిచేస్తున్నారో, ఎక్కడైతే ఒత్తిడి ఉందో, ఎక్కడైతే స్టాఫ్ తక్కువగా ఉన్నారో అక్కడ స్టేట్‌వైడ్‌గా ఒక రిక్రూట్‌మెంట్ చేయాలని కోరుతున్నాను. మొదటి సంవత్సరమే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు, అందులో భాగంగా ఈ ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించిన ఖాళీలను వెంటనే పూర్తి చేయాలని మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కరెంటుపైన అబద్ధాలు చెప్పిన గత ప్రభుత్వం, ఈ అబద్ధాలు ఏరకంగా ఉన్నాయనేది చాలా మంది గౌరవ పెద్దలు మాట్లాడటం జరిగింది, విద్యుత్తుసంస్థ ఏరకంగా నష్టాల ఊబిలోకి పోయిందనేది, డిస్కంల గురించి పెద్దలు మాట్లాడారు. అన్నింటికి మించి ఈ ప్రభుత్వానికి నా సలహా ఏమిటంటేరెండు వందల యూనిట్ల వరకు మనము ఉచిత కరెంటు ఇస్తామని చెప్పడం జరిగింది దానిని తప్పకుండా అమలు చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా డిపార్ట్‌మెంటులో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి,ఎక్కడెక్కడ ఇబ్బంది ఉందో, ఎక్కడ అవసరముందో అక్కడ ఆ సబ్‌స్టేషన్‌లన్నింటికీ వెంటనే కరెంటు ఇవ్వాలని కోరుతున్నాము. అదే విధంగా మా నియోజకవర్గంలో చాలా గ్రామాలలో ఇళ్లపై నుండి 330కెవి లైన్లు పోవడం జరిగింది, చాలా ప్రమాదాలు కూడా జరిగాయి, మా నియోజకవర్గంలోనే ప్రమాదానికి గురై ఐదారు మంది చనిపోవడం జరిగింది. కాబట్టి నేను ప్రత్యేకంగా ఈ 330కేవి లైన్లు ఇంటిపై నుండి షిఫ్టింగ్ చేసే చర్యలను వెంటనే చేపట్టాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని మరియు గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్(రామగుండం):- అధ్యక్షా, మొట్టమొదటిసారి శాసన సభ్యుడిగా కొత్త వారికి అవకాశం ఇచ్చినందుకు సభాపతిగారికి ధన్యావాదాలు. రాష్ట్రంలోని విద్యుత్తుకు సంబంధించి చాలా మంది పెద్దలు మాట్లాడారు. గత ప్రభుత్వం దాదాపు రూ.80,000 కోట్లకుపైగా అప్పులు చేసి చాలా ప్రాజెక్టుల నిర్మాణాలు చేశామని, వారు అధికారంలోకి వచ్చిన తరువాతనే విద్యుత్తు వచ్చిందని చెబుతున్నారు. దీనిని తెలంగాణ ప్రజలు హాస్యాస్పదంగా భావిస్తారు. జెన్‌కోకు సంబంధించి ఒక ప్రధానమైన అంశాన్ని చాలా క్లుప్తంగా చెప్పదలచుకున్నాను, దయచేసి నాకు సమయం ఇవ్వాలని కోరుతున్నాను. రామగుండం ఒకప్పుడు మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన ప్రాంతం. నిజాం కాలం నుంచి చూసుకుంటే అక్కడ 2 మెగావాట్ల విద్యుత్తు ప్రారంభమై తరువాత బొగ్గు గనులు, ఆ తరువాత 62.5 మెగావాట్ల సబ్ క్రిటికల్ ప్రాజెక్టు ఉండేది. గతంలో అనేక మార్లు దానిని విస్తరించాలని కాంగ్రెస్ హయాంలో పెద్దలు శ్రీధర్‌బాబు గారు చొరవ తీసుకొని అప్పటి దివంగత నేత వెంకటస్వామిగారు అందరూ దానిని విస్తరించాలని ప్రయత్నాలు చేశారు. దానికి కావలసిన బడ్జెట్‌ను కూడా కేటాయించడం జరిగింది. ఆ తరువాత నుంచి ఇప్పటివరకు మా ప్రాంతం వారు పోరాటాలు చేస్తున్నా అది ఇప్పటివరకు ప్రారంభించబడలేదు. గౌరవ ప్రతిపక్ష నాయకులు, ఇప్పుడు ఉన్న నాయకులు గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు కూడా దేశానికే వెలుగులు ఇచ్చే మా ప్రాంతం

రామగుండాన్ని చీకటిమయం చేశారని పాదయాత్రలు చేశారు. వాళ్లు అధికారంలో వచ్చిన తరువాత రామగుండాన్ని విస్మరించారు. రామగుండం ఒక సమస్యల గుండంగా మారింది, ఒక బొందల గడ్డగా మారడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

యాదాద్రిలో విద్యుత్తు ప్రాజెక్టు కడుతున్నారు. నాకు అర్థం కాని విషయం ఏమిటంటే అక్కడ నీళ్లు లేవు, బొగ్గులేదు, భూములు కూడా విపరీతమైన ధర. మా దగ్గర పూర్వం వెయ్యి రూపాయలకు, పద్నాలుగు వేలు, పదిహేను వేలు, పదహారు వేల రూపాయలకు భూములు కొన్నారు, దాంట్లో ఇప్పుడు ఉన్న జెనోకోకు దాదాపు 700 ఎకరాల భూమి ఉంది, నీటి లభ్యత, బొగ్గు లభ్యత ఉంది. బొగ్గు గనులకు పైన విద్యుత్తు ప్రాజెక్టును విస్తరించడానికి చాలా మంచి అవకాశం ఉంది. 1X800 చేద్దామని ఆ తరువాత ఇంకా పెద్దఎత్తున చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దేనివల్లనో అది ఆగిపోవడం జరిగింది. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు మేము అనేకమైన పోరాటాలు, ధర్నాలు, దీక్షలు చేశాము. గత ప్రభుత్వంలోని నాయకులు కూడా పోరాటాలు చేశారు, ప్రభుత్వంలోకి వచ్చాక దాన్ని విస్మరించి యాదాద్రిలో ఇవ్వాళ అందరికీ తెలుసు భూములు రేట్లు ఎలా ఉన్నాయి. ఏమి లేని ప్రాంతంలో వ్యయాన్ని పెంచి, దానికి భారీగా ఖర్చు పెట్టి అక్కడ చేస్తున్నారు. ఇవ్వాళ మేము అభ్యర్థిస్తున్నాము, మంత్రి భట్టి అన్నగారు ఎనర్జీ మినిస్టర్‌గా కూడా ఉన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారికి కూడా దీనిపైన పూర్తి అవగాహన ఉంది. ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు రాష్ట్రానికి చెందిన నాయకులందరూ మా ప్రాంతానికి వచ్చినప్పుడు రామగుండంలో పవర్ ప్రాజెక్టు విస్తరిస్తామని చెప్పారు. ఆ ప్రాంతం పూర్తిగా అన్ని రకాలుగా వసతులు ఉన్న ప్రాంతమైనప్పటికీ గత ప్రభుత్వం హయాంలో నిర్లక్ష్యానికి గురైె ప్రాంతంలో ఇండస్ట్రీ రాకుండా పోయింది, యాదాద్రిలో వచ్చిన ప్లాంటు రామగుండంలో వచ్చి ఉంటే అక్కడ ఉన్న భూములు... చంద్రబాబు నాయుడుగారి హయాంలో BPL కంపెనీకి రూ.16,000/–లకు ఎకరం చొప్పున భూములు తీసుకున్నారు. దాదాపు 33 సంవత్సరాలు అవుతుంది, అక్కడ కంపెనీలు రాలేదు, దాన్నే మళ్లీ తీసుకోలేదు, డా.రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు GENCO ద్వారా చేయాలని నిర్ణయం తీసుకున్నారు, అంతలోనే వారు స్వర్గస్థులు కావడం దాని తరువాత ప్రభుత్వాలు మారడం ఇప్పటివరకు కూడా దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు. ప్రభుత్వం తలుచుకుంటే BPL కంపెనీకి సంబంధించి 900 ఎకరాలు భూమి అన్యాక్రాంతం అవుతోంది. ఈ రోజు BPL కంపెనీ వాళ్లు తీసుకొని రియల్ ఎస్టేట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. నాకు తెలిసిన విషయం ఏమిటంటే ప్రభుత్వం తలుచుకుంటే రూ.16,000/– లకు పదింతలు ఎక్కువ ఇచ్చినా కూడా ఇవ్వాళ ప్రభుత్వ భూమికే ఎనిమిది లక్షలు, పది లక్షలు ఇస్తామని చెప్పారు. అవి ఇచ్చి అక్కడ చెప్పే అవకాశం ఉండేది, ఇప్పుడైనా సరే ప్రజల కోరిక మేరకు, ఎప్పుడూ ప్రజాహితం కోరుకునే కాంగ్రెస్ పార్టీ, ఈ రోజు మా భట్టి అన్నగారిని వేడుకుంటున్నాను, రామగుండంలో కచ్చితంగా ఇప్పుడున్న సబ్ క్రిటికల్ ప్లాంటును కూడా నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం పర్యావరణం అనుమతి కూడా ఇచ్చింది. దానిని నిర్వహించే కార్యక్రమం చేస్తూ రామగుండంలో పెద్ద ఎత్తున 1X800 ప్లాంటును ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వానికి విన్నవించుకుంటూ ఈ సమయం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

MR.SPEAKER:- Now, Lunch Break for 15 Minutes.

(The House is adjourned for Lunch Break at 2.18 for 15 Minutes)

3.00 సా. AFTER LUNCH-BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 3.05 PM.

(HON'BLE SPEAKER IN THE CHAIR)

MR. SPEAKER:- Sri Akbaruddin Owaisi..

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANGUTTA):- Hon'ble Speaker Sir, I take this opportunity to speak on the White Paper of Telangana State Power Sector. Before I go into the specifics, let me recall the truly dark

days that preceded the formation of Telangana State in June, 2014. As the Leaders of Seemandhra were opposing the bifurcation of United Andhra Pradesh and formation of Telangana State, they had launched a tirade against this region. The then Congress Chief Minister, Mr. N. Kiran Kumar Reddy had ridiculed the demand for separate State of Telangana and even claimed that the new State would be plunged into darkness and the people would have to hang their clothes on the lifeless power lines for drying. There were other doomsday politicians from other parties from Seemandhra who had also made similar predictions. Yes, the situation ahead of the formation of Telangana State was particularly grim not only in this region but in the entire United Andhra Pradesh as well. The plight of farmers due to inadequate and irregular supply of power to the farm sector was pathetic as some of them had committed suicide due to crop failure and crop holidays declared by the Government. Over 10,000 industries both small and big in Telangana had closed down due to the power shortage and power holidays declared by the Discoms. Domestic and commercial consumers were facing hard times and those who could afford had to install generators, inverters and converters to ensure power supply. The consumers from poorer sections had to suffer the power cuts for hours. There were frequent power interruptions, power fluctuations and low voltage problems apart from regular power cuts. The power sector was in real crisis as summer had become unbearable to the people due to power cuts. The State had a peak deficit of 2700 MWs and power-cuts ranging from 5 to 8 hours in June, 2014. But, today the power situation is different and there is no darkness around as Mr. Kiran Kumar Reddy and others had predicted. Sir, in the booklet of 'Telangana at a Glance 2023', the Deputy Chief Minister and Finance and Power Minister, Sri Bhatti Vikramarka saheb on 13th December, 2023 gives out details of the progress in the power sector in the State from the year 2014 to 2023 from Page No.53 to 58. Sir, the installed capacity of the State rose from 7872 MWs in 2014-15 to 19475 MWs at the end of November, 2023. This is an additional 11,697 MWs or 150.38%. Telangana is the only State in the country to provide uninterrupted 24 hours electricity to all sectors and free power supply to the agricultural sector. The Government is spending Rs.12,000 Crores annually for free electricity for agriculture. The turnaround in the power sector has come about, thanks to the three pronged strategies adopted by the Telangana Government to develop the power sector. The plant load factor i.e. capacity utilization of thermal power station has gone up. Losses in transmission and distribution of power supply network have been minimized and construction of new transmission and distribution lines have been taken up on a large scale. The Government has built new power stations under the aegis of TS Genco and Singareni Collieries to tackle the power situation and meet the increasing demand. The Kothagudem Thermal Power Station has completed construction of Phase-VII Power Station of 800 MW, while the old power plant of 720 MW capacity under KTPS was decommissioned under TS Genco. The Kakatiya Thermal Power Project Phase-II of 600 MWs and Bhadradri Thermal Power Plant with 1080 MWs have been completed by TS Genco. Sir, the Singareni Thermal Power Plant 1200 MW at Jaipur has been commissioned. Under the Hydal sector, the Lower Jurala Hydro Electric Project for 240 MWs and Pulichintala HES 120 MW have been commissioned. The construction of Yadadri Ultra Mega Power Plant which has been built by TS Genco in Damaracherla with a generation capacity of 4000 MW is under construction and scheduled to be commissioned during 2024-25. Sir, it is clear that the Telangana Genco and Singareni Collieries have made significant contribution in augmenting power generation capacity in the State. Similarly, TS Transco has taken up augmentation of transmission network and commissioning of EHT Substations to keep pace with growth in demand for power, including various lift irrigation schemes. The distribution system has been strengthened by the Discoms

with the construction of substations installed on power and distribution transformers and construction of new lines with an outlay of Rs.22,502 Crores.

Hon'ble Speaker Sir, today Telangana is ahead of several other States in the country in per capita consumption of electricity. Sir, per capita electricity consumption in Telangana was 1356 units in the year 2014-15 and this has increased to 2140 units in 2022-23, which is more than the national per capita consumption. Sir, the Telangana Government has provided a subsidy of Rs.47,492 Crores for free electricity to agriculture from 2014-15 to 2022-23. There were 19.03 lakh farm consumers in 2014-15 and this number has increased to 27.99 lakhs now. Sir, as per the White Paper data, power consumption by agricultural sector has risen from 11,671 Million Units in 2014-15 to 19,995 Million Units in 2022-23. This is an increase of 8,324 Million Units or 71%. Sir, the agriculture peak demand has increased from 3500 MW to 6003 MW and the average supply hours has risen from six hours in 2014-15 to 19.22 hours during April-November, 2023.

Going further ahead, the total consumption in the State has increased from 45,047 MUs in 2014-15 to 72,442 MUs in the year 2022-23. This is an increase of 27,395 Million Units or 60.8%. Sir, the White Paper on Telangana State Power gives details of State Power Sector from 2014 to 2023, including per capita power consumption, contracted capacity, capacity addition by Genco and Singareni Collieries, Projects under construction, Transco capacity, additional Discoms capacity additional base load versus demand and peak demand sector-wise consumption and supply to agricultural sector over the 9 years. On these indices of the power sector, there is no confusion or apprehension as the substantial growth and better performance are clear from the data of the White Paper which has been given to us

3.15 సా. The White Paper gives out the details on the financial position of TSGENCO, TSTRANSCO and Northern and Southern DISCOMs. As per the data given out in White Paper, the income of TSGENCO has increased from Rs.5,430.00 crores in the year 2014-15 to Rs.15,922.00 crores in the year 2022-23. Also, the expenditure of GENCO has increased from Rs.5,359.00 crores to Rs.15,449.00 crores during same period. The profit is increased from Rs.71.00 crores to Rs.473.00 crores. So, the cost per unit increased from Rs.3.5 in the year 2014-15 to Rs.5.07 in the year 2022-23. The TSTRANSCO income has grown from Rs.703.23 crores to Rs.3,535.00 crores and expenditure has increased from Rs.633.65 crores to Rs.3,121.43 crores in the same period. The TRANSCO profit has also rose from Rs.69.58 crores to Rs.413.57 crores. I am mentioning the figures which have been mentioned in the White Paper issued or tabled here today.

Coming to the two DISCOMs, they together had an income of Rs.22,873.00 crores in the year 2014-15 and this rose to Rs.50,135.00 crores in the year 2022-23. The expenditure of DISCOM has also rose from Rs.25,392.00 crores to Rs.61,238.00 crores and their losses have increased from Rs.2,519.00 crores to Rs.11,103.00 crores during this period. On analyzing the finances of TSGENCO, TRANSCO and DISCOM, the White Paper points out that the fixed assets of GENCO rose to Rs.12,783.00 crores to Rs.40,454.00 crores i.e., an increase of 3.16 times. At the same time, the borrowings of GENCO have increased from Rs.7,662.00 crores to Rs.32,797.00 crores i.e., an increase of 4.28 times.

The White Paper talks about the financial difficulties of DISCOMs including their accumulated losses of Rs.50,275.00 crores. Citing the reason for financial difficulties, the White Paper says that the additional cumulative financial burden on DISCOMs due to difference in estimates of agricultural power consumption by TSERC and actual consumption by farm sector is Rs.18,725.00 crores. It is not fair to calculate this amount. As the TSERC estimated the consumption based on estimate submitted by DISCOM and the farmer drew power for their

pump sets as per their requirement. The DISCOMs have to pay up the true up charges of Rs.12,550.00 crores and fuel costs adjustment of Rs.2,378.00 crores which has not been recovered from the consumers.

Similarly, huge amounts are due from the Government Department towards power consumption. The arrears due from the Government Department have risen from Rs.1,595.37 crores to Rs.28,842.72 crores. Also, the DISCOMs have to pay Rs.19,431.00 crores to Singareni Collieries towards the purchase of power. TSGENCO has to pay dues of Rs.4,553.00 crores to Singareni Collieries Company Limited (SCCL) towards purchase of coal.

It is true that the financial difficulties of DISCOMs are aggravated by the default of the Government Departments in paying their power bills. These dues include huge arrears of Rs.14,193.00 crores from the lift irrigation projects. The Government has also defaulted in paying committed true up charges of Rs.14,928.00 crores on behalf of the DISCOMs. The Government has been providing the subsidy for free power for farm sector and other sections of the society. However, it is the responsibility of the government to provide higher subsidy as it has been keeping the power tariff for the domestic and other categories of consumers stagnant for several years in a row. Every year, the Aggregate Revenue Requirements (ARRs) of the DISCOMs are filled with TS Electricity Regulatory Commission for fixing power tariffs for different categories of consumers. The shortfall in the receipt of the DISCOMs have to be provided as subsidy by the government when the tariffs are kept static, despite the increase in the cost of generation, transmission and distribution of power. It is simple economics but political compulsions forced the parties in power to keep different sections of people in good humor.

Now, the Congress has promised 200 units of free electricity to all households in the state under Gruha Jyothi Guarantee. I had sought clarity on this guarantee and the prospective beneficiaries under this scheme when I spoke in the debate on the Governor's Address, but there was no response from the government's side. I hope that at least I will get a response or reply now. The DISCOM have to file ARR document for the next financial year i.e., 2024-25 with TSERC in the next few weeks.

Sir, I would like to know, whether the government has worked out the estimates on the financial implications of Gruha Jyothi scheme. According to the official data, there are 174.03 lakh power consumers in the state in March, 2023. This includes 125.56 lakh domestic consumers accounting to 72.15% of the total consumers. However, the White paper cites the figure of total consumers to be 1.82 crores on 1st December, 2023. As per my calculation, even going by the data of March 2023, the total requirement for subsidy to be paid to DISCOMs for providing free power up to 200 units per month to all domestic consumers works out to Rs.4,800.00 crores per annum. If I am wrong, I may be corrected when the Hon'ble Minster is going to give a reply.

I would also like to know the time frame of when the government is going to implement the Gruha Jyothi Guarantee and whether it would provide subsidy to DISCOM in lieu of this scheme or allow them to seek tariff hike for other categories of consumers barring domestic and the agriculture. Sir, the data analysis furnished in the White Paper shows that the DISCOM and GENCO have to pay the arrears of true up charges of Rs.12,550.00 crores, fuel cost adjustment of Rs.2,378.00 crores, dues towards SCCL for power purchase of Rs.19,431.00 crores and dues towards coal purchase of Rs.4,553.00 crores, totaling to Rs.38,912.00 crores. Hon'ble Speaker Sir, on the other hand, the DISCOM have to collect dues amounting to Rs.28,842.72 crores from the various government departments and Rs.18,725.00 crores from government towards

the difference in estimate of agriculture supply, totaling to Rs.47,567.72 crores.

I would like to know whether the measures been taken up to clear dues by the DISCOM and to facilitate the collection of dues from others by DISCOM. Hon'ble Speaker Sir, I would suggest that while making the budgetary releases to the various departments for establishment charges or scheme charges, the government should issue the budget release order directly to the DISCOM towards the estimated power charges of the various departments. So that it will not pile up the dues. The power situation in the White Paper says that, the accumulated losses of DISCOM on 31st March, 2023 were Rs.62,461.00 crores.

3.25 సా. These increased to Rs.81,516 crore as on 31st October, 2023. But no details have been furnished. I request the Hon'ble Minister to kindly furnish these details also when he gives reply. No details have been furnished on the dues of Rs.28,673 crore to be paid to T.S. Genco and T.S. Transco by DISCOMs. I hope these details will also be spoken about when the Hon'ble Dy. Chief Minister and the Hon'ble Minister for Power replies. While referring to the finances of power utility, Genco, Transco and DISCOMs, the White paper has omitted certain important issues. The Rural Electrification Corporation (REC) and Power Finance Corporation (PFC) stopped disbursement of loans to Telangana Power Utility from April, 2022 insisting for execution of tripartite agreement with the Government of India, the Government of Telangana and RBI. The White Paper is silent on this major issue. I hope that I will get reply on this also. Power utilities have expressed their inability to agree to this additional condition and it was not part of original section of loan for capital expenditure on new power project. Consequent to stoppage of release of sanctioned loans to Telangana Power utility, there has been delay in completion of power projects such as 4000 megawatts Yadadri Power Project, leading to cost escalation of generation loss. Similarly, there is no mention in the White Paper on Telangana State row with A.P. on issues relating to power sector. This is not mentioned in the White Paper. I do not know the reason. The TS DISCOMs have to pay Rs.3,442 crore to A.P. Genco towards the power supply from 2nd June, 2014 to 10th June, 2017. The White Paper is silent on this. I would like to get reply on this as well. On the other hand, due to non supply of additional power by Andhra Pradesh, the T.S. DISCOMs had purchased high cost power from the open market upto June 2017 amounting to Rs.4,215 crore. The outstanding loan of Ananthapur and Kurnool power projects in A.P. is Rs. 1,824.26 crore as on 2nd June, 2014 and TSSPDCL is serving the debt of these projects in A.P., including the loans taken from PFC and REC. If I am wrong I may be corrected. I am surprised why White Paper is silent on this important issue. Even though the employees were bifurcated between A.P. Genco and T.S. Genco, after bifurcation of united A.P., and after formation of Telangana state, the A.P. Genco has not transferred T.S share of the trust fund of the employees' pension, gratuity and GPF to the T.S. Genco. The White Paper is silent on this too. As per the unilateral demerger proposal prepared by A.P. Genco, excess loans were allocated to T.S. Genco. This excess loan liability is being discharged by T.S. Genco. This has also not been mentioned in the White Paper. There are several interstate issues between the power utilities of Telangana and Andhra Pradesh including the appropriation of share of 41.68% as per the A.P. Reorganization Act and Sheela Bhide Expert Committee report. The Telangana state has represented several times to the Union Minister of Power and Union Minister of Home, in the last 9 years, that an amount of Rs.12,940 crore is due from the Andhra Pradesh power utility but, there is no response on this. The White Paper is silent on this also. I was expecting these things to be mentioned in the White Paper. We can as well pass a Resolution and send it to the Government of India and also make request to

4.45 సా. Before concluding I would once again request the Government that leftover issues are there about Old City. I could not address all of them because of lot of interruptions. I was talking about FOC. We want few more FOCs in Old City. I was mentioning about Falaknuma Substation. As Falaknuma is a Substation kindly make it a division. There are many transformers which need to be upgraded. Additional load is there. Calculate that. Sir, there is a rule for calculating power consumption. In Old City, one section has too many houses. Kindly do the bifurcation and have equal division. Do it in the same way as you are doing in New City i.e., Secunderabad and Hitech City. There is a very big issue about old conductors. Conductors need to be replaced in Old City. I hope that this will also be addressed.

180 sq.mm cable is required. I hope that this will also be addressed. Recently in my Constituency,

باباصاحب امبیڈکر ایک دلت تھے، اوران دلت کو کس نے جیتنے سے روکا؟ آپ بولئے صاحب، وہ کون تھے۔

I would also like to say that there is a problem of low voltage in many areas of Old City in spite of having so many sanctions. I want that also to be addressed. In the last 3 to 4 months, maintenance works have not been taken up. Regarding AB cables and earthing wire in South Zone area, they say there is a shortage and there is no material in the store. I request the Minister saheb through you to kindly make available all the equipment that is required.

Lastly, Hon'ble Chief Minister saheb had also mentioned that Akbar Saheb did not tell about Srisailam. It was there in my note. I was about to say but because of interruptions I could not say. In the White Paper, nothing has been mentioned about that.

سری سیلم کے پاس بھی power generation کا جو حصہ ہمارے تلنگانہ کو دیا گیا تھا، اس میں آگ لگ گئی تھی۔ وائٹ پیپر میں یہ نہیں کہا گیا کہ اس آگ پر کیسے قابو پایا گیا۔

Who took up the repair work? Has the repair work been completed? As per my information,

مرمت کا یہ کام مکمل نہیں ہوا۔ جب آپ اپنا جواب دیں گے تو اس کے بارے میں بھی elaborate کیجئے۔ میں امید کرتا ہوں کہ جن مسائل کو میں نے اٹھایا ہے، ان پر عمل آوری کی جائے گی۔ سری سیلم میں جو بچی تھی، ان کے بارے میں سی ایم صاحب نے کہا۔ میں آپ کے ذریعہ حکومت سے بھی کہوں گا کہ آپ ان کو بھی کچھ امداد دیجئے۔ دیکھئے مسائل تو ہم اٹھاتے ہیں، لیکن یہ ضروری نہیں ہے کہ ہمارا ہر مسئلہ حل ہو جائے یا ہمارا ہر مطالبہ قبول ہو جائے۔ تو جب بی آر ایس والے اقتدار میں تھے، ہم نے مسائل اٹھائے۔ بہت سے مسائل پر انہوں نے توجہ دی، ان کو سنا اور حل کیا جبکہ بہت سے مسائل کو حل نہیں کیا۔ تو انہوں نے جو نہیں کیا، ہم ایک امید کے ساتھ آپ سے توقع کر رہے ہیں کہ آپ ان مسائل کو حل کریں گے۔ اسی لئے تو ہم مسائل کو اٹھا رہے ہیں۔ اگر ہم مسائل کو اٹھا بھی نہیں سکیں گے تو پھر عوام جو ہمیں منتخب کرکے یہاں بھیج رہی ہے، اس کا کیا مقصد ہوگا؟ میں امید کرتا ہوں کہ میں نے اس وائٹ پیپر کے مباحثہ میں جو بھی باتیں آپ کے سامنے رکھی ہیں، حکومت ان پر نہ صرف توجہ دے گی بلکہ حکومت کی جانب سے ہمیں ہمارے اٹھائے گئے مسائل پر موثر جواب ملے گا۔

میں آخر میں ڈپٹی سی ایم صاحب سے ادباً درخواست کروں گا کہ بہت سارے ذمہ دار لوگ نئے ہیں، آپ ان سے کہئے کہ ایک مرتبہ ہمارے ساتھ بھی بیٹھیں۔ پرانے شہر کے تعلق سے جو بھی مسائل ہیں، ہم ان کے سامنے رکھیں گے۔ اس میں جو بھی حل ہو سکتا ہے، آپ کیجئے۔ جو بعد میں ہوگا، وہ بعد میں ہوگا، لیکن مسائل موجود ہیں۔ چونکہ 3-4 ماہ کے بعد گرما کا موسم آ رہا ہے، تو گرما آتے ہی ٹرانسفارمرس برسٹ ہو جاتے ہیں۔ اسی طرح رمضان بھی قریب ہے۔ تو آپ رمضان اور گرما کے موسم کے آنے سے پہلے ایک خصوصی اجلاس طلب کیجئے۔ رمضان کے مہینہ میں برقی کے انتظامات کیلئے میں یہ گزارش کرنا چاہتا ہوں کہ نہ صرف پرانے شہر بلکہ ساری ریاست تلنگانہ میں رمضان میں مسلمان روزہ داروں کو کوئی تکلیف نہ ہو اور مساجد میں کوئی تکلیف نہ ہو۔ آپ اس پر بھی غور کیجئے۔

میں آخر میں یہ بھی کہوں گا کہ بہت سارے آنگن واڑی کے سنٹرس کے پاور کو کٹ کر دیا گیا۔ پہلے تو آنگن واڑی ورکرس کو پیسے نہیں ملے، لیکن اب ان کا پاور بھی کاٹ دیا جا رہا ہے۔ تو میں آپ سے درخواست کروں گا کہ آپ آنگن واڑی سنٹرس کے پاور کو بحال کر دیجئے۔ بہت سارے اسکولس میں بھی یہ مسئلہ ہے۔ آپ نے مجھے جو موقع دیا ہے، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

4.50 సా. **శ్రీ టి. హరీష్ రావు (సిద్దిపేట)**:- అధ్యక్షా, మైకు ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. దయచేసి మైక్ కట్ చేయకండి. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన దానికి క్లారిఫికేషనే తప్ప నేను ఇతర అంశాల్లోకి పోను. కానీ మీకు దండం పెడతా జర మైకు కట్ చేయకండి. గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు సిద్దిపేట, గజ్వేల్, ఓల్డ్ సిటీ ప్రజల మీద తన అక్కసును కక్కే ప్రయత్నం చేసినారు. సిద్దిపేటలో, గజ్వేల్‌లో, ఓల్డ్ సిటీలో కాంగ్రెస్ గెలవలేదని .. ఆయనేమన్నారంటే బిల్లులు అక్కడ ప్రజలు కట్టలేదన్నారు. ఇది వాస్తవం కాదు. అక్కడేదన్నా ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుదో, ఒక పారిశ్రామికవేత్తదో కట్టకపోతే ఈరోజు మీరు ప్రభుత్వంలో ఉన్నారు కనుక మీరు ఆ బిల్లులు వసూలు చేయండి తప్ప మొత్తం ఆ నియోజకవర్గ ప్రజలను బదనాం చేసే విధంగా మాట్లాడటం సబబు కాదని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇంకో విషయం అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకుంది, తెలుగుదేశంతో పెట్టుకుంది, ఎంఐఎంతో పొత్తుపెట్టుకుంది అని అన్నారు. అవును మేం పెట్టుకున్నాం. నిజంగా ఆరోజు 2004వ సంవత్సరంలో కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకుని మీరు తెలంగాణ ఇస్తామని కామన్ మినిమం ప్రోగ్రాంలో పెట్టి రాష్ట్రపతి నోట చెప్పి మీరు మోసం చేశారు కనుకనే మిమ్మల్ని వదిలిపెట్టి ఆరోజు తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకున్నాం. అయితే ఈరోజు మేము తెలుగుదేశంతో పెట్టుకున్నా, కాంగ్రెస్‌తో పెట్టుకున్నా ఎవరితో పెట్టుకున్నా మొత్తం ఈదేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి తెలంగాణ సాధనలో భాగంగా చేశాము, ఈరోజు మేము సక్సెస్ అయ్యాము, మా ప్రయత్నం వల్లనే ఈరోజు తెలంగాణ వచ్చింది. ఆరోజు తెలుగుదేశం జై తెలంగాణ అంటేనే పొత్తు పెట్టుకుంటాం అన్నాం. మాకు సీట్లు, ఓట్ల కంటే కూడా రాజకీయ వ్యవస్థను ఒప్పించాలి, మెప్పించాలి ఈ రాష్ట్రాన్ని సాధించాలనే ఒక వ్యూహాత్మక భాగంలో మేం చేశాము, ఈరోజు విజయం సాధించాము, ఈరాష్ట్రాన్ని సాధించామనే విషయాన్ని ముఖ్యమంత్రిగారు గుర్తు పెట్టుకోవాలి. ముఖ్యమంత్రిగారు ఆయన వ్యక్తిగతంగా పదవుల కోసం పార్టీలు మారిండు. మేము ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకుంటే తెలంగాణ కోసం మేం పొత్తు పెట్టుకున్నాం అధ్యక్షా. జూబ్లీహిల్స్ ఎం.ఎల్.ఎ గారిని కూడా ఈరోజు వారు అవమానించారు. జూబ్లీహిల్స్ ప్రజలు మా ఎం.ఎల్.ఎ గోపీనాథ్‌గారిని గెలిపిస్తే ఏదో ఎంఐఎం పోటీలో పెట్టడం వల్ల ఆయన గెలిచిండని జూబ్లీహిల్స్ ప్రజలని అవమానపరిచే విధంగా ముఖ్యమంత్రిగారు మాట్లాడారు, ఆ వ్యాఖ్యలను ...

(మైక్ కట్)

శ్రీ పొన్నం ప్రభాకర్ :- జూబ్లీహిల్స్ ఎం.ఎల్.ఎ గారి పేరు కూడా ముఖ్యమంత్రిగారు తీసుకోలేదు. గౌరవ సభ్యులు మాట్లాడుతూ సిద్దిపేట ప్రజలు బిల్లులు కట్టలేదని అన్నారని అన్నారు. ఎక్కడ కూడా ప్రజలు అనే పదం రాలేదు, ఆ ప్రస్తావనే రాలేదు. సిద్దిపేట ప్రాంతానికి సంబంధించి వారు చెప్పినట్టుగా అది వాటర్‌ప్రాజెక్టా, ఇంకేదోనా ఆ డెఫినిషన్‌కే పోలేదు. అక్కడ నుంచి బకాయిలు రావలసి ఉండే, అక్కడ సమర్ధవంతమైన శాసన సభ్యులు ఉన్నారు బిల్లులు కట్టించవలసి ఉండే అన్నారు. అంతే తప్ప దానికి మీరు దొంగ దొంగ అంటే భుజాలు తడుముకునే అవసరం లేదు.

(బిఆర్ఎస్ సభ్యుల అంతరాయం)

అరే, నేనేం అన్నా.. భుజాలు తడుముకునే అవసరం లేదు అన్నాను. ఈ రోజు తెలంగాణ తెచ్చాం అని మాట్లాడుతున్నారు, తెలంగాణని కాంగ్రెస్ తేకపోతే ఇంకెవరు తెచ్చారు అధ్యక్షా? ఈరోజు తెలంగాణని తెస్తేనే మీరు పది సంవత్సరాలు మంత్రులయ్యారు. దయచేసి ఆ విషయాన్ని మర్చిపోవద్దు. పార్లమెంటు, ఆర్టికల్–3.. మీ పార్లమెంటు సభ్యులు కేశవరావుగారిని అడగండి. కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు లేకపోతే తెలంగాణ ఏడికెళ్లి వచ్చేది? అన్‌పార్లమెంటరీ వర్డ్ అయినా నేను చెపుతున్నాను, ఈడికెళ్లి ఏమి నాక్కుంటూ పోయినా కానీ, పార్లమెంటులో తెలంగాణ బిల్ పాస్ కాకుండా ఉండేది. ఆనాడు లోక్‌సభ స్పీకర్, ఆనాటి సభ్యులం పోడియం దగ్గర నిల్చుని, బిల్‌ని పాస్ చేయించుకుంటే ఇట్లా మాట్లాడతారేంటి? బరాబర్‌గా కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీగారి నాయకత్వాన .. ఇదే సభలో వారి నాయకుడు చెప్పిండు. సోనియాగాంధీగారు లేకపోతే

తెలంగాణ వచ్చేది కాదు అని. ఈరోజు ఇట్లా మాట్లాడితే ఎట్లా అధ్యక్షా? ఆనాడు ఉన్న పరిస్థితుల వల్ల .. రాజగోపాల్‌రెడ్డిగారు నేను మళ్ళీ చెపుతున్నాను. మా డా.వివేక్ గారు, నేను, కేశవరావుగారు, ఈనాటి శాసనమండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి గారు లేకపోతే తెలంగాణ ఎక్కడిది అధ్యక్షా?

(అంతరాయం)

అధ్యక్షా, నేను గౌరవ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి గారిని అడుగుతున్నాను. పది సంవత్సరాలలో ఆయన ఎన్ని సంవత్సరాలు విద్యుత్ శాఖ మంత్రిగా ఉన్నారో తెలవదు. అధ్యక్షా 2010 వ సంవత్సరం ఫిబ్రవరిలో ఆనాటి గౌరవ ముఖ్యమంత్రిగారు రోశయ్యగారు తెలంగాణ ఉద్యమం ఉన్నప్పటికీ కూడా శ్రీధర్‌బాబుగారు, మేము, గౌరవ శాసన సభ్యులు కేటిఆర్‌గారు నేదునూరులో ఒక పవర్ ప్లాంటుకి ఫౌండేషన్ వేస్తున్నాము. 2010 సంవత్సరంలో నేను పార్లమెంటు సభ్యుడిని. గ్యాస్ అలోకేషన్ రాలే. ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాలలో లెక్కరాసిండు. 432 ఎకరాల జాగను 13 కోట్ల రూపాయలతో ఆరోజు సేకరించావు. పొల్యూషన్‌కు సంబంధించిన అన్ని అనుమతులు వచ్చాయి. వాటర్ శాంక్షను తీసుకున్నాము. దానికి సంబంధించిన పర్యావరణ అనుమతులతోపాటూ మొత్తం అనుమతులు వచ్చాయి. కొంత మంది గౌరవ సభ్యులు సభలో లేని వారిపేరు తీసుకోకూడదు కాబట్టి నేను తీసుకోవడం లేదు. వాళ్ళు ఆరోజు మాకు పిండ ప్రదానం చేశారు అధ్యక్షా. నేను బ్రతికున్నటువంటి పార్లమెంటు సభ్యుడిని.. ఆ ప్రాజెక్టు ఎందుకు చేయడం లేదని ఆరోజు మా పిండ ప్రదానం చేశారు. ఈరోజు వీళ్ళు పదేళ్ళు అధికారంలో ఉన్నారు. మేము వీళ్ళకి ఏమి చేయాలి? ఆ ప్రాజెక్టు ఎందుకు కట్టలేదు? బొగ్గు లేదని యాదాద్రిని బర్తరఫ్ చేస్తారా? సింగరేణి నాకు కూతవేటులో ఉంటది. 432 ఎకరాల జాగ సేకరించి, దానికి పర్యావరణ అనుమతులు ..కావాలంటే మీకు ఆ పేపరు కూడా పంపిస్తాను. పర్యావరణ అనుమతులు, లోయర్ మానేరు నుంచి నీటి శాంక్షన్, పబ్లిక్ హియరింగ్ కూడా అయింది.

(బిఆర్ఎస్ సభ్యులు శ్రీ జి. జగదీష్‌రెడ్డిచే అంతరాయం)

నువ్వొక మంత్రిగా పనిచేశావు, ఇట్లా రన్నింగ్ కామెంట్రీ చేస్తే ఎట్లా? మీరు ఇట్లా రన్నింగ్ కామెంట్రీ చేస్తే ఎట్లా? ఇది మర్యాద కాదు. మీరు నాకు పిండ ప్రదానం చేశారు. బ్రతికున్న వాడికి పిండ ప్రదానం చేస్తారా మీరు? వాళ్ళనేంచేయాలి అధ్యక్షా, వాళ్ళకి బాధ్యత లేదా? పదేళ్ళలో వారికి బాధ్యత లేదా అని అడుగుతున్నాను. మేం తెలంగాణోళ్ళం.. మేం పొడిచినం, మేం నీళ్ళు తెచ్చినం., మేం బంగారు తెలంగాణ తెచ్చినం.. ఏం చేశారు పదేళ్ళలో? పదేళ్ళలో ఎందుకు చేయలేదు? కరీంనగర్ జిల్లా ప్రజలకు నాకన్నా ముందు పార్లమెంటు సభ్యులు చంద్రశేఖర రావు గారు. తెలంగాణ ఉద్యమాన్ని, తెలంగాణా నినాదాన్ని కాపాడుకోవడానికి ఉప ఎన్నికలలో మళ్ళీ గెలిపిస్తే నా చర్మం వలిచి చెప్పులు కుట్టిస్తా అని, అధికారంలోకి వచ్చాక నీకు బాధ్యత లేదా? నా పిండ ప్రదానం చేసిన వారిలో ఈ శాసన సభ్యులు ఉన్నారుగా. ఈరోజు మీకు బాధ్యత లేదా? ఈరోజు వీళ్ళు మాట్లాడుతున్నారు. నా ప్రాజెక్టుకు సంబంధించి ఎందుకు చేయలేదో నా జిల్లా ప్రజలకు జవాబు చెప్పాల్సిన అవసరం ఉందని అడుగుతున్నాను.

5.00 సా. **శ్రీ కె. తారక రామారావు (సిరిసిల్ల)** :- అధ్యక్షా, 55 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ చరిత్ర, కాంగ్రెస్ పార్టీ నిర్వాకం, విద్యుత్తు విషయంలో.....

(అంతరాయం)

అడుగుతారు, చెబుతుంటే వినరా? ఇది నేను చెబుతున్నది కాదు. మీ శ్వేత పత్రంలో ఇవ్వాళ చాలా గొప్పగా ఈ ప్రభుత్వమే ఎంతో స్పష్టంగా చెప్పింది. ఏం చెప్పింది అధ్యక్షా? మాకు ప్రజలు 11 సార్లు అవకాశమిస్తే, 55 ఏళ్లు అవకాశమిస్తే, మేము ఇవ్వగలిగింది, 2014 నాటికి ఆరు గంటల కరెంటు మాత్రమే. అంతటి అసమర్థత మాది, అంత చేతకానితనం మాది అని వాళ్లే ఒప్పుకున్నారు అధ్యక్షా. నేనేం అన్‌పార్లమెంటరీ మాట్లాడటం లేదు. నన్ను చెప్పనివ్వండి అధ్యక్షా. శ్వేత పత్రంలో ఉన్నదే మాట్లాడుతున్నాను. అధ్యక్షా,

మీరు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కాదు సార్. మాకు అవకాశం ఇవ్వాలి. రాయలసీమ థర్మల్ పవర్ కేంద్రం ఎక్కడ పెట్టారు అధ్యక్షా? కడప జిల్లాలో పెట్టారు. కడప జిల్లాలో బొగ్గు ఉందా అధ్యక్షా? కడప జిల్లాలో నీళ్లున్నాయా అధ్యక్షా? చాలా బాగా మాట్లాడుతున్నారు. ఆరోజు తెలంగాణలో విద్యుత్తు కేంద్రాలు కట్టకుండా, తెలంగాణ ఏర్పడే నాటికి 2700 మెగావాట్ల లోటుతో, ఆనాడు మాకు నష్టాల్లో అప్పజెప్పి పోయింది వీళ్లు కాదా అధ్యక్షా? ఆరుగంటల కరెంటిచ్చింది వీళ్లు కాదా అధ్యక్షా? నేదునూరు గురించి మాట్లాడుతున్నారు. అక్కడ గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రం పెడతామని చెప్పారు. మీ జిల్లా శంకర్‌పల్లిలో కూడా మేమే ధర్నా చేశాము, నేదునూరుతో పాటు రెండు చోట్లా రైతుల దగ్గర భూసేకరణ చేశారు.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- సార్ ఇప్పుడు వైట్ పేపర్ మీద చర్చ జరుగుతున్నది. మా గౌరవ సహచార మంత్రిగారు నేదునూరు గురించి అడిగారు. మళ్లీ వారు రాజకీయంగా చర్చ మొదలుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. సిపిఐ సభ్యులు ఇంకా మాట్లాడవలసి ఉంది. తరువాత వారిని పూర్తి స్థాయిలో క్లారిఫికేషన్లు అడగమనండి సార్. తప్పకుండా పూర్తి స్థాయిలో వారికి జవాబు చెబుతారు. దయచేసి చర్చను కొనసాగించే విధంగా గౌరవ సిపిఐ శాసన సభ్యులకు అవకాశం ఇవ్వమని కోరుతున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, జైపూర్ ప్లాంట్‌కి ఫౌండేషన్ వేశారు. నాకు పిండ ప్రదానం చేశారని నా ఆవేదన చెప్పుకుంటుంటే, కడప, కర్నూల్ గురించి ఎందుకు మాట్లాడతారు? అలా ఎందుకు చేశారని నేను అడుగుతున్నాను అధ్యక్షా? మా జిల్లాలో ఎందుకు ఆ ప్రాజెక్టు చేపట్టలేదని కూడా వారిని నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారు అడిగిన ప్రశ్నకు జవాబే ఇవ్వండి.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, మాకు బాధ ఎక్కడ అనిపిస్తుందంటే మంత్రులకు ఆవేశం రావచ్చు, పాపం గతంలో వారికేదో అవమానం జరిగిందని బాధపడుతుండొచ్చు. స్వయంగా ఈ ముఖ్యమంత్రిగారే మా నాయకుడు కేసీఆర్‌గారికి పిండం పెడతారని చెప్పారు. దాని గురించి నేను చెప్పను. కాని వారికి తెలవాలి. ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసినప్పుడు సమగ్రమైన అవగాహనతో రావాలి.

మానకొండూరు నియోజకవర్గం నేదునూరులో, అలాగే చేవెళ్ల నియోజక వర్గం శంకర్‌పల్లిలో ఆనాడు యుపిఏ ప్రభుత్వం ఉన్నప్పుడు గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలు నెలకొల్పుతామని చెప్పి రైతుల నుండి భూసేకరణ చేశారు. మేము ఆనాడు టిఆర్ఎస్ పార్టీగా ఒక దగ్గర ధర్నా చేయలే, ఒక వ్యక్తికి వ్యతిరేకంగా ధర్నా చేయలే. కేంద్ర ప్రభుత్వమే తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలు ఎందుకు పెట్టడం లేదు, బొగ్గు లేని విజయవాడలో ఎందుకు పెడతారు, బొగ్గు, నీళ్ల లేని రాయలసీమలో ఎందుకు పెడతారు, మాకాడ ఎందుకు పెట్టరని ఆనాడు తెలంగాణ ప్రయోజనాల కోసం, తెలంగాణ బిడ్డలుగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీగా గట్టిగా కొట్లాడినం. అధ్యక్షా నేను ఒకటే అడుగుతున్నా. గౌరవ మంత్రిగారికి అవగాహన ఉండాలి. ఈదేశంలో ఎక్కడన్నా గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రం సఫలమయిందా? నేదునూరులో గ్యాస్ అలకేషన్ అయిందా? ఏదో అక్కడ హాచ్ పాచ్‌గా భూములు తీసుకున్నారు, ఏదో క్లియరెన్స్ అన్నారు, పారేసిపోయారు తప్ప, ఆనాడు యుపిఏలో స్వయంగా జైపాల్‌రెడ్డి గారు పెట్రోలియం శాఖ మంత్రిగా ఉండె. గ్యాస్ అలకేషన్ చేయలే. గ్యాస్ అలకేషన్ చేయలేదు కాబట్టే ఆ రెండు ప్రాజెక్టులు టేకాఫ్ కాలేదు. నేను మంత్రిగారిని కోరతా ఉన్నా. ఇప్పుడు మీరు టేకప్ చేయండి. ప్రభుత్వం మీది. నేదునూరులో పెట్టండి, శంకర్‌పల్లిలో పెట్టండి. తప్పకుండా పెడతామని ఇప్పుడు హామీ ఇవ్వాలి. ప్రభుత్వం కమిట్‌మెంట్ ఇవ్వాలి. గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు హామీ ఇస్తారని నమ్ముతున్నాను.

ఇంకొక్క మాట కూడా అధ్యక్షా. ఇవ్వాళ ముఖ్యమంత్రిగారు చాలా చాలా మాటలు మాట్లాడినారు. ఒక్క మాట మాత్రం నేను చెబుతాను. నోటికి వచ్చినట్లు.. అక్బరుద్దీన్‌గారు మాట్లాడుతుంటే, వారిని అవమానిస్తారు. ఇక్కడ మేము మాట్లాడుతుంటే, మమ్మల్ని అవమానిస్తారు.

(అంతరాయం)

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, చాలాసేపటికి మా వైపు చూశారు. ధన్యవాదాలు మీకు. వారు స్పెసిఫిక్‌గా మా పార్టీ పేరు తీసుకున్నారు. సార్, in what way Bharatiya Janata Party is concerned in demolition of Babri Masjid? How can Hon'ble Member say about this? ఈ గౌరవమైన సభలో ఇలాంటి పచ్చి అబద్దాలు మాట్లాడ్డం సబబు కాదు సార్. ఇది చాలా అన్యాయం. ఎంఐఎం ఈ రకంగా అవమానపరిచే మాటలు మాట్లాడుతుంటే ఊరుకునే సమస్యే లేదు సార్. నిన్నటి వరకు వాళ్ల చేతుల్లో స్టీరింగ్ ఉండె. కారులో వాళ్లు హాయిగా ప్రయాణం చేశారు కాబట్టిపది సంవత్సరాలు అనుభవించారు, ఆనందంగా ఉన్నారు. ఇక అక్కడ సంసారం కుదరలేదు కాబట్టి ఈరోజు వాళ్లమీద పడుతున్నారు సార్. వాళ్లు, వాళ్లు ఏమన్నా చేసుకోండి. మధ్యలో మా భారతీయ జనతా పార్టీ జోలికి వస్తే బాగుండదని చెప్పి, తెలియజేస్తున్నాను సార్. బాబ్రి మసీదు కూల్చివేతలో మా పార్టీ ప్రమేయం లేదు. అనవసరంగా ఆ బాబ్రి మసీదు ఇష్యూని ఇక్కడికి తీసుకురావడం మంచిది కాదని తెలియజేస్తున్నాను. అంతేకాకుండా మొన్న కూడా గౌరవ ఉప ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, మ్యానిఫెస్టోలో ఎక్కడా కూడా నిరుద్యోగ భృతి పెట్టలేదన్నారు. పేజీ నెంబర్ 9లో నిరుద్యోగ భృతి గురించి చాలా స్పెసిఫిక్‌గా ఉంది. ఇంత పచ్చి అబద్ధం.......

మిస్టర్ స్పీకర్ :- కూనంనేని సాంబశివరావు గారూ, మాట్లాడండి.

శ్రీ కూనంనేని సాంబశివరావు (కొత్తగూడెం) :- ధన్యవాదాలు అధ్యక్షా. ఒక తుఫాను వెలిసినట్లుగా ఉంది. మా లాంటి వాళ్లకు సమయం ఇవ్వమంటే, సభ్యులు, సంఖ్య అని చెబుతూ ఉంటారు. సభ్యులు ఒక్కరే అయినప్పటికీ, ఇక్కడ అందరికీ సమాన హక్కులే ఉంటాయి ఒక్క శాసన సభ్యుడైనా సరే. అందరూ ఆయా నియోజక వర్గాల నుండి గెలిచే వచ్చారు. ఇవ్వాళ ఈ సభ జరుగుతున్న తీరు చూస్తుంటే, ఎజెండాకి సంబంధించి కాకుండా, ఏవేవో అంశాలన్నీ రావడం చాలా బాధాకరంగా ఉంది. ఇలా జరుగుతా ఉంటే మాలాంటి వాళ్లం మాట్లాడాలన్నా కూడా సాధ్యం కానటువంటి పరిస్థితులు కనబడుతా ఉన్నాయి. దీనిని ఎప్పుడో ఒకసారి, ఎక్కడో ఒకసారి, మీరు విడిగా అయినా సరే, ఆ రెండు పెద్ద పార్టీలని, లేకపోతే మిగిలిన అన్ని పార్టీలని పిలిచి, సమన్వయం చేయవలసిన అవసరం ఉందని నేను కోరుతున్నాను. లేకపోతే సమయం గడుస్తున్నది, అంశాలేమో చర్చకు రావడం లేదు, ఎజెండా డైవర్ట్ అవుతున్నది. దీనిని మీరు పరిగణనలోకి తీసుకోవాలని నేను కోరుతున్నాను.

అలాగే ఈ విద్యుత్తుకి సంబంధించి కొన్ని పాత అంశాలను నేను గుర్తు చేయాలనుకుంటున్నాను. నాకు తెలిసి ఈ ఉచిత విద్యుత్తు అనేది మొట్టమొదటిసారిగా శ్రీ విజయ భాస్కర్‌రెడ్డిగారు ప్రవేశపెట్టారు. తరువాత శ్రీ ఎన్.టి. రామారావుగారు వ్యవసాయానికి ఐదు హార్స్ పవర్ విధానం తీసుకువచ్చారు.

5.10 సా. ఆ తర్వాత చంద్రబాబునాయుడు గారి కాలంలో సంస్కరణల నేపథ్యంలో ఈ విద్యుత్తుకి సంబంధించి పెద్దగొడవ జరిగింది. ఆ సందర్భంగా సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీలన్నీ కలిసి పెద్ద ఉద్యమాన్ని చేపట్టడం జరిగింది. అప్పుడున్న ఎమ్మెల్యేలు నిరాహారదీక్షలు చేయడం, నాకు తెలిసి 13 నుంచి 14రోజులు లేకపోతే సుమారు 18రోజులు నిరాహారదీక్షలు చేశారు. అందులో రాజశేఖర్‌రెడ్డిగారు, మరికొంత మంది ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. ఆ తర్వాత ఉచిత విద్యుత్తు అనే ఒక ఆలోచన రావడం జరిగింది. అప్పటి నుంచి కూడా ఇప్పటికీ ఏ ప్రభుత్వమైనా సరే విద్యుత్తు టారిఫ్ పెంచడానికి, విద్యుత్తు ఛార్జీలు పెంచడానికి, ధైర్యం చేయలేకపోతున్నారంటే ఆనాడు కమ్యూనిస్టులు, ఇతర ప్రజాతంత్ర పార్టీలు కలిసి చేసిన ఉద్యమ నేపథ్యం వల్లేనని తెలియజేస్తున్నాను. నేడు ఈ మేరకైనా మనం చర్చించుకుంటున్నామని నేను మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

రాజశేఖర్‌రెడ్డిగారు ఒక ప్రయత్నం చేశారు. ఉచిత విద్యుత్తు అనే కాన్సెప్ట్‌ను ఇంకా పూర్తి స్థాయికి తీసుకెళ్లారు. కేసీఆర్‌గారు అధికారంలోకి వచ్చిన తర్వాత దీన్ని ప్రాక్టికల్‌గా సాధ్యం చేయగలిగారు. అవునన్నా, కాదన్నా సాధ్యం చేయగలిగారు. మొత్తం మీద uninterrupted power అనేది మనం సాధించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నేను

మీ దృష్టికి ఒక విషయాన్ని తీసుకొనిరాదల్చుకున్నాను. గతంలో ఉన్న పవర్ ప్రాజెక్టులకు సంబంధించి మా నియోజకవర్గంలోని కెటిపిఎస్ పాల్వంచలో ఉంటుంది. అది తెలంగాణ వచ్చిన తర్వాత కమిషన్ అయింది లేకపోతే ఇతరత్రా పూర్తైంది కానీ కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే దానికి శాంక్షన్ ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించిన మౌలికసదుపాయలు మొత్తం నేనే అక్కడ ఏదో కాలేజీ ఉంటే దానిని షిఫ్ట్ చేయించడం వంటివి చేశాను. శాంక్షన్ మాత్రం అప్పుడే అయింది. 2014తరువాత అలా అది కమిషన్ అయింది. భద్రాద్రి, యాదాద్రి ఈ రెండూ మాత్రం బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత టేకప్ చేయడం జరిగింది. ఇంకా యాదాద్రి పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నది. ఆ విషయానికి సంబంధించి లోతుగా వెళ్లను. భద్రాద్రిని 2014తరువాతనే టేకప్ చేశారని పుస్తకంలో కూడా రాశారు కానీ శాంక్షన్ మాత్రం అంతకు ముందు వచ్చిందని చెప్పడం కోసం ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. నేను సదుద్దేశంతోనే చెబుతున్నాను, నాకేమీ సైడ్స్ తీసుకోవాలని, బయాస్డ్‌గా మాట్లాడాలనే ఉద్దేశం లేదు. ఏది ఎలా ఉంటే అలా చేస్తే భవిష్యత్తుకు అది ఉపయోగదాయకంగా ఉంటుందనే ఉద్దేశంతో నా పద్ధతుల్లో నేను మాట్లాడుతుంటాను. దయచేసి ఏ సైడ్‌వారు కూడా అఫెండ్ కావద్దని నేను కోరుతున్నాను.

నా నియోజకవర్గంలో పవర్‌కు సంబంధించి... సింగరేణి మా నియోజకవర్గ ప్రధాన కేంద్ర కార్యాలయం, అలాగే జెన్‌కో, మా జిల్లాలో భద్రాద్రి ఆ విధంగా ఆ రెండూ మా దగ్గర ఉన్నాయి. సహజంగా అవన్నీ బాగుండాలని రాష్ట్రమంతా కోరుకుంటుంది. మా నియోజకవర్గ ప్రజలు మరింతగా కోరుకుంటారు. మా బాధ ఏమంటే ఆ ప్రాజెక్టులు చిన్నచిన్నగా ఎటో వెళ్లిపోతున్నాయి. కెటిపిఎస్ నాలుగు ప్లాంట్లు ఆగిపోయాయి. దాదాపు ఏడెనిమిది వేల మంది బయటకు వెళ్లిపోయారు. సింగరేణి కూడా పవర్ కనెక్టెడ్ కాబట్టి చెబుతున్నాను. మైన్స్ అన్నీ క్లోజ్ అయిపోతున్నాయి. కొత్త మైన్స్ రావడం లేదు. కార్మికులందరూ అటు ఇటూ వెళ్లిపోతున్నారు. ఇక అది కూడా ఖాళీ అయిపోతుంది. కొత్త మైన్స్ రాకపోతే మరో పది, పదిహేనేండ్లకు ఉన్న మైన్స్ అన్నీ క్లోజ్ అయిపోతాయి. సింగరేణి అనేది చరిత్రలో అది ఒక చరిత్రగా మిగిలిపోయి పేరు మాత్రమే వినే పరిస్థితి వస్తుంది. కారణమేమంటే, మనకు అత్యుత్సాహమా మరి ఇంకేదైనా కానివ్వండి, తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్‌గారు ఒక పట్టుదలతో అందరికి ఏదో చేయాలనుకున్నారు. పట్టుదలతో చేయాలనుకున్న కరెంటు సప్లై కానీ, ఇతర అంశాలలో కానీ, పొరపాట్లు కొన్ని జరిగాయి. అది గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. హడావిడిగా, ఆ ప్లాంట్లు ప్రారంభించడం లేకపోతే దానికి సంబంధించిన టెక్నికాలిటీస్, అగ్రిమెంట్స్ వంటి వాటి విషయంలో చాలా పొరపాట్లు జరిగాయి. అందులో భాగంగానే నేడు దాదాపు రూ.80 వేల కోట్లు అప్పు ఉన్నది. ఈ రూ.80 వేల కోట్ల అప్పులో, నాకు తెలిసి రూ.50వేల కోట్లు నష్టాలున్నాయి. అప్పులు, ఆస్తులనే లెక్కకు వస్తాయి కానీ రూ.50వేల కోట్లు నష్టం వచ్చింది కదా ఆ నష్టాలను మనం తిరిగి ఏ విధంగా తీసుకొస్తాము. జరిగిపోయిన నష్టాన్ని ఎలా తీసుకొనిరావాలనే విషయాన్ని మనం సీరియస్‌గా ఆలోచన చేయాలి. భవిషత్తులో దానిని గుణపాఠంగా తీసుకుని జాగ్రత్త పడాలి.

విద్యుత్తు పంపిణీ సంస్థలకు సంబంధించి మొత్తం దేశంలో 51 ఉన్నాయి. అందులో మొత్తానికి విద్యుత్తు అందించవచ్చు. కానీ ర్యాంకింగ్స్ చూస్తే SPDCL మన హైదరాబాద్‌కు సంబంధించి మనం 43వ ర్యాంకులో ఉన్నాము. అలాగే NPDCL కి సంబంధించి 47వ ర్యాంకులో ఉన్నాము. అంటే నిర్వహణ లోపమా ఇంకా ఇతర కారణాలు ఏదైనా కానీ మన పరిస్థితి ఈ విధంగా ఉన్నది. It is on record. దానిని గమనంలోకి తీసుకోవాలని నేను కోరుతున్నాను. అలాగే మన రాష్ట్ర ర్యాంకులు తక్కువ ఉండటంతో minus-C rating మనకిచ్చారు. Minus-C rating మనకు ఇవ్వడం వల్ల అప్పులు తీసుకోలేము. ఒక వేళ తీసుకున్నా ఎక్కువ వడ్డీతో తీసుకునే పరిస్థితులు వస్తున్నాయి.

అదేవిధంగా వ్యవసాయ రంగానికి సంబంధించి రూ. 10వేల కోట్ల నుంచి 12వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఉచిత విద్యుత్తు పేరుతో భరిస్తున్నది. కానీ ఆచరణలో ఇంకా ఎక్కువ అంటే సుమారు రూ.15వేల కోట్ల నుంచి రూ.20వేల కోట్లు ఉండవచ్చని చెబుతున్నారు. ఈ డబ్బులు కట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. ప్రభుత్వం కట్టకపోతే బలిపశువు ఎవరవుతారు. ఆర్‌టిసిలాగానే ..... ఆర్‌టిసిలో

అన్ని సౌకర్యాలు ఎమ్మెల్యేలకు ఫ్రీ, ఇంకా ఇతర ఫ్రీ సర్వీసులు ఇంకా చాలా చాలా ఉండేవి. నష్టాలు మాత్రం ఆర్టిసి మీద పడేవి. ప్రభుత్వాలు చేసే తప్పులకు విద్యుత్తు సంస్థలు కూడా బలి అవుతున్నాయని నా అభిప్రాయం. ఇంకా వివిధ రకాల డిపార్ట్‌మెంట్లకు దాదాపు రూ.28వేల కోట్లు అప్పులున్నాయి. దేవాదుల, పాలమూరు, కాళేశ్వరం ఎత్తిపోతల పథకాలకు ఆ డబ్బులు కట్టలేదు. కొద్దిగా కట్టారో లేదో తెలియదు కానీ పాతలెక్కలు తీసుకొని చెబుతున్నాను. అప్‌డేటెడ్‌గా కాకపోవచ్చు. మిషన్ భగీరథ, హైదరాబాద్‌వాటర్‌వర్క్స్ లాంటి వాటికి మరో రూ.14వేల కోట్లు కట్టాలి. ఇవన్నీ ప్రభుత్వం చేసే పనులు, ప్రభుత్వం కట్టాల్సిన డబ్బులు. ఈ భారం మాత్రం డిపార్ట్‌మెంట్ల మీద పడుతుంది. It is a matter to be seriously discussed and thought over. కాళేశ్వరం ప్రాజెక్టు కింద సాగు అవుతున్న భూములకు సంబంధించి ఎకరా ఒక పంట ఖర్చు ఇప్పుడు సగటున కరెంటు ఖర్చు రూ.50వేలు అవుతుంది. మల్లన్నసాగర్‌కు వెళితే సుమారు రూ.70వేలు ఖర్చు వస్తుంది. భవిష్యత్తులో ఇది పెరుగుతూ ఉంటుంది. అసలు, వడ్డీతో కలిపితే దాదాపు లక్షన్నర రూపాయల నుంచి రెండు లక్షల రూపాయలు ఖర్చు ఎకరాకే అవుతుంది. మనకు పంట వచ్చేది మాత్రం రూ.20వేల నుంచి రూ.30వేలు వస్తుంది. It is not that I am opposing that project. దీన్ని ఎలా మనం సరి చేసుకోవాలి. భవిష్యత్తులో కూడా మనకు ఈ సమస్య ఉంటుంది. ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో కూర్చొని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా దీని మీద బాధ్యత ఉంటుంది. దీనిని ఎలా ఎవరు చేసినా గవర్నెన్స్ ఇది. పాతవాళ్లు చేసినవి కంటిన్యూగా నడపాల్సిందే. దీన్ని ఎలా సరిదిద్దుకోవాల్సిన అవసరమున్నదో వాళ్లు కూడా ఆలోచన చేసుకోవాలని నేను కోరుతున్నాను.

5.20 సా. అదేవిధంగా ఈ లోపాలకు సంబంధించి నేను సేకరించిన సమాచారం ప్రకారంగా ఎందుకు ఇంత అప్పులయ్యాయి? ఎందుకు ఇంత నష్టం వచ్చిందని రెండు, మూడు పాయింట్స్ చెబితే భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా ఉండటానికి అవకాశం ఉంటుందని నేను భావిస్తున్నాను. అందులో భద్రాద్రికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. అది 2015 సంవత్సరంలో ఒప్పందమైంది. 2017 సంవత్సరానికి పూర్తి కావాలి కాని 2022 సంవత్సరానికి పూర్తయింది. దాని నిర్మాణంలో అప్పులు, వడ్డీలు పెరిగి రూ.5,000కోట్ల ప్రాజెక్టు, రూ.8,000కోట్లు అయింది. అన్నీ సకాలంలో అవుతున్నాయని కాదు, ఇక్కడ జరిగిన లోపాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇక్కడ ఇంకొక పెద్ద తప్పేమిటంటే, అంతకుముందు బిహెచ్ఇఎల్ వారు India Bulls అనే కంపెనీకి మిషనరీ సప్లై చేశారు. తర్వాత అది బాగలేదని వద్దన్నారు. ఎందువలన అంటే, సబ్ క్రిటికల్ టెక్నాలజీకి సంబంధించిందని వద్దన్నారు. 2011-2012 సంవత్సరంలోనే సెంట్రల్ గవర్నమెంట్ ఈ టెక్నాలజీని ఉపయోగించడం వలన అదనపు కోల్ పడుతుంది, పొల్యూషన్ వస్తుంది, దాని ప్రొడక్టివిటీ రేట్ రీచ్ కాలేమని ఇక్కడ వాడొద్దని చెప్పడం జరిగింది. అయినా దాన్నే ఉపయోగించారు. ఎందుకు ఉపయోగించారు? అవసరమేమి వచ్చింది? సూపర్ క్రిటికల్ టెక్నాలజీకి ఎందుకు వెళ్లలేక పోయామని సీరియస్‌గా ఆలోచన చేయాలి. ఈరోజు ఆ నష్టాన్ని కూడా భరించవలసి వచ్చింది. దీనివలన సంవత్సరానికి రూ.315కోట్ల అదనపు భారం ఉంటుందని నిపుణుల అంచనా. ఆ టెక్నాలజీలో ఉన్న లోపం వలన, ఈ ప్రొడక్టివిటి కెపాసిటీకి రీచ్ కాకపోవడం వలన ఈ పరిస్థితి ఏర్పడింది. అలాగే దాని లాంగ్ రన్ ఎండింగ్ అయ్యే సరికి రూ.7,875కోట్ల నష్టం వస్తుంది. మనం ఇప్పుడు నష్టాన్ని చూస్తున్నాం. రానున్న నష్టాన్ని కూడా మనం చూడాలి.

ఇందాక మాజీ మంత్రి గారు మాట్లాడుతూ, ఆ ప్లాంటును తొందరగా పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో బిహెచ్ఇఎల్‌కి అప్పజెప్పామని అన్నారు. సహజంగా గ్లోబల్ టెండర్ అనేది సిస్టం. అప్పుడు కాంపిటీటివ్‌నెస్‌లో ఎవరు తక్కువ ఆక్షన్‌లో పాల్గొని, బిడ్డింగ్‌లో ఉంటే వారికి ఇస్తారు. అది ఒక నష్టంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే సబ్ క్రిటికల్ టెక్నాలజీకి సంబంధించి ఖచ్చితంగా foreign coal వాడాలనే నిబంధన ఉందని చెబుతున్నారు. దానివలన అదనపు రేటు పడుతోంది. మా భద్రాద్రి థర్మల్ ప్లాంట్‌కి

సంబంధించి కట్టే హడావుడిలో సరైన ఎత్తు, సరైన ప్రదేశంలో లేకపోవడం వలన పల్లంలో కట్టడం వల్ల, కనీసం ఎత్తు ప్రమాణాలను పాటించక పోవడం వలన మొన్న జరిగిన వరదలకు కోల్ ప్లాంటు మునిగిపోవడం జరిగింది. రేపు పోలవరం పూర్తయితే ఏమవుతుందో అనే ఒక ఆలోచన కూడా ఉన్నది.

అదేవిధంగా మా జెన్‌కో, కెటిపిస్ పాల్వంచకు సంబంధించి త్వరితగతిన పూర్తి చేశారు. సంతోషం. ప్రతి సంవత్సరంలో రెండు నుంచి మూడు నెలలు ఏదో ఒక పేరుతో ట్రిప్ అవడమో, ఇంకో పేరుతోనో ఆగిపోతున్నది. దానివలన చాలా నష్టం కూడా వస్తుంది. ఆ నష్టాన్ని కూడా మనం చూసుకోవాలి. భవిష్యత్తులో ఆ విధంగా ట్రిప్పింగ్ పేరుతో, ఇంకో పేరుతోనో అట్లా ఫ్రీక్వెంట్‌గా ఆగిపోకుండా చూడవలసిన బాధ్యత ఇప్పుడున్న ప్రభుత్వానికి ఉంటుంది. అలాగే ఛత్తీస్‌ఘడ్ విద్యుత్తుకు సంబంధించి జగదీష్ రెడ్డి గారు ఛాలెంజ్‌ని యాక్సెప్ట్ చేశారు. మీద్వారా వారు కూడా ప్రభుత్వ నిర్ణయంగా చెప్పడం జరిగింది. అప్పుడున్న అవసరం తొందరగా పని పూర్తి కావాలనే ఉద్దేశ్యం కావచ్చు. దాన్ని కూడా ఒక బిడ్డింగ్ లాగానో, ఆక్షన్ లాగానో లేకపోతే ఇంకో పద్ధతుల్లోనో తెచ్చుకొని ఉంటే బాగుండేది. ఇప్పుడు జరిగిందేంటి? అక్కడికి వచ్చేసరికి దీనికి ఎట్లా వచ్చేసిందంటే *quid pro quo* లాగా మీకు ఇంత, మాకు ఇంత అనేది. నిజమా, ఒట్టిదా నాకు తెలియదు. దీనివలన ఎక్స్‌ట్రా 5 రూపాయల 50 పైసలు పడుతోంది. బిడ్డింగ్ అయితే మూడున్నర రూపాయల నుంచి నాలుగు రూపాయలతో వస్తున్నవే. సంవత్సరానికి వెయ్యి కోట్ల రూపాయల నుంచి 2 వేల కోట్ల రూపాయలు లాస్. ఇది 12 సంవత్సరాల ఒప్పదం. అంటే ఛత్తీస్‌ఘడ్ పేరుతో రూ.12,000కోట్లు విద్యుత్ నష్టం వస్తోంది.

అలాగే ఫిక్స్‌డ్ చార్జెస్. దానిలో మనం వాడినా, వాడకపోయినా అందులో కారిడార్లు వేసి ఉంటాయి. 2014 సంవత్సరం నుంచి 2018 సంవత్సరం వరకు ఛత్తీస్‌ఘడ్ నుంచి ట్రాన్స్‌మిషన్ కాకపోవడంతో, ఉన్న కారిడార్‌లకి ఫిక్స్‌డ్ చార్జెస్ పేరుతో మరల మనం కట్టాల్సి వచ్చింది. అది ఒక నష్టం. ఇక యాదాద్రి ప్రాంతానికి కూడా కుదిరైతుందని సంతోష పడ్డాం. Still I am for that. మాకేమి అభ్యంతరం లేదు, దానినేమి వ్యతిరేకించడం లేదు. అయితే ఈ ప్రాజెక్టును రూ.25,000కోట్లతో మొదలుపెట్టారు. ఇది 2018 సంవత్సరానికి పూర్తి కావాలి. ఎందుకు తేడా వచ్చింది, ఎక్కడ తేడా వచ్చింది అంటే ప్రధానంగా ఇంతకుముందు కేటీఆర్ గారు కూడా చెప్పారు. అక్కడ కడపనో లేక ఇంకో చోట అయితే ఆనాడు మనం తెలంగాణలో పెద్ద ఆందోళనలు చేశాం. ఏమని ఆందోళన చేశాం, ఎక్కడ కోల్ ఉంటే అక్కడ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని. ఇప్పుడు ప్రాబ్లమ్ ఏమొచ్చిందంటే, అక్కడ కోల్ లేదు, ఇతర సౌకర్యాలు లేవు. ఆ కోల్ రావాలంటే మళ్లీ మా సింగరేణి ప్రాంతం నుంచి రావాలి. అది దాదాపు 250, 270 కిలోమీటర్లు ఉంటుంది. దానికి మళ్లీ టూ లైన్స్ ట్రాక్ కావాలి. అది లేదు. ఇదంతా ఎప్పటికవుతుంది? ఎట్లా వస్తుంది? ఎన్నేళ్లు పడుతుంది? ఈ మేరకు పెట్టిన అమౌంటు దాదాపు 60 శాతం పనులు కూడా పూర్తి కాలేదు, 80 శాతం బిల్లులే వాళ్లకు ఇచ్చేశారు, ఇంకా ఎంత కాలం పడుతుంది? ఎంత నష్టం వస్తుంది? ఇది కూడా ఆలోచన చేయవలసిన అవసరమున్నది.

థర్మల్ టెక్ పవర్ ప్రాజెక్టుకు సంబంధించి కూడా ఒక ఒప్పందం జరిగింది. 8 సంవత్సరాల పాటు విద్యుత్ కొనుగోలు చేయడానికి టెండర్లు పిలిచాం. ఇది నెల్లూరు జిల్లాలో ఎవరో మాజీ ఎంపికి ఇచ్చారు. దీనికి సంబంధించి మొదటి టెండర్‌లో మొదటి ఫేజ్‌లో 3 రూపాయల 58 పైసలు, రెండవ ఫేజ్‌లో 4 రూపాయల 15 పైసలు పెంచేశారు. దీనివలన కూడా ప్రతి సంవత్సరం రూ.250కోట్లు నష్టం. 8 సంవత్సరాలలో దాదాపు రూ.2000కోట్ల నష్టమొస్తుంది. ఇక సోలార్‌కి సంబంధించి అంతా ప్రైవేటే. మన దగ్గర వైట్ పేపర్‌లో చూపెట్టింది గాని, లేకపోతే ఉన్న సమాచారం ప్రకారంగా సోలార్ సిస్టంలో మన ప్రభుత్వం తక్కువ, ప్రైవేటు సెక్టార్ ఎక్కువగా ఉన్నది. సోలార్‌కి సంబంధించి కేంద్రప్రభుత్వం బెంచ్‌మార్క్ ధరను నాలుగున్నర రూపాయలుగా కంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లో పెట్టరాదని నిర్ణయించడం జరిగింది. అది

కూడా ఈ టెండర్స్, లేకపోతే ఈ ప్రాసెస్ వంటివి లేకుండా 488 మెగావాట్లు ఐదున్నర రూపాయల నుంచి 5 రూపాయల 72 పైసలకు, 1500 మెగావాట్లు 5 రూపాయల 15 పైసల నుంచి 5 రూపాయల 59 పైసలుగా నిర్ణయించారు. ఇది 20 ఏళ్ల ఒప్పందం. ఈ 20 ఏళ్లు పూర్తయితే ఉన్నదానికి లేని దానికి రూ.7,660కోట్ల నష్టం వస్తుంది. ఇలా ఒక్కొక్కటి జాగ్రత్తగా అధ్యయనం చేస్తే ఈ నష్టాలు తెలిసి జరిగినా, తెలియక జరిగినా సరే, ఆ నష్టాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. సరే అధికారులంటే ప్రభుత్వ పాలసీ. పొద్దున మా నారాయణ గారు ఒకటి గుర్తు చేశారు. చంద్రబాబు గారు ఉన్నప్పుడు ఇటువంటి పవర్ సప్లై సాధ్యం కాదని రేచల్ చటర్జీ గారు చెప్పిందని రాజశేఖర్‌రెడ్డి గారు అడిగాడంటా, ఏంటమ్మా ! అప్పుడు చంద్రబాబు గారికి అలా చెప్పావు, ఇప్పుడు ఇలా చెప్పావేంటి అంటే, ప్రభుత్వాన్ని బట్టే మేము, మేము ఏమి చేస్తామన్నది. మరి ఇది ప్రభుత్వం తప్పా? అధికారుల తప్పా? ఎవరిదైనా సరే ప్రభుత్వానికి సాధ్యమైనంత వరకు అధికారుల బారిన పడకుండా తప్పులు ఎక్కడైనా జరుగుతూ ఉంటే వాటిని నిలువరించాలి.

5.30 సా. ప్రభుత్వాలదేమైనా తప్పు ఉంటే వాళ్లు కూడా సరిచేసుకోవాలి. అయినప్పటికీ మంచో, చెడో జుడీషియల్ ఎంక్వైరీ అంటున్నారు కాబట్టి దాంట్లో ఇవన్నీ బయటికొస్తాయని ఆశిస్తున్నాను. భవిష్యత్తులో వీటన్నింటికి సంబంధించి జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

సింగరేణికి సంబంధించి 2015లో ఒక పెద్ద తప్పు జరిగింది. 2015లో NMDRA అంటే మైన్స్ మినరల్ డెవలప్‌మెంట్ రెగ్యులేటరీ అథారిటీ పేరుతో పార్లమెంటులో బిల్లు పాసైంది. ఆ బిల్లు ప్రకారంగా అంతకు ముందు ఇందిరాగాంధీ గారు ఉన్నప్పుడు ప్రైవేటుగా ఉన్న బొగ్గు గనులు కూడా ఇందిరాగాంధీ గారి పాలనా సమయంలో వాటిని ప్రభుత్వ రంగంలోకి తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ రంగంలో తీసుకున్న వాటిని మరలా ప్రైవేటు వారికి ఇవ్వొచ్చని 2015లో పార్లమెంటులో చట్టం అయింది. ఆ సమయంలో ఎంపీలందరు ఉన్నప్పటికీ మెజారిటీని బట్టి పాసింగ్ ఉంటుంది కాబట్టి బిల్లు పాస్ అయింది. ఇప్పుడు దాని ప్రభావంగా ఏం జరుగుతున్నదంటే ఇప్పుడు మనకు ఒక్క మైన్ కూడా మనం సొంతంగా చేసే పరిస్థితిలో లేము. అలాగని బయటి వాళ్లు కూడా రావడం లేదు. ప్రైవేటు వాళ్లు కూడా మాకు గిట్టదని అంటున్నారు. మేం ప్రైవేటు వాళ్లకే ఇస్తామని వీళ్లంటారు.

మా కొత్తగూడెం ప్రాంతంలోని కోయిగూడెం-3ని మాత్రం అరబిందో కంపెనీ టేకప్ చేసింది. మిగిలిన వాటికి సంబంధించి వాళ్లు టెండర్లు పిలుస్తున్నారు, వాళ్లు రారు, మేం కూడా వారిని అడ్డుకుంటున్నాము. దీని గురించి మొన్న ప్రధాన మంత్రిగారు మన రాష్ట్రానికి వచ్చినప్పుడు కూడా మేమందరం ఈ అంశాలకు సంబంధించి వారికి వివరించగా వారు ఏం చెప్పారంటే .. సింగరేణిని డిస్టర్బ్ చేయడం లేదు అంటే అర్థమేమిటంటే ఇప్పుడొచ్చే కొత్త మైన్స్ ఏమున్నా సరే 2015 నుంచి ఉన్న సింగరేణి మైన్స్ ఉంటాయి, కొత్త మైన్స్ ఏదొచ్చినా సరే అలాంటి వాటికి టెండర్లే పిలుస్తాం, ప్రైవేటు వాళ్లకు ఇస్తామని చెప్పకుండానే వారు చెప్పారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వానిది ప్రధాన బాధ్యత కాబట్టి మన మైన్స్‌ను మన ఉప ముఖ్యమంత్రిగారికి తెలియజేసేది అక్కడైతే ఉన్నది వాస్తవం, చట్టమైతే అయి ఉన్నది, ఎలా మన మైన్స్‌ను కాపాడతారు? ఇందాక నేను చెప్పినట్లుగా ఇంకొక పదిహేను, ఇరవై ఏండ్ల తరువాత అసలు సింగరేణి అనేది ఉండదు. కొత్త మైన్స్‌ను ఎలా సాధిస్తారనేది వాళ్లు ఆలోచన చేయాల్సిన అవసరమున్నది.

అదే పద్ధతుల్లో ఒక విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. మా సింగరేణిలో కార్మికులు ఒకనాడు ఒక లక్షా పందొమ్మిది వేలు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు అరవై వేలు, ఇప్పుడు ముప్పై తొమ్మిది వేలు. కాంట్రాక్టు కార్మికులు ముప్పై వేలు. అంటే కేసీఆర్ గారు అప్పుడు కచ్చితంగా మనం కాంట్రాక్టు సిస్టంకు వ్యతిరేకంగా, అవుట్‌సోర్సింగు సిస్టంకు వ్యతిరేకంగా దెబ్బలాడదాం, కొత్త మైన్స్‌ను తీసుకొద్దాం, లక్షమంది కార్మికులు ఎప్పుడూ ఉండే విధంగా చూద్దామని చెప్పారు. కానీ ఇవ్వాళ ఏం జరుగుతోందంటే సింగరేణికి ఒక సిఎండి అనే ఒకాయన

ఉన్నాడు. గడచిన తొమ్మిది సంవత్సరాల నుంచి ఒకే సిఎండి, ఒకే అధికారి ఉంటారా అని అడుగుతున్నాను. జెన్‌కోకు సంబంధించి కూడా ఇదే పద్ధతి ఉందనుకుంటున్నాను. తొమ్మిది సంవత్సరాల నుంచి ఒకే వ్యక్తి సిఎండిగా ఎలా ఉంటారండీ? ప్రభుత్వాలు మారిపోతాయి, శాసనసభలో ముఖ్యమంత్రులు మారుతారు, కేంద్ర ప్రభుత్వాలు మారుతాయి, ప్రతి అయిదు సంవత్సరాలకొకసారి జనరల్ ఎలక్షన్‌లు జరుగుతాయి. అంటే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒకే వ్యక్తి సిఎండిగా సింగరేణిలో పనిచేస్తున్నారు. దీని వలన సింగరేణిలో పెద్ద కుంభకోణాలు జరిగాయి. ఇప్పుడు డిస్కంల గురించి ఎలా విచారణ చేయిస్తామంటున్నారో సింగరేణిని కూడా తప్పనిసరిగా జుడీషియల్ ఎంక్వైరీ పరిధిలోకి తీసుకురావాలని నేను కోరుతున్నాను. దాదాపు యాభై నుంచి అరవై వేల కోట్ల రూపాయలు మిస్‌యూజ్ అయి పక్కకు వెళ్లిపోయాయి.

అలాగే సభలో ప్రవేశపెట్టిన వైట్ పేపర్ గురించి నేను ఇందాక భట్టి గారిని కూడా క్లారిటీ అడిగాను. దాంట్లో మాకు రావలసినవి .....17వేల కోట్ల రూపాయలు ట్రాన్స్‌కో నుంచి రావాలి. ఆ ఫిగర్ అందులో చూపెట్టకుండా తక్కువ చూపెట్టారు. అలాగే జెన్‌కో నుంచి 12వేల కోట్ల రూపాయలు రావాలి, అంటే టోటల్‌గా 29వేల కోట్ల రూపాయలు రావాలి. ఈ మధ్య ఏదో కొంచెం కట్టారని అన్నారు, it is to be corrected. ఇందాక మన పెద్దలు మాట్లాడుతూ జైపూర్ గురించి కూడా చెప్పారు. జైపూర్‌ది సింగరేణి ప్లాంటు. అది ప్రభుత్వానిది కాదు. అంటే అక్కడికొచ్చేసరికి అవి కార్పోరేషన్‌లు వేరవడం, మరలా ఇంకొన్నింటికి వచ్చేసరికేమో ప్రభుత్వంగా ఓన్ చేస్తామనే విధంగా కన్వీనియంట్‌గా ఏది ఎలా కావాలో అలా కలుపుకుంటుంటాము. జైపూర్ ప్లాంటు అనేది సింగరేణిది. సింగరేణికి 12వందల మెగావాట్ల పవర్ ప్రొడక్టివిటీ కెపాసిటీ ఉన్నది. నాలుగున్నర సంవత్సరాల నుంచి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం వాళ్లకు చెల్లింపులు చేయలేదు. ఈ పద్ధతుల్లో ఉండటం వలన సింగరేణిలో ఒకప్పుడు బాగా సిరులు పంచిన, సిరులు నింపిన సింగరేణి అని మావాళ్లు పాటలు పాడుతుంటారు. ఇవ్వాళ సిరులు లేవు, ఎండిపోతున్న సింగరేణిగా తయారైంది. కార్మికులు లేని సింగరేణిగా అయింది. సింగరేణి అంటే బండ చాటున బండ కింద నలిగిపోతున్న కార్మికుల రక్తంతో నల్ల బొగ్గు ఎర్రగా మారిన గొప్ప చరిత్ర కలిగిన సింగరేణి. మహానుభావులు శేషగిరిరావు గారు, కొమరయ్య గారు, విఠల్‌రావు గారి వంటి పెద్ద పెద్ద వాళ్లు సింగరేణిని కాపాడటానికి ఎంతో కృషి చేస్తే ఇవ్వాళ అలాంటి సింగరేణి కుమురుగయ్యే పరిస్థితి వస్తున్నది. దీనిని కొత్త ప్రభుత్వం ఎలా సెట్ చెయ్యాలనే దాని గురించి చాలా జాగ్రత్తగా ఆలోచన చెయ్యాలి.

సింగరేణిలో పనిచేసే కార్మికులు దిగిపోయిన తరువాత సొంత ఇల్లు లేక దిక్కులేని పరిస్థితులలో ఒకనాడు దక్షిణ భారతదేశానికే వెలుగులు ఇచ్చిన సింగరేణి ఇవ్వాళ సింగరేణి కార్మికులు దిగిపోయిన తరువాత వాళ్లకు సొంత ఇళ్లు లేక వాచ్‌మెన్‌ల మాదిరిగా లేదంటే ఇంకొక రకంగా కొత్త ఉద్యోగాలు చేయాల్సి వస్తున్నది. సింగరేణిలో చాలా ఎకరాల స్థలం ఉన్నందున సింగరేణిలో పనిచేసే ప్రతి కార్మికుడికి 200 గజాల స్థలం ఇస్తే వాళ్లకు ప్రభుత్వం లోన్ ఇస్తుంది, బ్యాంకులు లోన్‌లు ఇస్తాయి కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా వాళ్లు సొంత ఇండ్లు కట్టుకుంటారని నేను తెలియజేస్తున్నాను. అలాగే సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్లను దశలవారీగానైనా సరే వారిని పర్మినెంట్ చెయ్యలేకపోయినా హైపవర్ శాలరీస్ అనేది -కోల్ ఇండియాలో ఇస్తున్నారు. కాబట్టి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా హైపవర్ శాలరీస్ ఇప్పించాలని కోరుతున్నాను.

అలాగే విద్యుత్తు అంశానికి సంబంధించి అక్కడ కూడా ఇదే పరిస్థితి ఉన్నది. దాదాపు 60వేల మంది కార్మికులు ఉంటే ఇందులో సగం మంది ఆర్టిజన్స్ పేరుతో ఉన్నారు. మన కన్‌స్ట్రక్షన్ వర్కర్లు టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్లకు ఆర్టిజన్స్ అనే పేరు పెట్టారు. ఆర్టిజన్స్ అనే పేరులోనే బ్రిటిష్ అవశేషాలు ఉన్నాయి. ఆర్టిజన్స్ అంటే ఏ పని పడితే ఆ పని చేసేవాళ్లు. దానిని అలాగే చూస్తున్నారు. వాళ్లకు తగిన న్యాయ ం చెయ్యడం లేదు. ఎందుకంటే సంపదంతా అక్కడి నుంచే వస్తున్నది. అది సింగరేణా, జెన్‌కోనా లేదంటే విద్యుత్తు సంస్థలా తెలంగాణకు అవసరమైన సంపద వస్తున్నది. తెలంగాణలో ఆ రెండు పెద్ద ప్రాజెక్టులు. ఆ రెండింట్లో పని చేస్తున్నటువంటి కాంట్రాక్టు వాళ్లు గాని

ఆర్టిజన్స్ గాని వాళ్ల బ్రతుకులు కొద్దిగైనా బాగుండి ఈ జీతభత్యాలు వాళ్లకు సరిగా ఇస్తే వాళ్లు భవిష్యత్తులో మన సంస్థలలో ఆ ప్రొడక్షన్ పెంచడంలో వాళ్లు ఉపయోగపడతారు. ఇవ్వాళ ప్రొడక్షన్ పెంచాలంటే కష్టం చేయాల్సింది వాళ్లు, ఆ ప్రొడక్షన్ ద్వారా వచ్చే లాభాలు ఎటో పోతాయి. జెన్‌కోకు సంబంధించి పాల్వంచలో భూములు కోల్పోయిన వాళ్లను హెడ్ ఆఫీసు గేటు లోపలికి కూడా రానివ్వకపోతే వాళ్లు రోడ్డు మీదనే నిలబడి ఉన్నారు. భూములు కోల్పోయిన వాళ్లు వాళ్ల భూములకు డబ్బులు చెల్లించాలని వాళ్లు తిరుగుతుంటే వాళ్లను లోపలికి రావడానికి వీలు లేదని ఆ గేట్ల దగ్గరే బయట నిలబెట్టిన పరిస్థితులు మేం చూశాము. అందువల్ల భూములు కోల్పోయినా, లేదంటే ఇతరత్రా దాని గురించి దెబ్బ తిన్న వారందరిని సిఎస్ఆర్ పాలసీ కిందనో, లేదంటే ఇంకొక దాని కిందనో కాపాడాలి. సిఎస్ఆర్ పేరుతో డబ్బులన్నీ పాడు చేస్తున్నారు. కాబట్టి ఆ ఉద్యోగుల బాగోగులను చూస్తూ ఆ విధంగా ఆ రెండు పరిశ్రమలను బాగు చేయాల్సిన అవసరమున్నదని తెలియజేస్తూ, చివరగా నేను చేసే మనవి ఏమిటంటే భవిష్యత్తులో సింగరేణి బ్రతకాలి, జెన్‌కోలు బ్రతకాలి, ఈ అక్రమ పద్ధతులో తెలిసి చేసినా, తెలియక చేసినా సరే లేదంటే నష్టాలు జరిగినా, నష్టాలకు సంబంధించి వచ్చినప్పుడు ఆ నష్టాలకు బాధ్యులెవరో చూసి చర్యలు తీసుకోవాలి.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పుడొచ్చారు కాబట్టి వారికి నా మనవి ఏమిటంటే సింగరేణిలో గడచిన తొమ్మిది సంవత్సరాలు ఒకే సిఎండి అక్కడ ఉన్నారు. తొమ్మిది సంవత్సరాల నుంచి ఒకే అధికారి ఉండటం వలన కొన్ని వేల కోట్ల రూపాయల మిస్‌యూజ్ జరిగింది. దానిని కూడా విచారణాంశంగా చేర్చాలని కోరుతూ, సింగరేణి, జెన్‌కోతోబాటు ప్రభుత్వరంగ సంస్థలు అవన్నీ బాగా బ్రతకాలంటే ఇవ్వాళ జరిగిన ఈ సమావేశంలో ఎవరెవరు ఏం సూచనలు ఇచ్చారో, అది గమనంలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

5.40 సా. యాదాద్రి పవర్ ప్లాంట్ ఉంది, యాదాద్రి పవర్ ప్లాంట్‌కు భవిష్యత్తులో చాలా కష్టం అవుతుంది. అది టు వేరైల్వే ట్రాక్‌కు కానీ ఇంకా చాలా ఇబ్బందులు అవుతాయి. కనీసం అక్కడ సోలార్ సిస్టమ్ అన్నా ప్రవేశపెడితే ఉపయోగం ఉంటుంది, కొద్దిగా సమయం పట్టినా ఇనీషియల్‌గా ప్రభుత్వం పెట్టుబడి పెట్టాల్సి వచ్చినా సరే బాగా ప్రోత్సహించాలి. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇస్తామన్న 200 యూనిట్ల ఉచిత కరెంట్ ప్రతి ఇంటికి ఈ సోలార్ సిస్టమ్ ద్వారా if not right now కొద్ది కొద్దిగా టైం పట్టినా సరే చాలా ఉపయోగదాయకంగా ఉంటుంది. ఈ విధంగా చేస్తూ కొత్తగా ఏర్పాటైన తెలంగాణలో దీనిని ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరం ఉందని మనవి చేస్తూ మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- అధ్యక్షా, ఈ ఉచిత విద్యుత్తుకు సంబంధించి నాంది ఎక్కడ నుంచి మొదలైందో రెండు విషయాలు చెప్పాల్సిన అవసరం ఉంది.

(బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- వారి పేరు తీయలేదు, కేవలం నియోజకవర్గం పేరు చెప్పారు. సభ సజావుగా నడిచేటట్లు చూడండి. ప్రశాంత్ రెడ్డిగారూ, మీరు చాలా సీనియర్ శాసన సభ్యులు. వారు మాట్లాడగానే మీకు మైకు ఇస్తాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు:- ఉచిత విద్యుత్తుకు పేటెంట్‌గా సభలో మాట్లాడిన సభ్యులు, మాజీ మంత్రివర్యులు మాట్లాడుతూ 24 గంటల ఉచిత విద్యుత్తును మేమే ఇస్తున్నాము, దీనికి అర్హులు మేమే అన్నట్లు పేటెంట్‌గా మాట్లాడుతున్నారు. సభలోనే కాదు సభ బయట, ఎన్నికల సందర్భంలో గౌరవ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు పదే పదే చాలా సందర్భాలలో ఉచిత విద్యుత్తు 24 గంటలు ఇస్తున్నామని చెప్పారు. ఉచిత విద్యుత్తు అన్న పదం ఎక్కడి నుంచి వచ్చింది, 2001లో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఆనాడు ఉన్న కరెంటు కష్టాలు, ఆనాడు ఉన్న సాగునీటి సమస్యలు ఉన్న సందర్భంలో మేము నియోజకవర్గమంతా పాదయాత్ర చేశాము. ఒకే ఒక గ్రామంలో 300 మంది రైతులకు చెందిన స్టార్టర్లు, మీటర్లు తీసుకువచ్చి రైతులు బకాయిలు చెల్లించమని వారిని నిర్బంధించే కార్యక్రమం చేసి ఆ స్టార్టర్లు, మీటర్లను స్టోర్‌లో పెట్టడం జరిగింది. ఆ పాదయాత్ర

సందర్భంగా సంబంధిత అధికారులను పిలిచి వాళ్లతోనే ఆ స్టోర్ రూమ్ ఓపెన్ చేసి స్టార్టర్లు, మీటర్లు తిరిగి రైతులకు ఇప్పించి పంటలను కాపాడిన సందర్భంలో నాపై పోలీస్ కేసు పెట్టగా 15 రోజులు నేను జైలులో ఉన్నాను. నేను జైలులో ఉన్న సమయంలో అప్పటి సీఎల్పీ నాయకులు డా.వై.ఎస్ రాజశేఖర్ రెడ్డిగారు జైలును సందర్శించి, ఆ ప్రభుత్వం మొండి ప్రభుత్వం, ఎన్నాళ్లు జైలులో ఉంటావు, బెయిల్ తీసుకొని బయటకు రమ్మని చెప్పడం జరిగింది. అప్పుడు నేను డా.వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి గారిని ప్రశ్నించడం జరిగింది. తెలంగాణ రైతాంగం కరెంటు బిల్లు ఎందుకు కట్టాలి, బోర్లు వాళ్లే వేసుకున్నారు, బావులు వాళ్లే తవ్వుకున్నారు, మోటర్లు వాళ్లే కొనుక్కున్నారు, కరువు కాలంలో ఒక్కొక్క మోటరుకు, 5 HP మోటరుకి సంవత్సరానికి మూడు వేల రూపాయలు కరెంటు బిల్లులు, అవి పేరుకు పోయి ఆనాడు ఆకలి చావులు, ఆత్మహత్యలు జరిగాయి. ఆ సందర్భంగా రైతులు కరెంటు బిల్లులు ఎందుకు కట్టాలి, ప్రభుత్వ ఖజానా నుంచి నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టు కట్టించి ఆంధ్ర రైతాంగానికి ఉచితంగా నీళ్లు ఇస్తున్నారు కదా.. తెలంగాణ రైతాంగానికి ఉచిత కరెంటు ఇవ్వొచ్చు కదా అని ప్రశ్నించాను. నువ్వు అన్నది కరెక్టే మన ప్రభుత్వం వచ్చిన తరువాత రైతాంగానికి ఉచిత కరెంటు ఇద్దాం కానీ, నువ్వు బెయిల్ తీసుకొని బయటకురా అని అన్నారు, సంతోషం అన్నా, మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి, మీరు ముఖ్యమంత్రి కావాలి, ఉచిత కరెంటు కావాలి కానీ నేను ఇప్పుడు బయటకు రాలేను. ఎందుకంటే పంటలు ఎండిపోతుంటే, లక్షలాది మంది మీద కేసులు పెట్టి ఆ స్టార్టర్లు, మీటర్లు పీక్కొని వెళుతుంటే పంటలు ఎండిపోతున్నాయి, ఆ పంటలు కాపాడాలి కాబట్టి నేను ఇప్పుడు జైలు నుంచి బయటకు రాలేను అన్నా, సారీ అన్నా, క్షమించు అన్నా అంటే నువ్వు నాకంటే మొండివాడిగా ఉన్నావని, ఆయన నీ ఇష్టం అని వెళ్లిపోతే అప్పుడు మహబూబ్‌నగర్ జైలు నుంచి చంచల్‌గూడ జైలుకి మార్పించుకొని జైలు నుంచి అసెంబ్లీ, అసెంబ్లీ నుంచి జైలుకి, ఇదే శాసనసభలో 10 రోజులు వరుసగా జైలు నుంచి అసెంబ్లీ, అసెంబ్లీ నుంచి జైలుకి వెళ్లిన తరువాత ఆనాడు అన్ని పార్టీలు అప్పీల్ చేసిన తరువాత బెయిల్ తీసుకొని బయటకు వచ్చినప్పుడు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో బలవంతపు వసూళ్లు ఆగాయి.

ఆ తదనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2004వ సంవత్సరంలో డా.వై.ఎస్ రాజశేఖర్ రెడ్డిగారు రూ.1,300 కోట్ల రైతుల బకాయిలు రద్దుచేసి, రైతులకు ఉచిత కరెంటు ఇచ్చే ఫైల్‌పై మొదటి సంతకం చేయడం జరిగింది. సమైక్య రాష్ట్రంలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చారు. ఆనాడు సమైఖ్య రాష్ట్రంలో కూడా యావత్ సమైక్య రాష్ట్రానికి 9 గంటల చొప్పున ఉచిత విద్యుత్తును ఇవ్వడం జరిగింది. ఆ తదనంతరం వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రం ఏర్పడ్డ తరువాత మిగులు బడ్జెట్, హైదరాబాద్ కేంద్రంగా ఉన్న కారణంగా, అధిక రాబడి కారణంగా గంటనో రెండు గంటలో ఉచిత కరెంటు ఎక్కువ ఇచ్చి ఉండవచ్చు. అయినా ఇతర మిత్రులు చాలా మంది సుదీర్ఘంగా మాట్లాడడమే కాకుండా విలువైన సూచనలు కూడా ఇచ్చారు. వారిచ్చిన విలువైన సూచనలను తప్పనిసరిగా ఈ రాష్ట్ర భవిష్యత్తు అవసరాల కోసం విద్యుచ్ఛక్తిని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసుకునే సందర్భంలో కానీ, పంపిణీ చేసుకునే క్రమంలో కానీ ఉపయోగిస్తామని, వారి అనుభవాన్ని తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటామని ఈ సభకి మీ ద్వారా తెలియజేస్తున్నాను.

కొన్ని విషయాలు ఈ శ్వేత పత్రంలో పెట్టిన అంశాలపై మాట్లాడిన తరువాత కూడా ఇంకా కొన్ని అంశాలు సభ్యులు లేవనెత్తారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన మిత్రులు మాట్లాడేటప్పుడు కొన్ని అంశాలు లేవనెత్తి మొత్తం మేమే చేశాము, మొత్తం మా వల్లనే జరిగింది. మీరు వచ్చిన తరువాత ఏమీ చేయలేదు, మీతో ఏదీ కాదు గత ప్రభుత్వం ఏదీ చేయలేదు. ఇవ్వాళ జరిగేదంతా మేమే అని చెప్పే ప్రయత్నం చేశారు. మేము కాదనడం లేదు, కానీ వాస్తవ విషయాలను మీరు చేశారా? మేము చేశామా? గత పాలకులు చేశారు, అవన్నీ కూడా లెక్కల్లో డేట్లతో సహా ఉన్నాయి. ఇది దాస్తే దాగేవి కాదు, జేబులో పెట్టుకొని పోయేవి కూడా కావు. అన్నీ పెద్దపెద్ద...అవన్నీ వందల, వేల ఎకరాలలో కళ్లకు కనిపించే

ప్రాజెక్టులే. అవి ఎప్పుడు కట్టారు ఏ డేటున మొదలు పెట్టారు, అన్నీ చరిత్రలో ఉంటాయి. కాకపోతే పది సంవత్సరాలు కూర్చోపెట్టి మా చేతులు కట్టేసి, వాళ్లు చెప్పేదంతా వినేటట్లు చేశారు కాబట్టి, ఆ వాస్తవ విషయాలను ఎన్నిసార్లు చెప్పాలని ప్రయత్నం చేసినా బయటకు రానివ్వకుండా ఇక్కడ కూర్చొని ఈ రాష్ట్ర ప్రజలకు ఒక రకమైన సమాచారం ఇచ్చి భ్రమలో ఉంచారు. కానీ ఈ రోజు స్వాతంత్ర్యం వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో వాస్తవ విషయాలన్నీ స్పష్టంగా మీ ద్వారా ఈ సభకు, ఈ సభ ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు తెలియాలనే ఆలోచనతో కొన్ని విషయాలు మాత్రం మరీ ఎక్కువ లోతుకు పోకుండా ఈ సభ దృష్టికి తీసుకొని రావాలనుకున్నాను.

5.50 సా. పవర్ అనేది ఒక్కరోజులో తయారు చేసేది కాదు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో కూడా తయారు చేసేది కాదు. రెండవ సంవత్సరంలో కూడా తయారు చేసేది కాదు. దానికొక ప్రణాళిక, దాని తరువాత దానిని ప్రారంభించడం, ప్రారంభించిన తరువాత జస్టేషన్ పీరియడ్, ఉత్పత్తి వచ్చేవరకు దాదాపు నాలుగు నుంచి అయిదు సంవత్సరాల వరకు పడుతుంది, ఇంకొన్ని ప్రాజెక్టులైతే ఏడు సంవత్సరాలు కూడా పడుతుంది. అలా నాలుగు నుంచి అయిదు సంవత్సరాలు, అయిదు నుంచి ఏడు సంవత్సరాలు వరకు పట్టే ప్రాజెక్టుల ద్వారా వచ్చే ఉత్పత్తి ద్వారానే కరెంటు ఇవ్వగలం. గతంలో అధికారంలో ఉన్నటువంటి ఈ బీఆర్ఎస్ పాలకులు అలా ముందు చూపుతో ఆలోచన చేసి వాటిని ప్రారంభించి మొదలు పెట్టి ఉంటే అవి నాలుగైదు సంవత్సరాల తరువాత ప్రొడక్షన్‌లోకి వస్తే అప్పుడు పంపిణీ చేయగల్గుతాం.

గత పాలకులు 2014లో అధికారంలోకి వచ్చేవరకు ఈ రాష్ట్రంలో కరెంటు లేదు, వారు అధికారంలోకి వచ్చిన తెల్లవారి నుంచే ఈ రాష్ట్రంలో 24 గంటల కరెంటును సరఫరా చేశామని చెబుతున్నారు. ఒక్కరోజులోనే 24 గంటల కరెంటు ఇవ్వడానికో లేదంటే రాష్ట్రంలో కరెంటు ఇవ్వడానికో ఒక్కరోజులో ఎలా ఉత్పత్తి అయిందనేది నాకైతే అర్థం కాలేదు. అలా ఏమీ జరగలేదు. గత పాలకులు గోబల్స్ ప్రచారం చేశారు. పాల్ జోసెఫ్ గోబెల్స్ అని ఒకాయన హిట్లర్ గారి దగ్గర ఉండేవారు. ఆయన ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు భ్రమలు కల్పిస్తూ ప్రపంచం మొత్తాన్ని మసిపూసి మారేడుకాయ చేసి ప్రచారం చేసేవారు. ఇప్పటికి కూడా చాలా మంది ఆ గోబెల్స్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రచారం చేసుకుంటూ చేస్తున్న కార్యక్రమంలో భాగంగానే గత పాలకులు ఈ రాష్ట్రంలో చేశారు.

దార్శనికులు, ముందుచూపు ఉన్నవాళ్లు మాత్రమే భవిష్యత్తు తరాలకు విద్యుచ్ఛక్తి ఎంత అవసరముంటుందనేది ముందుగానే ఆలోచనచేసి వాళ్లు పునాదులు వేశారు కాబట్టే ఈరోజు రాష్ట్రంలో గాని, దేశంలో గాని విద్యుచ్ఛక్తి అందుబాటులోకి వచ్చింది. ఉదాహరణకు దేశంలో ప్రతి సంవత్సరం విద్యుత్తు డిమాండు పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని దార్శనికురాలైన మా నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీగారు, మన్‌మోహన్‌సింగ్‌గారి నాయకత్వంలోని అప్పటి యుపిఏ ప్రభుత్వం దాదాపు రెండు దశాబ్దాల క్రితమే విద్యుత్తు రంగంలో అనేక సంస్కరణలను చేపట్టడం వలన ఈరోజు దేశంలో విద్యుత్తు అందుబాటులోకి వచ్చింది, అట్లాగే ఈ రాష్ట్రంలో కూడా వచ్చింది. ఆ విద్యుత్తు సంస్కరణల ఫలితంగానే దేశంలోని అనేక రాష్ట్రాలలో కొత్త విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల స్థాపనకు దారులు పడ్డాయి.

దేశంలో రెండు విభిన్న ప్రాంతాల నడుమ విద్యుత్తు కొనుగోళ్లు, అమ్మకాలు జరిపే ఒక మార్కెట్ వాతావరణం కూడా ఆ తరువాతనే ఏర్పడింది. విద్యుత్తు మార్కెట్ కోసం ఉత్తర, దక్షిణ భారత దేశాలను అనుసంధించే ట్రాన్స్‌మిషన్ కారిడార్లకు అవసరమైన ప్రణాళికలు కూడా అప్పుడే రూపు దిద్దుకున్నాయి. అప్పటి మా యుపిఏ ప్రభుత్వం తీసుకున్న ఈ ముందుచూపు చర్యల వల్లనే 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి దేశంలో ఛత్తీస్‌ఘడ్ వంటి రాష్ట్రాలు మిగులు విద్యుత్తు లభ్యతకు చేరుకున్నాయి. అప్పుడు చేపట్టిన ఆ సంస్కరణల ఫలితంగానే అనేక రకాలైన ప్రాజెక్టులు ఈ రాష్ట్రానికి రావడానికి రూపకల్పన చేయబడ్డాయి. అలా చేసిన వాటిల్లో నేను స్పష్టంగా ఈ రాష్ట్రానికి ఈ సభ ద్వారా కొన్ని విషయాలు చెప్పదల్చుకున్నాను. అసలు 2014లో ఈ రాష్ట్రం ఏర్పడేనాటికి అప్పటికే ఆనాటి ప్రభుత్వాలు ఏర్పాటు

చేసినటువంటి విద్యుత్తు రంగ సంస్థలు వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే మెగావాట్ల సంఖ్య కూడా సభకు, సభ ద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలియాల్సిన అవసరమున్నది.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నాటికి విద్యుత్తు ఉత్పత్తి పరిస్థితులు ఏమిటో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏర్పడిన పరిస్థితి ఏమిటో వివరించే ప్రయత్నం చేస్తాను. రాష్ట్రం ఏర్పడేనాటికి దాదాపు 5,661 మెగావాట్లు ఉన్న డిమాండు, రమారమి మూడు రెట్లు పెరిగి 2023నాటికి 15,500 మెగావాట్లకు చేరింది. ఇలా చేరిన డిమాండుకు ఉత్పత్తికి మధ్య రేషియో చూసుకుంటే ఆ డిమాండుకు ఎవరు ఉత్పత్తిని తీసుకొచ్చి అనుసంధానం చేశారనే వాస్తవ విషయాలు కూడా రాష్ట్ర ప్రజలకు తెలియాలి. 2014కు ముందు తెలంగాణలో ఏర్పాటైన విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం ఆల్‌రెడీ కేంద్రాలు పెట్టి విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నటువంటి ఎన్ని కేంద్రాలు ఉన్నాయనేది కూడా ఈ రాష్ట్ర ప్రజలకు తెలియాలి. జెన్‌కో థర్మల్ 2,282 మెగావాట్లు, కొత్తగూడెం 500 మెగావాట్లు, కొత్తగూడెం ఆరవ స్టేజి 500 మెగావాట్లు, రామగుండం 62.5 మెగావాట్లు, కాకతీయ కెటిపిపి 500 మెగావాట్లు, అలాగే జెన్‌కో హైడల్ 2080 మెగావాట్లు, నిజాంసాగర్ 10 మెగావాట్లు, నాగార్జునసాగర్ 825.6 మెగావాట్లు, శ్రీశైలం 900 మెగావాట్లు, నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ 60 మెగావాట్లు, పోచంపాడు 36 మెగావాట్లు, సింగూరు 15 మెగావాట్లు, కాకతీయ కెనాల్ 9.16 మెగావాట్లు , చివరికి పాలేరు లాంటి చిన్న కాలువ దగ్గర కూడా 2 మెగావాట్లు పూర్తిచేసి ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికే ఉత్పత్తి సాధించిన పరిస్థితి.

అట్లాగే కేంద్ర విద్యుత్తు సంస్థల నుంచి మన రాష్ట్రానికి వచ్చిన వాటా అంటే ఎన్‌టిపిసి నుంచి 1,873 మెగావాట్లు, పునరుత్పాదక కేంద్రాల నుంచి 236 మెగావాట్లు, బయోమాస్ నుంచి 51 మెగావాట్లు, బయోగ్యాస్ నుంచి 74 మెగావాట్లు, మినీ హైడల్ నుంచి 11.16 మెగావాట్లు, మునిసిపల్ సాలిడ్ వేస్టు నుంచి 6.6 మెగావాట్లు, ఇండస్ట్రియల్ వేస్టు నుంచి 11 మెగావాట్లు, సోలార్ నుంచి 8.75 మెగావాట్లు, గ్యాస్ ఆధారిత కేంద్రాల నుంచి 926 మెగావాట్లు రాష్ట్రం ఏర్పడేనాటికే అందుబాటులో ఉన్నది 7,778 మెగావాట్లు. ఇది రాష్ట్రం ఏర్పడేనాటికి ఈ రాష్ట్రంలో అప్పటికే ఆనాటి పాలకులు ఈ ప్రాజెక్టులను ఏర్పాటుచేసి ఉత్పత్తిని తీసుకొచ్చి ఈ రాష్ట్రానికి విద్యుత్తును అందించిన పరిస్థితి.

అలాగే 2014కు ముందు వాటితోబాటు దార్శనికులు ఆనాటి పాలకులు అంటే ఆనాడు కేంద్రంలో ఉన్న నాయకత్వ ఆలోచనలను ముందుచూపుతో వారు చెప్పిన సూచనలను తీసుకొని ఈ రాష్ట్రానికి పవర్ అవసరమని చెప్పి ముందుగానే ప్రణాళికలను తయారు చేసి ఈ రాష్ట్రంలో ప్రారంభించిన ప్రాజెక్టులని తెలియజేస్తున్నాను. 2014కు ముందు తెలంగాణలో నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేసి పనులు ప్రారంభించినవి కొత్తగూడెం థర్మల్ పవర్ కేంద్రం, సెవంత్ స్టేజి 800 మెగావాట్లు, కాకతీయ థర్మల్ పవర్ రెండవ దశ 600 మెగావాట్లు, సింగరేణి జైపూర్ కేంద్రం 1200 మెగావాట్లు, లోయర్ జూరాల హైడల్ కేంద్రం 240 మెగావాట్లు, పులిచింతల హైడల్ కేంద్రం 120 మెగావాట్లు రాష్ట్రం ఏర్పడేనాటికి పనులు పురోగతిలో ఉన్నటువంటి ఈ కేంద్రాల ద్వారా ఈ రాష్ట్రానికి విద్యుత్తు అందించడం కోసం 2,960 మెగావాట్లకు ప్లాన్‌చేసి వాటిని అందించడం కోసం పనులు ముందుకు తీసుకెళ్లే కార్యక్రమం చేసింది.

అట్లాగే వీటితోబాటు రాష్ట్ర విభజన సందర్భంగా బైఫర్‌కేషన్ యాక్టులో తెలంగాణ ప్రజలకు న్యాయం జరగాలనే ఆలోచనతో ఆనాటి యుపిఎ ఛైర్‌పర్సన్ గారు ప్రత్యేకంగా దృష్టి సారించి ఈ రాష్ట్రానికి కొన్ని వెసులుబాట్లు కల్పించారు.రాష్ట్రవిభజన చట్టం వల్ల ఈ రాష్ట్రానికి అదనంగా ఆంధ్ర నుంచి 1800 మెగావాట్లు , ఎన్‌టిపిసి రామగుండంలో నిర్మించాల్సిన థర్మల్ కేంద్రం నుంచి 4,000 మెగావాట్లు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపర్చిన మొత్తం 5,800 మెగావాట్లు. మొత్తంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి అప్పటికే స్టార్ట్‌చేసి ప్రొడక్షన్ కొన్ని ఉన్నాయి, ప్రారంభించి, ప్రాసెస్‌లో పెట్టి ఈ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేనాటికే ప్రొడక్షన్ తీసుకొచ్చినవి కొన్ని ఉన్నాయి, బైఫర్‌కేషన్ యాక్టు ద్వారా ఆ చట్టంలో పొందుపర్చి ఈ రాష్ట్రానికి హక్కుగా ఇచ్చినవి కొన్ని మొత్తం కలిపితే 1,638 మెగావాట్లను ఈ రాష్ట్రానికి అందించిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులది,

కేంద్రంలో పాలించినటువంటి సోనియాగాంధీగారు, మన్మోహన్‌సింగ్ గారి దార్శనికతతో ఈరోజు ఈ రాష్ట్రానికి ఇంత పవర్‌ను ముందుచూపుతో ఏర్పాటుచేసి పెట్టారు. అవన్నీ చేస్తే 2014లో అధికారంలోకి వచ్చిన ఈ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడితే వారి వల్లనే కరెంటు వచ్చింది, వారే కరెంటు ఇస్తున్నామని అంటున్నారు.

6.00 సా. అధ్యక్షా, ఒక్క రోజులో అయ్యే పని కాదని నేను ముందే చెప్పాను. అంత ముందు చూపుతో చేసి ఇవ్వబట్టే మనకు ఇంత పవర్ వచ్చిందని తెలియజేస్తున్నాను. రాష్ట్రం ఏర్పడే నాటికి 5,600 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ముందుచూపు ఉన్న నాయకులు ఏ రకంగా తయారు చేస్తారో, వాళ్ల మన రాష్ట్రానికి అందించిన విద్యుచ్ఛక్తి సామర్థ్యం ద్వారా మనకు అర్థం అవుతుంది. 5,661 మెగావాట్ల డిమాండ్ ఉంటే, 1638 మెగావాట్ల విద్యుత్ కెపాసిటీ గల రంగాన్ని సిద్ధం చేసి, దాదాపు 2.7శాతం రెట్లు ఇక్కడున్న డిమాండ్ కంటే ఎక్కువ ప్లాన్ చేసి ఈ రాష్ట్రానికి పవర్ ప్రాజెక్ట్స్ ఇచ్చారు. అది దార్శనికత అంటే, అది ముందుచూపు అంటే. అది భవిష్యత్ తరాల కోసం ఆలోచన చేయవలసింది. మరి వారేమి చేశారు అధ్యక్షా? తెలంగాణ కోసం కొట్లాడాము, మావాళ్లందరి బ్రతుకు కోసం కరెంట్ ఇవ్వాలి, మేమే ఇస్తాం మాద్వారానే వచ్చింది అన్నవాళ్లు, మరి వారేమి ప్రొడక్షన్ చేశారో చెప్పాలి.

అధ్యక్షా, 2023లో 15,000 మెగావాట్ల పైన నమోదైన డిమాండ్ కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు 38,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు ప్రణాళికలు చేసి ఉంటే, మేము ప్లాన్ చేసినదానికి సమానంగా ఉండేది. ఇప్పుడున్న డిమాండ్‌కి తగ్గట్లుగా వారేమన్న ప్లాన్ చేశారా? 15,000 మెగావాట్ల డిమాండ్ ఉందని చెబుతున్నారు. దానికి మాలాగనే వారికి కూడా దార్శనికత ఉన్నా, ముందుచూపు ఉన్నా, అంకిత భావం ఉన్నా, ఈ రాష్ట్రానికి పవర్ ఇవ్వాలని ఆలోచన ఉన్నా, దాదాపు ఆ స్థాయిలో ప్లాన్ చేస్తే రాష్ట్రంలో ఇప్పటికే 38,000 మెగావాట్లకి వారు ప్లాన్ చేసి ఉండాలి. కానీ, వారు చేసింది ఎంతా అంటే, మొత్తం అంతా తిప్పికొడితే, వారు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రారంభించినవి రెండే, రెండు ప్రాజెక్టులు అధ్యక్షా. ఒకటి యాదాద్రి, రెండవది భద్రాద్రి. మేము వచ్చిన తరువాతనే మొత్తం ఇస్తున్నాం, మావల్లనే విద్యుత్ వచ్చిందంటే ఏముందీ? యాదాద్రి ఇంతవరకు ప్రొడక్షన్‌లోకే రాకపాయే. కట్టక కట్టక భద్రాద్రి కడితే, పనికిరాని సబ్ క్రిటికల్ టెక్నాలజీ తీసుకువచ్చి అక్కడ పెడితిరి.

అది అక్కడి ప్రజలకు ఎంత భారమంటే అధ్యక్షా. పాపం అమాయకులైన గిరిజనులు ఉండేటువంటి ప్రాంతం అది. 2017 కల్లనే ఈ దేశంలో అప్పటికే ఉన్నటువంటి పాత ప్రాజెక్టులు ఏవైనా సబ్ క్రిటికల్ టెక్నాలజీ, టర్బైన్స్ టెక్నాలజీ వాడి ఉంటే వాటిని రీప్లేస్ చేసుకోవాలని మన్‌మోహన్ సింగ్ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అప్పటికే చెప్పడం జరిగింది. పాతవాటినే రిప్లేస్ చేయాలని చెబుతావుంటే, కొత్తగా ప్రారంభించే ప్రాజెక్టులకు కూడా సబ్ క్రిటికల్ టెక్నాలజీ తీసుకువచ్చి అక్కడ ఏర్పాటు చేశారు వారు. దానివల్ల ఎంత భారం అంటే, raw material భారం విపరీతంగా పెరిగి ఈ రాష్ట్రం మీద దాదాపు 30 సంవత్సరాలు భారం పడుతుంది. సంవత్సరానికి దాదాపు 200 నుండి 300కోట్లు అదనంగా భారం పడుతుందని చెబుతున్నారు. ఒకవేళ 30 సంవత్సరాలు దాని లైఫ్ ఉంటే, సంవత్సరానికి 300కోట్ల లెక్కన 30 సంవత్సరాలకి ఎంత భారం పడుతుందో మీరే ఆలోచన చేయాలి అధ్యక్షా. అదీ వారు చేసిన పని.

అధ్యక్షా, దానికి తోడు పొల్యూషన్. నోరులేని, చెప్పుకోవడానికి వాయిస్‌లేని అమాయకులు అయినటువంటి గిరిజనులు ఉన్నటువంటి ప్రాంతంలో వద్దని నెత్తి, నోరు కొట్టుకొని అరిచాం, చెప్పాం. ఒక్కరూ పట్టించుకోలేదు. సరే వారి అవసరాలు ఏమిటో గౌరవ ముఖ్యమంత్రి గారు ఇందాక చెప్పారు. దేనికోసం చేశారో, ఎవరి కోసం చేశారో, అందులో మతలబు ఏమి ఉందో అంతా స్పష్టంగా ఇందాకనే లెక్కలతో సహా సభకు ఇచ్చారు. వారే అడిగారు, దానికి సంబంధించి జుడిషియల్ ఎంక్వయిరీ కూడా వేస్తామన్నారు ముఖ్యమంత్రి గారు. అప్పుడు దానికి సంబంధించి కూడా బయటకు వస్తుంది. అది 1080 మెగావాట్లు. దానిగురించి కూడా ఇందాక గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. విద్యుత్ ఇక్కడ చాలా అర్జంట్

ఉంది, రెండు సంవత్సరాల్లోనే పూర్తి చేయాలి. లేకపోతే కష్టం అని చెప్పి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎమోషనల్ డిమాండ్‌ను వారు ఆ రకంగా వాడుకొని రాష్ట్రంమీద ఆ రకమైన భారం వేశారు. పోనీ, రెండు సంవత్సరాల్లో ఏమైనా పూర్తి చేశారా అంటే, దాదాపు ఏడు సంవత్సరాలు అయింది.

యాదాద్రికి సంబంధించి నేనే కాదు, ఇక్కడున్నటువంటి మిగతా కొంతమంది సభ్యులు మాట్లాడారు. ఏమి మాట్లాడారంటే, యాదాద్రి పవర్ ప్లాంట్‌కు బొగ్గు తీసుకురావాలంటే **250**కిలోమీటర్ల నుండి తీసుకురావాలని చెప్పారు. దాని కొరకు రైల్వే ట్రాక్ వేసుకోవాలని, దానికి కూడా అదనంగా భారం పడుతుందన్నారు. బొగ్గు దొరికే దగ్గర పెడితే తక్కువ ఖర్చుతో విద్యుత్ ప్రొడక్షన్ చేసుకోవచ్చు. గతంలో ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు అక్కడ బొగ్గు లేదు కాబట్టి, ఇక్కడి నుండి బొగ్గు తీసుకుపోయి అక్కడ పెట్టుకుంటానంటే వద్దని అన్నారు. కానీ, ఇప్పుడు నల్గొండ తెలంగాణలోని ప్రాంతమే, బొగ్గు దొరికే సత్తుపల్లి తెలంగాణలోని ప్రాంతమే. బొగ్గు దొరికే కొత్తగూడెం, రామగుండం తెలంగాణలోని ప్రాంతాలే. అవి ఇతర రాష్ట్రాల్లోని ప్రాంతాలు కాదు, కదా అక్కడ పెట్టుకోవచ్చు కదా. చాలా తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రొడక్షన్ తేవడానికి అవకాశం ఉన్నటువంటిది అందులో **4000** మెగావాట్ల ప్రొడక్షన్ అని చెప్పి, తీసుకువచ్చి అక్కడ ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసి ఏమైనా పూర్తి చేశారా అంటే, అదీ లేదు. వాటిని పూర్తి చేయడానికి పెట్టుబడి ఖర్చు ఒక్కో మెగావాట్‌కి భద్రాద్రిలో రూ.**6.75**కోట్లు ఉంటే, ఆలస్యం చేయడం వల్ల అదనంగా మరో రూ.**5.74**కోట్లు పెరిగింది. ఒకవేళ తొందరగా చేద్దామని సూపర్ క్రిటికల్ పక్కన పెట్టి, సబ్ క్రిటికల్ వాడి దానినైనా రెండు సంవత్సరాల్లో పూర్తి చేశారా అంటే, దానిని కూడా చేయకపోగా ఇంకా అదనంగా భారం పడి అటూ, ఇటూ కాకుండా అయిపోయింది.

అధ్యక్షా, ఈ యాదాద్రి పవర్ ప్లాంట్‌ను నిర్మించడానికి డిపిఆర్ ప్రకారం రూ.**25,099**కోట్లు ఖర్చవుతుందని వారు ప్రణాళిక వేయడం జరిగింది. దాని నిర్మాణం ఆలస్యం కావడం వల్ల ఈరోజు రూ.**34,543**కోట్లకి పెరిగింది. దానివల్ల అధ్యక్షా, ఒక్క మెగావాట్ ఖర్చు రూ.**6.27**కోట్ల నుండి **8.64**కోట్లకు పెరగడం జరిగింది. ఒక్క మెగావాట్‌కు అయ్యే ఖర్చు **38**శాతం పెరిగింది. మొత్తంగా ఈ ప్రాజెక్ట్ వ్యయం దాదాపు రూ.**10,000**కోట్లుగా పెరిగి ఈ రాష్ట్రం మీద అదనంగా భారం పడుతోంది. అక్కడ భద్రాద్రి మీద అదనంగా భారం పడింది. యాదాద్రి మీద ఇలాగే భారం పడింది. ఇక, వారికి ఉన్న ముందు చూపు ఏమిటీ? ఈ రెండిట్లో వారి ప్లాన్ ఏమిటి? వారి విజన్ ఏమిటీ? వారు రాష్ట్రానికి తీసుకువచ్చిన పవర్ ఏమిటి?

ఛత్తీస్‌ఘడ్‌తో అగ్రిమెంట్ చేసుకొని ఎందుకు తీసుకురాలేకపోతున్నారు. ఇందాక ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు, చాలా అవసరం ఉందని హడావుడిగా వెళ్లి అగ్రిమెంట్ చేసుకొన్నారు. అగ్రిమెంట్ చేసుకున్నాక ఛత్తీస్‌ఘడ్ నుండి పవర్‌ను ఎందుకు తీసుకురాలేకపోయారు? అందులో ఉన్న ఇబ్బంది ఏమిటి? వారు డబ్బులు చెల్లించకపోవడం వల్ల రావడం లేదా, లేదంటే అక్కడ విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు లేకపోవడం వల్ల రావడం లేదా? లేదంటే అక్కడ తక్కువ ధరకే దొరుకుతోంది, దానిని కొనకుండా ఉంటే మార్కెట్‌లో ఇంకా రేటు ఎక్కువ పెట్టి కొనవచ్చనే ఉద్దేశంతో తీసుకురావడం లేదా? ఆ వెయ్యి మెగావాట్లు ఎందుకు తీసుకురావడం లేదని అడుగుతున్నాను. అగ్రిమెంట్ చేసుకున్నదాని ప్రకారం వారు అక్కడి నుండి కరెంట్ తీసుకురాకపోయినా, దాని బిల్లు డబ్బులైతే కట్టాల్సి ఉంటుంది. కట్టారు కదా, ట్రాన్స్‌మిషన్‌కి, కట్టారా లేదా? ఆ కట్టిన లెక్క ఎవరు తీసుకువస్తారు. ఎందుకు ఖర్చు అయిందనేది కూడా వారు ఈ రాష్ట్ర ప్రజలకు తెలియజేయాల్సిన అవసరముందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

6.10 సా. మాల్వా విద్యుత్‌కేంద్రం నుంచి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఏప్రిల్ 22వ తేదీ నుండి ఆ విద్యుత్ కేంద్రం నుంచి సరఫరా నిలిచిపోయింది. ఎందుకు నిలిచిపోయింది. గ్రిడ్ కారిడార్ అందుబాటులో ఉన్నాగానీ ఎందుకు సరఫరా నిలిచిపోయింది. దాన్ని ఉపయోగించుకోకపోయినా కూడా రూ.635.05 కోట్లు ఇప్పటికే నిరంతర చెల్లింపులు చేశారు కదా! మరి దానికి ఎవరు బాధ్యులు? అవి రాష్ట్రప్రజలకు సంబంధించిన డబ్బులే కదా. అక్కడ నుంచి సరఫరా తీసుకోకపోబట్టి, మార్కెట్లో

విద్యుత్ కొనుగోలు చేయడం జరుగుతావుంది. దానివల్ల 2022-23 సంవత్సరం దాదాపు రూ.1,886 కోట్ల నష్టం వాటిల్లిందని విద్యుత్ సంస్థల అంచనాల లెక్కలు చెపుతున్నాయి. అంటే ఎన్ని రకాలు నష్టాలు జరిగాయి ? మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కరెంటుని ఇచ్చామని మీరు మొదలుపెట్టిన మూడు ప్రాజెక్టులలో మూడింటి పరిస్థితి ఇది. భద్రాద్రి అట్లా ఉండే, యాదాద్రి ఇట్లా ఉండే, ఛత్తీస్‌ఘడ్ పవర్ ఇట్లా ఉండే. ఈ మూడు ప్రాజెక్టుల వల్ల ఈ రాష్ట్ర ప్రజలకు ఏమైనా ఉపయోగం ఉందా అంటే లేదు.

ఏమీ చేయనటువంటి మీరు పొద్దున్న లేస్తే 24 గంటలు కరెంటు మేమే ఇస్తున్నాము, మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్ర ప్రజలంతా.. ఇంకో పెద్దమనిషైతే కిరసనాయిల్ లాంతర్లు పట్టుకుని సభలోకి వచ్చారని, లేకపోతే వరికంకులు పట్టుకుని వచ్చారు, జొన్న కంకులు పట్టుకుని వచ్చారు, మేమొచ్చిన తరువాతనే అన్నీ బందయ్యాయన్నారు. కానీ మేము ఎప్పుడో, బహుశా మీరు అప్పుడు సభలోకి వచ్చి ఉండరు. మీరు చూసి ఉండరు. మేము ఎప్పుడో ముందు చూపుతో ప్రణాళికలు తయారు చేసి మేము పవర్‌ని తెచ్చిన తరువాత ఆ పవర్‌ని అనుభవిస్తూ ఇచ్చినవాళ్లకి కృతజ్ఞతాభావంగా మీరు ఇచ్చారు, మీరు ఇవ్వబట్టే ఈ రాష్ట్రంలో ఈరోజు వెలుగునిండుతుందని చెప్పాల్సిన మీరు ఆ మాట చెప్పకపోగా మీవల్ల ఏమీ కాలేదు, మొత్తం మేమే చేశామని మాట్లాడుతున్నారు. ఇవి లెక్కలే కదా! ఈ మూడు కాకుండా ఇంకేమైన పవర్ ప్రాజెక్టులు ఈ రాష్ట్రంలో పెట్టారా అని ఈ సభాముఖంగా నేనడుగుతున్నాను.

ఇవి మూడు కాకుండా యాదాద్రి, భద్రాద్రి, ఛత్తీస్‌ఘడ్ అగ్రిమెంటు కాకుండా .. గౌరవ మాజీ మంత్రిగారిని నేనడుగుతున్నాను. యాదాద్రి, భద్రాద్రి కాకుండా మాకెవరికీ కనపడకుండా ఇన్‌విజబుల్‌గా మీరెక్కడైనా ప్రాజెక్టులు కట్టి ఉంటే చెప్పండి మేమొచ్చి చూస్తాము. కళ్ళకు కనపడుతూనే ఉంటాయి కదా! కనపడనవి కాదు కదా అవి. ఎందుకండీ, ఇంకా ఎంత కాలం ఈ రాష్ట్ర ప్రజలని మాయ చేస్తారు? మోసం చేసీ చేసీ జనమందరికీ అర్థమైపోయింది. అర్థమైన తరువాత కూడా ఇంకా సభలోకొచ్చి అదే మాట్లాడతాం అంటే ఎట్లా?

శ్రీ టి.హరీష్ రావు :- సార్, ఒక్కసారి మైకు ఇవ్వండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- మైకు ఇస్తారు, ఇచ్చినపుడు ఇస్తారు, ఇస్తారు మీకు కూడా ఇస్తారు. తప్పకుండా ఇస్తారు, ఎందుకివ్వరు గౌరవ సభ్యులకి మైకు, మీకు కూడా ఇస్తారు. మీరు చెప్పేటప్పుడు మీరు చెపుదురుగాని.

అధ్యక్షా, విద్యుత్ రంగం – మీరు ఈ రాష్ట్రంలో చేసిన నిర్వాకం విద్యుత్‌చ్ఛక్తి అప్పులకు సంబంధించి.. అయ్యా మీరు మొదలుపెట్టిన యాదాద్రి, భద్రాద్రి, ఆ రెండిటితో ఛత్తీస్‌ఘడ్ అగ్రిమెంటు .. ఈ మూడింటి పుణ్యమా అంటూ మొత్తం కలిపి మీరు ఉత్పత్తి చేసింది 1000 మెగావాట్లు. దానికి ఈ రాష్ట్రంలో గత పదేళ్ళుగా మీరు చేసిన అప్పులు చూస్తే, మీ చర్యల వల్ల ఈరోజు విద్యుత్ రంగంలో ఉన్న సంస్థలన్నీ రూ.81,560 కోట్లు అప్పులపాలయ్యాయి. పట్టుమని ఒక ప్రాజెక్టు కట్టరైతిరి, అప్పులు మాత్రం ఇంత పెద్దఎత్తున చేస్తిరి. అధ్యక్షా ఇదెక్కడన్యాయం? ఎవరైనా ప్రాజెక్టులు కట్టి, కరెంటు తీసుకొచ్చి ఇదిగో దానికోసం అప్పుచేశాం, ఈ కరెంటు తెచ్చాం, జనాలకిచ్చాం అని చెపుతారు. ఏమీ చేయకుండా అప్పులైపోయాయి రూ.81,560 కోట్లు. ఈ అప్పులు చూస్తుంటే గుండె పగిలిపోతోంది!

మంత్రిగారు ఇందాక మాట్లాడుతూ.. ఎవరికి లేవు అప్పులు, సభలో ఉన్నవాళ్లందరికీ అప్పులున్నాయని చెప్పారు. సార్, మీద్వారా వారికి చెపుతున్నాను. నాకెక్కడా అప్పులేదు, అప్పులేదు సార్. అప్పులంటేనే నాకు భయం. అటువంటిది రాక రాక ఈ శాఖ వచ్చింది. ఇందులో చూస్తుంటే లక్షల కోట్ల అప్పులు. రూపాయి, రెండు కాదు, లక్షల కోట్ల అప్పు. ఇదెక్కడన్యాయం? మీ చర్యల వల్ల రూ.81,560 కోట్లు అప్పు. ఇవి కాకుండా మీరేమన్నా ప్రభుత్వం ద్వారా డిస్కంలను

బాగుచేశారా అంటే అదీలేదు. వాళ్లకి మీరు చెల్లించాల్సిన బకాయిలు రూ.32,497 కోట్లు, మొత్తం కలిపితే రూ.1,14,057 కోట్ల భారం ఈరోజు విద్యుత్ శాఖలు భరించాల్సిన పరిస్థితి. ఇది వీళ్ల పుణ్యం అధ్యక్షా. ఇది వాస్తవ పరిస్థితి. అందుకే శ్వేతపత్రం పెట్టి వాస్తవాలు చెపుతుంటే పొద్దుటినుంచి ఎప్పుడు దీన్ని తప్పిద్దామా, ఏదోరకంగా సభని మిస్‌గైడ్ చేద్దామా, ఏదో రకంగా ఇది చర్చకు రాకుండా చేద్దామా, ఏదో రకంగా డిస్టర్బ్ చేద్దామా, ఆ చర్చే రాకుండా సభలోనుంచి బయటకు పోదామా అని చూస్తున్నారు. అంటే వాస్తవాలు బయటకు రావద్దు. లెక్కలు బయటకు రావద్దు. పొద్దున్నుం। చూస్తున్నా అధ్యక్షా, ఇదే పని. మీరు ఎంత రెచ్చగొట్టినా.. మేము నిర్ణయించుకున్నాము. మీరెంత రెచ్చగొట్టినా మేము ఆ ట్రాప్‌లో పడకుండా వాస్తవ విషయాలు ఈ సభకి, ఈ రాష్ట్రానికి చెప్పాలనే ఆలోచనతోనే నిబ్బరంగా కూర్చున్నాము. ఇది వాస్తవం.

అధ్యక్షా, ఇంకో విషయం. ఇది చూస్తే ఇంకా నవ్వు వస్తుంది. జగదీశ్వర్ రెడ్డిగారు ఇందాక మాట్లాడుతూ.. **హైదరాబాద్** నగరం వెలిగిపోతావుంది, ఈ వెలిగిపోవడానికి మేము తీసుకొచ్చిన కరెంటే కారణం, ఇక్కడ జనం ఉండటానికి, రావడానికి మేమే కారణం, మేము తెచ్చిన నీళ్ళు తాగే వాళ్ళు ఉంటున్నారు అంటున్నారు. అధ్యక్షా నేనడుగుతున్నాను. **హైదరాబాద్** నగరానికి మంచినీళ్ళు గండిపేట నుంచి వస్తున్నాయి. అదివీళ్ళు కట్టారా? లేదా మంజీరా నుంచి వస్తున్నాయి, అది వీళ్ళు తెచ్చారా? కృష్ణా రివర్ నుంచి అనేక స్టేజ్‌ల ద్వారా నీళ్ళు వస్తున్నాయి, అవి వీళ్ళేమైనా తెచ్చారా? గోదావరి శ్రీపాద ఎల్లంపల్లి నుంచి నీళ్ళు వస్తున్నాయి, అవి వీళ్ళేమైనా తెచ్చారా? ఈరోజు **హైదరాబాద్** నగరానికి నీళ్ళు వచ్చేది గండిపేట, మంజీర, కృష్ణా,గోదావరి నదుల నుంచి. ఇవే కదా అధ్యక్షా. ఈ నాలుగింటికి సంబధించి మనందరికీ తెలిసిందే. గండిపేట ఎవరు కట్టారో తెలుసు, కృష్ణానది నీళ్ళు ఎవరు తీసుకొచ్చారో తెలుసు. గోదావరి నీళ్ళు ఎవరు తెచ్చారో, మంజీరా ఎవరు తెచ్చారో తెలుసు. ఆ ఒక్కగండిపేట తప్ప మిగతావన్నీ మేము తెచ్చినవే కదా. మీరేంది మావల్లే నీళ్ళు తాగుతున్నారంటున్నారు. మీరెక్కడనుంచెనైా ఒక్క డ్యాం కట్టారా? ఆ డ్యాం నుంచి ఏమైనా నీళ్ళు తెచ్చారా హైదరాబాద్‌కి? లేదే. ఎందుకధ్యక్షా ఇది? ఇవన్నీ వాస్తవాలు కాదా.? రికార్డు, హిస్టరీ ఇది. కనపడతాయి కదా. కనపడకుండా ఉండేవి కాదు కదా. అధ్యక్షా, శ్రీపాద ఎల్లంపల్లి ఎప్పుడు మొదలుపెట్టారో మాకు తెలుసు. పైపులైను ఎప్పుడు వేశారో మాకు తెలుసు. మీరు ట్యాపు తిప్పి నీళ్ళు ఎప్పుడు చల్లుకున్నారో కూడా మాకు తెలుసు. తేదీలతో సహా చెపుతాం.

అధ్యక్షా, ఇంకో విషయం చెపుతాను. మేము రాష్ట్రంలో కరెంటే కాదు, ఇరిగేషన్ ప్రాజెక్టులు కూడా అద్భుతంగా కట్టాము. కోటి ఎకరాల పైన నీరు పారిస్తున్నాము. అసలు మామూలుగా పంటలు పండటం లేదని చెపుతున్నాను. కానీ ఇక్కడ ఆశ్చర్యకరమైన లెక్కలు ఏంటంటే, రాష్ట్రం ఏర్పడే నాటికి విద్యుత్ శాఖలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 19.03 లక్షలు ఉన్నాయి. అధికారిక లెక్కలు ఇవి. అవి 2023-24 నాటికి 27.99 లక్షల కంటే అంటే దాదాపు 28 లక్షలు పెరిగాయి. అంటే దాదాపు పది లక్షల కొత్త బోర్లు పెరిగాయి. మరి ప్రాజెక్టుల నుంచి కాలువల ద్వారా బహ్మాండంగా నీళ్ళు పారుతుంటే ఎవడన్నా మళ్ళీ కొత్త బోరు వేసుకుంటాడా? కొత్త ప్రాజెక్టు కట్టి, ఆ ప్రాజెక్టుల ద్వారా లాకులు ఎత్తగానే బ్రహ్మాండంగా నీళ్ళు పారుతుంటే.. రూ.1,57,000 కోట్లు పెట్టి ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టాం, బ్రహ్మాండంగా నీళ్ళు పారుతున్నాయి, పంటలు విపరీతంగా పండుతున్నాయని చెప్పారు. మరి మళ్ళీ 10 లక్షల బోర్లు ఎందుకేశారు?

6.20 సా. **అధ్యక్షా, ఇది ఉన్న లెక్క. నేను తయారుచేసిన లెక్క కాదు. ఇది వాస్తవం. అంటే విద్యుత్ వినియోగం ఎలా ఉన్నదో మనకు చెబుతున్నది. వ్యవసాయ రంగంలో విద్యుత్తు వినియోగం 11,671 మిలియన్ యూనిట్ల నుండి 19,990 మిలియన్ యూనిట్లకు పెరిగింది. అంటే వ్యవసాయ విద్యుత్ వినియోగం 1.7 రెట్లు పెరిగింది. అంటే అక్కడ ఇరిగేషన్ మీద పెట్టిన డబ్బులూ పోయినయి, ఇక్కడ పెట్టిన**

డబ్బులూ పోయినయి. అసలు మొత్తం రాష్ట్ర బడ్జెట్టే మాయమైపోయింది. చూట్టానికి మాత్రం ఏం కనబడలేదు. వాళ్లు మాత్రం అన్నీ మేమే తెచ్చాం, అన్ని చోట్ల కరెంట్ కనెక్షన్ మేమే ఇస్తున్నాం అంటున్నారు. అలాగే ఈ రాష్ట్రంలో అప్పుల భారం చూసి తట్టుకోలేక ఉన్న వాస్తవ విషయాలన్నీ ఈ సభకు, రాష్ట్ర ప్రజానీకానికి తెలియాలని ఈ శ్వేతపత్రం విడుదల చేస్తున్నాము.

అధ్యక్షా, టిఎస్ జెన్‌కోలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితి. రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థ అయిన జెన్‌కోకి, రాష్ట్రం ఏర్పడేనాటికి ఉన్న అప్పులు కేవలం రూ.7662 కోట్లు మాత్రమే ఉన్నాయి. నేడు జెన్‌కో అప్పులు రూ.32,797 కోట్లు. అంటే అప్పులు 4.27 శాతం పెరిగాయి. జెన్‌కో, డిస్కంలకి ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు రూ.9,743 కోట్లు. సింగరేణికి జెన్‌కో చెల్లించవలసిన బకాయిలు రూ.4553 కోట్లు, కోల్‌కి సంబంధించినవి. జెన్‌కోకి క్యాపిటల్ గెయిన్స్ రూ.3,805 కోట్లు, టిఎస్ ట్రాన్స్‌కో అప్పులు రూ.2,411 కోట్ల నుండి రూ.9,920 కోట్లకి పెరిగాయి. అట్లాగే ట్రాన్స్‌కో డిస్కంల నుండి రావలసిన బకాయిలు రూ.3323 కోట్లు, టిఎస్ డిస్కంలు అంటే రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల అప్పులు రూ.10,783 కోట్ల నుండి రూ.35,225 కోట్లకి పెరిగింది. ఈ రూ.35,225 కోట్లలో పంపిణీ వ్యవస్థ అభివృద్ధి కోసం కొంత, మిగిలిన వాటి కోసం కొంత ఇవన్నీ చేసి, వాటికి సంబంధించిన ఆదాయము, రాబడి రాష్ట్రప్రభుత్వం నుండి ఇచ్చారా అంటే ఏమీ ఇవ్వలేదు అధ్యక్షా. బయటకు మాత్రం మేము 24 గంటల కరెంటు ఇస్తామన్నాం, ఉచిత కరెంటు ఇస్తామన్నాం, సబ్సిడీతో కరెంటు ఇస్తామన్నాం అన్నారు. మరి ఇచ్చినప్పుడు డబ్బులు కట్టాలి కదా? డిస్కంలకి. విద్యుత్తు రంగానికి డబ్బులు కట్టాలి కదా? ఏంటి మనం ఇచ్చేది? అయ్యా ప్రజలారా మీకు ఉచితంగా కరెంటు ఇస్తామన్నాం, మీరు కట్టాల్సిన బిల్లులు కట్టబాకండి, మేము కడతామని ప్రభుత్వం చెప్పడం అన్నమాట.

మరి మీరు పదేళ్ల నుండి ఆ విధంగా కట్టారా? అధ్యక్షా, డిస్కంలను రెగ్యులేటరీ అథారిటీ వాళ్ల దగ్గర కూర్చోబెట్టి, వ్యవసాయ రంగానికి ఇస్తున్నటువంటి కరెంటుకి సంబంధించి లెక్కల్లోనే మీరు ఎంతిస్తున్నారో, ఎంతిద్దామనుకుంటున్నారో దానికి సరిపోయే ఎమౌంట్ కట్టడానికే ఆ లెక్కలు సరిగా తేల్చుకోలేకపోయారు. అందువల్ల ఏర్పడిన ఆ గ్యాపే చాలా పెద్ద ఎత్తున తడిసి, మోపెడవుతుంది డిస్కంలకి. దానికి తోడు మీరిచ్చే మిగతా సబ్సిడీలు. ఇవి అన్నీ కలిపి ఈ విద్యుత్ రంగం అప్పులు దాదాపు లక్ష కోట్ల రూపాయలకి పై బడిన భారంతో, మూలుగుతూ ఉంది. దీనిని బాగుచేసుకోవలసిన అవసరం మనందరి పైన ఉంది. ప్రజలందరూ ఈరోజు ఇందిరమ్మ రాజ్యం కావాలని చెప్పి, పెద్ద ఎత్తున ఆలోచన చేసి, ఈరోజు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకున్నారు. ఈ ప్రజల ప్రభుత్వంలో, ప్రజలకి ఏ ఉత్పత్తి రంగం కావాలన్నా, వ్యవసాయం కావచ్చు, పరిశ్రమలు కావచ్చు, సర్వీస్ సెక్టార్ కావచ్చు, సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీ కావచ్చు, లేదా ఇంకేదైనా కావచ్చు. ప్రతి రంగానికి ఈరోజు విద్యుత్తు అవసరం. విద్యుత్తు లేకపోతే మనుగడే లేనటువంటి పరిస్థితి ఏర్పడబోతా ఉంది. ప్రధానంగా మనం దృష్టి సారించాల్సినటువంటి రంగం ఈరోజు విద్యుత్ రంగం. అటువంటి విద్యుత్ రంగానికి గత పాలకులు దార్శనికతతో పవర్ ప్లాంట్లు మనకు అందిస్తే, పదేళ్ల నుండి ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్న మీరు ఉన్న డిమాండ్‌కి కనీసం 2.7 శాతానికి సంబంధించిన ప్రణాళికను తయారుచేయలేక పోయినా, కనీసం ఉన్న డిమాండ్‌కి సరిపోయే విధంగా ప్లాన్‌లు తయారుచేసి, ఈ రాష్ట్రానికి అందించి ఉంటే కొంతలో కొంతయినా మీరు కూడా చేశారులే అని చెప్పుకునే వాళ్లం.

కాని ఏమీ చేయకుండానే మొత్తం మేమే చేశాం అని చెప్పుకునేటటువంటి మీ డొల్లతనం ఈ శ్వేతపత్రం ద్వారా రాష్ట్రప్రజలందరికీ తెలియజెప్పాలనే ఆలోచనతోనే మేము ఈ ప్రయత్నం చేస్తున్నాము అధ్యక్షా. అలాగే ఇంతకుముందు మాజీ మంత్రి శ్రీ జగదీష్‌రెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. రైతులు ఒక్కసారైనా కరెంటు కోసం రోడ్డు మీదకు వచ్చారా, లేక మరి దేని కోసమైనా వచ్చారా అని అడిగారు. దానికి మా సమాధానం ఏమిటంటే రైతులు రోడ్డుమీదకు రాకుండా, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ముందు చూపుతో ఆలోచన చేసి, ఇచ్చిన

ప్రాజెక్టులు, ఆ పవర్ సెక్టార్ వల్ల వాళ్లు రోడ్డు మీదకు రాలేదు. మీ గొప్పతనం వల్ల రైతులు రోడ్డెక్కలేదు.

అధ్యక్షా, వారు ఛత్తీస్‌ఘడ్ గురించి కూడా అడిగారు. ట్రాన్స్‌మిషను, డిస్ట్రిబ్యూషను వారికి మేమే ఆదేశిలిచ్చాం, అగ్రిమెంట్ చేసుకున్నాం, ఆ తరువాత పవర్ రావడానికి కూడా మేమే అంతా చేసి, ఆదేశాలిచ్చాం అన్నారు. ఎవరు ఆదేశాలిచ్చారు అధ్యక్షా? ట్రాన్స్‌మిషన్‌కి సంబంధించి వార్ధా-నిజామాబాద్ లైన్ **4940** మెగావాట్లకి సంబంధించి ఎప్పుడంటే, **2013**లోనే అది స్టార్ట్ అయింది. మీరు ఆదేశాలు ఇవ్వడమేమిటి? సరే అప్పుడు మేము ఏదన్నా చెప్పబోతే, మాకు మైకు ఇచ్చారా? పదేళ్లు అరిచి, అరిచి మా గొంతు పోయింది. ఇప్పుడైనా వాస్తవాలు వినండి. ఎందుకండీ, అడ్డుపడతారు? ఇంకేముంది మీరు చెప్పడానికి? మొత్తం కరెంటుకి సంబంధించి మీరు చేసిన అప్పులేంటి, కథేంటి అనేది ఎక్స్‌రే తీసి, చూపించాం కదా. ఎక్స్ రే చూసిన తరువాత కూడా ఇంకేం చెబుతారు?

సరే, ట్రాన్స్‌మిషన్‌కి సంబంధించి మీ ఆదేశాలు తీసుకునే పరిస్థితిలో ఎవరూ లేరు. అలాగే ఎన్జీటి కేసు. ఒక ద్రోహి ఎవరో ఎన్జీటిలో కేసు వేశాడు భద్రాద్రి మీద, యాదాద్రి మీద, లేకపోతే మేము అద్భుతాలు సృష్టించేవాళ్లం అన్నారు. సబ్ క్రిటికల్ టెక్నాలజీని వద్దని మొత్తం ప్రపంచం అంతా చెబుతా ఉంది, అది పెడితే పర్యావరణానికి నష్టం జరుగుతుంది అని ప్రపంచం చెప్పింది, దేశం మొత్తం చెప్పింది. అయినా గాని దాన్ని మీరు పెట్టి, ఎవరో కోర్టుకి పోతే వాడు ద్రోహి అంటారేంటి? నేను అనలేదు మిమ్మల్ని ద్రోహి అని. నాకు సంస్కారం ఉంది కాబట్టి. కాని మీరు తప్పు చేసి, ఎవరినో ద్రోహి అంటే ఎట్లా? మీ వల్లనే అది ఆలస్యమయింది. మీ వల్లనే భారం పెరిగింది. మీ వల్లనే ఇంకో ముప్పై సంవత్సరాలు ఆ భారం మొయ్యాల్సి వస్తుంది. భారం కాదు, పాపం అని కొందరు సభ్యులు చెబుతున్నారు పక్క నుండి.

అలాగే, మీరు స్పష్టత లేక మాట్లాడుతున్నారు, మేము చాలా స్పష్టంగా ఉన్నాం, లేనిది మీరు. ఎప్పుడూ రెవ్యూ చేయలేదని అన్నారు. అధ్యక్షా, సరే ఇందాక మా సభ్యులు, మిగతా వాళ్లు, మాట్లాడినప్పుడు మీకు స్పష్టత లేదని చాలా సందర్భాల్లో వారు చెప్పారు. అధ్యక్షా, మాకు చాలా స్పష్టత ఉంది. వారు చాలా సంవత్సరాలు సుదీర్ఘంగా విద్యుత్తు శాఖ మంత్రిగా పని చేశారు.మీ జిల్లాలోనే యాదాద్రి లాంటిది పెట్టుకున్నారు. మీరు ఎన్నిసార్లు రెవ్యూ చేశారో నాకు తెలియదు. అసలు యాదాద్రి, భద్రాద్రికి సంబంధించిన పవర్ ప్రాజెక్టుల డిపిఆర్‌లు మీరు చూశారో, లేదో మాకు తెలవదు. మీరు అప్పులు ఎక్కడ్నుంచి తెచ్చారో, ఎవరితో మాట్లాడారో కూడా మాకు తెలవదు. ఎవరు రెవ్యూ చేశారో, ఎవరు స్టార్ట్ చేశారో, ఎవరు ప్రారంభించారో ఏం నడిచిందో మాకు తెలవదు, మీకూ తెలవదు అని నేను అనుకుంటున్నా. అందుకనే మిమ్మల్ని అనడానికి పెద్దగా నా దగ్గర ఏం లేదు. అనవసరంగా మిగతా సభ్యుల మీద అభాండాలు వేయవద్దని చెబుతున్నా.

6.30 సా. సిట్టింగ్ జడ్జి చేత వారు విచారణ చేయమని కోరారు. అది ముఖ్యమంత్రిగారు ఆల్‌రెడీ నిర్ణయం తీసుకుని ప్రకటించారు. అలాగే హైదరాబాదు ఉందంటే.. అది కరెంటు, తాగడానికి నీళ్లు అని చెప్పారు దానికి కూడా నేను సమాధానం చెప్పాను. తెచ్చిన అప్పులతో ఆస్తులను పెంచామన్నారు. నేను ఇప్పుడే చెప్పాను. ఆస్తులకు అప్పులకు డిస్కమ్‌లకు సంబంధించి లెక్కవేస్తే అది మైనస్ 37శాతంలో ఉందంటున్నారు. వారు సృష్టించిన ఆస్తుల విలువ.. తగ్గిన డిస్కమ్‌ల పరపతి పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్‌వారి నివేదిక ప్రకారం తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థల ర్యాకింగ్‌లు **2015-16**కాలంలో బి ప్లస్ గ్రేడ్‌లో ఉండేవి. **2021-22**నాటికి సి మైనస్ గ్రేడ్‌కి దిగజారిపోయాయి. **2021-22**కాలానికి తెలంగాణ డిస్కమ్‌ల నికర విలువ మైనస్ **30**వేల **876**కోట్ల రూపాయలకు పడిపోయింది. ఇది పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ వాళ్లు వేసిన అంచనాలు. ఆస్తులు పెంచారని వారంటున్నారు. **30**వేల **876**కోట్ల రూపాయలు మైనస్ అంటే దీని అర్థమేమంటే అయ్యా ఈ డిస్కమ్‌లన్నీ మీకు ఇస్తాం నడపండి అంటే మేము నడపాలంటే వాటితోపాటు మరో రూ.**38**వేలకోట్లు మీరు మాకు ఇస్తే తప్ప వాటిని మేము నడపలేమని చెప్పడం, అటువంటి పరిస్థితికి డిస్కమ్‌లను తీసుకొచ్చి, మేము ఆస్తులు సృష్టించామంటే ఎలా? ఇది పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ వాళ్లే ఇచ్చిన నివేదిక.

ఇక మీకు జెన్‌కోలో అప్పులు, అస్తులు ఎన్ని రెట్లు పెరిగాయని నేను ఇందాక లెక్క చెప్పాను. డిస్కమ్‌ల పరిస్థితి ఇది, దాని పరిస్థితి అది. హరీష్‌రావు గారు నిన్న ఏవో లెక్కలు చెబుతూ వారు కూడా ఏదో చెప్పారు. హరీష్‌రావు గారు మాట్లాడుతూ 2014-15లో విద్యుత్తు సంస్థల ఆస్తులు రూ.44,431కోట్లు ఉంటే అవి 2022-23నాటికి రూ.1,37,571కోట్లకు పెరిగాయని అన్నారు. ఇది పూర్తిగా వాస్తవాలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్య. ఎందుకంటే గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన ప్రభుత్వ శాఖల విద్యుత్తు బకాయిలు రూ.24,299కోట్లు ఉంటే, డిస్కమ్‌ల నుంచి ట్రాన్స్‌కోకు రావాల్సిన బకాయిలు రూ.26కోట్లు, డిస్కమ్‌ల నుంచి జెన్‌కోకు రావాల్సిన బకాయిలు రూ.9,740కోట్లు. అంటే గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన బకాయిలను లెక్కలోకి తీసుకుంటే ఈ నికర ఆస్తుల విలువ ఒక లక్షా ఒక వెయ్యి నాలుగు వందల కోట్ల రూపాయలు తక్కువగా ఉండడమే కాకుండా గత ప్రభుత్వంలో విద్యుత్తురంగంలో పేరుకుపోయిన మొత్తం అప్పుల విలువ రూ.81,506కోట్లు. దానికి తోడు ఇందాక మిగతావి కలిపితే ఒక లక్ష ఆరు వేల కోట్ల రూపాయలు పైబడి ఆస్తుల కంటే అప్పులే ఎక్కువగా ఉన్నాయని స్పష్టంగా అర్థమవుతున్నది. ఇది హరీష్‌రావు గారు నిన్న సభలో చెప్పింది.

శ్రీ టి.హరీష్ రావు (మైక్ లేకుండా):- నిన్న ప్రశ్న అడిగితే ఇవాళ సమాధానం ఇస్తున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- విద్యుత్తుకి సంబంధించి హరీష్‌రావు గారు నిన్న మాట్లాడారు కదా. విద్యుచ్ఛక్తి గురించి, ఉచిత కరెంటు, 24గంటల కరెంటు గురించి కానీ వారు మాట్లాడితే చాలా హాస్యాస్పదంగా ఉంటుంది. దయచేసి ఇకనుంచి అలా మాట్లాడకండి. 24గంటల కరెంటు మేము ఇచ్చామంటున్నారు, ఎక్కడ 24గంటల కరెంటు ఇచ్చారు. త్రీ ఫేజ్‌కు, రెగ్యులర్ డొమెస్టిక్ అవసరాలకు సంబంధించి ఆ బైఫర్‌కేషన్‌కు సంబంధించిన లెక్క చూపించమంటే మీకు బడ్జెట్ సమావేశాల్లో స్పష్టంగా రోజుల వారితో సహాతీసి మీకు చూపిస్తాను. 24గంటల కరెంటు జీవితంలో వారెప్పుడు ఇవ్వలేదు. వారు త్రీ ఫేజ్‌కు, రెగ్యులర్ ఫేజ్‌కు చూపిస్తూ లెక్కలు మసిపూసి మారేడుకాయలు చేసి చూపించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఉచిత కరెంటు గురించి వారేదో కరెంటు కావాలా, కాంగ్రెస్ కావాలా అని స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. కరెంటు కావాలా, కాంగ్రెస్ కావాలా అంటే, జనం కాంగ్రెస్ కావాలి, కరెంటు కూడా కావాలన్నారు. ఇద్దరిది కలిపి మాకు ఓటు వేశారు. మీరు అధికారంలోకి కరెంటు ఉండదని, మేము అధికారంలోకి వస్తే కరెంటు వస్తుందని జనం నమ్మారు కాబట్టి తీసుకొచ్చి మాకు ఓటు వేశారు. నేను గతంలో ప్రతిపక్షంలో కూర్చున్నప్పుడే చెప్పాను, గత ప్రభుత్వం వారు మీరు బాగా మాట్లాడుతున్నారని అంటే, ఈసారి అటే వచ్చి కూర్చుంటానన్నాను, వచ్చాను. ఉన్న లెక్కలు చెబితే కూడా

అక్బరుద్దీన్‌గారు ఓల్డ్ సిటీలో ఉన్న కొన్ని అంశాల గురించి చెప్పారు. పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ గురించి, అక్కడక్కడ వేలాడుతున్న వైర్లకు సంబంధించి, ఇతరత్రా కొన్ని సమస్యలు మా దృష్టికి తీసుకొచ్చారు.

(కొంత మంది బిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఆ లెక్కలన్నీ నేను బడ్జెట్ సమావేశాల్లో ఇంకా మంచిగా వివరించి చూపిస్తాను. అప్పుడు అవసరమైతే స్పీకర్‌గారి అనుమతి తీసుకొని ఒక స్క్రీన్ కూడా పెట్టి ప్రజంటేషన్ ఇస్తాము. అక్బరుద్దీన్‌గారు ఓల్డ్‌సిటీలో ఉన్న సమస్యలన్నింటిని సాధ్యమైనంతవరకు పరిష్కారం చేయండని అడిగారు. తప్పనిసరిగా ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ఒకసారి చెప్పారు. మాకు ఓల్డ్ సిటీ అయినా, న్యూ సిటీ అయినా రాష్ట్రమంతా ఒక్కటే . తప్పనిసరిగా ఉన్న సమస్యలన్నింటిని అడ్రస్ చేస్తామని చెప్పాము, హైదారాబాద్ నగరానికి సంబంధించిన శాసనసభ్యులందరితో సమావేశాన్ని ఒకసారి ఏర్పాటు చేసి, ఏవేవి ఉన్నాయో, సమస్యలున్నాయో చూసి సాధ్యమైనంతవరకు వాటన్నింటి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని మీరందరికీ, అక్బరుద్దీగారికీ చెబుతున్నాను.

కూనంనేని సాంబశివరావుగారు కార్మికుల గురించి, సింగరేణి,జెన్‌కోలో ఉన్న సమస్యలన్నింటి గురించి సభ దృష్టికి తీసుకొచ్చారు . తప్పకుండ వారిని కూడా నేను

ప్రత్యేకంగా పిలిచి మాట్లాడి ఏవేవి సమస్యలున్నాయో వాటి పరిష్కారం కూడా చేస్తామని చెబుతున్నాను. మిత్రులు పాయల్ శంకర్‌గారు కూడా మాట్లాడారు. వారు చెప్పిన సమస్యలు కూడా పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తాము. వంశీకృష్ణగారు, రాజ్‌ఠాకూర్‌గారు, రాజ్‌గోపాల్‌రెడ్డిగారు చెప్పిన అంశాలన్నింటిని కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకొని ఈ శ్వేత పత్రాన్ని దయచేసి అర్థం చేసుకొని, లోతుగా అధ్యయనం చేసి సమగ్రమైన సలహాలు, సూచనలు ఇచ్చిందుకు సీనియర్ సభ్యులకు, సహచర మిత్రు లందరికి కూడా నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ విద్యుచ్ఛక్తి నిర్మాణం కోసం భవిష్యత్తులో దీనిని అప్పుల భారం నుంచి బయటకు తీసుకొచ్చి ఈ రాష్ట్ర ప్రజలకు విద్యుత్తును నిరంతరాయంగా క్వాలిటీ పవర్‌ను అటు వ్యవసాయం రంగానికి కాని, మిగతా యావత్ ప్రజానీకానికి కాని, లేకపోతే పారిశ్రామిక రంగానికి కానీ, అందరికి క్వాలిటీ పవర్ ఇవ్వడం కోసం సమిష్టిగా మీరందరి ఆలోచన; పని చేసి రాష్ట్ర అభివృద్ధి కోసం విద్యుత్తు రంగాన్ని బాగా బలోపేతం చేస్తాము ప్రపంచములో జరుగుతున్న మార్పులను కూడా చదివి, పరిగణనలోకి తీసుకొని దానికి అనుగుణంగా గ్రీన్ పవర్ మార్గంలో అడుగులు ముందుకు పోతూ తెలంగాణ రాష్ట్రం ఒక ప్రోగ్రెసివ్ స్టేట్‌గా ముందుకుపోయేట్లుగా విద్యుత్ రంగాన్ని తీసుకొని పోతామని మీ ద్వారా ఈ సభకు, రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జి.జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రిగారు, ఇతర మంత్రులు పెద్దలు దాదాపు మూడు, నాలుగు గంటలు నన్ను ఉద్దేశించి ప్రశ్నలు వేస్తూ నన్ను సమాధానం చెప్పమని అడిగారు కాబట్టి నాకు కూడా తమరు ఒక గంటన్నర సమయం ఇస్తే అన్నీ చెబుతాను. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు కూడా నన్ను ఉద్దేశించి సూటిగా ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి గారు కూడా ప్రతిదీ నన్నే ప్రశ్నించారు కాబట్టి నేను ఇప్పుడు విద్యుత్తు శాఖ మంత్రిని కాకపోయినా, నా మీద వారు బాధ్యత పెట్టారు కాబట్టి తప్పకుండా వారి సందేహాలన్నీ కూడా నేను తీరుస్తాను. నాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మాజీ మంత్రిగారు వారి మీద బాధ్యత పెట్టామని అంటున్నారు. మేము ఎవ్వరి మీద పెట్టలేదు. వారి మీద బాధ్యత పెట్టి పదేండ్లు చాలా భారం పడ్డాము. ఇక బాధ్యత పెట్టదల్చుకోలేదు. మేము ఎవ్వరం బాధ్యత పెట్టలేదు. మేము జరిగిన వాస్తవ విషయాలను మాత్రమే సభ దృష్టికి తీసుకొచ్చాము. దయచేసి ఈ రోజు చెప్పినవన్నీ కూడా పూర్తిగా వాస్తవాలు, వాటిని ఎక్స్‌రేలాగా చూపించాము. దీనిని అర్థం చేసుకొని మీరు ఇంకా ఎవరైనా సూచనలు ఇస్తామంటే, నేను చెప్పిన వాటిలో క్లారిఫికేషన్ ద్వారా ఒకటిరెండు సూచనలు చేయండి. అంతేకానీ వారి మీద భారం పెట్టామని మాత్రం మళ్లీ మాట్లాడకండి.

6.40 సా. **శ్రీ జి. జగదీష్ రెడ్డి** :- అధ్యక్షా, వారు అడిగిన వాటికి కూడా చెప్పొద్దంటే మరి నేనేమి చెప్పాలి? ముఖ్యమంత్రి గారు కూడా, నేను సూటిగా అడుగుతున్నాను అని అన్నారు.

మిస్టర్ స్పీకర్ :- దయచేసి మీరు ఒకటి, రెండు క్లారిఫికేషన్స్ మాత్రమే అడగండి.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, నేను ఒక విషయాన్ని స్పష్టంగా, సూటిగా సభకు చెబుతున్నాను. నేను ఒక అక్షరం కూడా డీవియేట్ కాను, ఒక అక్షరం కూడా వ్యక్తిగత విషయాలు నా జీవితంలో ఎప్పుడూ మాట్లాడలేదు. ఇవ్వాళ కూడా మీరు ఎంతసేపు రెచ్చకొట్టేటట్లు మాట్లాడినా నేను ఒకటే మాట చాలెంజ్ చేశాను తప్ప ఇంకొక మాట కూడా ఎప్పుడూ మాట్లాడలేదు. ఇప్పుడు కూడా నేను సబ్జెక్టు మీదనే పోదామంటున్నాను, కాదని అనడం లేదు. అది కూడా వారు ఇచ్చిన శ్వేత పత్రం మీదనే మాట్లాడదామంటున్నాను. ఆ సందర్భంలో ముఖ్యమంత్రి గారు, ఉప ముఖ్యమంత్రి గారు కూడా కొన్ని విషయాలు ప్రస్తావించారు. మంచిదే. వాటిని మాత్రమే నేను క్లారిఫికేషన్స్‌కు సంబంధించి మాట్లాడుతానని చెబుతున్నాను. నేను వేరే ఎక్కువ మాట్లాడటం లేదు. ఆస్తులు

మరియు అప్పులకు సంబంధించి మీరు దీంట్లో పేర్కొన్న విషయాలను నేనేమి కాదని అనలేదు. శ్వేతపత్రాన్ని మేము ఆహ్వానిస్తున్నాం. అందులో ఏమి సందేహం లేదని నేను ప్రారంభంలోనే చెప్పాను. ఇప్పటికీ కూడా నేను ఇంకా అదే మాట మీద నిలబడి ఉన్నాను. ఈ రాష్ట్రం వచ్చే నాటికి అసలే ఏమీ లేదని నేను చెప్పినట్లు వారు మాట్లాడారు. అది సరైనది కాదు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఈ రాష్ట్రం వచ్చే నాటికి విద్యుత్ స్థాపిత సామర్థ్యం 7,700 మెగావాట్లకి పైనే ఉంది. ఆ రోజుకి అప్పులు రూ.22,000కోట్ల చిల్లర ఉన్నాయి, ఆస్తులు రూ.44,000కోట్లు ఉన్నాయనే విషయాన్ని నేను స్పష్టంగా చెప్పాను. మీరు ఇవ్వాళ ఇచ్చిన శ్వేతపత్రంలో ఉన్న విషయాన్నే నేను చెప్పాను. ఆరోజుకి వ్యవసాయ రంగానికి విద్యుత్ ఇస్తున్నది 6 గంటలు టూ స్పెల్స్‌లో అని మీరే రాసుకున్నారు. అదే విషయాన్ని చెప్పాను. అదేవిధంగా పవర్ కట్స్ ఇతర రంగాలకు 4 గంటల నుంచి 8 గంటల వరకు అనే విషయాన్ని చెప్పారు. నేనూ అదే చెప్పాను. అంతకుముందు పరిశ్రమలకు రెండు రోజులు హాలిడేస్ ఉండే విషయాన్ని నేను చెప్పాను. మీరు కూడా అది ఒప్పుకున్నారు. ఇందులో వేరే చర్చకు ఆస్కారమే లేదు అధ్యక్షా. ఇందులో స్పష్టంగా ఉన్నాయి. మనం చెప్పినా, చెప్పకపోయినా తెలంగాణ ప్రజల అనుభవంలోనే ఉన్నాయి, హైదరాబాద్ ప్రజల అనుభవంలో ఉన్నాయి, ప్రతి చోట ఉన్నాయి. నేనేమి కొత్తగా ఎగ్జాజరేట్ చేసి చెప్పలేదు, ఇంకొకటి ఎప్పుడూ కూడా చెప్పలేదు. నేను అనని వాటిని ఏదో అన్నట్లుగా మాట్లాడారు. అది కరెక్టు కాదు. ఇవ్వాళ మీరే చెప్పారు. మీరు ఇచ్చిన శ్వేతపత్రంలోనే స్పష్టంగా ఉంది. ఉప ముఖ్యమంత్రి గారు కనెక్షన్‌లకు సంబంధించి చెప్పారు. ఇవి కేవలం బోర్లు వేసుకోనేవి కాదు అధ్యక్షా. గతంలో కాలువల మీద ఎప్పుడూ కూడా పై ప్రాంతానికి మోటార్లు పెట్టుకోనివ్వలేదు. పై ప్రాంతానికి కూడా పెట్టుకోవచ్చని మేము వాటికి కూడా అనుమతినిచ్చాం. కొత్తగా వేసుకున్న బోరు బావుల ద్వారా ఇవి పెరిగినాయి. దానితోపాటు మేము నిర్మించిన చెక్‌డ్యాముల వెంట ఇటు వైపు అటు వైపు మోటార్లు కూడా వేసుకున్నారు. వాటి ద్వారా పెరిగినాయి. పైగా మేము తీసుకున్న మిషన్ కాకతీయ ద్వారా తెలంగాణలో దాదాపు 6 మీటర్ల వరకు భూగర్భ జలాలు పెరిగాయని స్వయంగా కేంద్ర ప్రభుత్వ సంస్థలే చెప్పాయి. వాటి ద్వారా మళ్లీ నీళ్లు పైకి రావడంతో ఇతర ప్రాంతాలలో, కాలువలు అందని మెట్ట ప్రాంతాల్లో కూడా కొత్తగా బోర్లు వేసుకున్నారు. వాటి ద్వారా పెరిగినాయి. ఇందులో ఏమీ సందేహం లేదు. పెరగడం లేదని మేము ఏమి చెప్పడం లేదు. పెరిగినాయనే మాట మేమే చెప్పినాం.

గత శాసన సభల్లో కూడా నేను అక్కడ కూర్చొని వారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాను. అందులో ఏమి సందేహం లేదు. వీటన్నింటికి మించి వ్యవసాయ రంగం పెరిగిందా లేదా అనే మాటకు ఒకటే ఉదాహరణ అధ్యక్షా, 2013-2014 నాడు రెండూ పంటలు కలిపి ఇక్కడి నుంచి మనం సేకరించిన ధాన్యం 40 లక్షల మెట్రిక్ టన్నులైతే, గత సంవత్సరం దాదాపు 2 కోట్ల 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మనం సేకరించగలిగాం. అదే ఉదాహరణ సార్, ఇక దానికి మించి వేరే సాక్ష్యాలు అక్కర లేదని నేను భావిస్తున్నాను. కొన్ని చోట్ల ధర్నాలు జరిగినాయనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకొచ్చారు. వందశాతం వాస్తవమే. ఇదే శాసనసభలో ఒకసారి సమావేశాలు జరుగుతున్న సందర్భంగా కొన్ని చోట్ల విద్యుత్ రావడం లేదని మా శాసన సభ్యులు కావచ్చు, వారు కూడా లేవనెత్తారు. మేము దానిపైన చర్చ చేసి, ఎంక్వైరీ చేస్తే ఎన్‌టిపిసి రామగుండం నుంచి గత రెండు సంవత్సరాల క్రితమే ఇస్తామని ఒప్పుకున్నది వాయిదా వేస్తూ, వాయిదా వేస్తూ మొన్న లాస్ట్ డిసెంబరులో ఎట్టి పరిస్థితుల్లో ఇస్తామని చెప్పారు. ఆ తర్వాత జనవరి 15 నాటికి ఇస్తామని చెప్పారు. 1600 మెగావాట్లు వస్తుందని అంచనా వేసుకున్నాం. అది అందలేదు. ఈసారి మా అంచనాలలో తప్పింది నాగార్జునసాగర్, శ్రీశైలం ద్వారా హైడల్ ప్రాజెక్ట్ ద్వారా వస్తుందని అనుకున్న విద్యుత్ రాలేదు. దాని వల్ల ఇబ్బందయింది. ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ తీసుకునే విషయంలో అధికారులు సొంతంగా నిర్ణయం తీసుకోవడం వలన కొంత ఇబ్బంది జరిగింది. ఆ విషయాన్ని మా దృష్టికి తీసుకురాగానే సభ జరుగుతుంది కాబట్టి వెంటనే

ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాం. అప్పటికే కొన్నిచోట్ల రైతులు ధర్నాలు చేస్తున్నారనే విషయం మా దృష్టికి వచ్చింది. కొంత ఎక్కువైనా సరే, ఇబ్బందైనా సరే, ఎక్కడ దొరికినా కొనుక్కొని రండి, మన ప్రభుత్వం పైన, డిస్కంల పైన భారం పడితే పడొచ్చు, చూసుకుందాం గాని ఎట్టి పరిస్థితుల్లో ఒక ఎకరం పొలం కూడా ఎండి పోనీవ్వొద్దు, రైతులు మాత్రం నష్టం కానియొద్దని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆదేశాలు ఇచ్చిన ప్రకారం వెంటనే సరి చేసుకున్నాం. దానికి సంబంధించి ఇంకొక విషయాన్ని కూడా ప్రస్తావించారు. వారు ఇచ్చిన శ్వేతపత్రంలోనిదే. ఇవ్వలేదని మాట్లాడుతున్నారు. **2023** ఏప్రిల్ నుంచి నవంబరు వరకు మాత్రమే **19.22** గంటల కరెంటు ఇచ్చినట్లుగా శ్వేతపత్రంలో చాలా స్పష్టంగా ఉంది. మేము **2018** సంవత్సరం నుంచి **2023** సంవత్సరం ఏప్రిల్ వరకు కూడా **24** గంటల కరెంట్ ఇచ్చామనే విషయాన్ని వీళ్లు స్పష్టంగా ఒప్పుకున్నారు. ఇంకొక విషయం కూడా చెప్పారు. కొంతమంది కాంగ్రెస్ పెద్దలు ఆరోజు మా జిల్లాలో **24** గంటల విద్యుత్ అవసరం లేదని పత్రికా స్టేట్‌మెంట్‌లు కూడా ఇచ్చారు. పత్రికా స్టేట్‌మెంట్‌లు చాలా ఉన్నాయి అధ్యక్షా. మేము ఇక్కడికి తీసుకురాలేదు. తర్వాత చర్చ పెట్టినప్పుడు అవి కూడా తీసుకొస్తాం. అంటే **24** గంటల కరెంటు ఇచ్చామని చెప్పడానికి తప్ప మాకు వేరే ఉద్దేశ్యం లేదు. నేను ఆరోపణ చేయలేదు. ఒకటి, రెండు చోట్ల **24** గంటల విద్యుత్ అవసరం లేదని ధర్నాలు కూడా జరిగిన విషయం వాస్తవం. దానికి సంబంధించి కూడా సాక్ష్యాలున్నాయి. విద్యుత్ విషయంలో ఆరోజు contracted capacity **7,872** మెగావాట్లుంటే, ఈరోజు **19,475** మెగావాట్లు ఉందనే విషయాన్ని వారి శ్వేతపత్రంలో చెప్పారు. ఇది వందశాతం వాస్తవం. నేను అంగీకరిస్తున్నాను. అందులో ఏమి సందేహం లేదు. అయితే దాంట్లో ఉప ముఖ్యమంత్రి గారు చెప్పింది, అప్పటికే మేము ప్రారంభించాం, అదే మీరు పూర్తి చేశారనే మాట చెప్పారు. వాస్తవం చెప్పాలంటే, అప్పటికీ మీరు కెటిపిపి **30** శాతం పూర్తి చేశారు, మేము వచ్చిన తర్వాత **70** శాతం పూర్తయింది. కొత్తగూడెంకు సంబంధించి **600** మెగావాట్లు ఏదైతే ఉందో దాన్ని మేము వచ్చిన తర్వాతనే ప్రారంభం చేశాం, జీరో డేట్ ఉంది, కమిషన్ డేట్ కూడా ఉంది, కావాలంటే మీరు అధికారులను అడిగి తీసుకోవచ్చు.

(మైక్ కట్)

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- సార్, నేను మూడు విభాగాలుగా విభజించి చాలా స్పష్టంగా చెప్పాను. ఒకటి – ఆల్‌రెడీ స్టార్ట్ చేసి ప్రొడక్షన్‌లో ఉన్నాయి. రెండు – బైఫర్‌కేషన్‌కు ముందే మేము ప్లాన్ చేసి, మేము శాంక్షన్ చేసి, ఆన్‌గోయింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు.

(బైఫర్‌కేషన్ సమయానికి అవి శాంక్షన్ మాత్రమే అయ్యాయని, ప్రారంభించలేదని భారత్ రాష్ట్రసమితి సభ్యుల నుండి అభ్యంతరం)

మూడు – బైఫర్‌కేషన్ యాక్టు ద్వారా వచ్చాయి. ఇవన్నీ కూడా నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఎక్కడా కూడా దాయలేదు. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌కి సంబంధించి ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో ఆ ప్రభుత్వాలు శాంక్షన్ చేసినవే. గౌరవ సభ్యులు క్లారిఫికేషన్స్ అడుగుతామంటే మీరు మైక్ ఇచ్చారు. చాలా సంతోషం. క్లారిఫికేషన్స్ అడగకుండా ఏదో ఉపన్యాసాలు చెబుతున్నారు. క్లారిఫికేషన్ అంటే ఏంటి, 'మీకు ఫలాన విషయమై సందేహం అడిగాను, దానికి సరైన సమాధానం రాలేదు కాబట్టి మళ్లీ దాన్ని నివృత్తి చేయండి' అని అడగడం. అది వదిలేసి ఏదేదో చెబుతారు.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, మైక్ ఇవ్వరా? ఇంత అన్యాయమైతే కష్టం అధ్యక్షా. మీరు కూడా మా రెస్క్యూకి రావాలి. వారు ఎంతసేపు మాట్లాడినా ఒక అక్షరం మేము మాట్లాడలేదు. చిన్న అభ్యంతరం కూడా రాలేదు, కామెంట్లు కూడా రాలేదు. నేను ఏమైనా తప్పుగా వారి మీద మాట్లాడినట్లు అనిపిస్తే మీరు రికార్డులో నుంచి తీసేయండి, నన్ను కూర్చోమని ఆదేశించండి నేను కూర్చుంటాను. ఎక్కడైనా ఒక అక్షరం నేను డీవియేట్ అయితే మీరు నన్ను కూర్చోమని చెప్పండి, నేను కూర్చుంటాను. నాకు ఏమి ఇబ్బంది లేదు అధ్యక్షా. వారు మాట్లాడిన దాని మీదనే నేను మాట్లాడాను. ప్రస్తుతం **19,475** మెగావాట్లు ఉందని వారు చెప్పారు. మరి ఇది ఎట్లా వస్తుంది అధ్యక్షా ఆకాశం నుంచి వస్తుందా?

6.50 సా. మీరే వెయ్యి పెట్టామని చెప్పారు, దాని ప్రకారమే ఎలా వచ్చిందనేది నేను చెప్పాను.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఆ మూడింటి గురించి కూడా మాట్లాడదాం, భద్రాద్రికి సంబంధించి నేను ఈరోజు ఉదయమే తమరి ద్వారా చాలా స్పష్టంగా సంబంధిత పేపరును అధికారపక్ష సభ్యులకు పంపించాను. బిహెచ్ఇఎల్ వారు ఒప్పుకున్న తరువాతనే వారేదో బుల్స్, గిల్స్ అన్నారు గాని మాకు వాటి గురించి తెలియదు, సంబంధం కూడా లేదు. అది బిహెచ్ఇఎల్ వాళ్లకు సంబంధించిన విషయం, ఒకవేళ ఈ అధికారపక్ష పార్టీ సభ్యులకేమైనా తెలిస్తే ఆ బిహెచ్ఇఎల్ మీద ఏమైనా చర్యలు తీసుకుంటారా అనేది వారి ఇష్టం, మాకైతే సంబంధం లేదు. మీరిచ్చింది బిహెచ్ఇఎల్‌కు, కేసు వేసిన మాట వాస్తవం, ఇదే భట్టిగారు, శ్రీధర్‌బాబు గారు ప్రతిపక్షంలో కూర్చొని చాలా విషయాలు సదరు అంశం మీద మాట్లాడిన విషయం వాస్తవం, మేం అధికారపక్షంలో ఉండి క్లారిఫికేషన్‌లు ఇచ్చిన మాట కూడా వాస్తవం. ఇవ్వాళ మేం ప్రతిపక్షంలో ఉన్నా మేమే ఇస్తున్నాం, ఆరోజు ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూడా మేమే ఇచ్చాము. ఇదే జానారెడ్డి గారు ప్రతిపక్షంలో కూర్చొని వారు మాట్లాడుతున్న సందర్భంలో వారొక విషయం చెప్పారు, ఆనాడు మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 24గంటల నిరంతరాయం విద్యుత్తు సరఫరా ప్రకటించబోతున్నామని చెప్పినప్పుడు జానారెడ్డి గారు లేచి ముఖ్యమంత్రి గారు చెప్పింది నిజంగా జరిగితే ఆశ్చర్యమే అనే మాట వారు చెప్పారు.

భద్రాద్రికి సంబంధించి ఒక్క రూపాయి కూడా నష్టం లేదని చాలా స్పష్టంగా చాలా సందర్భాలలో ఇప్పుడున్న అధికార పార్టీకి చెప్పడం జరిగింది. అందులో ఎక్కడ కూడా ఇబ్బంది లేదు. కేవలం ఎన్‌జిటి కేసు వల్లనే ఆగిందనే విషయం వారికి కూడా తెలుసు, అవన్నీ రికార్డు అయ్యాయి, ఇక్కడ మాట్లాడే ప్రతి మాట రికార్డులలో ఉంటుంది, ఏది కూడా దాచి పెట్టడానికి అవకాశం ఉండదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది, చాలా సంతోషం. ఆ విచారణలో మేం కడిగిన ముత్యంలా బయటికి వస్తాము. విచారణకు ఆదేశించినందుకు మాకు ఇంకా సంతోషంగా ఉన్నది.

యాదాద్రికి సంబంధించి ఏదైతే వ్యయం పెరిగిందని ఈ కాంగ్రెస్ పార్టీ అంటున్నదో అది ఎస్‌జిడి నిబంధనల ద్వారా పెరిగింది. కేంద్ర ప్రభుత్వం తరువాత తీసుకొచ్చిన ఎస్‌జిడి నిబంధనలు ఏవైతే వచ్చాయో దానికి సంబంధించి వ్యయం పెరిగింది. అయితే కాస్టు పెంచడానికి వీలు లేదు, ఆలస్యమైనా వారిదే బాధ్యత అనే విషయాన్ని అగ్రిమెంటులోనే పెట్టాము. కాబట్టి ఒక్క రూపాయి కూడా పెంచడానికి వీలుండదు. ఆరోజు అగ్రిమెంటులో ఎంతైతే అమౌంటు ఉన్నదో అదే అమౌంటుతో పూర్తి చెయ్యాల్సిందే తప్ప ఒక్క రూపాయి కూడా పెంచడానికి వీలు లేదు. మన డిస్కం నుంచి ఒక్క రూపాయి కూడా వాళ్లకు అదనంగా చెల్లింపులు చేసేది లేదు. రెండింట్లో కూడా అదే కండిషన్ మీద ఇచ్చాము. ఒకటి అన్ని అనుమతులతో ప్రారంభించాము, భద్రాద్రి పవర్ ప్లాంటునైనా కొంచెం ముందు ప్రారంభం చేశాం గానీ యాదాద్రిని మాత్రం దాని అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రం నుంచి కూడా MOEF అనుమతి కూడా తీసుకొన్న తరువాతనే ప్రారంభించాము. అయినా దురదృష్టవశాత్తూ మళ్లీ ఎన్‌జిటి దాని మీద "స్టే" ఇవ్వడం, దాని తరువాత కేంద్రానికి ఎన్‌జిటి ఉత్తర్వులిచ్చింది, కొత్తగా తొమ్మిది నెలల్లో మళ్లీ క్లియరెన్స్ తీసుకోండని కేంద్రానికి ఆర్డర్ ఇస్తే కూడా కేంద్రం ఇప్పటి వరకు దాని మీద స్పందించలేదు. ఈ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున వారు కేంద్రంతో మాట్లాడి తప్పనిసరిగా పరిష్కారం చేసుకుంటామని చెబుతున్నారు, చాలా సంతోషం, చేస్తేనే మంచిది. అది పూర్తి కావచ్చింది. అది వీలైతే జనవరి, ఫిబ్రవరి మాసంలోనే మనం ఈ రెండింటిని కమిషన్ చేసుకోవడానికి కూడా అవకాశమున్నది. అది వస్తే క్లియర్ అయిపోతుంది. పనులు కూడా 95శాతం పూర్తయ్యాయి కాబట్టి తీసుకోవచ్చు, దానికెలాంటి అభ్యంతరం లేదు. అక్కడ కూడా స్పష్టంగానే ఉన్నది. భారతదేశంలో ఉన్న నవరత్నాలలో అది ఒకటి. దానికి సంబంధించి ఎలాంటి ఇబ్బంది లేదు.

అదే విధంగా నష్టాలకు సంబంధించి స్పష్టంగా ఉన్నది. ఒకటి ఇంటర్నల్‌కు సంబంధించి కొన్ని విషయాలపైన ఇబ్బంది ఉందని చెప్పారు, అదే మాదిరిగా ఎక్స్‌టర్నల్‌గా కూడా కేంద్ర ప్రభుత్వం ఏదైతే ఒక మెట్రిక్ టన్నుకు **400** గ్రీన్ సెస్ వేసిందో దానివల్ల అదనంగా ఖర్చు పెరిగింది. అదే విధంగా బొగ్గు ధర ఏదైతే ఒక టన్నుకు రూ.**800/-** పెంచిందో దాని వల్ల కూడా అదనపు భారం పడింది. రైల్వే ఫ్రైట్ చార్జీలు ఏదైతే పెంచిందో దానివల్ల కూడా అదనపు భారం పడింది. దానివల్ల కొంత డిస్కంలకు నష్టం వస్తున్నదనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. వీటి గురించి కూడా గతంలో ఇదే శాసనసభలో బహిరంగంగా చర్చ చేశాము, ఇప్పుడు అధికారంలో మంత్రులుగా ఉన్నవారు కూడా ఆ చర్చలో పాల్గొన్నారు. వాటికి సంబంధించిన రికార్డులు కూడా ఉన్నాయి.

మా పది సంవత్సరాల పాలనలో విద్యుత్తు రంగంలో భారతదేశంలో ఏ రాష్ట్రంలో సాధించని విజయాలు మేం సాధించామని చెప్పాము, కాంగ్రెస్ పార్టీ సభ్యులేమో అలా కాదు వారు గతంలో తీసుకున్న చర్యల వల్లనే వచ్చాయని చెప్పారు. ఒకవేళ అదే నిజమైతే ఈ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న చర్యలన్నీ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడే తీసుకున్నారు కాబట్టి ఇప్పుడు మన పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో కూడా విజయాలు రావాలి, వాళ్లు కూడా **24**గంటల నిరంతరాయ విద్యుత్తును సరఫరా చెయ్యగలగాలి, కానీ అక్కడ ఏం జరుగుతున్నదో తెలుసుకోండి. రాజస్థాన్‌లో అయినా రాగలగాలి, అక్కడైనా తెలుసుకోండి. పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలోనైనా ఇవ్వగలగాలి, ఎందుకంటే యూపిఏ ప్రభుత్వం తీసుకున్న చర్యలని చెబుతున్నారు కాబట్టి నేను చెప్పిన రాష్ట్రాలలో కూడా **24**గంటల నిరంతరాయ విద్యుత్తు సరఫరా చెయ్యగలగాలి. నేను చెప్పిన ఏ ఒక్క రాష్ట్రంలో కూడా **24**గంటల నిరంతరాయ విద్యుత్తు సరఫరా చెయ్యలేకపోతున్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ఇవ్వగలుగుతున్నారంటేనే దాని అర్థం తెలంగాణ ప్రభుత్వం యొక్క ఎఫిషియెన్సీ ఏంటో, కేసీఆర్ గారి ఆలోచనేంటో, కేసీఆర్ గారి గొప్పతనమేంటో అర్థమవుతుంది.

మేం స్పష్టంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగుతున్నదేమంటే మేం ఇవ్వాళ అంత క్లియర్‌గా చేసి పెట్టాము, ఆస్తులు, అప్పులకు సంబంధించి కూడా still I am stand by my word తప్పకుండా **81**వేల కోట్ల రూపాయల అప్పులున్న మాట వాస్తవం, ఒక లక్షా **37**వేల కోట్ల రూపాయల ఆస్తులున్న మాట వాస్తవం, దీనికి సంబంధించి భవిష్యత్తులో కూడా ఇదే శాసనసభలో ఇంక కూడా చర్చించుకోవచ్చు. మేం కట్టించిన సబ్ స్టేషన్‌లున్నాయి, గుంజిన లైన్‌లున్నాయి, అన్నీ ఉన్నాయి. నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నదేమంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం **24** గంటలు రైతులతో సహా అన్ని రంగాల వినియోగదారులకు విద్యుత్తు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నారా? అదే విధంగా ఏదైతే ఈ కాంగ్రెస్ ఇచ్చిన హామీలో భాగంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరికీ **200** యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తామని చెప్పడం జరిగింది. అది ఇస్తున్నారా, ఇస్తే ఎప్పటి నుంచి ఇస్తారనేది ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి చెప్పాలని కోరుతున్నాను.

బోర్ల దగ్గర మీటర్లు పెట్టకపోవడం వల్లనే FRBM కింద మన రాష్ట్రానికి రావల్సిన పాయింట్ ఫైవ్‌ను ఆపడం జరిగిందని కేంద్ర మంత్రిగారే చాలా స్పష్టంగా చెప్పారు. మేం చాలా సందర్భాలలో **30** నుంచి **35**కోట్ల రూపాయలను నష్టపోయామని చెప్పడం జరిగింది. రైతులకు సంబంధించి ఎక్కడా మీటర్లు బిగించకుండా ఉండాలని మేం కోరుతున్నాము. దానిపైన ఈ ప్రభుత్వం యొక్క వైఖరి ఏమిటనేది కూడా చెప్పాలని మేం కోరుతున్నాము. దాంతోబాటు విద్యుత్తు ధరల భారాన్ని కూడా ప్రజలపై మోపకుండా మా ప్రభుత్వం ఇచ్చిన పద్ధతుల్లోనే తప్పకుండా విద్యుత్తు సరఫరా కొనసాగిస్తారా అనేది రాష్ట్ర ప్రజానీకానికి స్పష్టం చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చీకట్ల నుంచి వెలుగులు సృష్టించుకున్నది గత పది సంవత్సరాల కాలంలో ఒక్క తెలంగాణ రాష్ట్రమే అనే విషయం ఈ దేశానికంతటికి తెలుసు, ప్రపంచంలో ఉండే పారిశ్రామికవేత్తలందరికి కూడా తెలుసు. ఇది అందరికీ

తెలిసిన విషయం. ఇవ్వాళ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న చర్చల వల్ల................

MR.SPEAKER:- Akbaruddin Owaisi Garu.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు ఒక్క నిమిషం అవకాశమివ్వాలని కోరసాగారు)

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, మేం కూడా ప్రజల తరఫున మాట్లాడాలి కదా. మాకు ప్రధాన ప్రతిపక్షం హోదాను ప్రజలు కల్పించినందుకు మేం తప్పకుండా ఈ పాత్రకు న్యాయం చేయాలి. తెలంగాణ రాష్ట్రం భారతదేశానికే ఆదర్శంగా ఉండే పద్ధతుల్లో అద్భుతమైన వెలుగులు సృష్టించాం, చీకట్ల నుంచి ఈ రాష్ట్రాన్ని వెలుగుల్లోకి తీసుకొచ్చాం కేసీఆర్ గారి నాయకత్వంలో. తప్పకుండా అదే పద్ధతుల్లో ఈ కాంగ్రెస్ పార్టీ కూడా కొనసాగించాలని కోరుకుంటున్నాం, తెలంగాణ ప్రజల తరఫున ఇప్పుడు నేను ఏదైతే డిమాండు పెట్టానో, సూచనలు చేశానో వాటన్నింటిని ఈ ప్రభుత్వం విజయవంతంగా కొనసాగించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

7.00 రా. **SRI AKBARUDDIN OWAISI** :- Hon'ble Speaker Sir, I would like to know what are the measures that have been taken up to clear the dues by DISCOMs and to facilitate the collection of dues from others to DISCOMs.

Sir, going further ahead, Hon'ble Minister has not spoken about this also. The Rural Electrification Corporation (REC) and Power Finance Corporation (PFC) have stopped disbursement of loans to Telangana power utilities from April 2022, insisting for execution of tripartite agreement with the Government of India, Government of Telangana and RBI. The power utilities have expressed their inability to agree to this additional condition as it was not part of original sanction of loan for capital expenditure on the new power project. So, Hon'ble Minster Sir, I need a clarification on that.

Hon'ble Speaker Sir, I had also asked as to what had happened about Andhra Pradesh and Telangana dispute in Power Department. The outstanding loan of Ananthapur and Kurnool projects in Andhra Pradesh is Rs.1,824.26 crores as on 02-06-2014 and Telangana State Southern Power Distribution Company Limited (TSSPDCL) is still servicing the debt of these projects in Andhra Pradesh including loans taken from Power Finance Corporation (PFC) and Rural Electrification Corporation (REC). This is also not been said by the Hon'ble Minister.

Sir, I would also like to know from the Hon'ble Minister Sir and the Deputy Chief Minister about the stand of the new Government on the proposed Electricity Amendment Bill of the Central Government which stipulates privatization of DISCOMs, payment of security mechanism, renewable power purchase obligation, reduction of cross subsidy, etc. The Ministry of power has issued orders in June 2021 on additional borrowings of 0.5% of GSDP linked performance in the power sector. For availing the additional borrowings of 0.5% under Fiscal Responsi bility and Budget Managment (FRBM) Act, the state will have to install the meters on the farm connections and take up privatization of DISCOMs. Similarly, the Ministry of Power has mandated that 10% of imported coal should be used. I do not know if it is from Adani. My BJP friends would have said that it is from Adani. So, do we have to take that or not? Hon'ble Minister has not spoken about that also.

Lastly, what are the steps been taken for maintenance and modernization of Srisailam Hydel Project, which is the country's second largest hydel project, despite the requirement for the same for several years now? Hon'ble Minister has not said anything. Sir, a closer look at White Paper on Telangana State Finances and Telangana State Power utilities provides a different set of figures on borrowings of Telangana state utilities, TS GENCO, TS TRANSCO and domestic etc.

Sir, previously I tried to speak about an important issue but everybody disturbed and shouted like hell today. I have asked the Hon'ble

Minister another one important point which was not answered and he has failed again. Why there is no reference to Telangana Power Finance Corporation in the White Paper on power sector while there is reference to the same Corporation on White Paper of State Finances? Sir, you have given the White Paper on Finances yesterday itself. Fortunately, I would say both the Ministries i.e., Power and Finance are held by the Deputy Chief Minister only. You have given the same statement and reply yesterday and today also. Now, I will read them out. Sir, as per the Telangana State White Paper on Finances, which has been given yesterday, please see page No. 20-23, Telangana Power Finance Corporation is Rs.1,530.00 crores and as per the booklet given today our bureaucrats might have forgotten to write about it. As per the White Paper on Finances, TSSPDCL with government guarantee is Rs.17,977.00 crores, for TSNPDCL with government guarantee is Rs.12,544.00 crores, TSSPDCL with non-guarantee is Rs.5,897.00 crores and TSNPDCL with non-guarantee is Rs.3,043.00 crores. As per the White Paper on Finances which has been given yesterday, when we total this, the amount is around Rs.39,461.00 crores and in today's booklet instead of Rs.39,461.00 crores they have mentioned it as Rs.35,227.00 crores. I do not know which is correct.

Going further ahead, as per the White Paper on Finances which has been given yesterday, TS Power Generation Company Limited is Rs.31,875.00 crores, TRANSCO is Rs.10,027.00 crores but as per the White Paper which has been given today, TS Power Generation Company Limited is Rs.32,797.00 crores and TRANSCO is Rs.10,530.00 crores. As per the White Paper on Finances which has been given yesterday, the total amount was Rs.82,893.00 crores and as per the White Paper on Power which has been given today, the amount has reduced to Rs.78,554.00 crores. There is a difference of Rs.4,339.00 crores in just one day. Now, what answer does the Government have?

Sir, you should come for the rescue. You are the custodian of this House. Everybody has to listen to you. In just 24 hours, there is this much of difference in the papers and documents which have been placed by them and you expect the people sitting out to take our discussion as a serious discussion. You should give a ruling and action should be initiated against all the bureaucrats who are responsible for giving these figures yesterday and not repeating the same today. If not, I would request the Opposition parties to please let us all come together and move a privilege motion because these people are playing with the privilege of this House and our Members. In spite of this, the Treasury Benches fight with us and say that we are fighting. What is that? Figures are not being provided correctly. That is why I say that we need to at least read it. Please do not forget that there are Members who read it.

Hon'ble Speaker Sir, you should come for our rescue. It is 7'o clock in the evening, we are sitting here from 11'o clock discussing, putting our thoughts together, and giving our suggestions and advices. We want to see the state to prosper and the Power Department to function in a better way than the BRS Government but now when we see the figures, we can imagine how this Government is going to run. Thank you.

MR.SPEAKER:- Sri Kunamneni Sambasiva Rao……

శ్రీ కూనంనేని సాంబశివరావు:- అధ్యక్షా, కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ఈ శ్వేత పత్రంలో సూచించిన అన్ని పథకాలలో అంటే గత ప్రభుత్వం చేపట్టిన పథకాలలో వైఫల్యం చెందకుండా సక్సెస్ కావాలని కోరుతున్నాను. ప్రత్యేకించి ప్రభుత్వం ఎఫెక్టివ్ మేనేజ్‌మెంట్ ఉంటే GENCOలోనే అక్కడ ప్రొడక్టివిటీ పెంచి ఎఫెక్టివ్ ప్రొడక్టివిటీ అలాగే ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ జాగ్రత్తగా చేసుకుంటే అక్కడి ఖర్చులు వాటితోనే

నిర్వహించుకోవచ్చు. అలాగే సింగరేణి ద్వారా వచ్చే ఆదాయం, వనరుల ద్వారా ఆ ఖర్చులను సింగరేణి ద్వారానే భరించే విధంగా చేయవచ్చు, అట్లా జాగ్రత్త చేస్తే ప్రభుత్వంపైన భారం పడకుండా వారు చెప్పిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇతర అనేక హామీలు, ఎక్కడ ఏ కార్పొరేషన్ అయినా, ఏ సంస్థ అయినా జాగ్రత్తగా నిర్వహించే విధంగా ప్రణాళికలు రచించుకుంటే అది సక్సెస్ అవుతుందని ఆశిస్తూ, అవి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను. ఆ క్రమంలోనే GENCOకు సంబంధించి ఉద్యోగస్తులలో ఒక అభద్రతా భావం వచ్చింది, అప్పుడు ఉన్న మేనేజ్‌మెంట్ అక్కడున్న కొంతమందిని వాళ్లు ఏదో స్ట్రైక్ చేయబోయారనో, ఏదో అడగబోయారన్న ఉద్దేశంతో వాళ్లను డిమోట్ చేశారు. ఎస్.ఇ. ర్యాంకు వాళ్లను డిఈలుగా, డిఈ ర్యాంకు వాళ్లను ఏడిఈలుగా డిమోట్ చేశారు. ఈ సమస్యపై మంత్రిగారు దృష్టిసారించి వాళ్లలో భద్రతా భావం పెంచాలని కోరుతున్నాను. సింగరేణిలో జెన్‌కో ఆర్టిజన్స్ ఉన్నారు, వాళ్లని కూడా ఫేజ్‌డ్ మేనర్‌గా ఎలాగైనా సరే వాళ్లను రెగ్యులర్ అయ్యే విధంగా చేస్తే వాళ్లల్లో కాన్ఫిడెన్స్ లెవెల్స్ డెవలప్ అవడం ద్వారా ఉత్పత్తిలో భాగస్వాములు అవుతారు. అలాగే నేను ఇంతకు ముందు కోరిన పద్ధతులలో సింగరేణిలో సొంత ఇళ్లు, ప్రభుత్వం డబ్బు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉండదు, సింగరేణి ద్వారానే చేయించవచ్చు ఏది ఉన్నాకూడా అక్కడ ప్లాన్ చేసి ఇవన్నీ చేస్తే మీరు తెచ్చిన పథకాలలో విజయవంతం అవ్వాలని, అవుతారని ఆశిస్తూ, నమస్కారం.

7.10 రా. **శ్రీ డి. శ్రీధర్ బాబు** :- అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ, he said that, as on date 31st March, 2023, it is Rs.78,553.00 crores. The accumulated losses of DISCOMs debt is Rs.81,516.00 crores as on 31st October, 2023. ఆర్థిక శాఖకు సంబంధించి they have calculated it on 01-12-2023, అందువల్ల ఈ స్టాటిస్టిక్స్ సరైనవే, కానీ డేట్స్‌కు సంబంధించి మాత్రం మార్చి మాసంలో రూ.78వేల కోట్లుంటే, అదే అక్టోబర్ మాసానికి వచ్చేసరికి రూ.81వేల కోట్లు ఉన్నదని రికార్డులు కరెక్టు చెయ్యడానికి నేను చెబుతున్నాను. దీంట్లో ఎక్కడ కూడా పొరపాటు లేదు. చాలా స్పష్టంగా ఉన్నది. ఈరోజు సభ్యులు దానిని కూడా చూసుకొని రికార్డులు సెట్ చేయాలని కోరుతూ వారికి కూడా పంపిస్తున్నాను. ఈరోజు డేట్‌ను స్పెసిఫిక్‌గా మెన్షన్ చేయడం జరిగింది. I will try to provide records to the Hon'ble Member.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, జగదీష్‌రెడ్డి గారు క్లారిఫికేషన్ సందర్భంగా మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి వారి ప్రభుత్వం వెలుగులు నింపారని చెప్పారు. వెలుగులు నింపారో, లేదో నాకైతే తెలియదు గాని ఈ రాష్ట్రాన్ని అప్పుల కుప్పల్లో అయితే ముంచేశారు. భద్రాద్రిని మేం బాగు చేశాం, ఈ రాష్ట్రానికి ఎలాంటి నష్టం జరగలేదని చెబుతున్నారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టుకి ఈ బీఆర్ఎస్ పార్టీ వల్ల నష్టం జరగకపోతే ఏం జరిగిందనేది నేను లెక్కలతో సహా చెబుతాను. భద్రాద్రి పవర్‌కు సంబంధించి.......

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు మరియు ఎంఐఎం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

SRI D.SRIDHAR BABU :- Finance Department takes December as the last date. Finance Department's dates are different.

(INTERRUPTION FROM MIM MEMBERS)

SRI MALLU BHATTI VIKRAMARKA:- Sir, you asked some question, please allow me to answer. No one is at fault. No, you cannot make a blanket statement like that. This is not correct. You are making a blanket statement. No, I am not getting angry. You are getting angry.

(INTERRUPTION FROM MIM MEMBERS)

Whatever you asked is already been clarified. I am trying to make the House to understand the loss which we have faced in this entire one decade.

SRI AKBARUDDIN OWAISI (without mike):- Hon'ble Speaker Sir, it is okay and I will leave the figures that they are saying. But is there the existence of Telangana power Finance

corporation or not? Dates are not mentioned in the book. You should have mentioned the dates in the book.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అక్బరుద్దీన్ గారూ, మీరు ఎవ్వరినీ మాట్లాడనివ్వరా?

MR.SPEAKER :- Sri Akbaruddin Owaisi, Deputy Chief Minister is giving the answer.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- దయచేసి ప్రధాన ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన సభ్యులు దానికి సంబంధించి వత్తాసు పలికే వారు ఇద్దరు కలిసి అప్పుల కుప్పలో ఉన్నటువంటి ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించిన వాస్తవాలను బయటికి పోనివ్వకుండా చేయడం కోసం చేస్తున్న ప్రయత్నంగానే కనిపిస్తున్నది తప్ప వేరే ఏం లేదు. సభ్యుల అనుమానాలను ఆల్‌రెడీ ఒకసారి క్లారిఫై చేశాము. భద్రాద్రి పవర్‌కు సంబంధించి నష్టం జరగలేదని వారు చెప్పారు. భద్రాద్రి పవర్‌కు సంబంధించి పూర్తి చేయడంలో ఆలస్యం చేయడం మూలంగా 675 కోట్ల రూపాయల నుంచి 974 కోట్ల రూపాయలకు దాని రేటు పెరిగింది. అలాగే దాని ఎస్కలేషన్‌ను మనం లెక్కవేస్తే దాదాపు 30 సంవత్సరాలకు 10,740 కోట్ల రూపాయలు ఈ రాష్ట్రం మీద భారం పడబోతున్నదనేది వాస్తవం. 10వేల కోట్ల రూపాయలు అనేది చిన్న అంశమేమీ కాదు. అట్లాగే యాదాద్రి వల్ల కూడా నష్టం లేదని ప్రధాన ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నారు. యాదాద్రి కాస్టు పెరగడం వల్ల దాదాపు 33,570 కోట్ల రూపాయలు అదనంగా భారం పడింది.

(ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు మరియు ఎంఐఎం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

You have to allow me to answer. Power Finance Corporation loans have been taken over by the Government. Therefore, these are reflected in the finance report. అక్బరుద్దీన్ గారు అడిగిన దానికి చాలా స్పష్టంగా లెక్కలతో సహా ఉన్నది. కేవలం ఈ విద్యుత్తు శాఖలో జరిగిన అవినీతి, అవకతవకలు, అప్పులు బయటకు పోకుండా చెయ్యడం కోసమే కొన్ని ప్రతిపక్షాలు ఈరకంగా చేస్తున్నాయి. దీనిని సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

(ఈ దశలో ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సభ్యులు మరియు ఎంఐఎం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.) ...

MR.SPEAKER:-

STATISTICS FOR THE FIRST SESSION FROM 09-12-2023 TO 21-12-2023

No. days for which the Assembly sat	-	6
No. of hours for which the Assembly worked	-	26 hours 33 minutes
No. of Speeches made by the Members	-	19
No. of Short Discussions discussed	-	2

<u>PARTY POSITION IN THE ASSEMBLY AS ON 21-12-2023</u>

Indian National Congress	-	64
Bharat Rashtra Samithi	-	39
Bharatiya Janata Party	-	08
All India Majlis-E-Ittehadul Muslimeen	-	07
Communist Party of India	-	01
Total :	-	119

Now, with the consent of the House, I adjourn the House ***Sine die.***

(The House then Adjourned ***Sine die*** at 07.20 PM)

* * * * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."